
# సుమతి


అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

01-05-2026 సంపుటి-4 మే సంచిక -2 రూ 50/-


# RIGHT TO SIT







# సుమతి పాఠకులకు

## తెలుగు సాహితీ ప్రియులకు

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

## గత 3 సంవత్సరాలుగా

# సుమతి

## (సమగ్ర సకుటుంబ మాసపత్రికను)

మీ ప్రేమానురాగాలతో ఆదరాభిమానాలతో ఆదరిస్తున్నందుకు మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటూ

- ఎడిటోరియల్ బోర్డ్

## రచనలకు ఆహ్వానం

యువ రచయితలను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో కథలు, కవితలు, కార్టూన్లను, సమకాలీన వ్యాసాలను ఆహ్వానిస్తున్నాము. రచనలు తమ సొంతమేనని మరెక్కడా ప్రచురితం కాలేదని హామీ పత్రం తప్పని సరిగా జత చేయాలి.

రచనలన్నీ యునికోడ్ లో టైపు చేసి ఈ క్రింది ఇ మెయిల్ కు పంపగలరు

sumathi.kathalu2023@gmail.com

sumathi.kavitalu2023@gmail.com



## సుమతి పరివారం

# సుమతి

మాసపత్రిక

సంపుటి : 4 సంచిక:2

మే 2026



**సంపాదకురాలు**

అవుతు శ్రీవిద్య

**సహ సంపాదకులు**

శ్రీనివాస్ ఈదర

**ముఖచిత్రం**

మోక్ష

**గ్రాఫిక్స్**

జ్ఞానిక

చందా వివరాలు

సంవత్సర చందా రూ 500

ఐదేళ్ళ చందా రూ 2500

ప్రకటనలు , చందాలకు మరియు

అభిప్రాయాలు

పంపవలసిన చిరునామా

sumathi.salahaalu@gmail.com

ప్రచురణ

సుమతి పబ్లికేషన్స్

(RC NO.:538/2006)

హౌస్ నం :26 -46 -79

వేణుగోపాల నగర్ ,

గుంటూరు ,ఆంధ్రప్రదేశ్

## సంపాదకీయం

ఎండలు మండిపోతున్నాయి , మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రము మొత్తం 45 డిగ్రీల పైనే ఉంటున్నాయి. ఎండ తీవ్రత, వడదెబ్బ . నుంచి రక్షణ కోసం.. ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండలోకి వెళ్లడం మానుకోండి. దాహం వేయకపోయినా రోజంతా మంచినీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మరసం, పండ్ల రసాలు తాగుతూ ఉండాలి. బయట దొరికే కల్తీ ఆహారాలు, ఫ్రైడ్ ఫుడ్స్ తినవద్దు. త్వరగా చెడిపోతాయి కాబట్టి అప్పటికప్పుడు వండిన తాజా ఆహారాన్ని తీసుకోవాలి ఎండలో వెళ్లేటప్పుడు తప్పనిసరిగా గొడుగు, టోపీ, సన్ గ్లాసెస్ ఉపయోగించాలి.అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నపు ఎండలో బయటకు వెళ్లకండి.

మీ

**సుమతి**

### సుమతి – సుభాషితాలు

ఆకలి రుచి ఎరగదు

నిద్ర సుఖమేరగాదు

కోరిక సిగ్గెరగదు

# COGNIFUSE TECHNOLOGIES LTD

A Unit of SU-MATHI Group

## BECOME MASTER IN AI

### LEARN AI FULL STACK

01 Machine learning

02 Deep learning

03 Generative AI & LLMs

04 Agentic AI

05 Quantum Computing

06 Explainable AI (XAI)

💡 **Hands-on Experience** embedded in every course

📜 **Certification** awarded on project completion

| DURATION | MODE | FEE |
|---|---|---|
| 30 Days | Online<br>BATCH STARTS **July 10th** | Rs. 10000 |

**Timings: 6.30 PM to 8.00 PM**

**REGISTER NOW**

https://forms.gle/tmGrmzXsn8as3Msk9

Powered by COGNIFUSE TECHNOLOGIES LTD, A Unit of SU-MATHI Group

# ముఖచిత్ర కథ




మన సమాజంలో మాల్స్, హైపర్ మార్కెట్లు, సూపర్ బజార్లు ఆధునిక జీవనశైలికి ప్రతీకలుగా మారిపోయాయి. వెలుగులు, అలంకారాలు, పెద్ద ఎత్తున డిస్కౌంట్లు వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. కానీ ఆ కాంతుల వెనక ఒక చేదు వాస్తవం దాగి ఉంది.

ఈ సంస్థల్లో పనిచేస్తున్న సేల్స్ బాయ్స్, సేల్స్ గర్ల్స్‌కు ఉదయం నుండి రాత్రి వరకు ఎనిమిది నుంచి పది గంటల పాటు పూర్తిగా నిలబడి పనిచేయాల్సిన పరిస్థితి ఉంది. ఒకప్పుడు కస్టమర్లు లేని సమయంలో కూర్చునే స్టూల్స్ ఉండేవి. కానీ ఇప్పుడు ఆ సౌకర్యం కనుమరుగైపోయింది. కొంచం సేపు నిలబడి ఉన్నా కాళ్ల నొప్పి, నడుం నొప్పితో మనందరం బాధపడతాం. అయితే ప్రతిరోజూ గంటల తరబడి నిలబడే ఈ యువతీ యువకుల ఆరోగ్యం ఎలా ఉంటుందో ఊహించండి! కాళ్ల నొప్పులు, నడుం నొప్పి, రక్త ప్రసరణ సమస్యలు, మెడ సమస్యలు – ఇవన్నీ వారి జీవితంలో భాగమైపోయాయి.

వీరందరూ చుట్టుపక్కల గ్రామాల నుండి ఉపాధి కోసం నగరాలకు వస్తారు.పెద్ద పెద్ద మాల్స్, షాపుల్లో ఉద్యోగాలు సంపాదిస్తారు. వీరికి ఎలాంటి లేబర్ చట్టాలు వర్తించవు. మాల్, షాప్‌ల యజమానుల ఇష్టాఇష్టాలే తప్ప ఎలాంటి నియమ నిబంధనలు ఉండవు. ఉదయం నుండి రాత్రి వరకు నిలబడే ఉండాలి. కస్టమర్లు ఉన్నా లేకున్నా వీరు నిలబడే ఉండాలి. తక్కువ జీతాలకు గత్యంతరం లేకుండా ఈ పనులు చేయాల్సి వస్తోంది. కనీస మానవ హక్కులు, విశ్రాంతి హక్కులు, ఆరోగ్య పరిరక్షణ లేకుండా వారిని పనిచేయించడం అమానుషం.

“కూర్చునే హక్కు” కోసం పోరాటం.

కార్మికుల “కూర్చునే హక్కు” కోసం కేరళలో జరిగిన పోరాటం స్ఫూర్తిదాయకం.

ఈ ఉద్యమం 2007లో కోజికోడ్ నగరంలో ప్రారంభమైంది. అక్కడ ఒక షాపులో పనిచేసే 53 ఏళ్ల పాలితొడి విజి అనే మహిళ ఒకసారి టాయిలెట్‌కు వెళ్లాలని తన యజమానిని అడిగింది. కానీ యజమాని ఆమెకు “నీళ్లు తక్కువగా తాగు లేదా ఆపుకో”



అని అమానుషంగా సమాధానం ఇచ్చాడు. ఈ అవమానం విజ్జీని ఉద్యమ మార్గంలోకి నడిపించింది. షాపుల్లో పనిచేసే మహిళలకు కనీస టాయిలెట్ సౌకర్యం కూడా లేకపోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు, ముఖ్యంగా కిడ్నీ సమస్యలు, యూరినరీ ఇన్ఫెక్షన్లు వస్తున్నాయని ఆమె గమనించింది.

2010లో ఆమె "పెన్‌కూటు" అనే మహిళల సంఘాన్ని స్థాపించి, మహిళా ఉద్యోగుల హక్కుల కోసం పోరాటాన్ని ప్రారంభించింది. మొదట్లో వ్యాపార సంఘాలు ఈ డిమాండ్లను తీవ్రంగా వ్యతిరేకించాయి. "కూర్చోవాలంటే ఇంట్లో ఉండండి" లాంటి చౌకబారు వ్యాఖ్యలు చేసారు. అయినప్పటికీ విజ్జీ తన పోరాటాన్ని ఆపలేదు. 2014లో ఆమె కేరళ ప్రభుత్వం మహిళా కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదులు చేసింది. ఈ సమస్యపై దృష్టి సారించిన తర్వాత, 2018లో కేరళ ప్రభుత్వం చట్ట సవరణను తీసుకువచ్చి, 2019లో "కూర్చునే హక్కు"ను చట్టబద్ధం చేసింది.

ఈ పోరాటం ద్వారా ఒక సాధారణ సేల్స్ మహిళ కూడా పెద్ద మార్పు తీసుకురాగలదని నిరూపితమైంది. విజ్జి చేసిన కృషికి అంతర్జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు లభించింది. ఆ తర్వాత తమిళనాడులో కూడా సేల్స్ పర్సన్స్ కూర్చునే హక్కు చట్టంగా తీసుకొచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఇంతవరకు దీనిమీద ఎలాంటి చట్టమూ చెయ్యలేదు.

లేబర్ చట్టాలు — అమలు లోపం

కార్మికుల సంక్షేమం కోసం చట్టాలు ఉన్నా వాటిని పాటించే శ్రద్ధ యజమానులు చూపడం లేదు. లేబర్ డిపార్ట్‌మెంట్ కూడా ఇప్పటి వరకు ఈ అంశంపై స్పష్టమైన చర్యలు తీసుకున్నట్లు ఎక్కడా కనబడటం లేదు. ఈ అన్యాయంపై మనమందరం స్వరం విప్పాలి. షాపింగ్‌కి వెళ్లినప్పుడు వారిని గమనించాలి, వారిపట్ల సానుభూతి చూపాలి. సోషల్ మీడియా, పత్రికలు, టీవీ చర్చల ద్వారా సమస్యను ముందుకు తేవాలి. మాల్స్, షాపుల్లో కూర్చునే సౌకర్యాలు తప్పనిసరి చేయాలి. ముఖ్యంగా వారి కోసం టాయ్‌లెట్‌లు ఏర్పాటు చేయాలి. షిఫ్టు విధానం, విశ్రాంతి విరామాలు అమలు చేయాలి.

అపాయింట్మెంట్ ఆర్డర్లు, స్పష్టమైన ఉద్యోగ నియమాలు ఇవ్వాలి. లేబర్ డిపార్ట్‌మెంట్ తక్షణమే విచారణ చేసి తగిన ఆదేశాలు జారీ చేయాలి.

ముగింపు: మెరిసే మాల్స్ వెనుక వేలాది మంది యువజీవితాలు నలిగిపోతున్నాయి.. వారికి కనీస మానవ హక్కులు, ఆరోగ్య హక్కులు కల్పించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చూపుతోంది. కేరళలో విజ్జి ప్రారంభిన లాంటి ఉద్యమం ఇక్కడ కూడా మొదలయ్యేలా మనం వారికి తోడ్పడగలిగితే బావుంటుంది.

★★★

ఈ నెల కవిత

# జగద్గురువులొస్తున్నారు జాగ్రత్త

పల్లకీలలో తప్ప ప్రయాణం చేయరు
ధనవంతుల మేడల్లోతప్ప పూరిగుడిశెల ఊసెత్తరు
కాళ్లుండీ కుంటివాళ్లు
మనుషుల బుజాల్ని తప్ప యింకేమీ ఎక్కరు
కాషాయాంబరాలు మానరు
ఆధ్యాత్మిక చింత పేర
నవీన పతివ్రతల్ని పావనం చెయ్యందే వదలరు

ఎవరయ్యా ఎవరీ రసరాట్టులు
బతుకంతా మోసంతో గతికి గతికి
జనాన్నీ జాతి నరనరాన్నీ మతమౌఢ్యానికి తీర్చితీర్చి
వయసులో నానాపాయసాలూ మరిగి మరిగి
కొవ్వెక్కిన పిట్టగూళ్ళ తలబుట్టల బాబాలే
చక్రవర్తుల్లా ఊరేగే జగద్గురు సాముల్లారే
ఈ కుష్ఠు వ్యవస్థకు మూలవిరాట్టులు

చీకటి బజారు జలగల్ని
రాజకీయ బొద్దింకల్ని
పదవీ మదాంధుల్ని
సాహిత్య వందిమాగధుల్ని
అభయహస్తంతో కాపాడే కంకణం కత్తుకున్నారు
నిర్వీర్యాన్ని దేశం నలుమూలలా
కాలవలనిండా పారిస్తున్నారు
భయంకర కుష్ఠు సంస్కృతిని దేశమంతా పంచుతున్నారు

నమ్మకు ఈ మతాల సుఖరోగుల్ని
వర్ణాశ్రమధర్మ ద్వేషాలు రేపే అడ్డగాడిదల్ని
బహిరంగంగా సభల్లో వ్యభిచరించే ఆబోతుల్ని
రంకూ బొంకూ పురాణాల బంకును
వేదికలెక్కి కుక్కల్లా కక్కే వెధవల్ని
మన్నించకు

మనిషిని ఏనాడో మరచిపోయి
మంచితనాన్ని అంటరానితనంగా ఎంచే తుచ్ఛులకు
చిలకజోస్యాల పిలకగుళ్ళు
వంటింటి కుందేళ్ళు
పట్టెనామాల పొట్టేళ్ళు
బీళ్ళగోచీ బల్లులు
జందెంపోగుల పందులు
బ్రహ్మరథం పదుతుంటే
కళ్ళుండీ కంటూనే
చెవులు పోటెక్కేట్టు వింటూనే
కదలకుండా మౌనంగా నిలబడకు.

దేవుళ్ల దేవులాటలో
మహామహా మాయల నాయాళ్ళ సన్నాసుల
జోగుల మోజుల్లో
పడిపోయిన దేశాన్ని
భవిష్యత్కాలాన్ని
కాపాడడానికి నడుంకట్టు

పాతిపెట్టు
మైలురాయివేకాదు
మంచికి పతాకాన్నెత్తే మనిషినని
మరోసారి రుజువు చెయ్యి

## చెరబండ



# ఫోర్ సీస్ ఇనిషియేటివ్

ఇరాన్ యుద్ధ ప్రభావం, హోర్ముజ్ జలసంధి మూసివేత ముప్పుతో మిడిల్ ఈస్ట్ సతమతమవుతున్న నేపథ్యంలో సిరియా ఒక ప్రతిష్టాత్మకమైన ప్రతిపాదనను ముందుకు తెచ్చింది.

ప్రపంచ ఇంధన, వాణిజ్య రవాణాకు తాను ఒక సెంట్రల్ కారిడార్‌గా వ్యవహరించగలనని సిరియా పేర్కొంటోంది.

ఏప్రిల్ 17న తుర్కియేలో జరిగిన అంటాల్యా డిప్లొమసీ ఫోరంలో, ఆ తర్వాత కొన్ని రోజులకు సైప్రస్‌లో జరిగిన యూరోపియన్ యూనియన్ నేతల సమావేశంలో సిరియా అధ్యక్షుడు అహ్మద్ అల్-షరా ఈ ప్రతిపాదన చేశారు.

తమ దేశ భౌగోళిక వ్యూహాత్మక స్థితిని ఉపయోగించుకుని ఇంధన, వస్తు రవాణాకు ఒక ప్రత్యామ్నాయ మార్గంగా మారాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

ఈ మార్గం గల్ఫ్ దేశాలను తుర్కియేతో అనుసంధానించడమే కాకుండా, మధ్యధరా సముద్రానికి సురక్షితమైన యాక్సెస్ అందిస్తుందని పేర్కొన్నారు. అయితే, సిరియా ప్లాన్‌కు పలు ఇతర ప్రాజెక్టుల నుంచి గట్టి పోటీ ఎదురయ్యే అవకాశం ఉంది. వాటిలో భారత్ ప్రతిపాదించిన ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరప్ ఎకనామిక్ కారిడార్ (ఐఎంఈసీ) కూడా ఒకటి.

ఈ ప్లాన్‌ను ముందుకు తీసుకెళ్లడానికి సిరియా ప్రభుత్వం రెండు ప్రధాన కార్యక్రమాలు.. ఫోర్ సీస్ (నాలుగు సముద్రాల) ఇనిషియేటివ్ ప్రాజెక్ట్, 4+1 ప్లాన్‌లను ప్రోత్సహిస్తోంది.

ఈ రెండు కార్యక్రమాలు ఆశాజనకంగా, వీటి ముందు భారీ సవాళ్లు కూడా ఉన్నాయి.

# నడుస్తున్న చరిత్ర

'ఫోర్ సీస్' ఇనిషియేటివ్ ప్రాజెక్ట్. దీనిని 'నైన్ కారిడార్స్ ఇనిషియేటివ్' అని కూడా పిలుస్తారు. ఇది గల్ఫ్, మధ్యధరా సముద్రం, కాస్పియన్ సముద్రం, నల్ల సముద్రాలను ఒకదానితో ఒకటి అనుసంధానించే ఒక సమగ్ర రవాణా, ఇంధన నెట్‌వర్క్‌కు సంబంధించిన ప్రతిపాదన.

ప్రాంతీయ వాణిజ్యం, ఇంధన రవాణాకు సిరియా, తుర్కియేలను ప్రధాన కేంద్రాలుగా నిలబెట్టడం దీని లక్ష్యం.

ఏప్రిల్ 24న సైప్రస్‌లో జరిగిన సమావేశంలో షరా ఈ ప్రణాళికను గట్టిగా సమర్థించారు. కాగా సిరియా విదేశాంగ మంత్రి అసాద్ అల్-షిబానీ తన తుర్కియే పర్యటనలో దీనిని ద్వైపాక్షిక వ్యూహాత్మక సహకారంలో ఒక కొత్త దశకు ప్రారంభంగా అభివర్ణించారు.

అరబ్ ప్రాంతంలో ప్రాచుర్యం పొందిన సౌదీ వార్తా సంస్థ అల్-మజల్లా సేకరించిన ఒక పత్రంలో, సిరియాను ప్రపంచ ఇంధన రవాణాకు ప్రధాన ట్రాన్సిట్ కేంద్రంగా మార్చాలనే అమెరికా ప్రతిపాదనకు సంబంధించిన ముసాయిదా ఉంది.

ఈ ముసాయిదా రూపకల్పన బాధ్యతను సిరియాలోని అమెరికా రాయబారి టామ్ బరాక్‌కు అప్పగించారు.

అల్-మజల్లా ప్రకారం.. గల్ఫ్, ఇరాక్ చమురు క్షేత్రాలను మధ్యధరా సముద్ర తీరంలోని ఓడరేవులకు, ఆపై యూరప్‌కు అనుసంధానించడానికి ప్రస్తుతం ఉన్న, ప్రతిపాదిత పైప్‌లైన్ల భారీ నెట్‌వర్క్‌ను పునరుద్ధరించడం, విస్తరించడంపై ఈ ప్రణాళిక దృష్టి పెడుతుంది.

కిర్కుక్-బనియాస్ చమురు పైప్‌లైన్‌ను పునరుద్ధరించడానికి 36 నెలల్లో సుమారు 4.5 బిలియన్ డాలర్ల (సుమారు రూ.37,800 కోట్లు) ఖర్చు అవుతుందని, దీని ద్వారా సిరియా ట్రాన్సిట్ ఫీజు రూపంలో ఏటా సుమారు 200 మిలియన్ డాలర్ల (సుమారుగా రూ.1,680 కోట్లు) ఆదాయాన్ని పొందుతుందని అల్-మజల్లా పేర్కొంది.

అరబ్ గ్యాస్ పైప్‌లైన్‌ను ఈజిప్ట్ నుంచి సిరియా మీదుగా తుర్కియే వరకు విస్తరించే ప్రణాళిక కూడా ఉందని అల్-మజల్లా తెలిపింది.

దీనితో పాటు, ప్రతిపాదిత ఖతార్-తుర్కియే గ్యాస్ రూట్ ప్రణాళిక కూడా ఉంది. దీని ద్వారా ఖతార్ గ్యాస్‌ను జోర్డాన్, సిరియా మీదుగా తుర్కియేకి, అక్కడి నుంచి యూరప్‌కు పంపిస్తారు.

ప్రాంతీయ ఇంధన ట్రాన్సిట్ కేంద్రంగా తనను తాను నిలబెట్టుకోవాలనే సిరియా ప్రయత్నాలలో భాగంగా, అక్కడి ప్రభుత్వం 2026 మార్చి నెలలో 4+1 ప్లాన్‌ను ప్రతిపాదించింది.

సంప్రదాయ సముద్ర మార్గాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తూ సమీకృత, సురక్షితమైన భూతల ఇంధన కారిడార్లను ఏర్పాటు చేయడం ఈ ప్రణాళిక ప్రధాన ఉద్దేశం.

సిరియా ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ సలహాదారు ఒసామా అల్ ఖాదీ 'అల్ అరబీ అల్ జదీద్' వెబ్‌సైట్‌తో మాట్లాడుతూ.. 'ఫోర్ సీస్' ప్రాజెక్ట్ ప్రాంతీయ జలమార్గాలను అనుసంధానిస్తే, 4+1 ప్లాన్ ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలను పరస్పరం అనుసంధానిస్తుందని తెలిపారు.

ఇది సిరియాను సముద్ర, భూతల, రైలు మార్గాలతో కూడిన బహుముఖ నెట్‌వర్క్‌కు కేంద్ర బిందువుగా మారుస్తుంది.

ఈ రెండు ప్రాజెక్టులు ఒకదానికొకటి కాంప్లిమెంటరీగా

# నడుస్తున్న చరిత్ర

ఉంటూ, ప్రాంతీయ స్థిరత్వం, అభివృద్ధి అనే ఉమ్మడి లక్ష్యాలను బలోపేతం చేస్తాయని అల్ ఖాదీ పేర్కొన్నారు.

అల్ ఖాదీ సహా పలువురు నిపుణుల అంచనాల ప్రకారం, 4+1 ప్రాజెక్టుల మొత్తం వ్యయం సుమారు 50 బిలియన్ డాలర్ల (దాదాపు నాలుగు లక్షల ఇరవై వేల కోట్ల రూపాయలు) వరకు ఉండవచ్చు.

సిరియా ప్రతిపాదిత ప్రాజెక్టుల పట్ల ఆకర్షణ, ఆశావాదం ఉన్నప్పటికీ, వీటి ముందు సంక్లిష్టమైన సవాళ్లు కూడా ఉన్నాయి.

తుర్కియే, మధ్యప్రాచ్య వ్యవహారాల నిపుణులైన జర్నలిస్ట్ సార్కిస్ కాస్సార్జియాన్ 'యూరోన్యూస్'తో మాట్లాడుతూ ఇటువంటి ప్రతిపాదనలు కొత్తవేమీ కావని, సౌదీ అరేబియా, ఇజ్రాయెల్, తుర్కియే వంటి దేశాలకు ఉన్న మౌలిక సదుపాయాలు, స్థిరత్వం, భౌగోళిక ప్రయోజనాలు సిరియాకు లేవని పేర్కొన్నారు.

భద్రత, పరిపాలనకు సంబంధించిన లోటుపాట్లు ఇప్పటికీ ప్రధాన అడ్డంకులుగా ఉన్నాయని, సిరియా రాజకీయ, సంస్థాగత బలహీనతలు పునర్నిర్మాణం,




తన రాజకీయ, సంస్థాగత బలహీనతలను సిరియా అధిగమించగలదా? ఏళ్ల తరబడి సాగిన సంఘర్షణల వల్ల ధ్వంసమైన మౌలిక సదుపాయాలను పునర్నిర్మించగలదా? అలాగే భారీ ఆర్థిక, భద్రతా, భౌగోళిక రాజకీయ ఆంక్షల మధ్య తన మార్గాన్ని సుగమం చేసుకోగలదా?అనే అంశాలపైనే వీటి ఆచరణాత్మకత ఆధారపడి ఉంటుంది.

అభివృద్ధి మార్గంలో అతిపెద్ద ఆటంకాలని సార్కిస్ కాస్సార్జియాన్ చెప్పారు.

సిరియా పెట్రోలియం ఇంజినీర్ ఘస్సాన్ అల్-రాయ్ కూడా యూరోన్యూస్‌తో మాట్లాడుతూ, 2011లో అంతర్యుద్ధం ప్రారంభం కాకముందు పనిచేసిన పైప్‌లైన్ నెట్‌వర్క్ భాగాలను మరమ్మతు చేయవచ్చని లేదా వాటిని విస్తరించవచ్చని తెలిపారు.

# నడుస్తున్న చరిత్ర

అయితే, ఏ రకమైన పునర్నిర్మాణమైనా ఆర్థిక వనరులు, భద్రతా పరిస్థితులపైనే ఆధారపడి ఉంటుందని ఘస్సాన్ అల్-రాయ్ స్పష్టం చేశారు.

ఏళ్ల తరబడి సాగిన పోరాటం కారణంగా నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత కూడా ఏర్పడిందని ఆయన వివరించారు.

సిరియా అంతర్గత సరిహద్దులే కాకుండా, సరిహద్దు దాటి భారీ స్థాయిలో రైలు, రోడ్డు, పైప్‌లైన్ నెట్‌వర్క్‌ల నిర్మాణానికి ఆర్థిక, రాజకీయ సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంది. వీటిని మారుతున్న ప్రాంతీయ సమీకరణాలు మరింత సంక్లిష్టం చేస్తున్నాయి.

సిరియా ఆర్థిక వ్యవహారాల నిపుణులు సల్మాన్ అల్ హకీమ్ లెబనాన్ వార్తాపత్రిక 'అన్నహర్'తో మాట్లాడుతూ, అతిపెద్ద సవాలు నిధుల సమీకరణేనని, ఎందుకంటే ఏ ఒక్క దేశం కూడా సొంతంగా ఇంత ఖర్చును భరించలేదని అన్నారు.

సిరియా ఆర్థికవేత్త జియాద్ అర్బాష్ అంచనా ప్రకారం, ఈ మార్గాల నిర్మాణం, అప్‌గ్రేడ్ చేయడానికి 10 నుంచి 15 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ ఖర్చు అవుతుంది.

దీని కోసం ఉన్నత స్థాయి ప్రాంతీయ సమన్వయం, కారిడార్ అంతటా భద్రత అవసరం. ముఖ్యంగా సిరియాలోని అంతర్యుద్ధ ప్రభావిత ప్రాంతాలలో ఇది చాలా ముఖ్యం.

గ్యాస్ పైప్‌లైన్ ప్రతిపాదనపై అర్బాష్ మాట్లాడుతూ దానికయ్యే భారీ వ్యయం, మార్గం పొడవు, అరబ్-తుర్కియే దేశాల మధ్య సహకారాన్ని ప్రస్తావించారు.

ఇప్పటికే యూరప్‌కు గ్యాస్ సరఫరా చేస్తున్న రష్యా, అజర్‌బైజాన్, అల్జీరియా నుంచి దీనికి తీవ్రమైన పోటీ ఎదురవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రత్యామ్నాయ ఆర్థిక కారిడార్లను నిర్మించే ప్రణాళికలను ప్రతిపాదిస్తున్న ఇతర దేశాల కార్యక్రమాల నుంచి సిరియా ప్లాన్‌కు గట్టి పోటీ ఎదురవుతుంది.

ఆ ప్రణాళికలలో సిరియాను పరిగణనలోకి తీసుకోలేదు.

వీటిలో అత్యంత ముఖ్యమైనది ప్రతిపాదిత ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరప్ ఎకనామిక్ కారిడార్ (ఐఎంఈసీ).

2023 సెప్టెంబర్‌లో జరిగిన జీ20 శిఖరాగ్ర సమావేశం సందర్భంగా ఐఎంఈసీ గురించి చర్చ మొదలైంది.

అత్యాధునిక రవాణా, డిజిటల్, ఇంధన మౌలిక సదుపాయాల ద్వారా భారత్, మిడిల్ ఈస్ట్, యూరప్‌లను అనుసంధానించడం ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశం.

భారతదేశం సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, అమెరికాతో పాటు కీలక ఐరోపా దేశాల మద్దతుతో ఐఎంఈసీని చైనా 'బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్'కు ప్రత్యామ్నాయంగా ప్రవేశపెట్టింది.

ఈ ప్రతిపాదిత కారిడార్ భారత్ నుంచి యూఏఈ వరకు ఉన్న సముద్ర మార్గాన్ని, అలాగే సౌదీ అరేబియా, జోర్డాన్ మీదుగా ఇజ్రాయెల్‌లోని హైఫా ఓడరేవు వరకు వెళ్లే రైలు మార్గంతో కలుపుతుంది. అక్కడి నుంచి సరుకులను యూరప్‌కు రవాణా చేస్తారు.

★★★★



# అంతర్నేత్రం



## "పేరు ప్రతిష్టలు .."

మనిషి జీవితంలో " పేరు ప్రతిష్టలు "
అనే విషయలు చాలా మందికి ముఖ్యమైపోతుంది.

నాకు విలువ రావాలి
గౌరవం రావాలి,
పేరు రావాలి,
గుర్తింపు రావాలి అని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు.
కానీ ఒక నిజం చాలా మందికి అర్థం కావడం లేదు

పేరు అనేది మనం వెంబడించేది కాదు,
మనం చేసే పనులే సృష్టించేది. మంచి పేరు చెడ్డ పేరు
పని చేసేది పేరు వచ్చేది

ఉదాహరణ

సత్యహరిచంద్రుడు
ఆయన సత్యం కోసం ఎన్నో కష్టాలు పడ్డాడు.
ఆయన లక్ష్యం పేరు కాదు సత్యం.
కానీ ఆ సత్యమే ఆయనకు శాశ్వతమైన పేరు ఇచ్చింది.

ఆయన ఈ పేరు వస్తుందని కలలో కూడా అనుకోలేదు
ఆయన సత్యాన్ని ఆచరించాడు సమాజం ఆయనకు
సత్య హరిశ్చంద్రుడు అని నామకరణం చేశారు అంతే

కర్ణుడు
ఆయన ఎప్పుడూ ఇవ్వడమే తెలుసుకున్నాడు.
ఆయన "నాకు పేరు రావాలి" అని దానం చేయలేదు.
కానీ ఆయన దానం ఆయన పేరును చరిత్రలో
నిలిపింది.
కర్ణుడు కూడా పేరు రావాలని దానం చేయలేదు ఆయన
యదార్థంగా దానం చేశాడు కనుక సమాజం ఆయనకు
దాన కర్ణుడు అనే నామకరణం చేసింది

ధర్మరాజు
ధర్మం పాటించడం ఆయన స్వభావం.
ఆ స్వభావం వల్లే ఆయనకు "ధర్మరాజు" అనే పేరు
వచ్చింది.
ధర్మరాజు కూడా ఏనాడు ఈ పేరు వస్తుందని
అనుకోలేదు ఆయన ధర్మాన్ని ఆచరించాడు కనుక
ధర్మాన్ని పాటించాడు కనుక ఆయన ధర్మరాజు
అనే పేరు సమాజం నామకరణం చేసింది ఇవన్నీ
అనుకోలేదు అనుకోకుండా వచ్చినవే

అలాగే చెడు పనులు చేసే వారు కూడా చెడు పేరు
వస్తుంది వారు కూడా చెడి పేరు వస్తుందని చేయరు
వారు చేసే పనుల వల్ల వారికి చెడు పేరు వస్తుంది అది
శాశ్వతంగా సమాజంలో నిలిచిపోతుంది

పలాన వ్యక్తి దొంగ అని
పలాన వ్యక్తి లంగా అని
పలాన వ్యక్తి వ్యభిచారిని అని
పలాన వ్యక్తి వ్యక్తి మోసగాడు అని
పలాన వ్యక్తి అబద్దాలకోరు అని
సహజంగా మీరు అనుకోరు ఇలా పేర్లు వస్తుంది అని
వారు చేసే పనుల వల్ల సమాజం వారికి నామ కారణాలు
చేస్తుంది

చెడు పని చెడు పేరు అంతే

దొంగతనం చేసే వాడికి "దొంగ" అనే పేరు వస్తుంది
అబద్ధాలు చెప్పే వాడికి "అబద్ధకోరు" అనే పేరు

వస్తుంది
మోసం చేసే వాడికి "మోసగాడు" అనే పేరు వస్తుంది
వాళ్లు ఆ పేరు కోసం చేయరు
వాళ్లు చేసే పనులే ఆ పేరును తెస్తాయి.

సమాజం ఎలా తీర్పు ఇస్తుంది?
మనిషిని సమాజం మాటలతో కాదు,
అతని ప్రవర్తనతో కొలుస్తుంది.

ఒక మహిళ మంచిగా జీవిస్తే "పతివ్రత" అని గౌరవిస్తారు
ఒక వ్యక్తి న్యాయంగా ఉంటే "మంచివాడు" అంటారు
ఒక నాయకుడు నిజాయితీగా ఉంటే ప్రజలు గౌరవిస్తారు

అలాగే:

మార్గం తప్పితే పేరూ మారుతుంది
ప్రవర్తన మారితే గౌరవం కూడా మారుతుంది

ముఖ్యమైన సూత్రం

"పేరు అనేది ఫలితం.... పని అనేది కారణం"

"పేరు కోసం పని చేస్తే అది నటన అవుతుంది
పని నిజంగా చేస్తే పేరు సహజంగా వస్తుంది"

జీవితానికి మార్గదర్శకం
పేరు గురించి ఆలోచించకండి
పని గురించి ఆలోచించండి

ఇతరులు ఏమనుకుంటారో కాకుండా
మనము ఏమి చేస్తున్నామో చూడాలి

మనిషి పేరు అతడిని గొప్పవాడిని చేయదు,
అతని పని అతడిని గొప్పవాడిని చేస్తుంది.

పేరు రావాలంటే ప్రయత్నించాల్సిన అవసరం లేదు
మన పని సరిగా ఉంటే, పేరు మన వెంట వస్తుంది.

.
ఏ పేరు అయినా శాశ్వతంగా నిలుస్తుంది
మనం చేసే పనుల వల్ల వచ్చే పేరు

అది మంచిది అయితే మంచి
చెడు అయితే చెడు

చెడు పేరు కూడా శాశ్వతంగా నిలుస్తుంది
మంచి పేరు కూడా శాశ్వతంగా నిలుస్తుంది

ఏ పేరు రావాలన్నా మన ప్రవర్తన మీదే ఆధారపడి ఉంటుంది.
."★★★

# అవి-ఇవి









ఎండా కాలం లో చలివేంద్రాలు ఏర్పాటు చెయ్యటం , రోడ్ల మీద గ్రీన్ మాటలు పరవటం వంటివి చేస్తుంటారు ఎక్కడైనా . కాని నిజమో అబద్ధమో కాని , ఎండాకాలం ఎండా వేడికి తట్టు కోలేక ఇలా ఊరంతా ఫన్లను వేలాడదీశారు పిపారియ మునిసిపాలిటీ వాళ్ళు . వింతగా లేదు

శృంగార
కథ



బహుమతి పొందిన శృంగార కథ

# *అనగనగా ఓ వెన్నెల రాత్రి*

**తుపాకుల వెంకటేశ్వర్లు**

శేఖర్ బ్యాంకు ఉద్యోగి. చాలా రోజుల నుండి మనోహర పురంలో ఉన్న నానమ్మను చూడాలని అనుకొని, నాలుగు రోజులు సెలవు తీసుకొని, నాయనమ్మ ఊరికి బయలుదేరాడు. అది పల్లెవెలుగు బస్సు. ఫ్రీ బస్సు అయినందున అంతా ఆడవాళ్లే ,బస్సు నిండా ఆడవాళ్లే ఉన్నారు. శేఖర్ ఆ బస్సు ఎక్కడం తప్పనిసరి. లేదంటే తర్వాత బస్సు నాలుగు గంటల తర్వాతే.లోపలికి అతి కష్టం మీద వెళ్ళాడు ఆడవాళ్ళ మధ్యలో రాసుకుంటూ. ఎక్కడైనా ఒక సీటు మిగిలిఉందా?అని బస్సంతా కళ్ళు తిప్పి తిప్పి చూశాడు శేఖర్.

బస్సులో మగవాళ్ళు అక్కడక్కడా కనిపిస్తున్నారు. స్టాండింగ్ లో నిలబడ్డాడు శేఖర్. శేఖర్ వెనుక ఓ అందమైన అమ్మాయి నిలబడి వుంది. డ్రైవర్ బ్రేక్ అప్లై చేసినప్పుడు ఆ అమ్మాయి ఎద సంపద శేఖర్ వీపును తాకుతూవుంది .నరాలు జివ్వుమన్న సన్నివేశం ఒకటి రెండు సార్లు మెల్లగ వెనక్కి. తిరిగి చూశాడు. ఎవరోగానీ, ఆ అమ్మాయి చాలా అందంగా ఉంది. ఈ అమ్మాయిది మా నాయనమ్మ ఊరే అయితే బాగుంటుందని మనసులో అనుకుంటూ వుంటే అంతలోనే కండక్టర్ టికెట్ ,...

టికెట్ అంటు శేఖర్ దగ్గరకు వచ్చాడు. వెంటనే "మనోహర పురం సార్ "అంటూ ఆధార్ కార్డు చేతికిచ్చింది. కండక్టర్ చెక్ చేసి, తిరిగి ఆ అమ్మాయికే ఇచ్చాడు. శేఖర్ మనసులో ఏదో తెలియని ఆనందం.

కథ

అంతలో "టికెట్ సార్ "అని అరిచాడు. టికెట్ తీసుకున్నాడుశేఖర్. . ఆ అమ్మాయి నాతో మాటలు కలిపింది. ఆ అమ్మాయిది నాయనమ్మ పక్కిల్లే. ఆ అమ్మాయి పేరు శిరీష. బ్యాంక్ ఉద్యోగి అనగానే శేఖర్ మనసులో మరింత చెప్పలేని ఆనందం. అమ్మాయి ఇంకా చలాకీగా మాట్లాడుతూ ఉంటే, శేఖర్ కళ్ళు ఆ అమ్మాయి ముఖంకేసే తేనెటీగల్లా తిరుగుతూ ఉన్నాయి. ఇద్దరి వివరాలు ఒకరినొకరు తెలుసు కున్నారు. రెండు పల్లెలు దాటిపోయింది బస్సు. కానీ రష్ ఏమాత్రం తగ్గలేదు. రష్ ఉంటేనే బాగుంటుందని మనసులో మరింత ఆనందపడ్డాడు శేఖర్.అప్పుడప్పుడు డ్రైవర్ బ్రేక్ వేసినప్పుడు, ఇద్దరూ మరింత దగ్గర కావడం జరిగేది. శేఖర్ ఆ అమ్మాయి అందాన్ని అట్లాగే చూస్తుండిపోయాడు. కొద్ది క్షణాల్లోనే మనోహర పురం స్టేజి వచ్చింది. ఒక్క క్షణం మనసులో బాధ పడ్డాడు శేఖర్,అప్పుడే స్టేజ్ వచ్చినందుకు.

ఇద్దరూ మాట్లాడుతూ ఎవరిండ్లకు వారు చేరుకున్నారు. తీరా చూస్తే ఇద్దరి ఇండ్లు పక్కపక్కనే ఉన్నాయి శేఖర్ లో మరింత ఆనందం తొంగి చూసింది. అన్ని మాటలు మాట్లాడినా తన ఫోన్ నెంబర్ తీసుకోవడం మర్చిపోయాడు.

చాలా రోజుల తర్వాత చూస్తున్న నాయనమ్మను చూసి, "ఎలా ఉన్నావు నాయనమ్మా "అని ఆప్యాయంగా కౌగిలించుకున్నాడు శేఖర్. కుశల ప్రశ్నలు వేసుకున్నారు ఇద్దరూ.

"తాతగారు ఎక్కడ "అడిగాడు శేఖర్

"పొలం కాడికి పోయాడు వస్తాడులేరా. నువ్ కాళ్ళు, చేతులు కడుక్కురా, అన్నం పెడ్తా "అంటూ వంట గదిలోకి పోయింది .

శేఖర్ తాతగారు ఇంటికి వచ్చారు భోజనం అయ్యింది. శేఖర్ మనసు మాత్రం శిరీష ఆలోచనలలో తిరుగుతోంది.తాతగారితో మాటలు కలిపి శిరీష తన మరదలని తెలుసుకున్నాడు.

వాళ్ళ మధ్య బంధం లేదని తెలుసుకున్న శేఖర్ ఎటుతిరిగి మరల వాళ్ళ మధ్య బంధాలను కలపాలనుకొన్నాడు. ఆరు నూరైనా నూరు ఆరైనా శిరీషనే పెళ్లి చేసుకోవాలనుకొన్నాడు శేఖర్. సాయంత్రం ఐదుఅయింది. పెరటి వైపు నుంచి చల్లటి గాలి వస్తుంటే నాలుగు అడుగులు వేశాడు. పక్కింటి పెరట్లో బట్టలు ఆరేస్తూ ఉంది. అదే సమయంలో. శిరీషకూడా శేఖర్ ఆలోచననే ఏకీభవిస్తూ శేఖర్ తన బావ అని తెలుసుకుంది .

శేఖర్ శిరీష వైపే చూస్తూ ఉండగా ఆమె పైట చెంగు జారింది .రవిక బిగువు నుండి చనుద్వయం బయటకు చొచ్చుకొని వచ్చి కనిపిస్తున్నాయి. నడుం వొంపు మడతలు సన్నగా స్పష్టంగా కన్పిస్తున్నాయి.

"శిరీ "అని పిలిచాడు కలుపుగోలుగా

"ఏం నీ పెళ్ళాన్నా అట్ల పిలుస్తున్నావు దగ్గరకు వచ్చింది,పైట సర్దుకోకుండానే

"లేదు లేదు నా మరదలువనీ "అంటూనే

శేఖర్ చూపు ఆమె గుండె గుబ్బల్లోకి దూసుకపోయింది. చుట్టూ చూశారు ఇద్దరు .

ఎవరూ లేరని గమనించి మరింత దగ్గరగా చేరి చేతులు నలుపుకున్నారు. వారి మధ్యలో ఓ నాలుగు అడుగుల పుల్లల గోడ అడ్డం .మెడ వంపులో మెల్లగా నిమిరాడు. శిరీష మత్తుగ కళ్ళు మూసుకొంది. రెండు అరచేతులతో చెంపలను తాకుతూ దగ్గరకు తీసుకుని నుదుటిపై ముద్దును పెట్టాడు

"బావా "అని మూల్గింది.

మరో ముద్దు ఆమె ఎర్రటి పెదవులను తాకింది మరికొంత దగ్గరకు జరిగింది శిరీష.

పొంగుకొస్తున్న ఎద లోతులో శేఖర్ మరో ముద్దు తాకించాడు.

అంతలో ఏదో చప్పుడు కావడంతో ఇద్దరూ దూరం జరిగారు.

:రాత్రికి "అడిగాడు శేఖర్

"సరే బావా "అంటూ సిగ్గుపడుతూ వెళ్ళింది లోపలికి.

రాత్రి భోజనం ముగించాడు త్వరగా. పెరట్లో మంచం వేసుకున్నాడు. పైరగాలి మెల్లగా, సన్నగా హాయిగా వీస్తోంది. పున్నమి చంద్రుడు పాల వెన్నెలను కురిపిస్తున్నాడు. మంచంపై పడుకొని చందమామ కదలికలను చూస్తున్నాడు.ఆకాశం నిర్మలంగా ఉంది. అంతలో ఏదో శబ్దం వినపడడంతో ప్రక్కకు తిరిగి చూశాడు శేఖర్. హంసలా నడుస్తూ వస్తోంది శిరీష. పల్చని చీరలో పాలరాతి బొమ్మలా వుంది. తను ఒక మంచం వాల్చుకొంది. ఆ పల్చటి శాటిన్ చీరలో శిరీష అందాలు చక్కగా కనిపించాయి,శేఖర్ కు. శిరీష అందాలను ఆరబోసి పడుతోంది మంచంపై. శేఖర్ మెల్లగా లేచి, కర్ర గోడను తీసి శిరీష దగ్గరకు చేరి, తల నుండి పాదాల దాకా ఒక్క చూపు విసిరాడు. వెన్నెలలో అందాలు మరింతగా మెరుపులు గుప్పిస్తున్నాయి. శేఖర్ మెల్లగా శిరీష పాదాలను ముని వేళ్ళతో గీరాడు . శిరీష మంచం మీద మెలికలు తిరుగుతూ ఉంది. మెల్లగా జరుగుతూ నడుందగ్గరకు చేరుకున్నాడు శేఖర్. ఆ సన్నని నడుము మడతలను సున్నితంగా స్పృశించాడు. చిన్నగా లోతుగా ఉన్న నాభిలోకి తొంగి చూస్తూ తన పెదవులతో ఓ ముద్దు ముద్రను వేశాడు. శిరీష తన్మయత్వంతో మరింత మెలికలు తిరిగింది. కళ్ళు మత్తుగా వాలిపోతున్నాయి. శేఖర్ రెండు చేతులు శిరీషానడుమును చుట్టేశాయి. శిరీష తన రెండు చేతులతో శేఖర్ ను పైకి లాక్కుని, గట్టిగా హత్తుకుంది. శిరీష రెండు మెత్తని చనుగుబ్బలపై వాలిపోయాడు శేఖర్. శిరీష పెదవులు తేనెలూరి ,తేమగా ఉన్నాయి. ఆ తడి పెదవులతో శేఖర్ ముఖాన్ని ముద్దులతో ముంచెత్తింది. ఒకరినొకరు గట్టిగా హత్తుకున్నారు,గాలి కూడా చొరవడనంత.

శేఖర్ కూడా శిరీష ముఖాన్ని ముద్దులతో ముంచెత్తాడు. చలి పెట్టేంత గాలి వీస్తున్నా ఇద్దరి వొళ్లంతా చెమటలతో తడిసిపోయాయి.

ఒకవైపు భయం కూడా వాళ్ళను వెంటాడుతోంది, ఇంట్లో వాళ్ళు ఎవరైనా చూస్తారేమోనని.. వాళ్ళిద్దరూ శృంగారంలో పతాక స్థాయికి ఛేరుకున్నారు శేఖర్ చేతులు శిరీషను ఎక్కడెక్కడో తాకుతూ నలుపుతున్నాయి.

శిరీష పూవు మరియు శేఖర్ అంగము శృంగారం కోసం తహతహలాడాయి. వెంటనే వారికి హద్దులు గుర్తొచ్చాయి. అప్పటికే ఇద్దరిలో శృంగార రసాలు కారి ఆ ప్రాంతాలను తడిపి ముద్ద చేశాయి.!! అప్పటికే నడిఝాము దాటి పోయింది. ఇద్దరూ విడిపోయి ఎవరి మంచంలో వాళ్ళు పడుకొన్నారు హాయిగా మలయమారుత వీచికలలో......!!

( కథ సమాప్తం )

# అవి-ఇవి


YK TV NETWORK
డాలర్‌తో ఆహారం కొన్న కాకి!
కాకి తెలివితేటలకు ప్రపంచం షాక్!
9
140
50
Yk Tv Network
Follow


డాలర్‌తో ఆహారం కొన్న కాకి!
కాకి తెలివితేటలకు ప్రపంచం షాక్!
9
140
50
Yk Tv Network
Follow



చారిత్రక కథ

బహుమతి పొందిన చారిత్రక కథ

# దేశసేవిక

ఉప్పులూరి మధుపత్ర శైలజ

'ధాన్యకటకాన్ని' రాజధానిగా చేసుకుని శాతవాహన సామ్రాజ్యాన్ని శ్రీ గౌతమీపుత్ర శాతకర్ణి మహారాజు పరిపాలిస్తున్న రోజులవి. రాజమాత గౌతమీదేవి సలహా, సహకారాలతో చాణుక్యనీతితో ఆ రాజ్యం సుభిక్షంగా ఉండేది. శాతకర్ణి మహారాజుకు తన తల్లి గౌతమీదేవి అంటే మిక్కుటమైన అభిమానం. ఆమెపై తనకున్న ప్రేమను లోకానికి తెలియజెప్పేటందుకే తన పేరుముందుగా తన తల్లిపేరును చేర్చుకుని 'గౌతమీపుత్ర శాతకర్ణి'గా వైభవమొందాడు.

అతడు ప్రజారంజకుడైన పాలకునిగా రెండు దశాబ్దాలకు పైగా రాజ్యాన్ని పరిపాలించాడు. అతని విజయపరంపరలకు తన సైన్య సహకారాలు, రక్షక దళాలు, గూఢచారులు కారణాలుగా పేర్కొనవచ్చును.

వారి రాజ్యంలో 'వికుంఠపురం' అనే గ్రామానికి గ్రామణిగా సేవలనందించే ధనంజయునికి ఇరువురు సంతానం. కుమారునికి 'లలితుడు' అని, కుమార్తెకు 'పాటలి' అని పేర్లుపెట్టుకుని అల్లారుముద్దుగా పెంచుతూ సుఖంగా జీవనం సాగిస్తున్నాడు.

ధనంజయుని తమ్ముడు 'మందారకుడు' 'ధాన్యకటకం'న రాజకొలువులో పనిచేయుచూ, తరచుగా అన్న ఇంటికి వచ్చి రాజధానిలోని వింతలు, విశేషములను పాటలికి చెపుతూండటంతో, ఆమెకు పినతండ్రితో మిక్కిలి చనువు ఏర్పడింది. మందారకుడు ఆమెకు యుద్ధవిద్యలలోని మెళకువలను నేర్పించసాగాడు. ప్రతిరోజూ సాయం సంధ్యావేళలో కృష్ణాతీరానికి వ్యాహాళికి వెళ్ళినప్పుడు దేశరాజకీయాల గురించి, అంతఃపుర విశేషాల గురించి మాట్లాడుకునేవారు.

ఇవన్నీ వింటున్న పాటలికి ఆ వయస్సులోనే తానుకూడా పినతండ్రిలాగా రాజకొలువులో, అందునా సైన్యంలో చేరి దేశసేవచేయాలని ఎంతో తపనగా ఉండేది.

ఆమెకు యుక్తవయస్సు వచ్చినప్పటినుండి పెళ్ళిచేయవలసిందిగా ఆమె తల్లి, నాయనమ్మలు, ధనంజయను తొందరపెట్టటం మొదలుపెట్టారు. తగిన సంబంధం తీసుకురావటం గురించి ధనంజయ కూడా ఎన్నో ప్రయత్నాలు చేయసాగాడు. "పాటలి విధివశమున హాళికులలో పుట్టిందిగానీ, ఆమె రాజాంతఃపుర యోగ్యత ఉన్న కన్య. ఆమె అందానికి, గుణగణాలకు ఏ శివుడో, కేశవుడో సరయిన జోడుకానీ, సామాన్యులు కారు" అన్న ఊహలతోనున్న ధనంజయకు, వచ్చిన సంబంధములేవీ నచ్చేవి కావు.

పాటలికూడా తన భావి జీవితంపై ఎన్నో ఆలోచనలతో ఉండేది. దేశభక్తి, రాజభక్తి, స్వవిద్యానైపుణ్యంలాంటి ఉన్నత లక్షణములున్న సద్గుణసంపన్నుడు తనకు పతిగా రావలయునన్న కోరికతో యుండెడిది. తనకు

కాబోయే భర్త మహారాజుగారికి బహిఃప్రాణమన్నంత దగ్గరివాడైయుండాలి. నగరమున అతని పేరు జనం నోట పలుకుతూ జయగానాలు వినిపించాలి. అటువంటి లక్షణాలుగల యువకునికొరకై తాను ఒక జీవిత కాలం ఎదురుచూసినా తప్పులేదు అనుకుంటూండేది.

ఈ విధమైన ఆలోచనలతో ఓ రోజు కృష్ణా తీరం వెంబడి నడుస్తూ సాయం సంధ్యా సమయమైన సంగతిని కూడా గుర్తించలేదు పాటలి. ఇంతలో దూరమునుండి అశ్వము యొక్క డెక్కల ధ్వని వినిపించింది. వలపు ఊహలలో తేలిపోతున్న పాటలికి ఆ సవ్వడి వీరగీతము వలె వినిపించింది. ఆ మహాశ్వమును అధిరోహించి వచ్చుచున్న సైనికుడు పాటలి కనులముందు కనిపించినాడు. పాటలి తన పద్మనేత్రములతో ఆ సైనికుని చూసి ఆశ్చర్యపడింది.

అశ్వముపై వచ్చిన సైనికుడు కూడా తాను ఇంతకు మున్నెన్నడు చూడని సౌందర్యలహరిని చూసి నిశ్చేష్టుడైనాడు. ఒకరిని చూసి మరొకరు కదలకమెదలక నిలబడిపోయారు. వారి నిశ్శబ్దభావాలకు తెరదించుతూ అశ్వము గట్టిగా సకిలించి ముందుకురక సమాయత్తమయ్యింది.

అప్పుడు మరొక్కసారి పాటలి ఆ అశ్వికుడిని చూడసాగింది. ఆమెకు 'వెతకబోయిన తీగ కాలికి తగిలిన చందాన' తన కలల రాకుమారుడు ఎదురుగా ప్రత్యక్షమైనట్లు అనిపించి, మిక్కుటమైన ఉత్సాహంతో అతనిని తేరిపార చూసింది.

అతని పేరు పుండరీకుడు. పుండరీకునికి చిన్నతనంలోనే తల్లిదండ్రులు దూరమయ్యారు. పినతండ్రి దయాదాక్షిణ్యాలతో పెరిగి, మహారాజైన గౌతమీపుత్ర శాతకర్ణి సైన్యంలో సామాన్య సైనికునిగా చేరి, ఇప్పుడు పెద్ద పదవిలో పని చేస్తున్నాడు. పుండరీకుడు సర్వ గూఢచారి దళములపై అధికారిగా పనిచేయుచున్ననూ కొన్ని ముఖ్యమైన సందర్భాలలో తానే స్వయంగా గూఢచారిగా పనిచేయుటకు వెనుకాడెడివాడు కాదు.

మహారాజుకు పుండరీకుని యందు ఎంతో విశ్వాసము, నమ్మకము యుండెడిది.

మహారాజు శాతకర్ణి పరిపాలనాదక్షతతో శాతవాహన సామ్రాజ్య విస్తరణకొరకు అనేక ప్రయత్నాలను మొదలుపెట్టాడు. అందులకే నాలుగేళ్ళ క్రిందటనే మహారాష్ట్ర భూభాగమున గూఢచారిగా పుండరీకుని నియమించినాడు.

శత్రురాజులైన క్షహరాటులు మహా శూరులు. క్షహరాటులు మొదటినుండి శాతవాహన సామ్రాజ్య స్థాపనకు అడ్డుగానే ఉన్నారు. వారిని జయించుట సామాన్యమైన విషయం కాదని తెలిసిన శాతకర్ణి వారి లోటుపాట్లను, పన్నాగములను తెలుసుకొని, వారిని కట్టడి చేయాలనే సంకల్పంతోనే పుండరీకుని అక్కడకు పంపించినాడు. పుండరీకుడు ఎన్నో పర్యాయములు శత్రువుల చేతికి చిక్కెడివాడే. కానీ తనకున్న బుద్ధికుశలతతో అతిచాకచక్యంగా వ్యవహరించటంవల్లనూ, ఆ 'శాతవాహనదేవి' దయవలన బ్రతికిబట్టకట్టాడు.

ఆ ప్రయత్నాలలో భాగంగానే పుండరీకుడు పొరుగు దేశానికి వెళ్ళి, అక్కడి వార్తలను విశేషాలను తెలుసుకుని మహారాజుకి విన్నవించటానికే రాజధానికి వస్తున్నాడు.

మార్గమధ్యంలో వికుంఠపురంలో పాటలిని చూశాడు. తొలివీక్షణములోనే పాటలి అతని మనసుకు దగ్గరైనది. ఓ నర్తకి అభినయవేళ ప్రదర్శించినట్లుగా తనను చూడగానే ఆమె చూపిన సిగ్గు, లజ్జా, బిడియం అతనికి ఎంతో ముచ్చటగా అనిపించింది.

రాజధానిలో ఇంటికి వెళ్ళి వంటామె పెట్టిన భోజనము చేసి రాజసన్నిధిని చేరుకున్నాడు. ఈ నాలుగేళ్ళలో తాను సేకరించిన క్షహరాటుల వివరాలను శాతకర్ణి మహాహారాజుకు తెలియపరిచాడు.

"క్షహరాట రాజు శిశునంది మనలను సామంతులను చేసికొన సంకల్పించినాడు. అతనికున్న బలం అతని సైనికులే. వారందరూ యుద్ధవీరులే. వారి వద్దనున్న ఆయుధ స్థావరముల వివరాలను కూడా సేకరించాను" అంటూ

వివరించాడు. అయితే ఆ రాజ్య సైనికాధిపతి స్త్రీలోలుడు. వేశ్యలను, నర్తకీమణులను మనం వేగులుగా పంపి అతని సైనిక కదలికలను గమనిస్తే క్షహరాట రాజు శిశునందుని సులువుగా ఓడించగలుగుతాం" అంటూ తాను రహస్యంగా సేకరించిన విషయాలను మహారాజుకి, ఆమాత్యులకు వివరించాడు పుండరీకుదు.

రాజుగారితో మాట్లాడిన తరువాత ఇంటికి వచ్చిన పుండరీకునికి ఆ రాత్రి వంటామెపెట్టిన భోజనం రుచించలేదు. "ఈరోజు నువ్వు భోజనం సరిగా తీసుకోలేదు. కారణం ఏమిటి? ఆరోగ్యం బాగుండలేదా? నీ తల్లిలాంటి దాన్ని. నాకు చెప్పవు" అంటూ ఆతృతతో అడిగింది వంటామె.

"ఏమీలేదమ్మా.." అంటూ దాటవేశాడు పుండరీకుడు.

"నా చెల్లెలికి వప్పస్వామి అనే కొడుకు ఉన్నాడు. సుమారుగా నీ వయస్సు వాడే అతను. కవిత్వం రాయటంలో నేర్పరి. అతనిని ఇక్కడికి పిలుస్తాను. నీవు అతనిని సోదరునిగా భావించి నీకు సహాయకునిగా ఉంచుకొనుము" అంటూ పుండరీకుని స్వాంతన పరిచింది.

ఓ వారందినములు గడిచిన పిమ్మట వప్పస్వామి పుండరీకుని ఇంటికి వచ్చాడు. అతని పిన్ని సుద్దులెన్నో చెప్పి "నీవు పుండరీకుని అన్నగా తలచి అతని కష్టసుఖములలో భాగం పంచుకొనుము. అతని మంచి స్వభావంతో నీకు మహారాజు కొలువులో ఉద్యోగం ఇప్పించగలడు" అని చెప్పింది.

ఆ విధంగా పుండరీకుని ప్రాపకంలో అతను చెప్పిన పనులు చేయుటకు వప్పస్వామి సుముఖుడయ్యెను. పుండరీకుని మనసునెరిగి వికుంఠపురం వెళ్ళిన వప్పస్వామి పాటలిని గురించిన సమాచారమునంతటిని తెలుసుకుని, అన్నకు చెప్పాడు.

పాటలిని గురించిన వివరాలను తెలుసుకున్న పుండరీకుడు "ఆ శాతవాహనదేవి తనకు తగిన జోడీగా పాటలిని అనుగ్రహించినది" అని ఆనందించాడు.

శాతవాహన సామ్రాజ్యమున ప్రతియేటా వసంతోత్సవములు అట్టహాసంగా జరుగుతాయి. ప్రజలంతా మహోత్సాహంతో ఈ పండుగలను పల్లెపల్లెన, గ్రామగ్రామాన జరుపుకుంటారు. చైత్రశుద్ధ పాద్యమి నుండి దశమి వరకు తొమ్మిదిరోజులు పురుషులందరూ మన్మధులుగా, స్త్రీలంతా రతీదేవులట్లు విహరిస్తారు.

మహారాజ భవనమునందు వారి కులదేవతయగు శాతవాహనదేవి ఆలయంలో కూడా ఈ నవరాత్రులు గొప్పగా చేస్తారు. దేశమంతటినుండి ఉత్సాహవంతులైన యువతీయువకులు రాజధానికి తరలివచ్చి నాట్యములను, నాటకములను అత్యంత ప్రతిభాపాటవములతో ప్రదర్శిస్తారు. మహారాజుచే నిర్ణయించబడిన లలితకళా పర్యవేక్షకునిచే ఎన్నికయిన కొన్ని నాటకములను, నాట్యాలను కోటలో ప్రత్యేకంగా ప్రదర్శిస్తారు. ఆ రాజమందిరం చుట్టూ రక్షక భటుల పహరా పటిష్టంగా ఉంటుంది. ఒకరిద్దరు గూఢచారులు కూడా ఆ ప్రదేశంలో తిరుగాడుతుంటారు. మహారాణిగారు, అంతఃపుర స్త్రీలు, ప్రముఖోద్యోగుల స్త్రీలు అట్టి ప్రదర్శనలను తిలకిస్తారు. ఉత్తమమైన ప్రదర్శనలకు బహుమతులనిచ్చి ప్రోత్సహిస్తారు.

అదేవిధంగా దశమినాడు సైనిక విన్యాసాలు జరుగుతాయి. యువకులు రకరకాలైన ఆయుధాలను నైపుణ్యంతో అత్యంత సాహసంతో ప్రదర్శిస్తారు. మహారాజుగారు తన మంత్రులు, సేనాపతులతో అట్టి ప్రదర్శనలలో పాల్గొంటారు. సాహసికులు, నిపుణులైన యువకులను ఆరోజు కొత్తగా సైన్యంలో చేర్చుకుంటారు.

ఈ వసంతోత్సవముల గురించి లలితుడు, వప్పస్వామి చెప్పగా పాటలి కొంత సమాచారం తెలుసుకుంది. ఆమె మనస్సులో గట్టిగా "నేను ఈ అందివచ్చిన అవకాశముద్వారా రాజప్రాపకం సంపాదించి

తీరతాను" అనుకొంది. ఆ అవకాశం రానే వచ్చింది.

ఆ వసంతోత్సవములలో ఒకరోజు పాటలి గోపికగా మారి ప్రియునిపై తనకుగల విరహాన్ని తన హావభావాలతో అద్భుతంగా ప్రదర్శించింది. నర్తకిగా పాటలి అభినయానికి, సౌందర్యానికి, ఆహార్యానికి రాజమాతతో పాటు మహారాజు కూడా ముగ్ధులయ్యారు. ఒకరినొకరు చూసుకుని నవ్వుకున్నారు.

మహారాణి వాసిష్టీదేవి పాటలికి రత్నాలహారం బహూకరించింది. రాజమాతకి పాటలిపై ఏదో మమకారము ఉదయించింది. రాజమాత పాటలి అభినయంలో ఆమె కన్నుల్లో మెరుపులా మెరిసిన వీరరసాన్ని గమనించింది. ఆమెకు కలిగిన ఊహలే మహారాజుకు కూడా కలిగినాయి. వారిరువురి చూపులను గమనించిన  పాటలి మనస్సులో ఎంతో ఆనందించింది. "శాతవాహనాదేవి అనుగ్రహం తనపై కలిగిందని తానిక 'దేశ సేవిక'గా పనిచేసే సమయం దగ్గరకు వచ్చింది"  అని పాటలి సంతసించింది.

పాటలిని తన విడిది దగ్గర దింపి రమ్మనమని ఓ సైనికుడిని పంపారు మహారాజు. ఆ సైనికుడు పాటలితో పాటు ఆమె విడిదికి బయలుదేరాడు.  దారిలో ఆ సైనికుడు ఓ ఆజ్ఞాపత్రాన్ని పాటలి చేతికిచ్చాడు. ఆ ఆజ్ఞాపత్రాన్ని తీసుకుంటూ ఆ సైనికుని ముఖంలోకి చూసిన పాటలి పుండరీకుణ్ణి గుర్తించి "మీరా స్వామీ?" అంటూ ప్రేమతో పలకరించింది. ఇరువురూ ఎన్నో ఊసులాడుకున్నారు.

"ఆ పత్రములో ఏమున్నదో?" అని చూసింది పాటలి. "ఏకాదశి శుక్రవారంనాడు 'జ్యోత్స్నమంటపం'నందు తమను కలసుకోవలసిందిగా ఆజ్ఞాపిస్తూ మహారాజుగారు రాసిన పత్రం అది. పాటలి ఆ పత్రమును కన్నులకద్దుకుని వేగంగా విడిదిలోకి వెళ్ళిపోయింది.

మరునాడు కోటలో ధనుర్విద్యా ప్రదర్శనలు మొదలయ్యాయి. ప్రజలంతా ఆ ప్రాంతానికి చేరుకున్నారు. పలుదేశాల వీరులు ఆ ప్రదర్శనలో పాల్గొన్నారు. "పదిమందివేసే బాణాలను ఒక్కడే ఎదుర్కొనుట, ఆ పదిమందిని తన బాణములతో కప్పివేయుట" మొదలైన ప్రక్రియలు జరిగాయి. వరుసగా యోధులు వచ్చి తమతమ ప్రావీణ్యాని చూపి వెళ్ళిపోతున్నారు.

చివరగా ఓ బాల వీరుడొచ్చాడు. 'ముగ్ధదీపుడు' అనే ఆ బాలుడు అభిమన్యునిలా బాణ విద్యలో తన ప్రతిభను అసమాన్యంగా ప్రదర్శిస్తున్నాడు. రాజమాత, మహారాజు లేలేతవయస్సులోని ఆ బాలుని బాణవిద్యా చాతుర్యాన్ని అచ్చెరువొందిన కనులతో గమనిస్తున్నారు.

ఆ తరువాత కత్తి యుద్ధ ప్రదర్శనలు మొదలైనాయి. దానిలోనూ ఆ 'ముగ్ధదీపుడు' మెరుపులాగా మెరుస్తూ తన ప్రజ్ఞను ప్రదర్శిస్తున్నాడు. ఆ బాలుని నిశితంగా గమనిస్తున్న రాజమాత, మహారాజులకు మదిలో ఓ ప్రశ్న ఉదయించింది. నిన్నటి నాట్యమయూరి 'పాటలి'కి ఈ 'ముగ్ధదీపుని'కి ఎన్నో విషయాలలో సామ్యం కనిపిస్తోంది. ఇరువురికీ ఏదో బంధముండవచ్చుననిపించింది. ప్రదర్శనలు ముగిసాయి.

రాజమాత 'ముగ్ధదీపుని' చూచినప్పటినుండి అన్యమనస్కురాలయ్యింది. మరుసటిరోజు చంద్రశాలలో తనను కలసుకోవలసిందిగా ఆజ్ఞాపించింది.

ఆ రాత్రి పుండరీకుడు పాటలి విడిదికి వెళ్ళాడు. మాటలమధ్యన "ముగ్ధదీపుడు మీ బంధువా? మీ ఇరువురికీ చాలా దగ్గరి పోలికలున్నాయి" అని అడిగాడు.

"అవును నేను, ముగ్ధదీపుడు ఇక్కడనే బసచేసాం. నేను వెళ్ళి అతనిని తీసుకువస్తాను" అని చెప్పి పాటలి లోపలికి వెళ్ళింది. కాసేపటికే ముగ్ధదీపుడు బయటకు వచ్చాడు.

"పాటలి ఏది?" అని ప్రశ్నించాడు పుండరీకుడు. "నాకు, పాటలికి ప్రాణమొక్కటే" అన్నాడు ముగ్ధదీపుడు.

పుండరీకునికి అతని మాటలు అర్థంకాలేదు. ఓసారి ముగ్ధదీపుణ్ణి ఆపాదమస్తకం పరికించి చూశాడు పుండరీకుడు. కాలికున్న నూపురములు పాటలిని పట్టించాయి. "పాటలీ నీవే ముగ్ధదీపునివా?" అంటూ అచ్చెరువొంది, పాటలి కళాకౌశలానికి, వీరరసానికి జేజేలంటూ ఆనందాన్ని వ్యక్తం చేశాడు పుండరీకుడు.

"మహారాజు నిన్ను ఆహ్వానించిన కారణం రాజ్యానికి ఓ మహాకార్యం నీ వలన జరగవలసి ఉన్నది. గత కొద్ది రోజులుగా నీవు పోషించిన ఆ రెండు వేషములను చూసిన మహారాజుగారు, ఆ కార్యసాధనలో నీ ఎన్నిక సరయినదనే తన అభిప్రాయాన్ని మరింతగా బలపరచుకున్నారు" అన్నాడు పుండరీకుడు.

మరునాటి సాయంత్రం మహారాణి బహూకరించిన రత్నహారం మెడలో ధరించి ముగ్ధదీపుని వేషంలో అశ్వంపై పుండరీకునితో కలసి మహారాజ దర్శనానికి వెళ్ళింది పాటలి. రాజమాత, మహారాజు ఇరువురూ ముగ్ధదీపుని ప్రేమతో ఆదరించి "నీ వీరరసాన్ని కనులారా వీక్షించిన మేము నీకు మా కొలువులో ఉద్యోగమిస్తాం. సిద్ధంగా ఉండు" అని చెప్పారు.

"తమ ఆజ్ఞను శిరసావహిస్తాను" అని ముగ్ధదీపుడు వినయంగా జవాబిచ్చాడు. "ప్రభువులు నన్ను ఏకాదశి శుక్రవారంనాడు చంద్రశాలలో కలుసుకోమని ఆహ్వానించారు. ఎందుకో తెలుసుకోవచ్చునా?" అని అడిగాడు ముగ్ధదీపుడు.

దానికి మహారాజు "నేను రమ్మనది పాటలి అనే నర్తకినిగానీ, నిన్ను కాదుకదా?" అన్నాడు.

ముగ్ధదీపుడు వెంటనే "మహారాజులవారు నన్ను క్షమించాలి. ఆ నర్తకినికూడా నేనే. నా పేరే పాటలి" అంటూ తన శిరస్త్రాణం తొలగించి వేసెను. ఆమె తలలోని వినీల కుంతలములు జలజల జాలువారగా రాజమాత, మహారాజులు నివ్వెరపడి చూస్తూ ఉండిపోయారు.

"నర్తకిగా పాటలి రూపంలోనూ, కత్తిపట్టి, విలువిద్యలో ఆరితేరిన నిపుణునిగా ముగ్ధదీపుని రూపంలోనూ నీవే ద్విపాత్రాభినయం చేశావనే విషయాన్ని మేము గ్రహించాం. ఇప్పుడు నీ నోటిద్వారా ఆ విషయం బహిర్గతమయ్యింది. చాలా సంతోషం. నీకు మరలా కబురు పెట్టెదను. నీ గ్రామానికి తిరిగి వెళ్ళవలసింది. ఈ పుండరీకుడు నీకు తోడుగా వస్తాడు" అని రాజుగారు చెప్పారు. రాజాజ్ఞపై వారిరువురు వికుంఠపురం దిశగా కదిలిపోయారు.

రాజమాత పాటలి గురించి ఆలోచిస్తూ "ఈమెను పుండరీకునితో కలసి క్షహరాట రాజ్యమునకు గూఢచారిణిగా పంపించినచో బాగుగా ఉంటుంది" అని మహారాజుతో అన్నది.

"క్షహరాటులు మన పూర్వీకులతో ముమ్మారు యుద్ధములు చేసి ఓడిపోయినారు. అయినను బుద్ధిమార్చుకోక మరల తోకఝాడించుచున్నారు. వారిని మాయచేసి మట్టుబెట్టాలి" అంటూ రాజమాతతో పలికాడు మహారాజు.

"మనం పాటలిని క్షహరాట రాజస్థానంలో నాట్యకత్తెగా ప్రవేశపెట్టవలెను. అవసరమును బట్టి ఆమె వారి సైన్యంలో చేరి వీరునిలా వారిలో చిచ్చురగిలించవచ్చును. క్షహరాటులపై ఆమెను ప్రయోగిస్తే మనకు రెండువిధాలుగా ఉపయోగముంటుంది. ఆమె ప్రయత్నాలతో మనకు ఘన విజయం తప్పక వస్తుంది" అని ఆ తల్లీకొడుకులు మాట్లాడుకున్నారు.

పాటలి, పుండరీకులు వికుంఠపురమునకు పోవుత్రోవలో పుండరీకుడు "నేను ఒక వారము దినములలో ఈ రాజ్యమును వదలి వెళ్ళవలసియున్నది" అని చెప్పినాడు. ఆ మాటలకు పాటలి ఎంతో దుఃఖించినది.

అది చూచిన పుండరీకుడు “దుఃఖమెందులకు పాటలీ! రాజసేవా మార్గం ఈవిధంగానే ఉంటుంది. ఈ మార్గంలో జీవనం చేసేవారికి స్వీయవ్యవహారాలకన్నా మాతృభూమి పరిరక్షణ, రాజు క్షేమములే ప్రధాన కర్తవ్యములు కదా” అన్నాడు.

పాటలి అంతలోనే స్థిమితపడి “ఔను స్వామి! నేను కన్న కలలు కూడా అవియే. నా అదృష్టముచే నా అభిరుచులతో అన్నిటా ఏకీభవించే మీ తోడు దొరికింది” అని మురిసింది. పుండరీకుడు కృష్ణానదీమ తల్లి సాక్షిగా తన రవ్వలు పొదిగిన అంగులీయకం పాటలి మధ్య వేలికి తొడిగి పాణిగ్రహణం చేసుకున్నాడు.ఇరువురూ వికుంతపురం చేరిన తరువాత పాటలిని వారింట దింపి పుండరీకుడు రాజధానికి తిరిగి వెళ్ళిపోయాడు. మరల వసంతోత్సవములు వచ్చాయిగానీ రాజాస్థానంనుండి పాటలికి పిలుపు రానేలేదు. పుండరీకుని వివరాలు తెలియలేదు.

కానీ పాటలి ఇంటికి వప్పస్వామి రాకపోకలెక్కువయ్యాయి. పాటలిని వేధించటం మొదలుపెట్టాడు వప్పస్వామి. “నేను పుండరీకుని భార్యను. అంటే నీ అన్న భార్యను. కాబట్టి నా పట్ల మాతృభావనతో ఉండు” అని హెచ్చరించింది పాటలి. ‘మూర్ఖులకు మెదడు మోకాలిలో ఉంటుంది’ అన్న నానుడి వప్పస్వామి పట్ల నిజమయ్యింది. అతని బాధల నుండి విముక్తిగా పాటలికి రాజసౌధమునుండి ఆహ్వానమొచ్చింది. ఇంటిల్లిపాది ఎంతో సంతోషించగా తల్లిదండ్రులు దీవించి పంపించారు. గ్రామ జనులంతా జయగానాలతో పాటలిని కీర్తించారు.

పాటలి కోరుకున్నట్లుగా రాజసౌధంలో కొలువు దొరికింది. ఆమె వెళ్ళిన నాలుగు రోజులకు రాజమాత పాటలిని పిలిచి “మన దేశ ప్రయోజనం కొరకు నిన్ను శత్రురాజ్యానికి గూఢచారిణిగా పంపే ప్రయత్నాలను చేస్తున్నాం. అందుకే నీకు వివిధ దేశాల నాట్యరీతులను, ఆయాప్రాంతాలలో వాడుకలోనున్న భాషలను, గూఢచారుల ప్రయోగ విజ్ఞానం మొదలైన విషయాలలో శిక్షణ ఇప్పిస్తాం” అంటూ తమ వ్యూహ రచనను వివరించి చెప్పారు రాజమాత. ఆమె మాటలకు పాటలికి ఎనలేని సంతోషం కలిగింది. చాలా కొద్దికాలంలోనే ఆమె రాజమాత కోరినవిధంగా అన్ని రంగాలలోనూ శిక్షణ పూర్తిచేసింది.

తొలుత ముగ్ధదీపునిగా శత్రురాజుల సైన్యంలో చేరి శాతవాహన రాజ్య సమాచారాన్ని వారికి తెలియజేస్తూ ఓ ఉత్తరం రాసి శాతకర్ణి మహారాజు సైన్యానికి చిక్కింది పాటలి. మహారాజు సాక్షాధారాలను విచారించి, మంత్రి తీర్పుతో ఏకీభవిస్తూ ముగ్ధదీపునకు దేశబహిష్కరణ శిక్షను విధించారు.

అలా దేశ బహిష్కరణకు గురయిన ముగ్ధదీపుడు క్షహరాట సైనికుని సలహాతో ఓ పరిచయపత్రం తీసుకుని శిశునంది మహారాజు కొలువులో ప్రవేశించాడు. క్షహరాట సైన్యంలో సామాన్య సైనికునిగా స్థానం సంపాదించుకున్నాడు ముగ్ధదీపుడు. నాలుగు నెలలు గడిచాయి. తన తెలివితేటలకు, పనితనాన్ని జోడించి ప్రతిష్ఠాన నగరంలోని రాజప్రతినిధి భూమకునికి దగ్గరైనాడు ముగ్ధదీపుడు.

‘దీపశిఖాదేవి’ అనే నర్తకి వద్ద అతని కుమార్తె ‘శాలిని’ మూడునెలలుగా నృత్యం నేర్చుకుంటున్నది. ఆమె చెలికత్తెల ద్వారా, తండ్రి మాటలవల్లనూ ముగ్ధదీపుని వీరత్వాన్ని, అందాన్ని తెలుసుకుని అతనిని ప్రేమించసాగింది. అది గ్రహించిన దీపశిఖాదేవి, ముగ్ధదీపునితో వివాహం జరిపింతునని నమ్మబలికి, శాలినిని ధాన్యకటకానికి పంపించింది. కూతురు కనిపించక తల్లడిల్లుతున్న భూమకునికి శాలిని వివరాలను చెప్పి అతనిని లొంగదీసుకుని రాజ్య రహస్యములను తెలుసుకొనసాగెను.

“శిశునంది మహారాజు వృద్ధుడైనాడు. అందువల్ల రాజ్య వ్యవహారములనన్నింటినీ తన ప్రతినిధులైన భూమకుడు, రాజమరాళులకు అప్పగించి నిశ్చింతగా ఉంటున్నాడు” అని భూమకునిద్వారా దీపశిఖాదేవి




తెలుసుకుంది. ఈ విధంగా క్షహరాట రాజ్యంలో ముగ్ధదీపునిగా, దీపశిఖాదేవిగా రెండు వేషాలతో ఎవరికీ లేసమైనా అనుమానం రాకుండా పాటలి, శాతకర్ణి మహారాజు తనకొసంగిన గూఢచారపు విధులను నిర్వర్తించసాగింది.

భూమకుని దగ్గర దీపశిఖాదేవిని చూసిన రాజమరాళుడు కూడా ఆమె మాటల చాతుర్యానికి లొంగిపోయి తమ రాజ్యానికి సంబంధించిన రహస్య సమాచారాలను ఆమెకు చెప్పటం మొదలుపెట్టాడు. దీపశిఖాదేవి ప్రయత్నాలు చివరి దశకు చేరుకుంటున్నాయి. ఒకరోజు క్షహరాటుల కోశాగారం కొల్లగొట్టబడింది. ఎక్కడా చీమ దూరటానికి కూడా దోవలేని ఆ కోశాగారాన్ని ఎవరు కొల్లగొట్టారో అంతు చిక్కలేదు.

ఇంతలో ధాన్యకటకంలో పాటలి కనిపించకపోవటంతో ఆమెను వెతుకుతూ వప్పస్వామి క్షహరాట రాజ్యానికి వచ్చాడు. ఆ సమయంలో దీపశిఖాదేవి రాజాంతఃపురంలో నృత్యప్రదర్శనలో నిమగ్నమై ఉంది. వప్పస్వామి తన బుద్ధి చాతుర్యాన్ని ఉపయోగించి సభలో ప్రవేశించి దీపశిఖాదేవి నాట్యాన్ని చూసాడు. అతడు పాటలిని గుర్తించాడు.

"ఆమె నాగినిలా కోశాగారాన్ని కొల్లగొట్టి రాజ్యాన్ని బలహీనపరిచిందని, మీరు త్వరపడి మేలుకోకపోతే రాబోయే కాలంలో క్షహరాట రాజ్యాన్ని శాతవాహనులకు ధారాదత్తం చేయటానికి గూఢచారిణిగా వచ్చిన శాతకర్ణి వేగు" అని శిశునంది మహారాజుకు పాటలిగురించిన మొత్తం సమాచారాన్ని చెప్పాడు. అప్పుడు రాజ ప్రతినిధులు కూడా వప్పస్వామి చెప్పిన సమాచారం నిజమేనని, తమకు కూడా వేగుల ద్వారా ఈ విషయం అవగతమైనదని మహారాజుకు చెప్పారు.

ఇటు పుండరీకుడు పాటలిని సర్వవేళలా రక్షించటానికి యమదంష్ట్రికా దళాన్ని ఏర్పాటు చేశాడు. కానీ ఆ దళంలోని వారే శిశునంది మహారాజు చూపిన ప్రలోభాలకు లొంగిపోయి తమ గురువైన పుండరీకుని వెనుకనుండి కత్తితో పొడిచి చంపివేసారు. పుండరీకుని అండలేని పాటలిని తేలికగా నిర్జించవచ్చునని రాజపన్నాగం.

కళ్యాణీనగరంలో ఆరోజు సభలో పాటలిని రాజద్రోహ నేరంతో గొలుసులతో బంధించి విచారిస్తున్నారు. పాటలి అవమానితురాలై కంపించిపోతోంది. యమదంష్ట్రికా దళంలోని సభ్యుడొకడు పుండరీకుని శిరస్సును పాటలికి చూపించాడు.

అచ్చటనే ఉన్న వప్పస్వామి "నీవెట్లు గౌతమీపుత్ర శాతకర్ణి మహారాజుకు గూఢచారిణిగా వ్యవహరించావో, నేను కూడా ఆ విధంగానే ఈ శిశునంది మహారాజుగారి వేగును. నాకు దొరికి అవకాశములను సద్వినియోగము చేసుకొంటూ పుండరీకుని ప్రాపుకు చేరాను. నా తెలివితేటలను ఉపయోగించి మీ మనుషులతోనే పుండరీకుని చంపించాను. ఇప్పుడు నీవు నన్ను పెండ్లాడితే, నీవు చేసిన రాజద్రోహములను మహారాజుగారు మన్నిస్తారు. మనమిరువురం ఈ రాజ్యములోనే ఉండి రాజసేవ చేసుకొనవచ్చును. కాబట్టి ఈ రాజ్యాధికారాన్ని అంగీకరించి నీవు మా రాజుగారికి లొంగిపోయినచో నీకు బంగారు భవిష్యత్తు ఉంటుంది" అని ఆశ పెట్టాడు.

అప్పటివరకు గొలుసులతో బంధించబడి, నిశ్శబ్దంగా నిలబడిన పాటలి రౌద్రాకారాన్ని చూపిస్తూ బంధనాలను త్రెంచుకుని రక్షకభటులను కడతేర్చి "జయజయ గౌతమీదేవీ", "జయజయ మహారాజ శాతకర్ణి", "జయజయ పుండరీక స్వామీ" అంటూ తన శాతవాహన సామ్రాజ్యాన్ని ప్రస్తుతిస్తూ పుండరీకుడు తనకు ప్రేమతో తొడిగిన రవ్వల ఉంగరాన్ని బద్దలుకొట్టి ఆ పొడిని గొంతులో పోసుకొని విగతజీవిగా నేలకొరిగిపోయింది.

ఓ గ్రామణి కూతురుగా పుట్టి, అసాధారణ అందంతో, నాట్యం, యుద్ధవిద్యలలో ప్రతిభను చూపి ముగ్ధదీపునిగా, దీపశిఖగా తన గూఢచారిత్వంతో శాతవాహన సామ్రాజ్యంలో అసమాన కీర్తిప్రతిష్ఠలను అందుకున్న పాటలి అమరజీవి. శాతవాహన చరిత్రలో కలికితురాయిలా మెరిసింది.

శుభం

# పంచవటి

## ఓ పదిళ్ళ లోగిలి

కామెడి సీరియల్



అలేఖ్య

గుడి లోపల పెద్దగా భక్తులెవరూ లేరు. నేరుగా వర్లుగారు గర్భ గుడి దగ్గరకు వెళ్ళారు ., బహుశా పూజారి  భోజనానికి వెళ్ళాడేమోగర్భగుడి తలపులు దగ్గరకు వేసి ఉన్నాయి ఓనిమిషం ఎవ్వరూ చూడట్లేదని నిర్ధారించుకుని తనతో తెచ్చిన స్వామీజీ తాలుకు కాగితాలన్నిటిని గర్భ గుడి  ఎదురుగా వున్న హుండీ లో వేసారు

.

వెనకాలే ఆయాస పడుతూ వచ్చిన తాతారావు, ఆ పరిణామాన్ని చూసి ఆశ్చర్య పోతూ ‘ఏమిటా ) నువ్వ చేస్తోంది.. “ అన్నాడు తాతారావు

“ గట్టిగొ అరవకు…. చెప్తాను పద” అంటూ ఓ సారి చుట్టూ చూసారు వారలు  గారు, తమని ఎవ్వరూ గమనించటం లేదని నిర్ధారించుకుని ,తాతారావు చెయ్యి పట్టుకుని “వెళ్దాం  పద అంటూ గుడి లోనుంచి బయటకు నడిచారు



# పంచవటి ఓ పదిళ్ళ లోగిలి

**జరిగిన కథ**

ఉమా ,శంకరం భార్య భర్తలు. ఉమా ఉళ్ళోని పోలీస్ స్టేషన్ లొ ఎస్ ఐ గా పనిచేస్తూ ఉంటె , శంకరం చెట్టు కింద ప్లీడరు గా పేరుపడి వాదించటానికి కేసులు లేక ఇంటిదగ్గరే ఉండి ఇంటిపనులు చుసు కుంటూ ఉంటాడు . కో్బ్రా పేరుతో కోసి నది పరివాహక ప్రాంతంలో కట్టిన ఇళ్ళను కులగాడతారు మాహనగర్ మునిసిపాలిటి వాళ్ళు .పేదవాళ్ళు శంకరం దగ్గరకొస్తారు కేసు వాదించమని . సి .ఎం స్వామిజి గురించి ఆరా తీస్తాడు .స్వామిజి సిటిలో పెద్ద సభకు ప్లాన్ చేస్తాడు .స్వామిజి హోమం జరిగే ప్రదేశం లోకి దొంగ చాటుగా ప్రవేశిస్తారు వర్లు ,తాతారావు లు .శంకరం కుడా వెనక నుంచి ప్రవేశిస్తాడు .

**ఇక చదవండి**

బేరాలు లేవేమో ఇందాక వర్లుగారిని గుడికి తీసుకొచ్చిన ఆటో అతను అక్కడే నిలబడి వున్నాడు వారలు గారిని చూడగానే, “రండి సార్ వెళ్ళాం’ అంటూ ఆటో తీయబోయండు

వారలు గారు “ఆటో ఎక్కు దామా లేదా అని ఆలోచించే లోపే , తాతరావు ఆటో ఎక్కేసి “రారా తొందరగా ‘ అంటూ వర్లు గారిని పిలుస్తు న్నాడు

సరే ఎద్దైతే అది అవుతుందని వారలు గారు కూడా ఆటో ఎక్కి, ‘పోలీస్టేషనుకు పోనీ అన్నారు”

“ ఇప్పుడు స్టేషను కెందుకు రా “ అంటు భయంతో గొణగ సాగాడు తతాతారావు

‘నీకు తెలియదులే.. స్టేషనుకి పోని అన్నారు”వర్లు గారు వీళ్ళ వాలకం అర్ధంకాక “ఏం సార్ గుళ్ళో ఏమన్నా గడ బిద జరిగిందా.” ఆటో అతను అడిగాడు

‘అలాంటి దేమిలేదు.. స్టేషన్లో చిన్న పని వుంది. “అన్నారు వర్లు గారు , తడుముకోకుండా ఆటో నేరుగా పోలీస్సేషన్ వైపుకు పరుగు తీసింది

★★

ఆశ్రమంలో గొడవ జరుగుతుందని తెలిసి బయట కాపలాగా వున్న పోలీసులు లోపలికి వెళ్ళ టానికి ప్రయత్నించారు. బయట వేచివున్న ఉమ, అవకాశం దొరికిందని, మిగిలిన వాళ్ళతో తనూ లోపలికి వెళ్ళటానికి ప్రయత్నించింది .

లోపల అంత గందర గోళంగా వుంది. ఎవరు, ఎటు వెళుతున్నారు అర్ధం కాకుండా , ఎందుకు వెళుతున్నారో కూడా అర్ధం కాకుండా పరిగెడుతున్నారు .

వాళ్ళందరిని చూసిన పోలీసులకు ఏమి

# పంచవటి ఓ పదిళ్ళ లోగిలి

చెయ్యలోపాలు పోలేదు

ఉత్తప్పుడైతే ఏ లాటీ ఛార్జ్ చేసి పరిస్థితిని చక్క దిద్దే వాళ్ళు. కాని అక్కడున్న వాళ్లందరూ భక్తులు కావటంతో ఏమి చెయ్యలో పాలు పోక, వాళ్ళను చూస్తూ మిన్నకుండి పోయారు

ఉమ మాత్రం మెల్లగా ఎవ్వరూ చూడకుండా స్వామిజి వున్న మందిర దగ్గరకు వెళ్ళింది. స్వామిజీ వున్న మందిరం తలుపులు వేసి వున్నాయి.. బయట ఓ నలుగురు స్వామిజీ అనునాయులు కాపలా కాస్తున్నారు.

ఉమను చూడగానే, "మేడమ్ ఇటురా కూడదు "అన్నారు వాళ్ళలో ఒకడు

"బయట గోడవగా వుంది. ఏం జరుగుతుందో తెలుసుకుందామని వచ్చాను" అంటూ సమాధానం ఇచ్చింది.

వాళ్ళుతిరిగి సమాధానం చెప్పేలోపు స్వామిజీ పి. ఏ శరత్ బయటకు వచ్చి "అసలు మిమ్మల్ని ఎవరు లోపలికి రమ్మన్నారు. అంటూ గట్టిగా అరవసాగాడు,

ఆ అరువులు విన్న డి. ఎస్ .పి అటుగా రావటం చూసిన ఉమ మారు మాట్లాడకుండా అక్కడనుంచి తప్పకుంది

డిఎస్పి, శరత్ దగ్గరకు వచ్చి "ఏం జరిగింది సార్" అంటు అడిగాడు.

"మీ పోలీసులను లోపలికి ఎవరు రమ్మన్నారు". అంటూ ప్రశ్నించాడు.

""లోపల అంత గందరగోళంగావుంటే, ఏమైందా " అంటూ నసిగాడు డి.ఎస్.పై

" ఏం జరగలేదు, ఎవరో భక్తుడి కాలికి పాము తగిలిందట, అది పామో లేక తాడో కూడా తెలియదు, భయంతో పరిగెడుతున్నారు. కొద్ది దెప్[ఉ ఆగితే అంతా సద్దు మనుగుతుంది మీరికి వెల్లవచ్చు అన్నాడు " శరత్

అతను చెపుతోంది అబద్ధం అని డిఎస్ పి కి తెలుసు కాని ఏమి చెయ్య లేని పరిస్థితి.ఇంకోసారి ఇంకోసారి అయితే నాలుగు తగిలించి స్టేషన్ కి లాక్కు పోయేవాడు

డి ఎస్ పి మాధానం కోసం

చూడకుండా లోపలికి
వెళ్ళిపోయాడు.
శరత్

ఇక అక్కడ ఉంది
ప్రయోజనం లేదని ఉమా
పోలిస్టేషన్ దారి పట్టింది
★★

ఉమా పోలిస్టేషన్ లోకి
వెళ్ళగానే ఎదురుగా
వర్లుగారు ,తాతారావుగారు
కనపడ్డారు

" మావయ్య ..మీరేమిటి
ఇలా ..''అంటూ
ఆశ్చర్యంగా అడిగింది ఉమా

"ఒక్క నిమిషం బయట
మాట్లాడుకుందాం ..."
అంటూ వారలు గారు
ఉమను బయటకు
తీసుకువెళ్ళారు

(ఇంకా ఉంది )

# “పగటి వేషాలు “



ఈ శ్రీనివాస రెడ్డి

పగలంతా అవసరాలా కోసం
అంతా నా వాళ్ళు అనిపించే
మనుషుల మధ్య చిక్కుకుని
అవసరాలు తీరగానే అవిరైపోయే
బంధాలతో చివికి చిరుగులు పట్టిన
ముస్గులు తీసి మాసిన బట్టల
దండెం మీదకు విసిరేస్తే కాని
శాంతించడు లోపలి జీవుడు

రాత్రి  కాగానే మొఖానికి
పుసుకున్న రంగులన్నీ కడిగేసి
చీకట్లో కనపడని అసలు రూపాన్ని
తడుముకుంటూ తలుచుకుంటూ
నన్ను నేను గుర్తు పట్టలేక
మాయమైన అవశేషాలను
అవలోకనం చేసుకుంటూ కళ్ళు ముస్తేకాని
లోపలి మనసుకు నిద్ర పట్టదు

అర్ధం పర్ధం లేని కలల మధ్య
అనాధలా అపరాధిలా సంచరిస్తూ
మనసు మెదడు నిద్రలోకి ఒరిగే లోపు
నిన్నటి గాయాలు తట్టి లేపుతుంటే
మళ్ళీ ఇంకో దిక్కు మాలిన రోజు
గడపతానికి పాచి మొహం తో
చిరిగిపోయిన అవే  ముసుగులు తొడుక్కుంటూ
వెలిసి పోయిన  అవే రంగులు పుసుకుంటూ
మరో పగటి వేషానికి సిద్ధమౌతున్నా

# "ఆశల దుప్పటి "

మొహమ్మద్. అఫ్సర వలీషా

**బహుమతి పొందిన కవిత**

అలసిన దేహాన్ని ఆరబెట్టుకుంటూ
అలవోకగా కండువాను సవరించు
కుంటూ....

బరువైన అరకను భుజాన వేసుకుని
ఆలమందను అదిలించు కుంటూ ...

మస్తిష్కంలో ఆలోచనల పుటలను
తిప్పుతూ
భవిష్యత్ ప్రణాళికల
జపమాలను సరి చేసుకుంటూ...

వేసిన వరినాట్లకు
వరుణుడు కరుణిస్తాడో లేడో నని
నమ్మకం లేని మనసుకు నచ్చ
చెప్పుకుంటూ...

పరుల కోసం సౌఖ్యాల పీఠం
పరవశంగా పరచి
మేఘాలతో ముప్పొద్దులా
వెతల మధన పడుతూ......

తన జీవితం లో జాబిలి
కౌముదులు పండక పోయినా
తన ఆకలి ప్రేగులను
ఆదమరపించి.....

వైవిధ్యభరిత వర్ణింపనలవి కాని
సువర్ణ భూమి పంటలను
పండించాలనే కోరిక తో...

పక్షులు కిల కిలా రావాలతో
గూటికి చేరుతున్న వేళ
కెంజాయ రంగులద్దుకున్న హంసుని
చూసుకుంటూ...

సందెపొద్దుల కాడ
గోధూళి అడుగులతో
ఆశల దుప్పటి కప్పుకున్న
ఓ రైతన్న నీవే కదా దేశానికి వెన్నెముక....!!

# అవగాహన

# ఫ్రూటేరియనిజం: ఏమిటీ డైట్?



డా.. మణికంఠ రెడ్డి

పాఠకులు తమ సందేహాలు ,ప్రశ్నలును
sumathi.doctorsalahalu@gmail.com కు పంపవచ్చు.

ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది మందిలో ఒకరు ఊబకాయంతో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) నివేదిక ఒకటి పేర్కొంది.

2025లో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రచురించిన నివేదిక ప్రకారం.. 1990 నుంచి ప్రపంచవ్యాప్తంగా పెద్దలలో ఊబకాయం రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగింది.

ఈ పెరుగుదల యువతలో నాలుగు రెట్లు ఉంది.

ఆహారం, శారీరక శ్రమ మధ్య అసమతుల్యత వల్ల అధిక బరువు, ఊబకాయం సమస్య ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

అయితే.. ఊబకాయం, అధిక బరువుతో బాధపడుతున్నవారు.. ఈ సమస్య బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకునేవారు ఆహారం విషయంలో కొన్ని పద్ధతులు పాటిస్తుంటారు.

ఇందులో ఫ్రూటేరియనిజం ఒకటి. ఇలాంటి డైట్ తీసుకునేవారు పండ్లు, గింజలు, విత్తనాలను మాత్రమే తింటారు. అయితే.. ఫ్రూటేరియన్ డైట్ బరువు తగ్గడంలో కీలకపాత్ర పోషిస్తుందని చాలామంది భావించినప్పటికీ, ఇది నిజంగా ఆరోగ్యకరమైనదేనా అన్న ప్రశ్న తలెత్తుతుంది.

ఫ్రూటేరియన్ డైట్ పాటించే వారు రోజుకు 80 నుంచి 90 శాతం కేలరీలను పండ్ల నుంచి పొందుతారు. సాధారణంగా పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కాబట్టి వారు రోజుకు మొత్తం 1500 కేలరీలు మాత్రమే తినగలరు

ఇది కేలరీ లోటుకు, బరువు తగ్గడానికి దారితీస్తుంది. కానీ పండ్లు మాత్రమే తినడం వల్ల శరీరానికి అవసరమైన ప్రోటీన్ అందకుండా పోతుంది. దీనివల్ల మజిల్ కోల్పోయే ప్రమాదం పెరుగుతుంది

ఈ డైట్ పాటించడంవల్ల శరీరానికి అవసరమైన పోషకాలు, ఐరన్, జింక్, ఒమేగా 3 వంటివి అందకపోవచ్చు. అంతేకాకుండా కేవలం పండ్లు మాత్రమే తినడం వల్ల శరీరంలో ఫ్రక్టోజ్ స్థాయిలు పెరుగుతాయి. ఇది ట్రైగ్లిజరైడ్, కాలేయ కొవ్వును పెంచుతుంది. దీనివల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి

. బరువు తగ్గడానికి ఇది ఆరోగ్యకరమైన విధానం కాదని, బరువు తగ్గడానికి తగినంత పరిమాణంలో పండ్లను ఆహారంలో చేర్చుకోవచ్చు కానీ.. పూర్తిగా వాటిపైనే ఆధారపడడం ప్రమాదకర ప్రధానంగా

పండ్లు, గింజలు, విత్తనాలతో కూడిన ఈ డైట్ పాటించడంవల్ల పోషక లోపాలు కలగవచ్చని వివిధ అధ్యయనాలు సూచించాయి.

పండ్ల ఆహారాలలో ప్రోటీన్, ముఖ్యమైన కొవ్వులు, కాల్షియం, ఐరన్, విటమిన్ బీ12 తక్కువగా ఉంటాయి. ఇవి కండరాలు, రోగనిరోధక వ్యవస్థలను బలహీనపర్చడంతో పాటు రక్తహీనత ప్రమాదాన్ని పెంచుతాయని అమెరికాకు చెందిన నాన్ ప్రాఫిట్ మెడికల్ ఆర్గనైజేషన్ మయో క్లినిక్ పేర్కొంది.

చికెన్, మటన్ తింటే ఊబకాయం వస్తుందని కొందరు అపోహ పడుతుంటారని.. కానీ.. చికెన్, మటన్ సరైన మొత్తంలో తీసుకుంటే బరువు తగ్గడానికి సహాయపడతాయి

అధిక కేలరీలు, కార్బోహైడ్రేట్లు ఇన్సులిన్ పెరిగేలా చేస్తాయి. దీనివల్ల అవి శరీరంలో కొవ్వుగా పేరుకుపోతాయి. మీరు అధికంగా కార్బోహైడ్రేట్లు ఉన్న ఆహారాన్ని తినేటప్పుడు, అవి కడుపు చుట్టూ కొవ్వుగా పేరుకుపోతాయి. అందువల్ల, బెల్లీ ఫ్యాట్‌కు కారణం కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న, కేలరీలు ఎక్కువగా ఉన్న, ఇన్సులిన్-స్టిమ్యులేటింగ్ ఆహారం తీసుకోవడం

★★

**సాధారణ ప్రచురణకు ఎన్నికైన**
**కవిత**

## ఆఖరి నవ్వు

**-సింగిరాజు శ్రీనివాసరావు**

ఎదుటివారి అవసరాన్ని గుర్తించని అహంకారపు శాసనానికి
అక్కడ పాదప్రవాహాలు బంధించబడ్డాయి
రహదారులన్నీ ఘనీభవించాయి
నగరం నడిబొడ్డులో యువనాయకుని అరంగేట్రమట

సముద్రపు నడిబొడ్డున తుఫానులో చిక్కిన నావలా
తిరగబడిన అక్షరాలను మోస్తున్న వాహనమొకటి
ఉరుములు, పిడుగులు కలిసిన ధ్వనిని సృష్టిస్తున్నది
చెవులు మూసుకోవడాలు తప్ప, దారి ఇవ్వలేదు ఎవరు

లోపలి నుంచి చూసిన కళ్ళు ఉలిక్కిపడ్డాయి
ఆయువును సెకన్లలో లెక్కిస్తున్న అతడు
సమయాన్ని వృధా చేయకూడదని పద్మవ్యూహంలోకి దిగాడు
స్ట్రెచర్ మీద శరీరాన్ని భుజానికి మార్చుకుని
భేతాళుని మోసే విక్రమార్కునిలా కదిలాడు

ఎత్తుపల్లాలకు వెరవక ప్రవహించే నదిలా
వాహనాల మధ్యనుంచి పరిగెత్తుతున్నాడు
గుక్కెడు నీటికోసం ఎడారిలో తిరిగే బాటసారిలా
వైద్యశాల కోసం కన్నీటితెర వెనుకనుంచే వెతుకుతున్నాడు

కనులముందు ఆశాకిరణం మెరిసింది
భుజంమీద పసితల్లి మంచంమీదికి చేర్చబడింది
ప్రాణం పోయవలసిన చేతులు బేరం పెట్టాయి
చేయి బరువెక్కితేనే కత్తి పదునెక్కుతుందని చెప్పాయి

పేదరికం పాదాలమీద పడి కన్నీటి అభిషేకం చేసింది
కార్పొరేటు ఉలితో మలచబడిన శిల చలించలేదు
ఎదను తడుముకున్న చేతికి అమ్మ ఇచ్చిన గొలుసు తగిలింది
మొదటి పుట్టినరోజున అమ్మ ఇచ్చిన బహుమతి
మెడను జారి వైద్యవ్యాపారి చేతిలోకి చేరబోయింది

స్పృహలోకి వచ్చిన అమ్మ చేతులు అడ్డుకున్నాయి
"నా జ్ఞాపకం నాతోనే కాలిపోకూడదు..
అమ్మ కంటిముందు లేకున్నా, గుండెమీద కదలాలి"
అంటున్న తల్లి చేతిని తన చేతిలోకి తీసుకున్నాడతను
విచ్చుకున్న ఆమె పెదవుల మీద నవ్వు నిలిచిపోయింది
మరణంలోను బిడ్డ గురించి ఆలోచించే తల్లి శకం ముగిసింది

అతని గుండెల మీద అమ్మప్రేమ మరల కదలాడింది
ఆమె "ఆఖరినవ్వు" కంటి కెమెరా నుంచి జారి
పిడికెడు ప్రాణయంత్రం మీద పచ్చబొట్టుగా నిలిచిపోయింది

★★★★★★★★★


# నెట్టింటి రామాయణం

## సెటైర్

## కట్ చేస్తే ....



-ఈ. సాయి అలేఖ్య



అసలే ఎండా కాలం కావటం తో ,పశ్చిమ బెంగాల్ లో ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారం వాడిగా వేడిగా జరుగుతోంది .మంది మార్బలం తో ఎన్నికల ఊరేగింపు కోలాహలంగా సాగుతోంది ,ఉన్నట్టుండి ప్రధాని కారు రోడ్డు పక్కగా ఆగింది , అందులోనుంచి ప్రధాని దిగి వాడి వాడిగా నడుచుకుంటూ బడ్డి కొట్టుముందు ఆగి తన జేబులోనుంచి పది రూపాయల నోటు తీసి ఇచ్చి మసాల మరమరాలు కొనుక్కుని తినటం ప్రారంభించాడు .పనిలో పనిగా మరమరాలు అమ్మే అతని యోగ క్షేమాలు అడిగితెలుసుకున్నారు . ఇంతలో మీడియా వాళ్ళు ఓ పదిమంది ఫోటోలు లాగించేసి వాటిని సామజిక మాధ్యమాల్లో పోస్టు చేసారు .

కట్ చేస్తే ...

ఓ రాష్ట్ర ముఖ్యమంత్రి కాన్వాయ్ మార్కెట్లో కి దూసుకు వచ్చింది , అందరు చూస్తుండగా ముఖ్యమంత్రి కారు దిగి , ఓ కూరగాయాల కొట్టు దగ్గరకు వెళ్లి కూరగాయలు బేరం ఆడి , కకూరగాయాలు అమ్మే ఆవిడ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు . ఇంతలో మీడియా వాళ్ళు ఓ పదిమంది ఫోటోలు లాగించేసి వాటిని సామజిక మాధ్యమాల్లో పోస్టు చేసారు .

కట్ చేస్తే

ఓ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి నడుచుకుంటూ కొండల నడుమ ఉన్న ఓ ఆదివాసి గూడాన్ని చేరుకున్నాడు .అక్కడున్న ఆదివాసిల మధ్య తమ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటూ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు . ఇంతలో మీడియా వాళ్ళు ఓ పదిమంది ఫోటోలు లాగించేసి వాటిని సామజిక మాధ్యమాల్లో పోస్టు చేసారు .

ఈ ఘటనల వల్ల ప్రతిపక్షాలకు కావలసినంత మసాల దొరికింది .ఇదంతా ఓ పెద్ద డ్రామా అని , ముందుగానే కథ, స్క్రీన్ ప్లే అంత ఏర్పాటు చేసుకుని ఏమి తెలియనట్టు నటిస్తున్నారని ,అదో పెద్ద ఎన్నికల జిమ్మిక్కు అని దుమ్మెత్తి పోశాయి .

★★★★

మన రాజకీయ నాయకులు ఏగూటికాడ ఆ పాట పాడటం అలవాటే అని అందరకీ తెలిసిన విషయమే కాని ఈ మధ్య మంత్రుల దగ్గరనుంచి ప్రధాని మంత్రి వరకు వాళ్ళు వేసే వేషాలు చూస్తుంటే , అసలు వీళ్ళకు ఇటు వంటి ఆలోచనాలు ఎలా వస్తాయి అని నాకు

# సెటైర్

సందేహం వస్తోంది.

నా చిన్నతనంలో సినిమకి వెళితే, అసలు సినిమాకన్నా ముందు 'న్యూస్ రీల్ ' వేసేవాళ్ళు .అందులో మన ప్రధాన మంత్రులు , రాష్ట్ర పతులు వివిధ దేశాలకు, రాష్ట్రాలకు వెళ్లినప్పుడు, ఆయా ప్రాంతాల వస్త్రాలు, తల పాగాలు చిహ్నాలు ధరించి వారి సంప్రదాయ నృత్యం చెయ్యటం చూసే వాళ్ళం . అంత చిన్నవయసులో అది కూడా ఓ రాజకీయ మర్మం అని నాకు తెలియలేదు. ముఖ్యంగా మణిపూర్, నాగాలాండ్, మేఘలయా త్రిపుర వంటి రాష్ట్రాలకు వెళ్ళినప్పుడు వాళ్ళ వేష ధారణ చాలా విచిత్రంగా ఉండేవి .



కాని ఇప్పటి రాజకీయ నాయకులు వేసే వేషాలు చూస్తుంటే జాలి వేస్తోంది. "కూటి కోసం కోటి విద్యలు' అన్నట్టు, 'ఓట్ల కోసం వేయి వేషాలు' వేస్తున్నారు. బజ్జీల బండి దగర బజ్జీలు వేస్తూ, టే కొట్టు దగ్గర టీ కాస్తూ , చెప్పుల కొట్టు దగ్గర చెప్పులు కుడుతూ "ఇలా రకరకాలుగా ఫోటోలు దిగి ప్రచారం చేసుకోవటం పరిపాటిగా జరుగుతున్నది. ఈ చోటా మోటా నేతలు వేసే దసరా వేషాలు చూస్తుంటే నవ్వు రావటమేకాక, ఓట్లకోసం ఎన్ని ప్లాట్లు పడుతున్నారో అని జాలి వేసేది . ఈ వేషాలు వెయ్యటం లో తెలంగాణాకు చెందిన ఓ మంత్రిగారిది అందే వేసిన చెయ్యి .

కాని రాష్ట్ర ముఖ్యమంత్రులు, దేశ –ప్రధాన మంత్రులు కూడా ఇటువంటి చౌకబారు వేషాలు వేస్తుంటే, వీళ్ళని ఏమనాలో అర్ధంకావట్లేదు . వీళ్ళు ఇటు వంటి వేస్ హాలు వెయ్యటం కోసం ప్రత్యేక మీడియాను ఏర్పాటు చేసుకోవడం సురద్రుస్తాకరం .కథ స్క్రీన్ ప్లే దర్శతత్యం మొత్తం అమీడియా సంస్థలే నడిపిస్తున్నాయి అనేది జగమెరిగిన సత్యం .వాళ్ళు ఆడమన్నట్లు ఆడి తమ హుందాతనాన్ని కోల్పోయి జనం ముందు పలుచనై పోతున్నారనే విషయం గ్రహించటం లేదు.

నిన్నటికి నిన్న ప్రధాని పశ్చిము బెంగాల్ లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ దారిలో ఓ మరమరాల మసాల అమ్మే కోట్టు దగ్గర ఆగి స్వయంగా పదిరూపాయలు పెట్టి కొనుక్కుని మసాల దుకాణం యజమాని యోగ క్షమాలు వివరించారు. ఈ సంఘటన పట్ల నెటిజన్లు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు. దైవాంశ సంభూతుడు, దేశం కోసం , ధర్మం కోసం కిరాణా కొట్టు వాడితో చర్చిస్తున్న మహానుభావుడు అని కొందరు వెక్కిరిస్తూ పోస్టులు పెట్టగా ,ఇదంతా ముందుగానే ఏర్పాటు చేసిన తతంగం , అందుకనే కిరాణ్య కొట్టలోపల చాల శుభ్రంగా, అందంగా అలంకరించారని ,కొట్టు వాడు, ప్రధానిని చూసి కూడా కనీస మర్యాదతో పైకి లేవకుండా, ఎవరో తెలియనట్లు మరమరాలు అమ్మటం వంటివి చాలా ఎబ్బెట్టుగా ఉన్నాయని పోస్ట్లు పెట్టారు .మామూలు జనమే ఇన్ని విమరలు చేస్తే ప్రతి పక్షాలు ఊరుకుంటాయా ?ఇదంతా పక్కా ప్లాన్ తో చేసిన తతంగం అని , ఎన్నికల కోసం చేసే జిమ్మిక్కులని తిట్టినా తిట్టు తిట్టకుండా తిట్టసాగారు . ఈ మధ్య తమిళనాడు ప్రచారానికి వెళ్ళినపుడు ప్రధాని నల్లగా

# సెటైర్

కనపడటం తో , నేతిజేన్లు పెద్ద ఎత్తున విమర్శలు చెయ్యసాగారు .ప్రధాని నిజంగానే అలా మేకప్ చేసుకుని వచ్చారా ? లేదా అది ఏ ఐ ఫేక్ ఫోటోనా అని పి ఎం ఆఫీసు నుంచి ఎటువంటి ప్రకటనా వెలువడక పోవటంతో సామాన్యులు ప్రధాని విచిత్ర వేష ధారణ గురించి పలురకాలుగా చర్చించుకుంటున్నారు .

ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా అన్నాటు , దేశ ప్రధానే అల చేస్తే మేమన్నా తక్కువ తిన్నామా అని ముఖ్యమంత్రులు కుడా ఇటువంటి ప్రో షోలకు తెర తీసారు .ప్రతి నెల ఒకటో తారీఖున పెన్షన్ ఇచ్చే మిషతో తెలియనట్టు ఒక పేదవాడి దగ్గరకు వెళ్లి , వారి యోగ క్షేమాలు విచారించి , వాళ్ళ ఇంట్లో నే పొయ్యి మీద నిప్పు లేకుండా కాఫీ కాచి అందరికి ఇచ్చి , తను తాగుతూ ఉంటె అది నటన అనాలా?

నిజం అనుకోవాలా ?అని ప్రతి పక్షాలు విమర్శిస్తున్నాయి .ఇటు వంటి నాటకాలు చిత్రీకరించటానికి కోట్లు తగలేసే కన్నా , ఆ డబ్బేదో లబ్ధి దారులకు ఇస్తే వాళ్ళకు మేలు చేకూరుతుంది కదా అని వాపోతున్నారు సామాన్యులు .

★★★



# కుక్కే సుబ్రమణ్యం

## యాత్ర







ఒక పురాణానుసారం, షణ్ముఖ ప్రభువు తారక, శూరపద్మసుర అను రాక్షసులను వారి అనుచరుల సమేతంగా సంహరించి తన సోదరుడు గణేషుణితో కలిసి కుమార పర్వతాన్ని చేరుకుంటారు. వారికి అక్కడ ఇంద్రుడు గొప్ప ఆహ్వానం పలుకుతాడు. రాక్షస సంహారం వల్ల చాలా సంతోషంతో ఉన్న ఇంద్రుడు, కుమారస్వామిని తన కుమార్తె దేవసేనను మనువు ఆడామని అడుగుతాడు. దానికి వెంటనే సానుకూలతను తెలియచేస్తాడు. వారి వివాహం కుమార పర్వతం పైన మృఘశిర మాసం శుద్ధశష్టి నాడు జరుగుతుంది. ఆ వివాహంతో పాటు జరిగిన షణ్ముఖ పట్టాభిశేఖానికి దేవదేవులు బ్రహ్మ, విష్ణు, రుద్రాడి దేవతలు ఆశీర్వాదాలు అందచేస్తారు. ఈ కార్యక్రమానికి ప్రసిద్ధ పుణ్య నదుల నుంచి పవిత్ర జలాలను తెచ్చి మహాభిషేకన్ని నిర్వహించారు. అలా ఆ పుణ్య నదుల కలియక నుంచి ప్రవహించిన ధార నేడు కుమారధారగా పిలవబడుచున్నది. గరుడునిధాడి నుంచి తప్పించుకోవటానికి సర్ప రాజు వాసుకి కుక్కే సుబ్రమణ్య క్షేత్రము లోని బిల ద్వారా గుహలలో శివ తపస్సు చేస్తుంటాడు. వాసుకి తపస్సుకు ప్రసన్నిన్చిన శివుడు, షణ్ముఖుడిని ఎల్లప్పుడూ తన ప్రియ భక్తుడు వాసుకికి అండగా, తోడుగా ఉండమని చెపుతాడు. అందుకే, వాసుకికి కానీ నాగరాజుకు కానీ చెయ్యబడే పూజలు సుబ్రమణ్య స్వామి వారికి చేసినట్టే.

తరువాత కుక్కే సుబ్రహ్మణ్యని ఆలయాన్ని , పక్కనే ఉన్న ఆది సుబ్రహ్మణ్యని ఆలయాన్ని దర్శించి 6ప్రదక్షిణలు చేసి పూజ హాల్ కి వెళ్తే సంకల్పం చెప్పి ఒక్కో టికెట్ కి ఒక్కో బ్రాహ్మణ పూజారి మన ముందు కూచుని రెండు గంటల పాటు సర్ప సంస్కార పూజ చేస్తారు .అంటే మనం లేదా మన పూర్వికులు చంపిన సర్పానికి శాస్త్ర ప్రకారం దహన సంస్కారం లాగా పిండితో చేసిన సర్పాన్ని హోమ గుండం లో వేస్తారు. అయిపోయాక నదిలో మల్లి స్నానం చేయాలి. మైల ఉంటుంది కాబట్టి ,ఆరోజు ఇంకా ఏ గుళ్ళు దర్శించ కూడదు.ఆరోజు పూజ చేసాక వాళ్ళు వండిన ఉల్లి వెల్లులి లేని ఆహారమే తినాలి. ఈ రెండు రోజులు బయట ఆహారం తినకూడదు .దర్శన సమయం లోను పూజ సమయం లోను మగవారు చొక్కా ధరించకూడదు.పంచె కండువా డ్రెస్ కోడ్



# యాత్ర

మరుసటి రోజు అదే సర్పానికి పిండ ప్రదానం చేసి శుద్ధి జలాన్ని చల్లుతారు, , తరువాత బాల బ్రాహ్మణ పూజ , గో పూజ , నాగప్రతిష్ఠ తో సర్ప శాంతి పూర్తవుతుంది, చాల కొద్దీ చోట్ల మాత్రమే జరిపే ఆష్లేల బలి పూజ కూడా ఇక్కడ చేస్తారు సర్వ కార్య సిద్ధికి, అనుకువన్నవి జరగడానికి ,తెలియని దోషాలు పోడానికి ,దీనికి మాత్రం .వేరుగా టికెట్ తీసుకోవాలి 300/. రూపాయలు. రెండవ రోజు మధ్యనా సమయానికి అన్ని పూజలు పూర్తవుతాయి. ఇక చుట్టూ పక్కల ప్రదేశాలను దర్శించి వెళ్లిపోవచ్చు .గుళ్లో ఇచ్చిన కొబ్బరి ప్రసాదాన్ని పాయసం వండి ఇంట్లో వాళ్ళు అందరు తినాలి. 11 రోజులు ఉల్లి వెల్లుల్లి ,మాంసం తినకూడదు .పుట్ట మన్ను ప్రసాదాన్ని కూడా ఇస్తారు, నేను అడిగి మరి తీసుకున్న.సాక్షాత్తు వాసుకి సర్పం గరుత్మంతుని నుండి తప్పించుకోడానికి బిలం లో దూరి సుబ్రహ్మణ్యుని శరణు కోరింది విగ్రహం కిందే ఇప్పటికి ఉందని నమ్మకం, బిల మార్గాన్ని చూడవచ్చు . ఇంకా అంతేతున్నాఅభయ గణపతి విగ్రహాన్ని చుస్తే పులకరించిపోతాం .సర్ప సంస్కార పూజ అయ్యాక నేరుగా ఇంటికివెళ్ళిపోవాలి ఇంకే ఇతర ఆలయాలు దర్శించకుడదు అని చెప్తారు.అందువల్ల ముందుగానే చుట్టూ పక్కన ఉన్న ధర్మస్థల వంటి క్షేత్రాలను చూసుకుని ఇక్కడకు రావడం మంచిది.ఆది సుబ్రమణ్య ఎదురుగ కూర్చుని సుబ్రమణ్య అష్టకాన్ని ,శంకరాచర్యుల వారు రాసిన భుజంగ స్తోత్రాన్ని చాల సార్లు పటించాను. తట్టుకోలేని సమస్యలను తీసేయకపోయిన ఎదురుకునే ధైర్యాన్ని ఇమ్మని. సాక్షాత్తు సుబ్రమణ్యుడే నడయాడిన చోటు, మనసంతా పాజిటివ్ వైబ్రేషన్స్ తో నిండిపోయింది.ఈ ప్రదేశం ఆది సుబ్రమణ్య అని, ఘాటీ సుబ్రమణ్యాన్ని మధ్యసుబ్రమణ్య అని ,నాగలమడికే అంత్య సుబ్రమణ్యమని అంటారు. మాకు ఇవి చాల దగ్గరే ఉండడం తో ఆది ,మధ్య ,అంత్య సుబ్రమణ్య, క్షేత్రాలన్నీ వరుస క్రమం లో దర్శించేసుకున్నాం. సుబ్రహ్మణ్యుని దయతో మీకు కూడా దర్శనం కలగాలని ,స్వామి దయ మీ అందరి మీద ఉండాలని







క్రైం సీరియల్





# రక్షకుడు

డా.సి.ఎస్.జి .కృష్ణమాచార్యులు

ఒక్క పాటతో జయ పేరు, ఆమె చదివే కాలేజిలో మోత మోగిపోయింది. ఆమె స్నేహితులు ఆ వీడియోని అన్ని సోషల్ మీడియాలలో పెట్టడంతో ఆమె ప్రశంసల జల్లులో తడిసి ముద్దయ్యింది. ఇంకో వీడియో యెప్పుడని స్నేహితులు ఆమెను పదే పదే అడగడంతో, ఆమె తల్లికి ఆ విషయం చెప్పింది.

శర్వాణి, అదెంత పని నీహారికకు చెప్పి చేయిస్తానని, కూతురికి భరోసా యిచ్చింది. జయ ఈ సారి తను, తన స్నేహితురాలు కలిసి పాడాలనుకుంటున్నామని చెప్పింది.

పుత్రికా వాత్సల్యం శర్వాణిని విచక్షణ కోల్పోయేలా చేసింది ఆమె నీహారికను పిలిచి, కూతురి కోరికపై చర్చ మొదలు పెట్టింది.

" ఇంకో వీడియో చెయ్యాలి. ఈ సారి నువ్వు కవితని పాటగా మారిస్తే చాలు. నా కూతురు, దాని స్నేహితురాలు పాడతారు. ఈ విషయం రంగనాథ్ తో చెప్పు. ఏ రోజు రావాలో చెబితే, జయ,
జయ స్నేహితురాలు వస్తారు. "

" మేడం, క్రితం సారే రంగనాథ్, బయట వారి వీడియోలు చెయ్యము. వ్యాపారం చేస్తున్నానని నాకు మెమో యిస్తారు. అందుకే ఆ వీడియోని డిపార్టుమెంటు పేర విడుదల చేసానని చెప్పాడు. ఈ సారి గాయనులు వున్నారు కదా. అసలు ఒప్పుకోడు. "

" రంగనాథ్ మీ ఆయన స్నేహితుడే కదా. అతనితో చెప్పించు. బయట స్టూడియో అంటే ఖర్చు యెక్కువవుతుంది."

నీహారికకు కోపం వచ్చింది. ఈ ఆడవాళ్ళు ఆయన అనే మాట ఎత్తకుండా వుండలేరు. మనకి సాధ్యమైనది చేసుకుంటూ యెదగాలని అనుకోవాలి గానీ ఎవడో వచ్చి చెయ్యాలి అని ఆశించడం నేరం, అని ఆమెను తిట్టుకుంది. "రంగనాథ్ దగ్గరకు వెళ్ళి, అతన్ని ఒప్పించే ప్రయత్నం చేస్తాను" అని చెప్పి ఆమె పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ డిపార్టుమెంటుకి వెళ్ళింది.

రంగనాథ్ ఆమెను చూడగానే," సారీ! నీకు స్వాగతం. " అన్నాడు.

"సారీ ఎందుకన్నయ్యా!"

"పని అయిపోయింది ఇంక నా ముఖం చూడవని అనుకున్నాను."



# క్రైం సీరియల్

**జరిగిన కథ:**
నీహారిక , మాధవ్ ను తన స్నేహితురాళ్ళకు పరిచయం చేస్తుంది .మాధవ్ తన గురువు గారి మాట కాదనలేక నిహారిక మెడలో తాళి కడతాడు . కాని నీహారికకకు ఆ పెళ్లి ఇష్టం ఉండదు,ఆక్షయ్ ని ప్రేమిస్తుంది .నీహారిక ఆస్తికి మాధవ్ రక్షుడిగా నియమిస్తాడు అతని మాస్టారు .నిహారిక తాను ప్రేమించిన ఆక్షయ్ స్వార్ధపరుడని తెలిసి అతన్ని వదిలేస్తుంది . నిహారిక మాధవ్ ణి పెళ్లి చేసుకోటానికి ఒప్పుకుంటుంది.

**ఇక చదవండి**

“కాస్త బిజీగా వున్నాను. నువ్వు ఇంటికే రాలేదు. బిజీయా?”
“అంత లేదు గాని బిజీనే. ఒకమ్మాయితో డేటింగ్”
“వెరీ గుడ్! ఇంటికి తీసుకుని రా. ఆమె యెలాంటిదో చెప్పేస్తా”
“ సరే! ఫోన్ చేసి, ఎప్పుడొచ్చేది చెబుతా. ఇంతకీ నువ్వు ఆ శర్వాణి పంపితే వచ్చావా?”
“సుమారుగా అంతే”
“ నాకు కబురు చేసింది. మనమేదో ఆవిడ ఆస్థాన విద్వాంసులమన్న భ్రమలో వుంది”
“మాధవ్ చెబితే వినవా? “
“ వాడెవడు? నీకోసం చేసాను ఆ వీడియో. నువ్వు పాడతావని తెలిసాక ఒప్పుకున్నాను. మాకు ఒక మంచి గాయని కావాలి. దొరికింది. మా షార్ట్ ఫిల్మ్ కి పాడాలి. డేట్స్ ఇవ్వు.”
“ఇది మరీ బాగుంది. శర్వాణి, మాధవ్ యేమనుకుంటారు?”
“మాధవ్ కి అన్నీ తెలుసు. వాడు మంచోడు. వాడికి చెప్పే చెయ్యాలి అని నువ్వు అనుకోకు. ఇంక శర్వాణి. వైస్ చాన్సెలర్ ఆర్డర్ వేస్తే, చేస్తాడని చెప్పు,”
“అమాయకుడిలా కనిపిస్తావు గానీ గట్టోడివే. ఇదే ఫైనలా?”
“పక్కా ఫైనల్. నువ్వుగాయని గా మాకు సహాయం చెయ్యాలి.”
“మా అన్నయ్య ఎంత చెబితే అంత. ఈ వారంలో ఎప్పుడైనా ఓకే. ఒక్క ఫోన్ కొట్టు వచ్చేస్తాను.” అని నీహారిక బయలుదేరింది. రంగనాథ్ సంతోషంగా ఆమెను డిపార్టుమెంటు ప్రధాన ద్వారం వరకు వచ్చి సాగనంపాడు.
విషయం విన్న శర్వాణి ప్రతి చర్య, నీహారికకు, పారిజాత పుష్పాన్ని నాధుడు రుక్మిణికిచ్చాడని తెలుసుకున్న సత్యభామ ప్రతి స్పందనలా, వుందనిపించింది. ముక్కు తిమ్మనార్యుడు, ఆ సన్నివేశాన్ని వర్ణించిన తీరు గుర్తుకు వచ్చిఇంది

శర్వాణి కోపంతో రంగనాథ్ ని తిట్టి అలసిపోయి, బేలగా “ ఇప్పుడె లా? నువ్వే మార్గం చూడు” అంది. ఒక ప్రొఫెసరుగారి పిల్లలు ఆవిడ మాట వినకబోయినా, తీసిపారేసినా పరవాలేదు. కానీ స్కాలర్లకు అది వర్తించదు. కొండ మీద కోతినైనా తెచ్చిఇవ్వాల్సిందే. అందువల్ల నీహారిక, గత్యంతరం లేక,” రెండు రోజుల్లో చెప్తాను”అని చెప్పి బయట పడింది.
మెల్లగా కాళ్ళీడ్చుకుంటూ, ఒక రికార్డింగ్ స్టూడియోని సంప్రదించాలి. నా స్నేహితులతో కలిసి ఈ పని చేయాలి, అని అనుకుంటూ స్కాలర్ల గది లోకి అడుగు పెడుతుండగా మాధవ్ నుంచి మెసేజ్ వచ్చింది అందులో ఒక వ్యక్తి పేరు, ఫోన్ నంబరు వున్నాయి. అతను సంగీతం సమకూర్చి రికార్డింగ్ చేయించి ఇస్తాడన్నసమాచారం వుంది. భలే మనిషి. అడుగడుగున నేనున్నానంటూ ముందుంటాడు. తీరికగా వాకబు చేసి, శర్వాణికి చెప్పవచ్చుననుకుని పుస్తకమొకటి ముందేసుకుని చదవుకోవడం మొదలు పెట్టింది.

@@@@

సాయంత్రం ఆరు గంటల సమయం. రాక్ బీచ్ సందర్శకులతో కళగా వుంది. మహాత్మ గాంధి విగ్రహానికి యెదురుగా వున్న స్టేజ్, శోభాయమానంగా వుంది. ఈ రోజు స్కూల్ పిల్లల డాన్స్ ప్రోగ్రాం వుంది. ఆ విగ్రహానికి కొద్ది దూరంలో, సముద్రానికి అభిముఖంగా వున్న ఒక సిమెంట్ బెంచ్ మీద మాధవ్, అతని ప్రక్కన శేషగిరి కూర్చుని వున్నారు. శేషగిరి ముఖం చాలా గంభీరంగా వుంది.

# క్రైం సీరియల్

"పొలం,ఇంటి వాటా నా పేర బదిలీ చెయ్యి. పట్టణంలో ఆస్తులు మీరు అనుభవించండి. ఇందులో న్యాయం వుంది. మేము తోడబుట్టిన వాళ్ళం, పేదరికంలో వున్నాం."
"నా చేతిలో లేదు. పెద్దాయన చెప్పినట్లు చేయడమే నా కర్తవ్యం. ఆయన మిమ్మల్ని కనిబెట్టుకుని వుండమన్నారు. నెల నెలా డబ్బు సాయం చేయమన్నారు"
"ప్రతి నెలా భిక్షం వేసినట్లు యిచ్చే డబ్బు మాకు అవమానకరంగా వుంటోంది. అందుకే ఒక్కసారిగా సెటిల్ చెయ్యమంటున్నాం."
"కుదరదండి."
"మొండిగా వుంటే మొండెం అయిపోతావు."
"తప్పు. మీరలా మాట్లాడ కూడదు. మనం ఒక కుటుంబం."
" నువ్వొక ఫ్రాడ్ గాడివి, నువ్వు మా కుటుంబమెలా అవుతావు. నీహారిక అసలు మొగుడు అమెరికా నుండి వస్తాడు. అప్పుడు నీ పరిస్థితి యేమిటి?"
"నేను ఫ్రాడ్ కాదు మీకు బెదిరిపోవడానికి, నేను బాడ్. దెబ్బకు దెబ్బ కొట్టగలను. మీరు గుడ్ గా వుంటే, నెల నెలా మీకు డబ్బు పంపుతా"
శేషగిరి మూడు ఫోటోలు చూపించి, నీకు ఇతర స్త్రీలతో వున్న రంకు బయట పెట్టి, నీహారికను నీకు దూరం చేస్తా. ఆమెతో కోర్టులో కేసు వేయిస్తా."
"నీహారిక ఒకనాటి అమాయిక కన్యక కాదు, నన్ను దూరం చేసుకోవడానికి. ఈ ఆలోచనలు మానండి. నీహారికకు ఆప్తులుగా వుండి, ఆమెను దీవించండి."
"ఆఖరి మాట ఇదేనా?"
"ఉన్నది ఒకటే మాట, అదే తొలి, అదే తుది."
శేషగిరి లేచాడు. "
పోగాలము దాపురించినవారు దీపనిర్వాణగంధమును, అరుంధతిని, మిత్ర వాక్యమును మూర్కొనరు, కనరు, వినరని నిన్ను చూస్తే తెలుస్తోంది."
" ఆ వాక్యాలు నేనూ చదివాను. చిన్నయ్య సూరి రచన."
"మంచిది. చదువు ఒక్కటే కాదు, మనిషికి మంచీ చెడూ తెలిసే జ్ఞానం వుండాలి."
"మీ సలహా విలువైనది. గుర్తుంచుకుంటాను"
శేషగిరి వెళ్ళిపోయాడు. మాధవ్ సముద్రంలో దూరంగా వున్న ఓడను చూసాడు. అది ఎప్పుడు తీరానికి వస్తుందో అని అనుకున్నాడు.
కొద్ది సేపు సముద్రాన్ని, ఎగసి పడే అలలని, సంధ్యారాగ రంజితమైన నీలాకాశాన్ని, పరుగులు తీస్తున చిరుమబ్బులను చూస్తూ వుండిపోయాడు.
ఆ తరువాత లేచి, నేరుగా లాయరు విశ్వనాధ శాస్త్రి గారింటికి వెళ్ళాడు. ఆయన సంధ్యావందనం చేసుకుంటున్నాడని చెప్పి లలిత కాఫీ తెస్తానని వెళ్ళ బోయింది.
"ఇప్పుడేం వద్దు ఆంటీ, మిలి లేదా?" అని అడిగాడు మాధవ్
"టెన్నిస్ ఆటకు వెళ్ళింది. నువ్విచ్చిన సలహా ప్రకారం కథ మార్చి మాగజైన్ కిచ్చింది. కథ బాగుందని స్నేహితులు చెప్పారని హాపీ ఫీలైంది."
" మిలి తెలివైనది. క్లాసులో కూడా చురుకుగా వుంటుంది".
"దానికి కుదురే లేదు. సీతాకోక చిలుకలా ఎగిరిపోతూ వుంటుంది" అంటూ విశ్వనాధ, వచ్చి సోఫాలో కూర్చున్నాడు.
"ఇంకా చిన్నతనం పోలేదు. ఆడపిల్లలు చటుక్కున మారిపోతారు"అని మిలికి మద్దతుగా అన్నాడు మాధవ్.
"అవునయ్యా! పెళ్ళికి ముందు అమాయకంగా వుండే లలిత, ఒక్క యేడాదిలో ఎంతో బాధ్యత గల ఇల్లాలుగా మారిపోయింది. అత్తమామలు, ఆడపడుచులు అందరినీ గమనించుకునే, సమర్దురాలై పోయింది. ఇంతకీ నీ సంగతేమిటి? శేషగిరి కేసు వేస్తాడని తెలిసింది."
"ఒక గంట క్రితం నన్ను గ్రామంలో ఆస్తులు అన్నీ అతని పేర పెట్టమని అడిగాడు. అందుకే యిలా వచ్చాను"
"నాకో స్నేహితుడున్నాడు. గ్రామంలో ప్రోపర్టీ కావాలి అని చెప్పాడు. అది చెప్పియేడాదైంది. ఒక్క సారి కనుక్కుంటాను." అని ఆయన ఫోన్ చేయడానికి ఆఫీసు గదిలోకి వెళ్ళాడు.
"నీహారిక యెలా వుంది" అని అడిగింది లలిత, లడ్డూ జంతికలు, వున్న ప్లేటుని మాధవ్ కి అందిస్తూ.
" బాగుంది. ఒక గాయనిగా బిజీ



# క్రైం సీరియల్

అయిపోతోంది"
" కల్యాణి అని ఒక మంచి సంగీతం టీచర్, కృష్ణ నగర్ లో వున్నారు. ఆమె దగ్గర నేర్చుకోమని చెప్పు. తనకి ఇంకా పూర్తి పట్టు రాలేదు."
"అలాగే" అన్నాడు మాధవ్.
అంతలో విశ్వనాధ వచ్చి,"శుభవార్త. ఆయన వచ్చేఆదివారం వస్తానన్నాడు. ఇప్పుడు చెన్నైలో వున్నాడు. మనం గ్రామానికి తీసుకుని వెళ్ళి ఇల్లూ, పొలం చూపిద్దాం. శేషగిరి కోర్టుమెట్లెక్కినా అమ్మకాన్ని ఆపలేదు. అయినా మనం అతనికి ఎక్కువ టైం ఇవ్వకూడదు." అని చెప్పాడు వుత్సాహంగా.
"మంచి మాట చెప్పారు. మీలాంటి సహృదయులు అనుకుంటే, అన్నీ శుభాలే జరుగుతాయి" అని మాధవ్, అంటూండగా మిలి వచ్చింది.
ఆమె మాధవ్ ని హగ్ చేసుకుని " థాంక్స్ డార్లింగ్. నా కథ మాగజైనులో వస్తోంది." అంది.
"అభినందనలు. పత్రిక వచ్చాక నీకు పార్టీ యిస్తాను" అన్నాడు మాధవ్.
"యస్. లె రాయల్ కఫెలో"
"అలాగే" అని తేలికపడిన మనసుతో మాధవ్ ఇంటికి బయలుదేరాడు.

@@@@

మరోవారం రోజులు గడిచిపోయాయి. శేషగిరి బెదిరింపు గాని, పొలం .ఇల్లు అమ్మకం గురించి గాని మాధవ్ నీహారికకు చెప్పలేదు. అలాగే, సారధిని కలిసి వచ్చిన విషయం నీహారిక, మాధవ్ కి తెలియనివ్వలేదు.
శర్వాణి కోసం, నీహారిక, ఒక రికార్డింగ్ స్టూడియో నడుపుతున్న సంగీతం డైరెక్టరుని కలిసింది. ఆయనను ఈ పాట ప్రాజెక్టు నిర్వహించేందుకు ఒప్పించింది. డబ్బు ఖర్చుకి గింజుకుంటున్న, శర్వాణి ఆనందం కోసం, నీహారిక ఖర్చు మొత్తం తాను భరిస్తానని చెప్పింది.
ఒక నాలుగు రోజులు అతనితో కలిసి కష్ట పడి, కవితను పాటగా మార్చి, దానికి బాణీ కట్టే పని పూర్తి చేసింది. ఆ తర్వాత, జయని పిలిచి రికార్డింగ్ పూర్తి చేసుకోమని చెప్పింది. అంతటితో తన పని పూర్తయ్యిందనుకుంది. మరింత కఠినమైన బాధ్యత, తనకోసం యెదురుచూస్తోదని ఊహించలేక పోయింది. కాకి పిల్ల కాకికి ముద్దు. పిల్ల కాకి కావ్ కావ్ శబ్దాలకు తల్లి కాకి మురిసిపోయినట్లు, ఇతరులు మురిసి పోరు కదా! ఆ డైరెక్టరు శర్వాణికి నిర్మొగమాటంగా జయ, ఆమె స్నేహితురాలి గొంతులో, సుస్వరాలు పలకడం లేదని, ఎవరైనా సంగీతం టీచరు దగ్గర శిక్షణ యిప్పించి, తీసుకు రావాలని చెప్పాడు. డబ్బు కక్కుర్తి తో, శర్వాణి, ఆ బాధ్యత నీహారికకు అప్పగించింది. నాకు పాడటమే గాని, నేర్పించడం రాదని నీహారిక ఎంత,మొత్తుకున్నా, ఫలితం లేకఫోయింది.
తనే వారికి ఒక మంచి మ్యూజిక్ టీచరుని కుదర్చాలని నిశ్చయించి , టీచర్ల కోసం వాకబు చేసింది. కానీ తగిన టీచరు దొరకలేదు. ఈ విషయం తెలుసుకున్న మాధవ్, తనకు లలిత చెప్పిన కృష్ణ నగర్ లోని కల్యాణి గారి గురించి చెప్పి, ఆమె ఇంటికి తీసుకునివెళ్ళాడు.
మాధవ్ ఆమె పాదాలకు నమస్కరించి నీహారికను మంచి గాయనిగా తీర్చి దిద్దే బాధ్యత తీసుకొమ్మని అర్ధించాడు. ఆ తర్వాత, జయ సమస్య తెలిపి ఒక గీతం బాగా పాడేలా శిక్షణ ఇమ్మని వేడుకున్నాడు. మాధవ్ పొగడ్తలకి, వినయపూర్వక విన్నపానికి ఆమె కరిగిపోయి అంగీకారం తెలిపింది. సమస్యకి పరిష్కారం దొరికింది. నీహారిక హాయిగా ఊపిరి పీల్చుకుంది.
కల్యాణి దగ్గర సంగీతం నేర్చుకునే విషయం తనకి ముందుగా చెప్పక పోవడం, ఆమెకు రుచించలేదు. ఆ రోజు రాత్రి పడుకునే సమయంలో అతడిని, ఆ విషయమై నిలదీసింది. మాధవ్ ఇలా సంజాయిషీ యిచ్చాడు.
"లలిత ఆంటీ మొన్న నీకు సంగీతం నేర్పించమని సలహా యిచ్చారు. ఆ సంగతి, నీకు చెప్పడం కుదరలేదు. అంతటి విద్వాంసురాలు, ఒక్క గీతం నేర్పండని మనం కోరితే, అంగీకరిస్తారా? అందుకే, అప్పటికప్పుడీ ఆలోచన చేసి, ప్రార్ధన చేసా. వరం దొరికింది."
"ఈ తెలివితేటలే, నాకు భయం

కలిగిస్తాయి."
" యువరాణి మేలుకే గాని,
వేరే ప్రయోజనం కోసం అవి
వుపయోగించనని ఈ మంత్రి,
ప్రమాణం చేస్తున్నాడు."
"అయితే సరే! నేను సారథి గారిని
కలిసాను. అమ్మ విషయంలో
పొరబడ్డానని తెలిసింది."
" నీది లేత వయసు. ఆ వయసులో
ఆడ పిల్లలు ఎన్నో తప్పులు
చేస్తున్నారని, రోజూ వార్తలు
వినేవారికి, అర్ధమవుతుంది.
సాంఘిక మీడియా స్నేహితులతో,
స్కూలు బస్సు కండక్టరుతో,
ఆటో డ్రైవరుతో, ఇలా తెలియని
వారి వలలో పడి యిల్లు వదిలి
వెళ్ళిపోతున్నారు.అదెంత
సాహసోపేతమైన నిర్ణయమో
వారికి అర్ధం కావడం లేదు.
అందువల్ల, అప్పటి నీ
పొరబాటుని కేవలం నీ తప్పిదంగా
భావించవద్దు. ఆ తప్పుకు దోహదం
చేసిన పాపం, నీ మేనత్తది కూడా. "
"థాంక్స్. ఈ ఆదివారం
కిరణ్మయికి వస్తానని చెప్పాను. నా
స్నేహితులతో కలిసి వెడతాను"
"గ్రామంలో ఆస్తులు అమ్మకానికి
పెడుతున్నాను. ఒకాయన
ఆదివారం వచ్చి, వాటిని
చూస్తానన్నాడు"
"మంచిది. నేను రావాలా?"
"నువ్వు రిజిస్ట్రేషనప్పుడు, రావాలి.
అంతవరకు, నిన్ను నేను డిస్టర్బ్
చేయను."
"మంచి విషయం. ఇంక
నిద్రపోదామా?"
ఒక రెండు నిమిషాల తర్వాత,
పరస్పరం గుడ్ నైట్ చెప్పుకుని వారు
వారి గదుల్లోకి వెళ్ళారు.

(ఇంకా ఉంది )

సీరియల్



# ఓడిన గెలుపు



**వాడపల్లి పూర్ణ కామేశ్వరి**

"అమ్మా, నువ్వు నన్ను చక్కగానే పెంచావమ్మా. నా జీవితాన్ని నిలబెట్టుకోకుండా ఏదో పెద్ద గెలిచానని గర్వంగా అనుకున్నాను నేను. ఉన్నత పదవులనధిరోహించడంలో అమోఘమైన గెలుపు పొందాను. దాన్ని చూసుకునే గర్వపడ్డాను. భార్యా భర్తల మధ్య సమస్యలు మంచుగోడల్లా వుండాలి. అప్పుడే ఆ బంధం కలకాలం నిలుస్తుంది అని నువ్వు నాకు చెపుతూనే వున్నావు. మంచుగోడగా కరిగి పోవలసిన వాటిని కంచుకోటలా కట్టి నిలబెట్టాను. ఆ ఖాళీ గోడల గాలి మేడలే నిలిచాయి. కాదు కాదు. కూలిపోయాయి. జీవితాన్ని చక్కబెట్టుకోవడం చేతకాక ఓడిపోయానమ్మా. గెలిచి ఒడానమ్మా" ఆర్తిగా అమ్మ కళ్ళల్లోకి చూస్తూ మనసులోనే చెప్పుకున్న ప్రాయశ్చిత్త పలుకులు అవి. కళ్ళు మూతలు పడుతున్న అమ్మ మంచం పక్కనే కూర్చుని బాధ పడింది మనస్విని. మనసులోనే క్షమాపణలు చెప్పుకుంది.

అంతలో అమృతగారికి శ్వాస పీల్చుకోవడం కష్టమైయ్యింది. హిమ ఆమె గుండెలపై స్వల్పంగా రాస్తూ, అమ్మా, ఆచీ అంటూ నెమ్మదిగా అంటోంది. అమృతగారు ఆమె వడిలో మరింత ఒదిగి సాంత్వన పొందుతున్నారు. అమ్మలా లాలిస్తున్న హిమ స్పర్శ ఆమెకు అమ్మ స్పర్శలా వుంది కాబోలు. ఈ పాశంతో ఇన్నాళ్లూ కట్టేసావు. నాకు పిలుపు వచ్చేసింది. ఇక నీకూ నాకూ ఋణం తీరిపోతోందన్నట్టుగా ఒక్కసారి తన చేతిని పట్టుకున్న హిమ చేతిని నిమురుతూ, మరోచేతిలో నున్న మినీ చేతినీ అదిమి మనసారా స్పృశించి ఒక్కసారిగా వారిద్దరి చేతులనూ వదిలేసారు. పదిహేనేళ్ళ అనుబంధం పదేళ్ళకు పైనే సేవలు చేస్తున్న హిమతో అల్లుకుపోయిన బంధం, కూతూరితో వున్న పేగు బంధం రెండూ ఒక్కసారి విడిపోయాయి.

ఆ రోజు ఆంద్రూస్ చర్చి లో ప్రేయర్ మీటింగ్ ఏర్పాటు చేసారు. నూట రెండేళ్ళ డాక్టర్ అమృత గారి జీవితాన్ని కొనియాడడం సాధారణమైన విషయం కాదు. సమాజానికి ఆమె చేసిన సేవలు కొనియాడడానికి, ఆమె జీవితాన్ని సంస్మరించుకోవడానికి అక్కడికి ఎంతో దూరం నుంచి ఎంతో మంది వచ్చి చేరుకున్నారు. జనాలతో హాల్ నిండి



# సీరియల్

**జరిగిన కథ:**
హరిత బ్రిగేడియర్ జనరల్ మనస్విని దగ్గర పి ఏ గా పనిచేస్తూ ఉంటుంది.హిమ మనస్విని ఇంట్లో అన్ని పనులు చుసుకోటానికి హిమ చేరుతుంది .మనస్విని తల్లి డా అమృత మరణిస్తుంది . పలకరించటానికి హరిత వెళుతుంది .

**ఇక చదవండి**

పోయింది.
మనస్విని దేవిగారి పక్కనే వారి అక్కలు, మరో పక్కన అన్నలు కూర్చున్నారు. మనస్విని దేవి, డాక్టర్ అమృతగారికి చివరి సంతానం. వారి వెనుక వరుసలో హిమ, కుందనలు కూర్చున్నారు.
ఆ చర్చి హాల్ చాలా నిశ్శబ్దంగా ఉంది. ఫాదర్ ప్రవేశించారు. అందరూ గౌరవ పూర్వకంగా లేచి నిలబడ్డారు. ఆ పక్కాగా అందంగా అలంకరించబడిన చెక్క పెట్టె వుంది. అందులో డాక్టర్ అమృత గారి పార్థివ శరీరం ఉంది. సభను ఉద్దేశించి ఫాదర్ ప్రార్ధనా వాక్యాలతో ప్రసంగం ప్రారంభించారు. అందరూ కోరస్ గా ప్రార్ధనా గీతాన్ని ఆలపించారు.

డాక్టర్ అమృతగారి కనిష్ట సంతానమైన మనస్విని గారిని వారి మాతృ మూర్తి గురించి నాలుగు మాటలు చెప్పమని ఫాదర్ అభ్యర్ధించారు.
మైకు వద్దకు వచ్చి కంఠం సవరించుకుంటూ, జీరబోయిన స్వరం తో, “నా కుటుంబానికీ ఈ తరుణంలో తోడుగా నిలుస్తూ, మా అమ్మగారికి మీ అశ్రు నివాళి అర్పించడానికి వచ్చిన ప్రతీ ఒక్కరికీ చెతులు జోడించి నమస్కరించు కుంటున్నాను. ఈ భావోద్వేగ సమయంలో ఆదర్శప్రాయంమైన అమ్మ జీవితాన్ని సంస్మరించుకుని, ఈ ఘడియలను గొప్ప అనుభూతులుగా మార్చుకోవడానికి విచ్చేసిన మా శ్రేయోభిలాషులు అందరికీ నా మనఃపూర్వక ధన్యవాదాలు. సహస్ర చంద్ర దర్శనము రెండు దశాబ్దముల క్రితమే పూర్తి చేసుకున్న అమ్మ నూట రెండేళ్ల జీవితాన్ని సంస్మరించుకోవడం సులభ సాధ్యం కాదు. ఎనమండుగురు సంతానంలో తొలుచూరు బిడ్డగా జన్మించిన అమ్మ ఆ రోజుల్లోనే, అంటే దేశ స్వాతంత్ర్యానికి ముందుగానే మెట్రిక్ పూర్తి చేసింది. దేశ వ్యాప్తంగా స్వాతంత్ర పోరాటాలు జరుగుతున్న సమయం అది. స్త్రీల పరిస్థితి చాలా కష్టంగా ఉండడం, ఆరోగ్య సదుపాయాలు లేకపోవడంతో శిశుమరణాల సంఖ్య హెచ్చుగా వున్న ఆ రోజుల్లో అమ్మ తన పదహారవ ఏటే వైద్య విద్యాలభ్యసించాలని నిశ్చయించుకుంది. ఆ వృత్తిని చేపట్టి సమాజానికి సేవచేయాలని, అవిలేక పురిటిలోనే స్త్రీల, శిశు మరణాలను వైద్యంతో అరికట్టాలని కంకణం కట్టుకుంది. ఉత్తర భారత దేశానికేగి, భాష కానీ సంస్కృతి కానీ తెలియని చోట, అమృత అనే సగటు అమ్మాయి కృషి, అకుంటిత దీక్షల ఫలితంగా డాక్టర్ అమృత అయ్యింది. పితృస్వామ్య సమాజం, స్త్రీ వైద్యులు అతి తక్కువగా వున్న 1930ల్లో స్త్రీలకూ తన వైద్య సేవలనందించడమే కాక వారి మానసిక బలానికి కూడా ఎంతగానో తోడ్పడుతూ సామాజిక సేవతో తన జీవితాన్ని ఆరంభించింది.
ఇరవయ్యో ఏటే డాక్టర్ పట్టాను చేపట్టి స్వాతంత్ర్య పోరాటంలో మృతి చెందిన వీరుల కుటుంబాల్లో తల్లులకూ, భార్యలకు, బిడ్డలకూ ధైర్యం నూరి పోసింది. దేశ విభజన అనంతరం సంభవించిన ఘోర దుస్థితి వలన ప్రజలందరూ తల్లడిల్లిపోతున్న సమయంలో తన వొంతు సేవల నందించింది. ఆ నాటి విభజన వలన ఏర్పడిన దుష్పరిణామాలకు సాక్షిభూతంగా నిలిచింది. అట్టి మానసిక బలం నూరిపోసే అమ్మ మమ్మల్నీ పెంచింది. అదే మాకు జీవన శైలి అయ్యింది. నాన్నగారికి సహధర్మచారిణిగా వారికి చేదోడుగా ఉంటూనే, అవసరమైన చోట సున్నితంగా మందలించేది. క్రమశిక్షణ నేర్పడమే కాకుండా విలువలతో మమ్మల్ని

# సీరియల్

పెంచారు మా తల్లి తండ్రులు. నాన్నగారితో గౌరవంగా నడచుకోవాలన్నదే మాకు అలవరిచింది అమ్మ. ఆమె బిడ్డలుగా మేమందరమూ ప్రయోజకులమై సమాజానికి మా వొంతు సేవ చేస్తూనే వచ్చాము. చివరగా, గత పది సంవత్సరాలుగా మా అమ్మ అమితంగా ప్రేమించిన వ్యక్తి గురించి చెప్పాలి. ఆమె ప్రస్తావన లేకుండా మా జీవితాలు పరిపూర్ణమవ్వవు. ఆమే హిమబిందు. అమ్మకు హిమ అంటే ఎనలేని ప్రేమ. హిమ అమ్మకు చేసిన సేవలు రెండు ముక్కల్లో చెప్పడం అనితర సాధ్యం. అది అపురూపమైన సేవ. వారిది అవినాభావ సంబంధం. చెప్పనలవి కాని అనుబంధం. నేడు మనం అమ్మ మరణాన్ని శోకించడం లేదు, ఆమె జీవితాన్ని సెలబ్రేట్ చేసుకుంటున్నాము. ఎప్పటికీ అమ్మ ఆమె ఆదర్శాలను జ్ఞప్తికి తెస్తూ మా హృదయాల్లో సజీవంగానే నిలిచిపోతుంది.

హిమా, నువ్వు ఎన్నటికీ మా కుటుంబంలో భాగానివే" జీరబోయిన స్వరాన్ని సవరించుకుంటూ ముగించింది మనస్విని దేవి.

హిమ కళ్ళు ధారా పాతమెయ్యాయి. హిమకు ప్రపంచమంతా ఒక్కసారిగా ఆగి పోయినట్టయ్యింది. మేడం గారు మాట్లాడిన స్పీచ్ కాగితాన్ని తయారు చేసిన నేను, ఏదో మధూరానుభూతి పొందాను. ఎన్నో మాటలతో కొనియాడి డాక్టర్ అమృతగారి జీవితాన్ని సంస్మరించకుంటున్న అదే సమయంలో ఒక్క మాటా చెప్పని హిమబిందు జీవితాన్నీ తెలుసుకుంటున్నాననే అనుభూతి.

గారు. ఆమె ప్రసంగంలో చోటుచేసుకోని మరి కొన్ని వాక్యాలు నాకు మాత్రమే వినిపించేలా అన్నారు మనస్విని

"హరితా, అమ్మకే అమ్మై సేవలు చేసిన హిమ నుంచి జీవితంలో ఎంతైనా నేర్చుకోవచ్చు. కాదు కాదు, జీవితాన్నే నేర్చుకోవచ్చు. చిన్న తనంలోనే అమ్మను పోగొట్టుకుని, పెళ్ళై భర్త ప్రేమను పొందిన అతి స్వల్పకాలంలో దాన్నీ కోల్పోయింది. అత్తగారిలో అమ్మను చూసుకుని, తను కన్న పిల్లలకు గొప్ప ఆదర్శవంతమైన తల్లై పెంచింది. ఒక సామాన్య ఉద్యోగ బాధ్యత చేపడుతూ మా ఇంటికి వచ్చింది. ఆమె ఉన్న పరిస్థితికో అనుగుణంగా అమ్మ ఆమెకు మనోధైర్యం ఇచ్చింది. అమ్మ మాటలతో ప్రేరణను పొంది ఆత్మస్థైర్యం వీడక, మంచి మాటలను అనుసరించి నడచుకోవడంలోనే మేలు ఉంటుందని తెలుసుకుంది. ఆత్మ న్యూనతా భావన లేకుండా, తానున్న పరిస్థితిలో ఆనందాన్నీ తృప్తినీ వెతుకుతూ, అసూయా ద్వేషాలను దరిచేరనీయక అందమైన మార్గాన్ని ఏర్పరుచుకుంటూ, దాన్నే అవలంబిస్తూ సాగిపోయింది. ఇతరులను ఆనందంగా ఉంచడంలోనే సంతోషముందన్న తనదైన నడవడికతో జీవిత సూత్రాన్ని పాటిస్తూ, అందరి మనసులూ గెలుచుకుంది. హిమ అన్నిటిలోనూ ఓడినా జీవితంలో గెలిచింది, ఓడి గెలిచింది. జీవితంలో ఉన్నత పదవిని చేపట్టిన నాకు నేడు ఆమె జీవితం ఎంతో ఉన్నతంగా అనిపిస్తోంది.

హరితా, హిమబిందు ఓడి గెలిచింది!!!!!"

(అయిపోయింది )



## నాలుగో కోతి



# మానసిక ఆరోగ్యం దెబ్బతింటోంది ...!

సోషల్ మీడియా.. గత దశాబ్దంన్నర కాలంలో బాగా వినిపిస్తున్న పదం! సర్వం సోషల్ మయం అయిపోయింది. రోజులో కనీసం ఐదారు గంటల పాటు సోషల్ మీడియాలో గడిపేస్తున్న వారి జనాభా కూడా గణనీయంగా ఉంటుంది. ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు, గ్రామాల్లో పనులు చేసుకునే వారు.. ఇలా తేడా ఏమీ లేదు! గంటల కొద్దీ సోషల్ మీడియాలో సమయాన్ని ఇట్టే గడిపేస్తూ ఉన్నారు. మరి దీని ఫలితంగా సామాజిక పరిస్థితుల్లో కూడా చాలా తేడాలొచ్చాయి!

తాము చేస్తోంది సోషల్ మీడియాలో చూపించుకోవడం ఒకటైతే, సోషల్ మీడియాలో చూపించుకోవడానికి చేయడం కూడా వృత్తిగా మారింది. వృత్తిగా మారిన వారిదైనా ఒక ఎత్తు అయితే, ఇతరుల పోస్టులను చూసి పోటీ పడే వారి పరిస్థితి మరో ఎత్తు! సోషల్ మీడియా మనుషుల మానసిక ఆరోగ్యాలను దెబ్బతీస్తోందని చెప్పడానికి పెద్ద పెద్ద అధ్యయనాలు అవసరం లేదు. ఇతరుల పోస్టుల మీద ఆలోచనలు సాగడమే పెద్ద మానసిక జబ్బు అని స్పష్టంగా చెప్పవచ్చు!,

మీరు తరచూ డైరెక్టుగా కలిసే ఆఫీసులోని సహోద్యోగో లేక బంధువులో తరచుగా టూర్లు వెళ్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారంటే.. వారు మీ సహోద్యోగే, సమస్థాయి బంధువే అయినా వారి దగ్గర ఇన్ సెక్యూరిటీ మొదలవుతోంది.. అనేది అధ్యయనాలు చెప్పే మాట. వారు తిరుగుతూ, హ్యాపీగా అందంగా ఫొటోలు దిగుతూ పోస్టు చేసేస్తూ ఉన్నారు. వాటిని వందల మంది లైక్ లు చేసేస్తూ ఉన్నారు. అలా మీరు చేయలేకపోతున్నారు. ఇది చాలు ఆ పర్సన్ కనిపించినప్పుడల్లా ఒక ఇన్ సెక్యూరిటీ కలగడానికి. ఇలా మొదలుపెడితే సోషల్ మీడియా స్నేహితుల మధ్యన, సహోద్యోగుల మధ్యన, తెలిసిన వారి మధ్యన ఇన్ సెక్యూరిటీలు క్రియేట్ చేయడంలో చాలా లోతుల్లోకి వెళ్తంది.

కేవలం టూర్లు, షికార్లే కాదు.. చాలా మంది తమ లైఫ్ స్టైల్లో గ్లామరస్ అనిపించిన వాటినల్లా సోషల్ మీడియాలో పోస్టు చూస్తూ ఉంటారు. తాగే ఖరీదైన మద్యాన్ని, పబ్బుల్లో – బార్లలో గడిపే సమయాన్ని, సిటీలో తాము తిరిగే వాటి గురించి అందంగా ఫొటోలు తీసి, వీడియోలు తీసి పెడతారు. మామూలుగా అయితే





# నాలుగో కోతి

అది వారి వరకే! ఎప్పుడైతే అదంతా సోషల్ మీడియాలో పోస్టవుతుందో.. అది వారి సర్కిల్ లోని వారిలో జలసీని పుట్టించే అవకాశాలుంటాయి. అసలు తమ సర్కిల్ లో ఈ తరహా జలసీని పుట్టించాలనే తీరుతోనే కావాలని ఇలాంటి ఫోటోలను పోస్టు చేసే వాళ్లు చాలా మంది ఉంటారు కూడా!

తాము పడుకునే ముందు ఆఖరిగా చేసే పని .. ఫోన్ లో సోషల్ మీడియాను స్క్రోల్ చేయడం అనేది చాలా మంది ఒప్పుకునే విషయం. పగలంతా చూసినా, చూస్తున్నా.. రాత్రి పడుకునే ముందు ఒక సారి పోస్టులన్నీ చెక్ చేసి పడుకోవడం చాలా రొటీన్ చాలా మంది. దీని వల్ల నిద్రకు తెలియకుండానే భంగం కలుగుతోందని పరిశోధనలు చెబుతూ ఉన్నాయి. రాత్రిళ్లు రెండు, మూడు వరకూ ఇన్ స్టా రీల్స్ స్క్రోల్ చేసే వాళ్ల సంగతి సరేసరి, వారికి నిద్రపోయే సమయమే లేకుండా పోతోంది. వారి సంగతలా ఉంటే.. అది పదికి పడుకునే వాళ్లు అయినా పడుకునే ముందు ఎలక్ట్రిక్ డివైజ్ ల వైపు తదేకంగా చూడడం వల్ల వారి నిద్ర సమయం పై ప్రభావం చూపుతుందట. ప్రత్యేకించి నిద్రలేమి జబ్బుకు ఇది కారణం అవుతుందట. నిద్రపట్టడం లేదని మళ్లీ ఫోన్ చూసుకుంటూ ఉండే పరిస్థితి కూడా ఇలాంటి వారికి తప్పదు!

వేరే వాళ్ల పోస్టులను చూస్తే.. తమ జీవితంలో పెద్ద లోటు ఉన్నట్టుగా, జలసీ కలగడం ఒక ఎత్తు అయితే, మనమే పోస్టులు పెడుతూ ఉంటే, ఎంతమంది చూస్తున్నారు, ఎన్ని లైకులు వస్తున్నాయి. గతంలో పోస్టులకు ఎన్ని? ఇప్పుడు పోస్టులకు ఎన్ని? ఇలాంటి లెక్కలతో మరి కొందరు ఒత్తిడికి గురవుతూ ఉంటారు. వచ్చే లైకులను, షేర్లను లెక్కబెట్టుకుంటూ వారు యాంగ్జైటీకి గురవుతూ ఉంటారు. తక్కువ లైకులు వస్తే ప్రాణం పోయినంత పని అవుతూ ఉంటుంది. వీరి కష్టాలు అన్నీ ఇన్నీ కావు, పడే వాళ్లకే వాటి ప్రభావం తెలుస్తుంది!

సోషల్ మీడియా ద్వారా కలిగే స్ట్రెస్, యాంగ్జైటీ, జలసీల పుణ్యమా అని అంతిమంగా డిప్రెషన్ లో కూరుకుపోయే అవకాశాలు ఉంటాయి. స్థాయిల్లో తేడాలు ఉండవచ్చు కానీ, విపరీతం అయిన సోషల్ మీడియా పుణ్యాన డిప్రెషన్ కలిగే అవకాశాలు 45 శాతం వరకూ ఉంటాయని అధ్యయనాలు చెబుతూ ఉన్నాయి. ఇతరులతో పోల్చుకోవడం, తమ పాపులారిటీని లైకుల్లో లెక్కేసుకోవడం, అతిగా తాపత్రయపడటం.. ఇవన్నీ డిప్రెషన్ కు దారి తీసేలా చేయవచ్చు!

తెలుసుకోవాల్సిన సత్యం!

పెళ్లైన వారు కావొచ్చు, బ్యాచిలర్లుగా ప్రపంచాన్ని తిరిగే వారు కావొచ్చు.. తాము సోషల్ మీడియాలో పోస్టు చేసేది ప్రతి ఒక్కటీ ఫిల్టర్ చేసిందే అని అర్థం చేసుకున్న వారు జ్ఞానులు! ప్రతి రోజూ కొన్ని కోట్ల మంది సోషల్ మీడియాలో పోస్టు చేసే తమ గ్లామరస్ పిక్చర్లలో కావొచ్చు, తమ ఎంజాయ్ మెంట్ కు సంబంధించిన ఫోటోలు కావొచ్చు.. అన్నీ ఫిల్టర్డ్ ఎమోషన్సే! అందులో వాస్తవికత చాలా చాలా తక్కువ.

ఒక్క ఫోటో పోస్టు చేయడానికి వందల ఫోటోల అవసరం ఏర్పడవచ్చు వారికి కూడా! టూర్లలో ఎన్నో స్ట్రెస్ లను ఎదుర్కొంటూ చివరకు అది బాగా జరిగిందనిపించేలా ఒక పోస్టు పెడతారు తప్ప, అక్కడ తమ ఇబ్బందులను నూటికి తొంభై తొమ్మిది మందీ సోషల్ మీడియాలో అయితే చెప్పరంతే! ప్రతి పోస్టు వెనుకా ప్రతి ఒక్కరికీ ఏదో ఒక టార్గెట్టే ఉంటుంది తప్ప, వాస్తవం అయితే ఏదీ కాదు! ఇది తెలిసిన వారు.. సోషల్ మీడియాను ఎంత లైట్ తీసుకుంటారో చెప్పనక్కర్లేదు!

★★★

హాస్య కథ




బహుమతి పొందిన హాస్య కథ

# అమెరికాకు ఆహ్వానం

ఎం.వి.చంద్రశేఖరరావు

హైదరాబాద్.

హైట్స్ గేటెడ్ కమ్యూనిటి.

ఉదయం ఎనిమిది గంటలు.

రామారావు ఫోన్ ట్రింగ్,ట్రింగ్ మని మోగింది.

రామారావు భార్య సీత ఫోనుతీసి "హలో"అంది."ఒసే, అమ్మా,నువ్వు ఫోనులో మాట్లాడుతున్నావా,లేకపోతే అమెరికా వచ్చి, నా పక్కనే నుంచొని మాట్లాడుతున్నావా,

అంత గట్టిగా మాట్లాడుతున్నావు" అంది,దీప నవ్వుతూ.

"ఏదో ఒకటి,నీకు వినిపిస్తోందిగదా, ఆద్య,ఆకాష్ ఎలావున్నారు?"అడిగింది,సీత.

"బానే ఉన్నారు, అమ్మమ్మ,తాతయ్య అమెరికా ఎప్పుడొస్తారంటున్నారు. అమ్మా,అమెరికాకు మీకిదే మా ఆహ్వానం..." అంది,దీప.

"నాబొంద ఆహ్వానం. కూర్చుంటే నుంచోలేం, నుంచుంటే కూర్చోలేం, అంతసేపు విమానంలో ఉండలేం,ఇదిగో మీనాన్న వచ్చారు,అమెరికా ప్రయాణానికి నువ్వే ఒప్పించుకో"అని సెల్ రామారావు కిచ్చింది సీత.

" అమ్మా, ఎలావున్నావ్?అల్లుడు,పిల్లలు అంతా

కులాసానా?"అనిఅడిగాడు,రామారావు.

"ఆ అంతా కులాసాయే,మిమ్మల్నిఅమెరికా రమ్మంటున్నారు,ఇదే మీకు, మా అమెరికా ఆహ్వానం"అంది,దీప.

"ఎందుకమ్మా,ఇప్పుడు అమెరికా?మొన్ననే మన పక్కింటి సుబ్బారావుగారు అమెరికా వెళ్ళొచ్చారు,

ఇక్కడిలా స్వేచ్ఛగా ఉండదు,వారంలో ఆరు రోజులు జైయిల్...

కథ

ఒక్కరోజు బెయిల్... వారం రోజులు ఫ్రిజ్ లో దాచిపెట్టి రోజూ అవే తినడాలు,అని చెప్పారు"అన్నాడు.

"నాన్న,రకరకాలవాళ్ళు రకరకాలుగా చెప్తారు. మేము ఉండేదే, ఇంకో రెండేళ్ళు. మా ప్రాజెక్ట్వర్క్ అయిపోతే,మేము ఇండియా తిరిగి వచ్చేస్తాం. మేము వచ్చేలోపల మీరు వస్తే, నయాగర వాటర్ ఫాల్స్ ,ట్రేడ్ సెంటర్ ఇలా అమెరికా మొత్తం చూపిస్తాం"అంది,దీప.

అయిష్టంగానే "సరేఅయితే"అన్నాడు,రామారావు...

★ ★ ★

దీప వారం రోజులు అమెరికా వీసా స్పెషల్ కోచింగ్ ఇచ్చింది, సీతా,రామారావులకు.

రామారావు,సీత అమెరికా కాన్సులేట్ కు వీసా కోసం వెళ్ళారు. అక్కడ చాలామంది తల్లిదండ్రులు ఉన్నారు...

"ఏమిటీ,ప్రతీ ఏడాదీఇంతమంది ఇండియా నుంచి అమెరికా వెడుతున్నారా"ఆశ్చర్యంగా అంది సీత.

"అవును,అమెరికాలోఎక్కువమంది మాట్లాడే భాషల్లో రెండొవస్థానం తెలుగు భాషే. మన తెలుగువాళ్ళేఎక్కువ."అన్నాడు రామారావు.

"ప్రపంచంలో ఎక్కడచూసినా మనవాళ్ళే. ఇంట్లో ఉన్నంతకాలం, మన అమ్మాయి జన్మానికో శివరాత్రినాడైనా గుడికి వెళ్ళేది కాదు,మొహాన బొట్టుపెట్టేది కాదు, అమెరికాకు వెళ్ళిన తర్వాత ఇంత బొట్టుపెట్టుకొని, ప్రతీవారం గుడికెడుతోంది, మనకన్నా అమెరికావాళ్ళే నయం,ఓ పూజా,ఓ భక్తి అన్నీ వున్నాయి అంది"సీత.

"మనమ్మాయిది దేముడి భక్తికాదు, ప్రసాదం భక్తి,ఒకరోజు వంట తప్పినా, తప్పినట్లేగదా"నవ్వుతూ అన్నాడు రామారావు.

ఈలోపల అమెరికా కాన్సులేట్ ఆఫీసు వాళ్ళు "ఎందుకు అమెరికా వెడుతున్నారు?"అని అడిగారు. దానికి రామారావు "అది,అది"అని తడబడుతుంటే,సీత "విజిటింగ్ గెస్ట్"అని ఠపీమని సమాధానం చెప్పింది. "ఎవరింటికి వెడుతున్నారు"అని అడిగితే

"డాటర్ ,సన్ ఇన్ లా"అని ఠపీమని చెప్పింది...
రామారావుకు,సీతకు వీసా మంజూరు అయ్యింది...
సీత పరిజ్ఞానికి రామారావు అవాక్కై"నీకింత నాలెడ్జి ఎక్కడిదోయ్?"అని ఆశ్చర్యంగా అడిగాడు.

"ప్రతీరోజు మధ్యాహ్నం మా మహిళామండలిలో మాట్లాడుకునే విషయాలివే"అంది నవ్వుతూ సీత.

★ ★ ★

ఎయిర్ పోర్ట్ కిటకిటలాడుతోంది.

ఎక్కువమంది తలనెరిసిన అమ్మా నాన్నలే ...

"ఇంతమంది ప్రతీరోజు అమెరికా వెడుతున్నారా, ఇండియా నుంచి" ఆశ్చర్యపోయింది,సీత.

"ఏముందీ,పిల్లలంతా అమెరికాలో ఉద్యోగాలుచేస్తూ ఉంటారు, తల్లిదండ్రులేమో ఇక్కడ, మనలాగా వాళ్ళ అపార్ట్మెంట్లకి కాపలా, పిల్లలకు ఆలనాపాలనా... అందుకే ఆరునెలలు, ఇక్కడ,ఆరునెలలు అక్కడ" అన్నాడు రామారావు.

పక్కన కూర్చున్న ఆయనతో రామారావు"మాష్టారు మీరు అమెరికాకేనా?"అని అడిగాడు.

దానికాయన పకపకనవ్వుతూ"ఇక్కడ అందరూ అమెరికాకే, అందరూ ఐ.ఏ.ఎస్ లు లు,ఐ.పీ.ఎస్. లే" అన్నాడు.

"ఏమిటీ వీళ్ళల్లో అంతమంది కలెక్టర్లు,పోలీసాఫీసర్లు ఉన్నారా"ఆశ్చర్యపోతూ అంది సీత.

దానికాయన మళ్ళీ పకపకనవ్వుతూ,

"ఐ.ఏ.ఎస్,ఐ.పీ.ఎస్ లు అంటే పోలీసు ఆఫీసర్లు,

కలెక్టర్లు కాదు...ఐ.ఏ.ఎస్ అంటే ఇండియా ఆయా సర్వీసు

అంటే తల్లులు. ఐ.పీ.ఎస్ అంటే ఇండియన్ పారెంట్ సర్వీస్ అంటే అమ్మానాన్నలు. ప్రతీ ఆర్నెల్లకు అమ్మానాన్నలు అమెరికా వెళ్ళడం, అక్కడ మనవరాళ్ళకు, మనవళ్ళకు చాకిరి చేయటం,చలిగాలులకువణకడం,వెళ్ళిన దగ్గర నుంచి చూసి ఊరుకోలేక బాత్ రూంలతో సహా అన్నీ కడగటం , వారం రోజులకు సరిపడా ఒకేసారి వండుకోవడం, ఫ్రిజ్ ల్లో దాచిపెట్టి వారమంతా తినడం...

ఆ తర్వాత వాంతులు చేసుకోవడం,అలవాటు పడటం,ఇదే అమెరికాలో , అమ్మాయి,అల్లుడు, కొడుకు,కోడలు,మనవళ్ళు,మనవరాళ్ళచుట్టూ, ప్రతీ ఆర్నెల్లకోసారి భూప్రదక్షిణం చేసే అమ్మానాన్నల జీవితచక్రం"అంటూ,

"ఏమిటీ ,మీరు ఇదే మొదటిసారా,అంత కొత్తగా అడుగు తున్నారు" అన్నాడు ఆయన.

"కొత్తే అయ్యుంటుంది,అందుకే ,అమెరికాకేనా అని అడిగారు"అంది

ఆయన భార్య నవ్వుతూ. రామారావు సీతవంక అనుమానంగా చూస్తూ,"మన సంగతీ ఇంతేనా"అన్నాడు.

"తినబోతు రుచులెందుకు,వివరాలెందుకు,మీ ముద్దుల కూతురు అమెరికా అనంగానే ఎగిరిగంతేశారుగా,ఎంజాయ్"అంది సీత.

★ ★ ★

ఎయిర్ పోర్ట్ లో విమానం లాండ్ అయ్యింది.

"మమ్మీ,డాడీ"అంటూ, పరిగెత్తుకొచ్చింది,దీప.

"మమ్మీ ఏంటీ మమ్మీ,

అమ్మా,నాన్న అని అనవచ్చుగదా,మన తెలుగుభాషలో"అన్నాడు రామారావు.

"ఇక్కడంతా ఇంగ్లీష్.పధ్నాలుగు గంటలు ప్రయాణం చేశారు కదా,విసుగ్గానే ఉంటుంది"నవ్వుతూ అంది దీప.

ఇంట్లో అడుగుపెడుతునే "ఒసే,ఏమిటే ఈ ఇల్లు సర్దుకోవడం,ఇల్లంతా ఇంత చిందరవందరగా ఉంది"అంది సీత.

"మిస్ పర్ఫెక్ట్,అందుకే నిన్ను పిలిచా,నేను వర్క్ఫ్రగా చేస్తున్నానని,టీమ్లీ డరనని, నాకు ఇంకో ప్రాజెక్టు కూడా ఇచ్చారు.ఇంకా నాలుగేళ్ళు ఇక్కడే...

అస్సలు ఇల్లు సర్దడానికి,పిల్లలను చూడటానికి కూడా టైములేదు...అందుకే మిమ్మల్ని అమెరికా పిలిచాం, ఇప్పుడు నాక్కొంచెం రిలీఫ్ గా ఉంటుంది...

ముఖ్యంగా ,ఇక్కడ పనివాళ్ళు లేకపోవడంతోచాలా ఇబ్బందిగా ఉంది"అంది దీప.

అంతే,రామారావు,సీత ఢాంమని మూర్ఛపొయ్యారు.

★★★★

# రేపటి కోసం-మేలుకొలుపు

## నమ్మకాలు- నిజాలు



# పిల్లల్ని దేవుడి పేరుతో భయపెట్టకండి ?

ఇప్పటి పిల్లలు ప్రశ్నలు అడుగుతున్నారు. ఆలోచిస్తున్నారు. అదే సమయంలో మనం పెద్దలుగా వారికి ఇస్తున్న కొన్ని సమాధానాలు.. ముఖ్యంగా 'భక్తి' పేరుతో వారి ఆలోచనలను మెల్లగా మూసివేస్తున్నామా.. అనిపిస్తోంది.

పరీక్షకు వెళ్లే ముందు ఒక పిల్లవాడు తన అమ్మను అడిగాడు... "అమ్మా.. పరీక్ష నేను రాయాలి కదా! మరి నువ్వు దేవుడికి కొబ్బరికాయ ఎందుకు కొడుతున్నావ్?"

అది భక్తి బాబూ..

పిల్లవాడు మళ్లీ అడిగాడు... "అంటే నేను చదవకపోయినా కొబ్బరికాయ కొడితే పాస్ అవుతానా?"

ఈ అమాయక ప్రశ్నలోనే ఒక పెద్ద సామాజిక మానసిక సమస్య దాగి ఉంది. భక్తి నుండి మూఢ విశ్వాసం వరకు.

మన సంస్కృతిలో భక్తి ఒక గొప్ప విలువ. కానీ, భక్తిని భయంతో, కారణం తెలియకుండా పిల్లలకు నేర్పితే.. అది 'మూఢ విశ్వాసం'గా మారుతుంది. ఇప్పుడు మనం పిల్లలకు చెప్పే మాటలు గమనించాలి.

పిల్లలు చూసి నేర్చుకుంటారు. తల్లిదండ్రులు చేసే ప్రతి ఆచారం, ప్రతి నమ్మకం.. అది ఎందుకు చేస్తున్నారో తెలియకపోయినా వారు అనుకరిస్తారు.

ఒక చిన్నారి అడిగిన ప్రశ్న: "అమ్మా..దేవుడికి వాట్సాప్ ఉంటే.. నేను హోమ్వర్క్ ఫొటో పంపించేవాడిని!". ఇది వినడానికి సరదాగా అనిపించినా, పిల్లలు భక్తిని కూడా ఒక 'షార్ట్కట్ సిస్టమ్'గా చూడటం ప్రారంభిస్తున్నారనే సంకేతం. భక్తి తప్పా? కాదు.. కానీ ఇక్కడ ఒక స్పష్టత అవసరం.

# రేపటి కోసం-మేలుకొలుపు

భక్తి తప్పు కాదు.

భక్తి మనసుకు ఓదార్పు. అది మనలో ధైర్యాన్ని పెంచుతుంది. కానీ... భక్తి + బుద్ధి = సమతుల్యం, భక్తి + భయం = మూఢ విశ్వాసం.

తల్లిదండ్రుల బాధ్యత: పిల్లల భవిష్యత్తు మన

మాటలలోనే, మన ప్రవర్తనలోనే దాగి ఉంటుంది.

'దేవుడు శిక్షిస్తాడు' అనడం కాకుండా 'ఇది మంచిది కాబట్టి చేయాలి' అని చెప్పాలి.

'పూజ చేస్తే పాస్ అవుతావు' కాకుండా 'చదువు+శ్రమ వల్లే విజయం వస్తుంది' అని నేర్పాలి. ముఖ్యంగా పిల్లలు అడిగే 'ఎందుకు?' అనే ప్రశ్నను ఆపకూడదు. ఫ్యాన్ స్విచ్ ఆన్ చేస్తే వెంటనే తిరుగుతుంది. ఆఫ్ చేస్తే కొంతసేపటికి ఆగుతుంది. అలాగే జీవితంలో సమస్యలు కూడా... ఒక్క పూజతో, ఒక్క నమ్మకంతో వెంటనే పరిష్కారం కావు. అవి ఓపిక, కష్టం, సమయంతోనే పరిష్కారం అవుతాయి.

మన పిల్లలకు మనం ఇవ్వాల్సింది భయం కాదు బాధ్యత. మూఢ విశ్వాసం కాదు.. ఆలోచించే శక్తి. అప్పుడు వారు తమ జీవితాన్ని స్వయంగా నిర్మించుకుంటారు. అందుకే 'కొబ్బరికాయ కొట్టడం కన్నా.. కష్టం పడడం నేర్పుదాం.'

★★★

# ఓ అజ్ఞాని సందేహం.

బ్రతుకుతున్నాం బ్రతికున్నాం అని నమ్ముతూ

బ్రతికంటే జీవంతో ఉండటమే అనుకుంటూ

సెవెన్ స్టార్ పూటకూళ్ళ అంగడిలో

నీటికి, పీల్చేగాలికి రొక్కమిచ్చుకుంటూ

బ్రతుకు అంటే ఇది అనుకునే వారు

సేకరించిన బిక్షపు మెతుకులతో ఉన్నకాడికి కడుపు నింపుకుని

ఈ పూట గడిచింది అనుకునే వారు

అందరూ బ్రతికే ఉన్నారు అంతే

ఇరువురు చేసుకున్నదీ సుకృతమేనా , ఏమో మరి...

బ్రతకడ మంటే నా క్షేమానికి అడ్డొస్తారనుకుంటే చంపుతా అనేవారు

బ్రతకడ మంటే నా సుఖం కోసం ఏ అఘాయిత్యమైనా చేసే వారు

బ్రతకడ మంటే ఎట్లా బ్రతకాలో చెప్పి కోట్లు సంపాదించే వారు

బ్రతకడ మంటే నా ఇంటివారి కుశలత చాలు అనుకునే వారు

బ్రతకడ మంటే మతం కోసం

ఏమన్నా చేసే అభిమతం కలవారు

అందరూ బ్రతికే ఉన్నారు జీవమున్న దేహం కాపాడుకుంటూ

ఇంతేనా బ్రతకడమంటే...

ఆత్మ చచ్చిన దేహం జీవించే ఉంటుందా అని సందేహం

ఎవరైనా విజ్ఞులు జ్ఞానం కలిగిస్తారా నాకు ?

'★★★★★★★

# కరెంట్ అఫైర్స్




. డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో (డీఆర్ కాంగోలో) ఎబోలా మహమ్మారి వ్యాప్తిని అంతర్జాతీయంగా ఆందోళన కలిగించే ప్రజారోగ్య అత్యవసర స్థితిగా (పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీగా) ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రకటించింది.

ఈ మహమ్మారి వ్యాప్తిని ఎదుర్కోవడం చాలా కష్టం. ఎందుకంటే, ఇది అత్యంత అరుదైన వైరస్ రకానికి చెందినది. దీనికి ఎలాంటి టీకా లేదు. డీఆర్ కాంగోలో అంతర్గత సంఘర్షణలు నెలకొన్న ప్రాంతంలో ఈ కేసులు నమోదవుతున్నాయి.

ఈ మహమ్మారి వ్యాప్తి ఊహించినదానికంటే వేగంగా ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ బీబీసీకి తెలిపింది.

ఎబోలా ఒక అరుదైన, వైరస్ వల్ల కలిగే ప్రాణాంతక వ్యాధి.

ఎబోలా వైరస్‌లు సాధారణంగా జంతువులకు సోకుతాయి. ముఖ్యంగా ఒక రకమైన గబ్బిలాలకు (ఫ్రూట్ బ్యాట్స్‌కు) వస్తుంది. వైరస్ సోకిన వాటిని తిన్నా, లేదా వాటిని తాకినా మనుషులలోనూ ఈ వైరస్ వ్యాప్తి ప్రారంభం కావచ్చు.

దీని లక్షణాలు బయటపడేందుకు రెండు నుంచి 21 రోజుల సమయం పడుతుంది. హఠాత్తుగా అలసట, జ్వరం, తలనొప్పితో ఫ్లూలాగా కనిపించడం మొదలవుతుంది.

ఈ వ్యాధి తీవ్రమవుతున్న కొద్దీ, వాంతులు, విరేచనాలు ఎక్కువవుతాయి. ఇది అవయవాల వైఫల్యానికి కూడా కారణమవుతుంది. కొంతమంది రోగులలో బాహ్య, అంతర్గత రక్తస్రావం జరుగుతుంది.

వ్యాధి పీడితుని రక్తం, వాంతులు వంటి స్రావాలను తాకడం ద్వారా ఈ వైరస్ ఓ వ్యక్తి నుంచి మరో వ్యక్తికి వ్యాపిస్తుంది.

ప్రస్తుత వ్యాప్తి ఒక దశాబ్ద కాలానికి పైగా కనిపించని బండిబుగ్యో వైరస్ వల్ల సంభవించింది.ఈ వైరస్ గతంలో కేవలం రెండు సార్లు మాత్రమే వ్యాప్తి చెందింది. ఆ సమయంలో ఇది సోకిన వారిలో దాదాపు

# కరెంట్ అఫైర్స్

మూడో వంతు మంది చనిపోయారు.

ఈ అరుదైన ఎబోలా జాతి పలు ఇబ్బందులను కలగజేస్తుంది. వ్యాధి వ్యాప్తి చెందిన ప్రాంతాలలో ఎబోలా గుర్తింపు కోసం చేసిన రక్తపరీక్షలన్నీ నెగటివ్‌గా వచ్చాయి. దీనికి కారణం సాధారణం వైరస్ జాతులను మాత్రమే గుర్తించే రక్తపరీక్షలు చేయడమే.

బండిబుగ్యో వైరస్‌కుఎలాంటి టీకా లేదు. ప్రస్తుతం ప్రయోగాత్మక టీకాలను అభివృద్ధి చేస్తున్నారు.

ఎబోలాలోనే జైర్ వైరస్ కోసం రూపొందించిన టీకా కొంతమేరకు రక్షణను అందించే అవకాశం ఉంది.

బండిబుగ్యో వైరస్‌ను లక్ష్యంగా చేసుకుని ఇప్పటి వరకు ఎలాంటి ఔషధాలను అభివృద్ధి చేయలేదు. అందుకే, ఈ వ్యాధికి చికిత్స చేయడం క్లిష్టంగా మారింది.

పైగా ఈ వ్యాధి వ్యాప్తి సంఘర్షణలతో సతమతమవుతున్న ప్రాంతంలో ఉండటం మరో సమస్య. పది లక్షల మంది ప్రజల్లో పావు వంతుమంది నిరాశ్రయులయ్యారు. ప్రజలు సులభంగా దాటగలిగే సరిహద్దులద్వారా పొరుగు దేశాలకు తరలివెళుతున్నారు.

అయితే, అంతర్జాతీయంగా ఆందోళన కలిగించే ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా దీన్ని ప్రకటించినంత మాత్రాన, మనం కోవిడ్ తరహా మహమ్మారి ప్రారంభ దశలో ఉన్నామని కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) పేర్కొంది. తూర్పు ఆఫ్రికా వెలుపల ఎబోలా వల్ల కలిగే ప్రమాదం చాలా తక్కువ.

ఓ నర్సుకు ఈ వైరస్ సోకిన విషయం వెలుగులోకి రావడం ద్వారా కొన్నివారాలుగా చాపకింద నీరులా వ్యాప్తి చెందుతున్న ఈ వ్యాధి గురించి తెలిసింది. ఆమెకు ఏప్రిల్ 24న లక్షణాలు కనిపించాయి. ఈ నర్సు తూర్పు తూర్పు డీఆర్ కాంగోలోని ఇటూరి ప్రావిన్స్ రాజధాని బునియాలో మరణించినట్టు కాంగో ఆరోగ్య శాఖ మంత్రి శామ్యూల్ రాజర్ కాంబా తెలిపారు.

ఆ నర్సు మృతదేహాన్ని మొంగ్వాలుకు తరలించారు. అత్యధిక కేసులు నమోదైన రెండు బంగారు గనుల పట్టణాలలో ఇది ఒకటి.

అంత్యక్రియల సమయంలో చాలామంది ఆ మృతదేహాన్ని తాకడం వల్లే ఈ వైరస్ ఇంత వేగంగా వ్యాపించడానికి ఒక కారణమని కాంబా తెలిపారు.

అంటే, ఈ మహమ్మారి వ్యాప్తి నిజంగా ఎంత ఎక్కువగా ఉందో కచ్చితంగా తెలియదు. వ్యాధి సోకిన రోగులను కనుగొనడం, అలాగే వారు ఎవరెవరికి వైరస్‌ను వ్యాపింపజేసి ఉండవచ్చో తెలుసుకోవడం మరింత సవాలుగా మారుతుంది.

గతంలో ఎబోలా విజృంభించిన సమయంలోలాగే, ఇప్పుడు కూడా అంత్యక్రియల కార్యక్రమాలు ఒక ప్రధాన ఆందోళనకరమైన విషయమని ఆఫ్రికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) డైరెక్టర్ డాక్టర్ జీన్ కసేయా 'బీబీసీ వరల్డ్ సర్వీస్ న్యూస్‌డే' కార్యక్రమానికి తెలిపారు.

ఈ వ్యాధి సోకిన కమ్యూనిటీలు దీన్నొక ''చేతబడిగా'', ''మాయరోగంగా'' చూస్తుండటంతో ఈ మహమ్మారి కేసులు చాలా తక్కువగా నమోదవుతున్నాయని, అలా నమ్మిన ప్రజలు ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రార్థనా కేంద్రాలకు, మంత్రగాళ్ల దగ్గరకు చికిత్స కోసం వెళ్తున్నారని కాంబా చెప్పారు.

. మొంగ్వాలు, ర్వంపారాల్లో, అలాగే బునియాలో తొలుత ఈ కేసులు నమోదయ్యాయి.

సుమారు ఎనిమిదన్నర లక్షల మంది జనాభా ఉన్న తూర్పు డీఆర్ కాంగోలోని అతిపెద్ద నగరం గోమాలో కూడా ఎబోలా కేసు రికార్డైంది. ప్రస్తుతం ఈ నగరం తిరుగుబాటుదారుల ఆధీనంలో ఉంది.

బునియాలో ఎబోలాతో తన భర్త మరణించిన తర్వాత గోమాకు వచ్చిన ఒక మహిళకు ఇక్కడ ఈ వ్యాధి సోకినట్లు నిర్ధరణ అయిందని కాంగోలీస్ ఇన్‌స్టిట్యూట్ నేషనల్ డె రీసెర్చె బయోమెడికలే (ఐఎన్ఆర్‌బీ) డైరెక్టర్ జీన్ జాక్వెస్ ముయెంబే ఏఎఫ్‌పీ వార్తా సంస్థకు తెలిపారు.

ఉగాండా రాజధాని కంపాలాలో కూడా ఒకరు మరణించారు. మరొకరికి చికిత్స జరుగుతోంది. వీరిద్దరూ కూడా కాంగో పౌరులు. ఇటీవలే వారు ఆ దేశానికి వెళ్లారు.

ప్రభుత్వం సంరక్షణ సదుపాయాలతో వైద్య బృందాలను బునియాకు పంపింది.

డబ్ల్యూహెచ్ఓ, మెడికల్ చారిటీ మెడిసిన్స్ శాన్స్ ఫ్రాంటియర్స్ (ఎంఎస్ఎఫ్) కూడా అక్కడకు వెళ్లాయి. వారు అక్కడ చికిత్సా కేంద్రాలను నెలకొల్పాయి. ఈ వ్యాధికి తక్షణమే స్పందించే ప్రణాళికపై అవి పనిచేస్తున్నాయి.

ఈ వ్యాధి లక్షణాలను నివేదించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 151ను అందించారు.

అక్కడ ప్రజలు తీసుకోవాల్సిన ముందస్తు చర్యల గురించి అవగాహన కల్పిస్తున్నారు.

లక్షణాలు కనిపిస్తే వెంటనే కాల్ చేయాలి.

ఈ లక్షణాలతో మరణించిన వారి మృతదేహాలను లేదా చనిపోయిన జంతువులను తాకకూడదు.

పచ్చి మాంసం తినకూడదు . సరిగ్గా వండని ఆహారం వల్ల వైరస్ వ్యాప్తి చెందొచ్చు.

సామాజిక దూరం పాటించాలి.

★★★

కథ

# మన్మథ @ Y2K



తిరుమలశ్రీ

అది సురలోకం.
సురపానమత్తులైన అమరులు ప్రమత్తతకు లోనై సరససల్లాపాల కేళిలో ఓలలాడుతున్న వేళ.

సుతిమెత్తని పుష్పాలంకృతమైన నెమలితూలికా తల్పంపైన అలవోకగా పవళించి నిట్టూర్పులతో గదిలో వేడిమిని నింపుతోంది రతీదేవి. అందానికే అందం ఆపాదించే ఆమె సౌందర్యపు వెలుగుజిలుగులు ఆ శయనాగారంలో వింత కాంతులను వెదజల్లుతున్నాయి.

రతీదేవి నిట్టూర్పులకు హేతువు— తొలిఝాము గడుస్తున్నా కార్యార్థం ఏగిన ప్రియవిభుడు ఇంకా శయనాగారానికి చేరకపోవడమే! నాథుడి పొందుకోసం తపిస్తున్న తనువు ఆవిర్లు చిమ్ముతుంటే... అతనితో సలుపబోయే కామకేళి తలపులు మనసు తలుపులను తెరచుకుని ఆరాటపెడుతుంటే... జాప్యానికి హేతువు వూహకందక, చంద్రునికోసం చకోరపక్షిలా ఆత్రుతగా ఎదురుచూస్తోంది ఆమె. చెలి అవస్థను గమనిస్తున్న ఆమె చెలులు ముసిముసిగా నవ్వుకుంటున్నారు.

మలిఝాము చివరి ఘడియలు కూడా దాటిపోయాకగాని శయనమందిరంలో అడుగిడలేదు మన్మథుడు. అప్పటికే కలవరపెడుతున్న కోర్కెతో బరువెక్కిన ఊరువులు, సెగలు క్రక్కుతున్న శరీరమూ తొందరచేస్తుంటే... క్షణక్షణమూ రతీదేవిలో అసహనం పెరిగిపోతోంది. ఫలితంగా విభుడి ఆగమనాన్ని గమనించగానే తెలియకుండానే అలుక ముంచుకువచ్చేసింది. అతని రాకను గమనించనట్టు పాన్పుపైన అటు తిరిగి పవళించింది.

ప్రతి కార్యానికీ ఓ సమయాన్ని నిర్ణయించింది ప్రకృతి. ఏ వేళలో జరుగవలసిన కార్యం ఆ వేళలో జరపడం ప్రకృతిధర్మం. అన్ని కార్యాలలాగే కామకేళికీ ఓ నిర్ణీత సమయం ఉంది. తొలిఝాము గడవకముందే రతీమన్మథుల కలయిక, సృష్టిలోని మిథునాల కేళికి నాంది పలుకుతుంది. మానవాళికి అది ప్రామాణికమై సృష్టికార్యానికి దారి తీస్తుంది. నారు పోస్తుంది.



చెలి అలుకను గ్రహించిన మన్మథుడు నవ్వుకున్నాడు. ఆమెను ఎలా ప్రసన్నం చేసుకోవాలో, లొంగదీసుకోవాలో అతడెరుంగనిది కాదు.

“విధాత తన సృష్టిని నిరాటంకంగా నిర్వర్తించే ప్రక్రియలో భాగంగా భూలోకంలోని జీవులను సమాయత్తపరచవలసిన బాధ్యత నాపైన ఉన్నది గదా, ప్రియసఖీ! విధి నిర్వహణలో మునకలై చెలి చెంతకు చేరడంలో కాస్తంత జాప్యం జరిగితే నీవు మాపైన కినుక వహించడం ధర్మమా?” అంటూ సంజాయిషీ చెప్పుకుంటూ, రతీదేవిని ప్రసన్నం చేసుకోవడానికి ప్రయత్నించాడు.

ఆమె చెంతకు చేరి గిలిగింతలు పెట్టాడు. విభుడి చేతులను విసురుగా త్రోసిపారేసింది ఆమె. తమకంతో ఆమె మెడపైన, కంఠంపైన, చెవిపైన నాలుకతో రాసాడు. విదిలించుకుంది. పనసతొనలవంటి అధరాలను అందుకుని గాఢంగా చుంబించాడు. ఆ చుంబనంలోని వేడిమి నరనరానికీ ప్రాకడంతో ఆమె శరీరం చిరుకంపనకు గురయింది. ఆమెను బాహువులలో బంధించి గాఢంగా హృదయానికి హత్తుకున్నాడు. పొంగిన కుచద్వయాన్ని అలవోకగా నిమిరాడు. తేనెరంగు నాభితో ఆరంభించి ఆమె ఒడలంతా ముద్దులతో ముంచెత్తాడు. కొంటెగా తన ‘వింటిని’ ఎక్కుపెట్టి ఆమెపైకి వదిలాడు.

ఇక ఓపడం రతీదేవివల్ల కాలేదు. శరీరం ఆవిర్లు క్రమ్ముతూంటే, తామరతూండ్ల వంటి బాహువులను నాథుని చుట్టూ పెనవేసి, పందిరిని అల్లుకున్న పూదీవెలా అతన్ని హత్తుకుపోయింది. అతని ముఖాన్ని తన వక్షానికి హత్తుకుని పరవశంతో కన్నులు మూసుకుంది. మగనిలో సగమయిపోయింది.

అయితే – కాసేపటికే విభుడి కౌగిటినుండి విడివడి నిరాశతో కూడిన నిట్టూర్పుతో పక్కకు తిరిగి పడుకుంది రతీదేవి. రతిక్రియలో ఆధిపత్యాన్ని వహించుతూ రేయంతా తన సుకుమార బాహువల్లరిలో బందీని చేసి ఊపిరి ఆడకుండా ఉక్కిరిబిక్కిరి చేసేస్తూ ప్రేమమైకంలో మునకలువేసే తన సఖి ఆ రోజు ఎందులకో రతిక్రీడ పూర్తిగా ముగియకుండానే మధ్యలోనే వైదొలగి ఒత్తిగిలి పడుకోవడం మన్మథుణ్ణి అచ్చెరుపాటుకు గురిచేసింది.

భార్య వదనంలోకి పరీక్షగా అవలోకించాడు. ఆ సుందరవదనంలో తారట్లాడుతూన్న నీలినీడలు! అసంతృప్తి, అశాంతీ మిళితమై వెలువడుతూన్న నిట్టూర్పులు వేడిగా వాడిగా తగిలి అతన్ని అయోమయంలో పడవేసాయి.

ఆమె ముంగురులను సవరించుతూ మృదువుగా వదనాన్ని నిమిరాడు మన్మథుడు. తళుకులీనే నున్నటి చెక్కిళ్ళపైన సున్నితంగా చుంబించాడు. ఆమెలో స్పందన లేదు. ముఖమంతా ముద్దులతో ముంచెత్తాడు. ఆమెలో కదలిక లేదు.

“నీ వదనంలో దోబూచులాడుతూన్న అసంతృప్తి, అశాంతులకు కారణం ఏమిటి, ప్రియసఖీ? నీ నిర్వేదానికి నిర్వచనం చెప్పకపోతే నాకు ఎలా విదితమవుతుంది చెప్పు?” అంటూ అనునయంగా అడిగాడు.

చివాలున లేచి కూర్చుంది రతీదేవి. “మీకు తెలియదా? ఆమాత్రం ఊహించలేరా? రతిక్రీడలో తృప్తి లభించని స్త్రీ వదనంలో రగిలేవే ఆ లక్షణాలు అని గ్రహించలేరా?” అంది నిష్ఠూరంగా.

మన్మథుడు ఖంగుతిన్నాడు. “ఏమంటివి, ఏమంటివి? రతిక్రీడలో అసంతృప్తా! ఈ మన్మథుడితో పొందులో అశాంతా? నీ మతి గతితప్పలేదు గదా, దేవీ?” అన్నాడు అయోమయానికి నిష్ఠూరాన్ని మిళాయించుతూ.

“నా మతి స్థిరంగానే యున్నది. నా దేహమూ స్థిమితంగానే యున్నది. లేనిది, కామక్రీడలో తమకు వుండవలసిన సత్తాయే!” బదులు ఇచ్చింది

రతీదేవి కినుకతో. "రతిలో మీరింకా సత్యకాలపు పద్ధతులనే ప్రయోగిస్తున్నారు. అందుకే పొందులో విందులు లోపిస్తున్నాయి. ఇది కలియుగం. యుగక్రమాన జీవనవ్యవస్థలలో ఎన్నో మార్పులు వచ్చాయి. స్త్రీపురుషులు రతిక్రీడలలో కొత్త పుంతలు త్రొక్కుతున్నారు. వాత్స్యాయుని కామసూత్రాలకు కాలం చెల్లించేసి, నిత్యమూ నూతనప్రక్రియలను శోధించుతూ అనూహ్యమైన అమరసుఖాలను పొందుతున్నారు. మీరింకా ఇక్ష్వాకుల కాలంలోనే ఉన్నారు".

వర్షాకాలపు వరదలా మన్మథుడికి కోపం పొంగుకువచ్చింది. "తాతకు దగ్గులు నేర్పినట్టు... ఈ మన్మథుడి పద్ధతులనే పరిహసిస్తున్నావా! సృష్టికర్త కార్యనిర్వహణా కార్యక్రమం నిర్విఘ్నంగా సాగడానికీ, ముల్లోకాలూ వృద్ధి చెందడానికీ మూలకారణం నేనేనని విస్మరించితివా? కేవలం నా తలంపుతోనే మనసు, శరీరమూ ప్రేమపులకింతలకు గురయి, కామప్రకోపంతో రెచ్చిపోయి సృష్టికార్యానికి సిద్ధం అవుతారంతా. నావి పాత పద్ధతులంటూ ఎకసెక్కం చేయడం తగదు!" అన్నాడు తీవ్రంగా.

"అది ఒకప్పటి మాట. ఇప్పుడు భూలోకపు మానవులు మీ ప్రమేయం లేకుండానే కామసుఖాలను అమరులను మించిన అనురక్తితో అనుభవిస్తున్నారన్న సంగతి మీరు ఎరుగకపోవడం విచిత్రం!" అంది రతీదేవి ఎత్తిపొడుపుగా.

"భూలోక మానవులా!?" ఏదో అనుమానం కలిగింది మన్మథుడికి. 'ఆ సంగతులన్నీ రతీదేవికి ఎలా తెలుసు? కొంపదీసి ఆ తంపులమారి నారదుడుకాని నా కొంపలో కుంపటి పెట్టడానికి ప్రయత్నించడంలేదు గదా!?' అనుకున్నాడు. "ఆ దేశద్రిమ్మరికాని ఇక్కడకు రాలేదు గదా?" అని అడిగాడు అనుమానంగా వీక్షించుతూ.

"ఆహా! ఆ విషయాలన్నీ నారదులవారే స్వయంగా సెలవిచ్చారు," అంది రతీదేవి అణుమాత్రం తొణక్కుండా. "భూలోకంలో ఒకప్పటి త్రిలింగదేశం అయిన తెలుగుగడ్డమీది మానవులు మీరు సంధించే వలపుబాణాలకోసం, ప్రేరణకోసం ఎదురుచూడడంలేదట. యుగాలుగా నలిగిపోయిన కౌగలింతలు, చుంబనలతో ప్రేరేపితులు కావడంలేదట. వాత్స్యాయుని కామసూత్రాలకు కాలం చెల్లించేసి, నూతన ప్రక్రియలను రూపొందించుకుని స్వర్గసుఖాలను పొందుతున్నారట".

మన్మథుడు నిర్ఘాంతపోయాడు– 'ఇలాంటి పనికిమాలిన వార్తలు మోసుకువచ్చి భార్యలను భర్తల మీదకు ఉసిగొలుపుతున్నాడు ఆ మాయదారి నారదుడు. వారిలో అగ్నిని రగుల్చుతున్నాడు. భర్తలను ఆత్మరక్షణలో పడవేస్తున్నాడు'.

"మీరు భూలోకానికి వెళ్ళి ఆ మానవులు కనిపెట్టిన నూతన సూత్రాలు ఏమిటో తెలుసుకుని, అధ్యయనంచేసి రండి. ఆ వలపుకిటుకులు, చిట్కాలూ ఏమిటో గ్రహించండి. అప్పుడే మీరు నా పక్కలోకి వచ్చేది" అంది రతీదేవి దృఢస్వరంతో...

నూతన కామసూత్రాల అంతు ఏమిటో తెలుసుకొనగోరి, భూలోకానికి బయలుదేరాడు మన్మథుడు. అతడు తెలుగుగడ్డ పైన అడుగు పెట్టగానే, "నారాయణ! నారాయణ!!" అంటూ ఎదురు వచ్చాడు

నారదుడు.

నారదుణ్ణి చూడడంతో ఒళ్ళు మండిపోయింది మన్మథుడికి. 'పిల్లిశకునంలా పిలవకుండానే ప్రత్యక్షమయ్యాడు!' అనుకుంటూ పళ్ళు కొరుక్కున్నాడు. అతని మీద తన బాణం ప్రయోగించి ప్రేమప్రకోపానికి గురిచేసి వెర్రెక్కించేద్దామా అనిపించింది ఓ క్షణం. అంతలోనే– అతను త్రిమూర్తులకు, ఇంద్రుడికీ సన్నిహితుడు. కోపగించుకుని తన మీద చాడీలు చెబుతాడేమోనన్న భయం కలిగింది.

# కథ

తన మనోభావాలను కప్పిపుచ్చుకుంటూ, వదనంలో నవ్వు పులుముకున్నాడు. "నారద మునీంద్రులకు ప్రణామాలు!" అంటూ వినమ్రతతో నమస్కరించాడు.

"రతీదేవి హృదయనాథుడు ఈ రోజు తెలుగుగడ్డపైన విశేష దృష్టి సారించినట్లు కనిపిస్తోంది. ఏదైనా విశేషమా, మన్మథా?" అంటూ పరామర్శించాడు నారదుడు.

'ఏమీ ఎరుగనట్లు ఎలా అడుగుతున్నాడో చూడు, నంగనాచి బ్రహ్మచారి!' అని మనసులో అనుకుంటూ, పైకి మాత్రం, "ఓసారి ఇచ్చటి మానవుల శృంగారజీవితాలు సంపన్నంగా సంపూర్ణంగా ఉన్నాయో లేదో చూసివెళదామని వచ్చాను స్వామీ!" అని చెప్పాడు.

"శృంగారజీవితం అంటే జ్ఞప్తికి వచ్చిందయ్యా... భార్యలు రతిలో పరిపూర్ణసుఖం కోరుకోవడంలో తప్పులేదు. వారిని సంతృప్తి పరచవలసిన బాధ్యత భర్తలదే. అది దేవతలైనా సరే!" నర్మగర్భంగా అన్నాడు నారదుడు, ఓరకంట అతన్ని వీక్షించుతూ.

'హుం! బ్రహ్మచారికి ఏం తెలుస్తాయి భర్తల పాట్లు!' గొణుక్కున్నాడు మన్మథుడు.

"ఏదో అంటున్నట్టున్నావు?" రెట్టించాడు నారదుడు.

"అహఁ, ఏమీ లేదు స్వామీ!" అని మన్మథుడు జవాబివ్వడంతో– 'నువ్వు ఎందుకు వచ్చావో నాకు ఎరుకయేలే...' అని లోలోపల అనుకుని, "పద, నేనూ నీతో వస్తాను" అన్నాడు నారదుడు. చేసేది లేక అతనితో కలసి ముందుకు సాగాడు మన్మథుడు...

ఓ చోట హఠాత్తుగా ఆగిపోయాడు మన్మథుడు. ఓ ఇంట్లో యువజంట ఒకటి సరసశృంగార సరస్సులో తేలియాడుతూ ఇహాన్నే మరచిపోయింది.

"ఔరా! నేను బాణం సంధించనేలేదు. అయినా ఈ యువదంపతులు పట్టపగలు అంత ప్రగాఢమైన ప్రేమప్రకోపానికి ఎలా గురయ్యారు చెప్మా!" అన్నాడు విస్మయంతో. నారదుడు నవ్వాడు.

ఇంకోచోట శృంగారంలో మునిగియున్న వృద్ధదంపతులను చూసి మరింత అచ్చెరుపాటుకు గురయ్యాడు మన్మథుడు. "ఈ ముదివయసులో... అదీ, మరుడి విల్లు మదిని తాకకుండానే... మరులుగొనడం, అనన్య శృంగారపటిమను చాటడం సాధ్యమేనా!? ఇది ఏమో వింతగానున్నది సుమా!" అన్నాడు నారదుడి వంక వీక్షించుతూ.

నారదుడు ఓ కొంటెనవ్వు నవ్వాడు. "నువ్వు తప్పుగా అనుకోకపోతే... మన్మథబాణానికి కాలదోషం పట్టింది, వత్సా! అలాగే వాత్సాయనుడి కామసూత్రాలకు కూడా... అసలు వాత్సాయనుడు ఎవరో కూడా నేటి తరానికి తెలియదంటే అతిశయోక్తి కాదు."

"అటులైన మానవులు శృంగారంలో అంతటి రక్తినీ, అనురక్తినీ ఎలా పొందగలుగుతున్నారు?" సందేహం వెలిబుచ్చాడు మన్మథుడు అయోమయంగా చూస్తూ.

"అలా అడుగు, చెబుతాను..." అంటూ నారదుడు చెప్పిన సంగతులు ఇవి–

'తెలుగునాట పాఠకుల ఆదరాభిమానాలను సంతరించుకున్న పత్రికలు కొన్ని బహుకాలంగా వెలువడుతున్నవి. వాటిలో అమలిన శృంగారంతో కూడిన ఆసక్తికరమైన, హృదయాలను రంజింపజేసే 'సరసమైన కథ' లు అనబడే శృంగార కథలు ప్రచురింపబడుతున్నాయి. అంటే, రొమాంటిక్ స్టోరీస్ అన్నమాట! అవి అక్షరతూణీరాలయి పాఠకులపైన విశేష ప్రభావం చూపుతూ ప్రేమోన్మత్తులను గావిస్తున్నాయి. వయోతారతమ్యం లేకుండా మనసుకు తనువుకూ గిలిగింతలు పెడుతూ శృంగారానికి ప్రేరేపించి సంతృప్తులను చేస్తున్నాయి. వాటిని పఠించిన మానవుడు ఏ వయసువాడయినాసరే ప్రేమోద్రేకానికి

గురికావలసినదే!...'

"అదీ సంగతి! ఆ కథలను ఆసక్తితో చదివి శృంగారంలో కొంగ్రొత్త పుంతలు త్రొక్కుతున్నారు మానవులు. అంతేకాదు, రతివేళలనుకూడా తమకు అనుకూలంగా మార్చేసుకున్నారు. ఎందుకంటే, ఇప్పట్లో వారివి వేగవంతమైన జీవితాలుకదా!" అన్నాడు నారదుడు.

"వినుటకు అమితాశ్చర్యంగా ఉన్నది, స్వామీ!" అన్నాడు మన్మథుడు, నోరు వెళ్ళబెట్టి.

"నువ్వు కూడా నీ వింటికి విశ్రాంతి కల్పించి, ఆ కథలను పఠించి నీ శృంగార సామర్థ్యానికి సానపెట్టుకోవడం మంచిది, మన్మథా! రతీదేవి మిక్కిలి సంతృప్తి చెందుతుంది... అలాగే ఆ కిటుకు ఇంద్రుడి చెవినకూడా వేసావంటే, మిక్కిలి సంతుష్టుడవుతాడు. ఎంతైనా శృంగారప్రియుడు కదా!" అంటూ పెద్దగా నవ్వాడు నారదుడు.

'మరుడి విల్లు చెల్లు కావడమా!?' అనుకుంటూ ఓ క్షణం గగ్గోలుపెట్టింది మన్మథుడి హృదయం.


"అటులనే, స్వామీ! అవశ్యం! పెద్దల సలహాలను పాటించడం పిన్నలధర్మం కదా! మీరు సెలవిచ్చినట్టే ఇప్పుడే ఆ పత్రికలను సేకరించి దేవలోకంలో పంచిపెడతాను. ఆధునిక శృంగారప్రక్రియలను ప్రచారం చేస్తాను..." అన్నాడు మన్మథుడు ఉత్సాహం పుంజుకుంటూ. "కానీ, నాదొక మనవి. మీరు మాత్రం భూలోకం నుంచి ఇలాంటి వార్తలను మోసుకువచ్చి మా దంపతుల నడుమ తంపులు పెట్టకండి".

"నారాయణ! నారాయణ!! పుసుక్కున అంత మాట అనేసేవేమిటయ్యా, మన్మథా!" అంటూ తేలు కుట్టిన దొంగలా పక్కచూపులు చూస్తూ, అక్కడినుండి గబగబా నిష్క్రమించాడు నారదుడు.

★★★★★★★★★★★★

**చదవాల్సిన పుస్తకం**

# "పరంజ్యోతి "






ఆంధ్రుల ఆహ్లాద రచయిత మల్లాది వెంకట కృష్ణమూర్తి ని గురించి చెప్పడానికి కొత్తగా ఏముంది? మధ్యతరగతి జీవితాలని మల్లాదంత అందంగా చిత్రించిన కమర్షియల్ రచయిత మరొకరు లేరనడం అతిశయోక్తి అనిపించదు నాకు. మల్లాది నవలల్లో 'అందమైన జీవితం' 'మందాకిని' లాంటి కొన్ని నవలలు ఇప్పటికీ నా ఆల్ టైం ఫేవరెట్స్ జాబితాలో ఉన్నాయి. 'తేనెటీగ' 'కల్నల్ ఏకలింగం ఎడ్వంచర్స్' లాంటి శృంగార రస ప్రధానమైన నవలలు రాసిన మల్లాది ఈమధ్యన తన బాణీని పూర్తిగా మార్చుకుని ఆధ్యాత్మిక రచనలు చేస్తున్నారు!

గత కొంతకాలంగా కమర్షియల్ నవలలు చదవడం తగ్గించిన నాకు చాలా మంది మిత్రులు చదవమని సూచించిన నవల మల్లాది రాసిన 'పరంజ్యోతి! ఈమధ్యనే చదివాను. ముఖచిత్రం చూడగానే ఆమధ్యనెప్పుడో చదివిన రాబిన్ శర్మ ఆంగ్ల రచన 'ది మాంక్ హూ సోల్డ్ హిజ్ ఫెర్రారీ' జ్ఞాపకం వచ్చింది. కానీ, రెంటికీ ఉన్న పోలిక రేఖామాత్రం. మల్లాది నవలల్లో ఆకట్టుకునేది ఆసాంతమూ విడిచిపెట్టకుండా చదివించే శైలి, ప్రతి చిన్న విషయాన్నీ పాఠకులందరికీ అర్థమయ్యేలా ఓపికగా వివరించే విధానం. 'పరంజ్యోతి' లోనూ అదే శైలి కొనసాగించారు.

ఒకే శరీరంతో రెండు జన్మల జీవితాన్ని గడిపిన పరంజ్యోతి కథ ఇది. కథాకాలం ఇప్పటికి దాదాపు నూట పాతిక సంవత్సరాల క్రితం. కథాస్థలం గోదారి ఒడ్డున ఉన్న నెమలికొండ సంస్థానం (ఎంత అందమైన పేరు!). సంస్థానాధీశుడు కనుమూరి భూపతిరాజు మూడో కొడుకు రామరాజు కి జీవితం ఉన్నది అన్నీ అనుభవించడానికే అని ఓ బలమైన నమ్మకం. "మరణం అంటే నాకు భయం లేదు. ఎందుకంటే నేను జీవించి ఉన్నంతకాలం మరణం నా సమీపంలోకి రాలేదు. అది వచ్చినప్పుడు నేనుండను. ఇంక చావంటే నాకు భయం



## చదవాల్సిన పుస్తకం

దేనికి?" అంటాడు.

పుడుతూనే తల్లిని పోగొట్టుకున్న రామరాజుకి ఆ సంస్థానంలో అక్షరాలా ఆడింది ఆట. తండ్రి, ఇద్దరు అన్నలు, అక్క కుముదినీ దేవి, అమ్మమ్మ జానకీబాయి ఎవరూ కూడా అతనికి ఎలాంటి అడ్డూ చెప్పరు. మద్యమూ, మగువా యవ్వనారంభంలోనే పరిచయమై విడదీయలేని వ్యసనాలవుతాయి. అహల్యతో వివాహమైనా, భార్యతో అతడు గడిపింది బహు కొద్ది కాలం. ఆ సాంగత్య ఫలితంగా ఓ కొడుక్కి జన్మనిస్తుంది అహల్య. పరస్త్రీలలో, మరీ ముఖ్యంగా గణికల్లో కనిపించే సౌందర్యం తన ఇల్లాలిలో కనిపించదు రామరాజుకి.


సుఖవ్యాధులతో మంచం పట్టిన రామరాజు మీద అహల్య ఎంతటి అసహ్యాన్ని పెంచుకుంటుందంటే, తన అన్న సాయంతో భర్తకి ఇచ్చే ఔషధాలలో విషం కలిపి తినిపించేస్తుంది. ఆస్థాన వైద్యుడితోపాటు, బ్రిటిష్ ప్రభుత్వపు డాక్టరూ రామరాజు మరణాన్ని ధృవపరిచాక గోదావరి తీరాన అంత్యక్రియలకి ఏర్పాట్లు జరుగుతాయి. చితికి పెట్టిన నిప్పు కాలడం మొదలవ్వగానే, ఉన్నట్టుండి వర్షం వచ్చి, గోదారి పొంగి రామరాజు దేహం నదిలో కొట్టుకుపోతుంది. పాపికొండల సమీపంలోని గుర్రం కొండలో ధ్యానం చేసుకునే సన్యాసి సహజానంద స్వామి, రామరాజుకి కాయకల్ప చికిత్స చేసి కోలుకునేలా చేస్తాడు. గతాన్ని పూర్తిగా మర్చిపోయిన అతనికి 'పరంజ్యోతి' పేరుతో కొత్త జీవితాన్ని ఇస్తాడు.

సహజానందతో పన్నెండేళ్ళ ఆధ్యాత్మిక సాహచర్యం తర్వాత పరంజ్యోతికి అనూహ్యంగా తన గత జీవితం గుర్తొచ్చి నెమలికొండకి ప్రయాణం అవ్వడం, అహల్య అతన్ని రామరాజు కాదనడం, కోర్టు కేసు... ఇలా ఎన్నెన్నో ఉత్కంఠభరితమైన మలుపులతో ముగింపుని చేరుతుంది. రక్తినీ, భక్తినీ, ఆధ్యాత్మిక విషయాలనీ రాచిళ్ళ రాజకీయాలనీ సమపాళ్ళలో రంగరించి రాసిన ఈ నవలలో, 'నర్మదా పరిక్రమ' లాంటి అతి కొద్ది మంది మాత్రమే తెలిసిన ఎన్నో విషయాలని ఎంతో విశదంగా రాశారు మల్లాది. సన్యాసుల జీవితం, వారు చేసే పనులన్నింటి వెనుకా ఉండే పరమార్థాన్ని కథ పరిధి మించని విధంగా వివరించారు. ఎంతో క్లిష్టంగా అనిపించే వేదాంత విషయాలని సైతం అందరికీ తెలిసిన ఉదాహరణలతో సులభంగా చెప్పడం ఈ నవల ప్రత్యేకత.

అయితే ఆధ్యాత్మిక మార్గంలో ఎంతో దూరం ప్రయాణించిన పరంజ్యోతి, తన గతం గుర్తు రాగానే "నన్ను చంపాలని ప్రయత్నించిన వారికి నేను శిక్ష పడేలా చేయాలి" అని ఐహికంగా మాట్లాడడం ఏమిటో అర్థం కాలేదు. సహజానంద సహవాసంలో సంపాదించిన జ్ఞానం ద్వారా అతడు అప్పటికే వారిని క్షమించగలిగేంత ఎత్తుకన్నా ఎదిగి ఉండాలి, లేదా తన మీద జరిగిన హత్యా యత్నం అన్నది తన చర్యలకి ప్రతిచర్యగా జరిగిందని అయినా అర్థం చేసుకుని ఉండాలి. ఓ చిన్నపాటి జెర్క్ తో మొదలయ్యే కథనం అనూహ్యంగా వేగం పుంజుకుని ఆ సాంతమూ విడిచిపెట్టకుండా చదివిస్తుంది. ఆధ్యాత్మిక

★★★

# చూడాల్సిన సినిమాలు ఆణిముత్యాలు






ఈదర శ్రీవిద్య

ప్రతి ఒక్కరూ చూడవలసిన చిత్రం . ముఖ్యంగా 50 సంవత్సరాల వయసొచ్చిన వారందరూ చూడాలి . కథలు చెప్పి , మోసం చేసే నీచ సంతానం బారిన పడకుండా జాగ్రత్తగా ఉండేందుకు . అలాగే నీచ సంతానం కూడా . తామెలా అమాయక తల్లిదండ్రులను మోసం చేసారో తెలుసుకోవటానికి . దాని వలన వయసుడిగిన తల్లిదండ్రులు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో తెలుసుకోవటానికి .

పూర్వ జన్మలను నమ్మేవారికి . గత జన్మలో మనం ఎవరికయినా అన్యాయం చేస్తే వాళ్ళు పగ తీర్చుకోవటానికి ఈ జన్మలో సంతానంగా పుట్టి చస్తారు . ఇలాంటి వారిని శత్రు సంతానం అంటారు . మరో కేటగిరీ రుణానుబంధ సంతానం . గత జన్మలో మనం ఎవరికయినా బాకీ ఉండి ఉంటే దానిని వసూలు చేసుకోవటానికి ఈ జన్మలో రుణానుబంధ సంతానంగా తగలడతారు . బాకీ తీరే దాకా తల్లిదండ్రుల సంపాదనను ఆరగిస్తారు . బాకీ వసూలు కాగానే జంపవుతారు .

చాలా గొప్ప కుటుంబ కథా చిత్రం . ఇలాంటి సినిమాలను తీయడంలో విసు నిష్ణాతుడు . చాలా సినిమాలు తీసాడు . అన్నీ సక్సెస్ అయ్యాయి . 1992 సెప్టెంబరులో విడుదలయిన ఈ డబ్బు భలే జబ్బు సినిమాకు మాతృక తమిళం లోని వరవు నల్ల ఉరవు . విసుయే దర్శకుడు . తమిళంలో కూడా అన్నపూర్ణమ్మ నటించింది . ఆమెతో పాటు విసు , రేఖ , విద్యాశ్రీ తదితరులు నటించారు .

తమిళ సినిమా కూడా ఇంగ్లీషు లోని Make way for tomorrow అనే సినిమా ఆధారంగా నేయబడింది . ఆ సినిమా కూడా అదే టైటిలుతో ఉన్న నవల ఆధారంగా తీయబడింది .

మానవ సంబంధాలన్నీ మనీ సంబంధాలే అని ప్రగాఢంగా నమ్మి ప్రతి దానికీ వెల కట్టే ఎమోషన్స్ లేని వ్యక్తి రావు గోపాలరావు . అతని స్నేహితుడు గొల్లపూడి మారుతీరావు దానికి పూర్తిగా భిన్నమైన భావజాలం కలవాడు . డబ్బు ముఖ్యం కాదు ; ఎమోషన్సే ముఖ్యం అని మొహం పగలకొట్టించుకునే పాత్ర గొల్లపూడి మారుతీరావుది .


తన రిటైర్మెంట్ డబ్బును , ఉన్న ఇంటిని మొత్తం ఇద్దరు కొడుకుల , అల్లుడి చేతిలో పోసి పాపర్ అవుతాడు గొల్లపూడి . ఇద్దరు కొడుకులని , ఎవరినీ నమ్మని రావు గోపాలరావు కోడలు సుమలత మంచితనంతో ఎమోషన్సుకు గౌరవం ఇచ్చే మనిషి అవుతాడు . సినిమా చివర్లో నీచ సంతానానికి కనువిప్పె తల్లిదండ్రుల కాళ్ళ మీద పడటంతో సినిమా శుభాంతం అవుతుంది .

అద్భుతమైన స్క్రీన్ ప్లేని , తదనుగుణంగా దర్శకత్వాన్ని వహించిన కె యస్ రాజేంద్రకు అభినందనలు . ప్రతీ పాత్రను చక్కగా మలిచారు . ముఖ్యంగా అన్నపూర్ణమ్మ పాత్ర . అద్భుతంగా నటించింది . ఇలాంటి పాత్రల్లో పండిపోయింది . ఈ సినిమాలో ఆమె నటనకు ప్రత్యేక జ్యూరీ నంది అవార్డు కూడా పొందింది .

ఆమె తర్వాత తాంబూలం సుమలతదే . సహనంతో కరుకు హృదయుడిగా తయారయిన మామను గెలుచుకునే కోడలిగా చాలా బాగా నటించింది . ఆ ఇద్దరి తర్వాత గొల్లపూడి , రావు గోపాలరావులనే అభినందించాలి . వాళ్ళూ పండిపోయిన సీనియర్లే కదా !

ఇతర ప్రధాన పాత్రల్లో రాజా , రాజ్ కుమార్ , సుమలత , హరిత, మహర్షి రాఘవ , అచ్యుత్ , విజయవర్ధన్ , సుధారాణి , వరలక్ష్మి , శిల్ప , అల్లు రామలింగయ్య , బ్రహ్మానందం , తదితరులు నటించారు .

అల్లు ఆర్ట్స్ బేనరుపై అల్లు రామలింగయ్య నిర్మించిన ఈ సినిమాకు ఉత్తమ కుటుంబ చిత్రంగా నంది అవార్డు వచ్చింది . దర్శకుడు కె యస్ రాజేంద్ర . ప్రత్యేకంగా చెప్పుకోవలసింది సంగీత దర్శకుడు గంగై అమరన్ గురించి . ఈయన ప్రముఖ తమిళ సంగీత దర్శకుడు . బేక్ గ్రౌండ్ స్కోరుని అద్భుతంగా




అందించారు .

వెన్నెలకంటి , సిరివెన్నెలలు వ్రాసిన పాటల్ని బాలసుబ్రమణ్యం , చిత్ర , మనోలు శ్రావ్యంగా పాడారు . చక్కదనాల మహారాజును తెస్తానురా అంటూ సాగే ఫేమిలీ సాంగ్ బాగుంటుంది . సుమలత పాడే వినవా కనవా వింత కధలు చాలా శ్రావ్యంగా ఉంటుంది . నీ దారి నీదే , ఏ మాయో ఉన్నట్టుంది మతిపోయింది అంటూ మరో రెండు పాటలు ఉన్నాయి .

★★★★

# అవ్యక్త గాయం

సామాజిక కథ




పి సీతారామ రాజు

సాయంకాలమైంది బహుశా వేసవికాలం వలన తొందరగా ఇంకా చీకటి ముసురుకోలేదు. స్టేషన్ లో రైలు దిగేసరికి ఆరు అవుతుంది. మిత్రుడు ప్రభుని రమ్మని ఫోన్ చేసాను. వస్తాను అన్నాడు. ఇంకా రాలేదు. ఎందువల్ల ఆలస్యం జరిగిందని మళ్ళీ కాల్ చేసాను. "స్కూల్లో ఎగ్జా క్లాస్ తీసుకున్నాను. పిల్లలకు సిలబస్ అవ్వక సారి అని నువ్వు సరాసరి ఇంటికి వచ్చేయ్ ... అడ్రస్ ఆటోవాడికి చెప్పు గాంధీనగర్ గాంధీబొమ్మ దగ్గర దింపమను. తూర్పు వైపు వీధిలోకి సరాసరి నడిచి వచ్చేయ్... చివరన కనిపించే గులాబీ రంగు బిల్డింగ్ మనదే అక్కడకు వచ్చి ఎవర్ని అడిగినా చెపుతారు మన ఇల్లు ... స్నానం చేసి నీవు రెస్ట్ తీసుకో ... ఈలోపుగా నేను వచ్చేస్తాను."

ఎప్పుడో వచ్చాను ఇక్కడకు. బహుశా పది సంవత్సరాలయి ఉంటుందనుకుంటున్నాను. మళ్ళీ ఇంత కాలానికి ఇదే రావడం. నేనూ ప్రభూ ఒకే కాలేజీలో చదువుకున్నాం అతనికి ఇక్కడే టీచరుగా ఉద్యోగం వచ్చింది. పి.ఆర్. స్కూల్ లో పనిచేస్తున్నాడు. నాకు ఢిల్లీ లో ఉద్యోగం వచ్చింది. నాకు ఇంకా పెళ్లి కాలేదు. ప్రభుకు మాత్రం పెళ్ళయి రెండు సంవత్సరాలయింది. ఒక పాప... ఆరు మాసాలయిందనుకుంటాను. నాతో రోజుకి ఒక్కసారయినా ఫోన్లో మాట్లాడతాడు. చాలా మంచివాడు. అభ్యుదయవాది ... ఇక్కడ అతనికి మంచి పేరుంది. కవిత్వం... కథలు రాస్తుంటాడేమో ... అప్పుడప్పుడు పత్రికలలో చూస్తుంటాను. మనిషి మితభాషి. ఎక్కువ మాట్లాడడు. నేను మాత్రం ఎక్కువ మాట్లాడతాననే చెప్పాలి. ప్రతి విషయాన్ని చదివిన తరువాత ప్రభు లాంటి మంచిమిత్రుని తో కలసి పంచుకుంటాను. వాటి లోతులు తెలుసుకుంటాను.

ఆలోచిస్తూనే ఆటో ఎక్కి ఎడ్రస్ చెప్పాను. దారిలో పరిసరాలన్నీ మారిపోయాయి. కాకినాడ కు ఫేమస్ సుబ్బయ్య హోటల్ దారిలో తగిలింది. ఏమీ మారలేదు. అలాగే చిన్న మేడకింద సందులోనే దేశంలో అన్ని ప్రాంతాల వారికీ భోజనం పెడుతున్నారు. ఎవరొచ్చినా ఇక్కడ భోజనం చేసి వెళ్లాల్సిందే, అంత రుచికరంగా ఉంటుంది. వీలుంటే రేపు మధ్యాహ్నం భోజనానికి ఇక్కడకు రావాలి అనుకున్నాను.



# కథ

"సార్ ... గాంధీబొమ్మ వచ్చింది." అంటూ ఆటో డ్రైవర్ అన్నాడు. "అప్పుడే వచ్చేసిందా ... ఎప్పుడో చూసిన మారిపోయిన ఆనవాళ్ళ జ్ఞాపకాలు దూరాన్ని మరిపించాయి." అంటూ ఆటో దిగి డబ్బులిచ్చి, బేగ్ తీసుకుని బయలుదేరాను.

అప్పుడే వీధిలైట్లు వేసారు ... ఇబ్బంది లేకుండా ప్రభు చెప్పిన తూర్పు రోడ్డు నాకు స్వాగతం పలికింది. నడుస్తున్నాను. నాకు ఏదో కొత్తగా ఉంది ఇక్కడకు రావడం పరిశీలిస్తూ నడవడం అలవాటు ... చాలాకాలమయిన తరువాత ఇలాగే ఉంటుందేమో... నాకు పరిసరాలను

అలా నడుస్తూనే ఒకచోట ఆగాను దారిలో ఒక శిథిల భవంతి... చాలా విశాలంగా ఉంది. శతాబ్దాల చరిత్ర కలిగిన ఆ పురాతన భవనం నన్ను అబ్బురపరిచింది. అక్కడక్కడ పిచ్చిమొక్కలు మొలిచిఉన్నాయి. లోపలి ఎత్తైన గోడలకు పెచ్చులూడి వాటి రంగులపై వర్షపు నీరు జారిన ఆనవాళ్ళు కనిపిస్తున్నాయి. అక్కడక్కడా జారిన ఇటుకల మధ్య రావి మొక్కలు మొలిచియున్నాయి. అలా కాసేపు ఆగిపోయాను. ఒకప్పుడు ఎన్నో అందాలతో ఎంతమందో పరివారంతో సంచరించే నాటి రాజుల కాలం నాటి భవనం నా మదిలో మెదిలింది. మనిషికైనా ... భవనానికైనా భోగం కొన్నాళ్ళే ఈ రెండూ ఏనాటికైనా కాలగర్భంలో కలవాల్సిందే ఆనాడు వేసిన వీధి దీపపుస్తంభం ఇంకా అలాగే ఉంది. అటు ఇటు నడిచే మనుషులకు దారి చూపిస్తుందని ఎవరో దాతలు బాగుచేసుంటారు. చాలా అందంగా ఇంకా ఆనాటి కంటే బాగా వెలుగునిస్తుంది. దాని పక్కనే ఓ పెద్ద పారిజాతం చెట్టు. పరిమళం గుప్పుమని కొట్టింది. ఆగిపోయాను అడుగులు పడటంలేదు. ముందుకు శరీరం కదలనంటుంది. రెండు కళ్ళు నావైపు తదేకంగా చూస్తున్నాయి. నా గుండె జల్లుమంది. ఎందుకోసమో ఎవరి కోసమో అనుకున్నాను. అటు ఇటు చూసాను... ఎవరూ లేరు. నాకు సిగ్గుతో భయం వేసింది. మనసు వెళ్లమని చెబుతుంది. మనిషిని కదల్లేక పోతున్నాను. భారంగా అడుగులు ఆమె వైపు వేసాను దగ్గరగా ఆ కళ్ళలోకి చూసాను. ఎందుకలా నిలబడిందో నాకప్పుడర్థమయింది. ఆమె సౌందర్యం పారిజాత సువాసనను మరిపిస్తుంది. ఇంకా పెళ్లి కాలేదని మెడలో ఒంటరిగా వేలాడుతున్న ముత్యాలదండ చెబుతుంది. ఇంకా దగ్గరగా వెళ్ళాను. దూరంగా ఒక పక్కకు ఒరిగిపోయిన సిమెంటు బెంచీ వైపుకు దారి చూపించింది. నేను అటువైపు నడిచాను నేను ఏదో లోకంలో ఉన్నట్లు భ్రమలో ఉన్నాను. ఇప్పటి వరకూ ఇంత సౌందర్యాన్ని చూడలేదు. నాకు నోటిలోనుండి మాటలు రావడంలేదు. ..

"అలా నిలబడిపోయారేం ... కూర్చోండి ... ఎక్కడనుండి వస్తున్నారు" అంది.

బలవంతాన నోరు పెగల్చుకుని, "ఢిల్లీ నుండి..." అన్నాను.

"అలా నిలబడిపోయారే కూర్చోండి" అని మళ్లీ అంది. ఇక తప్పదన్నట్లు కూర్చున్నాను

"..."

"ఏం చేస్తుంటారు ...'

"భూమి లోపల ఏమి ఉంటాయో తెలుసుకునే ఉద్యోగం ..."

"అంటే ..." అంది అర్థంకానట్లు.

"ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ ..."

"అయితే మీకు చాలా విషయాలు తెలిసుంటాయి".

"మీ పేరు ..." అన్నాను. ఎందుకో ఆమెను చూడగానే గౌరవించాలని అన్పించింది.

"మల్లిక ..." అంటూ చిరునవ్వు నవ్వింది.

"ఎందుకు నవ్వుతున్నారు ..." అన్నాను.

కథ

"పారిజాతం పూలమీద కూర్చున్నాను అందుకని ఇక్కడ పూలు గాలిలో సుగంధాలు వెదజల్లుతాయి. ముళ్ళు గుచ్చుకున్న కాళ్ళతో పూరేకులపై నిలబడిఉన్నాను కదా అందుకని నవ్వొచ్చింది"

"మీ మాటలు విచిత్రంగా ఉన్నాయే..." అన్నాను.

"చేదు గతం గుండెకు ముల్లై గుచ్చుకుంటే ఇలానే మాట్లాడతారు"

"మీకు పెళ్ళయిందా ..." అంది మల్లిక.

"లేదు ..." అన్నాను.

"ఎందుకు ఇంతకాలం చేసుకోలేదు ..." అంది.

"నచ్చిన అమ్మాయి దొరక్క..." అన్నాను.

"ఆడపిల్లలు దొరకరు ... వెతుక్కోవాలి..." అంది చాలా మృదువుగా.

"నేను దేన్నీ అన్వేషించను. నాకు ఆ సమయంలో ఏది దొరికితే అదే తింటాను. నా హృదయం స్పందించి నప్పుడు నా కాళ్ళు వాటికవే ఆగిపోతాయి మనస్సు మూగపోతుంది. ఎవరైతే నన్ను అర్థం చేసుకుంటారో వారిని పెళ్లాడాలను కుంటున్నాను."

"బాగుంది మహీధర్ గారు ... మీరు చెప్పింది." అంటూ ఆకాశంలోకి చూసింది. మేఘాలు కురవబోతున్న చినుకుల వానను ఇక ఆపలేము అన్నట్లు ... సన్నని వర్షపు జల్లు మొదలయింది.

"రండి లోపల కూర్చుందాము ... వర్షం తగ్గిన తరువాత బయలుదేరవచ్చు" అంటూ లోపలికి తీసుకెళ్ళింది.

లోపల పాతకాలం నాటి మంచం తిరగనట్లుండే ఒక ఫ్యాను ... ఎప్పటిదో రంగులు వెలిసిపోయిన చెక్కతో చేసిన పాత బీరువా దూరంగా పాత బీరువాలో పెద్ద పెద్ద న్యాయశాస్త్రానికి సంబంధించిన పుస్తకాలు ఉన్నాయి. పూర్వకాలంలో పల్లెలలో వాడే వస్తువులు కూడా అక్కడక్కడా కనిపిస్తున్నాయి.

"ఇక్కడ మీరు ఒక్కరే ఉంటున్నారా..." అన్నాను.

"ఔను మహీగారు ... నేను ఒక్కదాన్నే ... ఉంటున్నాను."

"మీకు భయం వేయడంలేదా ..." అన్నాడు.

"చాలా కాలం నుండి నేనొక్కదాన్నే ఉంటున్నాను ... లోపలికెవరూ రారు."

"అయ్యో ... మాటల్లో పడి మర్చిపోయాను. మీకు కనీసం మంచినీళ్ళు కూడా ఇవ్వలేదు. వంట చేస్తాను భోంచేస్తారా ..." అంది.

"లేదు మల్లిక గారూ నా మిత్రుడు ప్రభు ఇల్లు ఇక్కడే... వెళ్ళిపోతాను. సారీ మిమ్మల్ని ఇబ్బంది పెట్టలేను. అయ్యో ... అప్పుడే తొమ్మిదయింది." సైలెంట్ లో పెట్టిన ఫోన్ తీసిచూసాను. ప్రభు మిస్డ్కాల్స్ చాలా ఉన్నాయి.

"నేను బయలుదేరతాను ..." అని చెప్పి ... బయటకు అడుగులు వేసాను.

"రేపోసారి ... ఇదే సమయానికి రాగలరా ..." అంది ముఖం బేలగా పెట్టి ...

తప్పక వస్తాను"

"మర్చిపోకండి మరి ..." అంటూ నిశ్శబ్దంగా నడచుకుంటూ లోపలికి వెళ్ళిపోయింది.

జరిగిందంతా చెబితే పడిపడి నవ్వాడు ప్రభు ... ఏమయిపోయావు అని కంగారుపడ్డాను. కాల్ ఎత్తడం లేదు ఏమయిందోనని ... భోజనాలయ్యాయి. మిత్రులిద్దరూ మేడ మీద గెస్ట్ రూమ్ లో కూర్చుని మాట్లాడుకుంటున్నారు. ప్రభు భార్య సౌజన్యను, చిన్నారి పాపను పరిచయం చేసాడు. చాలా సంతోషంగా

# కథ

ఆమె స్వాగత సత్కారం నాకు లభించింది. మంచి గృహిణి, చక్కటి భార్య దొరికింది ప్రభుకని నా మనస్సు ఆనందించింది.

"మహీ ... రేపు నీ ప్రోగ్రామ్ ఏమిటి" అన్నాడు ప్రభు.

"నేను పిఠాపురం దగ్గరలో చదలాడ తిరపతి అనే ప్రముఖ పుణ్యక్షేత్రముందట ... శృంగార వల్లభస్వామి గుడి మీద శిలా శాసనాలు ఉన్నాయి ... వాటిని పరిశోధించడానికి వచ్చాను. రేపు నాకు అది చాలా ముఖ్యమైన పని"

"అయితే మనం సాయంకాలం కలుస్తామన్న మాట ..." అన్నాడు ప్రభు.

"అవును ... నీవు ఆ పుణ్యక్షేత్రాన్ని దర్శించలేదా..." అన్నాడు మహి.

"లేదు చాలా వింతలు, విశేషాలు ..." వెళ్ళలేకపోయాను నేనూ విన్నాను ఆ గుడి గురించి

"ఏమిటో నీకు తెలిసిన ఒక విశేషం నాకు చెప్పు..." అన్నాడు మహీధర్ ఆసక్తిగా.

"ఆ గుడి లోపల స్వయంభూ విగ్రహం చాలా వేల సంవత్సరాల నాటిదని ... ఇంగ్లాండ్ రాణి ... ఒక ఇంజనీర్ ను పంపిందట ఆ విగ్రహాన్ని పరిశీలించి దాని కొలతలు దూరం నుండి తీసుకుని రమ్మని అతను అలాగే చేశాడు.

ఎందుకో రాణి గారికి ఇంజనీరు మాటల మీద నమ్మకం లేక మరొకరిని పంపించింది. ముందు తీసుకున్న ఆ విగ్రహం కొలతలు... ఆరు అడుగులు అయితే ఇప్పుడు ఏడు అడుగులు అని తేలింది. ఆశ్చర్య పోయి ఆమే స్వయంగా ఇండియా వచ్చిందట ... విగ్రహాన్ని చూసి ఆమె షాకయింది. తను ఎంత పొడవుందో ... అంతే ఎత్తులో ఆ దివ్యస్వరూపం దర్శనమిచ్చింది. అంటే ఏ మనిషి ఏ ఎత్తులో ఉంటే ఆ స్వామి అంత ఎత్తులోనూ మనకు కనిపిస్తారు. ఇదీ ఆ క్షేత్రం యొక్క మహిమ ఇక చాలా ఈ వివరాలు ఇంకా ఏమైనా కావాలా" అన్నాడు ప్రభు.

"చాలా గొప్ప సమాచారమిచ్చావు. మిత్రమా..." అన్నాడు మహీ.

"ఇక పడుకుందాం ..." అని కిందకు వెళ్ళిపోయాడు ప్రభు.

"చెప్పిన సమయానికే వచ్చారే ..." అంది మల్లిక.

"అవును ఈ రోజు మిమ్మల్ని కలిసి రేపు ఉదయమే బయల్దేరాలి అందుకనే తొందరగా వచ్చాను."

"ఇంకోరోజు ఉండటానికి వీలుకాదా ఉండొచ్చుగా ..." అంటూ ప్రేమగా అడిగింది మల్లిక.

–3–

"లేదు, వెళ్ళాలి తప్పదు మల్లిక గారూ ఉండటానికి వీలవడం లేదు. ఏమిటీ మీరు అదోలా ఉన్నారు నీరసంగా..." అన్నాడు మహీధర్. మా ఆఫీసులో రిపోర్ట్ చేయాల్సినవి కొన్ని ఉన్నాయి. అందుకే

"చిన్నతనం నుండీ అందినవన్నీ చేజారిపోతున్నాయి అంటూ కాఫీ కలిపి ఇచ్చింది. ఇది నా దురదృష్టమేమో బహుశా" అని నిరాశగా

"బాధపడకండి ... మల్లిక గారూ... బాధలు చీకటిరాత్రుల్లాంటివి. వాటికి ఉషోదయమనే అనే ఆశను కలిగిస్తూ వెలుగు అనే ధైర్యాన్ని నింపుకోవాలి.

మళ్లీ నన్ను ఎందుకు రమ్మన్నారు ....

మిమ్మల్నో ప్రశ్న అడగవచ్చా ఏమీ అనుకోకపోతే సుమా..." అన్నాడు సంకోచంగా మహీధర్.

"ఫరవాలేదు అడగండి" అంది మల్లిక.

"నేను మిమ్మల్ని చాలాసార్లు గమనించాను. మనుషులు నడిచే దారి వైపు ఎవరూ లేని ఆకాశం వైపు చూస్తూ ఎందుకు నిలబడతారు ..."

పోతుందో బాధగా నవ్వింది. "వాకిట్లో పారిజాతం పువ్వు ఎగురుతూ. వర్షపు నీటిలో కొట్టుకుపోతుంది. అది అలా ఎక్కడికి చూసారా దృశ్యాన్ని ..."

అంది.

"చూసాను

జీవితం కూడా అలానే సాగిపోతుంది."

"మీరు మాట్లాడుతుంటే ఒకోసారి ప్రకృతి సమాధానం చెబుతుంది. మొన్న మిమ్మల్ని కలిసినపుడు మధురమైన శబ్దాలు వినిపించేవి ... మీరు ఒక్కో మాట ఒత్తి పలుకుతుంటే పక్షుల కుహకుహలు గుడిలో గంటల శబ్దాలు నేను ఆరోజు ఆశ్చర్యపోయాను. మళ్ళీ ఈరోజు స్వయంగా చూస్తున్నాను. మల్లిక గారు మీరు మాట్లాడుతున్నప్పుడు ఆ ధ్వనికి ప్రతిధ్వని కలిసి సమాధాన మిస్తుంది."

"ఏమోనండి ... నాకయితే మనసులో అన్పించినదే చెబుతాను. అది మీరు తిరిగి ప్రకృతి స్పందనల్లో చూసుంటారు."

"మల్లిక గారూ నేను అడిగిన ప్రశ్న అదే శూన్యం లోకి చూస్తున్న మీ కళ్ళు దేనికోసమని ..."

"బాధపడరుగా! మరి నేను అంతా చెప్పిన తరువాత ...

"నాకు తిరిగి చెప్పడానికి వీల్లేని బాధయితే మౌనంగా నడిచి వెళ్ళిపోతాను." అన్నాడు మహి.

"నా బాల్యం, చదువు ఇక్కడే పూర్తయింది. అమ్మ చిన్నతనంలోనే పోయింది. నాన్నగారు... ప్రముఖ న్యాయవాది అంకాల రాజుగారు ఈ చుట్టుప్రక్కల గ్రామాల్లో ఆయనకు చాలా పలుకుబడి, పరపతి ఉండేవి. ఆయన దగ్గర వైభవ్ జూనియర్ గా జాయిన్ అయ్యాడు. నేను వైభవ్ ప్రేమించుకున్నాము. నాన్నకు తెలిసింది. మా ఇద్దరి ప్రేమకు ఏనాడూ అడ్డుచెప్పలేదు. మంచివాడు – చదువుకున్న యోగ్యుడు. ఇంతకంటే బుద్ధిమంతుణ్ణి మళ్లీ నేను ఎక్కడని వెతకను వైభవు పిల్చి మీ ఇద్దరి పెళ్లికి సమ్మతమేనని ఆయన చాలా ఆనందంతో నీవు ఇక్కడే పెళ్లి చేసుకుని ప్రాక్టీస్ కూడా పెట్టుకో అన్నారు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన వైభవ్ ఆ మాటలకెంతో సంతోషించాడు. ఇంతకాలం అనాథాశ్రమం నాకు విద్య, గురువు, దైవం అయితే ఇప్పటినుండి మీరే నాకు దైవం అని నాన్న కాళ్ళకు నమస్కరించాడు. ఇద్దరం సంతోషంతో రాబోయే జీవితాన్ని ఊహించుకుని ఎన్నో కలలు కన్నాము. ఇది జరిగిన రెండు నెలల తరువాత మద్రాస్ కోర్టులో ఏదో కేసుందని వెళ్ళాడు. వారంలో తిరిగొస్తానని నెలలు, సంవత్సరాలు గడిచిపోయాయి. అతను మాత్రం తిరిగి రాలేదు. ఎవరితో చెప్పుకోను నా బాధను గుండెను అదిమిపెట్టుకుని అలానే ఉన్నాను. మాతో ఇక్కడే ఉంటూ మాలో విడదీయరాని బంధంగా మారిపోయి దూరమవడంతో చాలా కాలం మనిషిని కాలేకపోయాను. నాన్న నాకు చాలా సంబంధాలు చూసారు. కొంతకాలం ఆగుదాము నాన్నా అనేదాన్ని. కాలం మనకోసం ఆగదుగా ఒకరోజు నాన్న హఠాత్తుగా నన్నొదిలి వెళ్లిపోయారు. మబ్బులు కమ్మిన ఆకాశంలా ఆరోజు నుండి దగ్గరగా ముడుచుకుపోయాను. ఇంతకాలమూనాన్న ఉన్నారనే ధైర్యంతో ఉన్నాను. ముందు వైభవ్ నన్ను విడిచిపెట్టిన తరువాత నా గుండెపై ఎవరో పెద్ద సుత్తితో మోదినట్లయింది. నాన్న దూరమయిన తరువాత ప్రాణం లేని బొమ్మనయ్యాను. చిరునవ్వుకు దూరమయ్యాను. ఆకాశం లాంటి నాన్న జీవితాన్ని మేఘంలా కరిగించి, నన్ను ఇంతదాన్ని చేసిన నాన్న కోసం నా హృదయం ఈ శిథిల గోడల మధ్య ఒంటరిగా రోదిస్తుంది పనిమనిషి జోగులమ్మ బయటకి వెళ్ళి అన్నీ తెచ్చిపెడుతుంది. నేను మాత్రం బయట కాలుపెట్టి చాలా ఏళ్ళయింది. అప్పటినుంచి వైభవ్ కోసం అందరూ నడిచే రోడ్డు వైపు చూస్తూ.... ఎప్పటికీ తిరిగిరాని నాన్న కోసం ఆకాశం వైపు చూస్తూ కాలం గడిపేస్తున్నాను." ...

"మళ్లీ వైభవ్ కలవలేదా ..." అన్నాడు మహీధర్.

"కలవకే ... కలిసాడు. నాన్న డైరీ రూపంలో...



ఒకరోజు నాన్న మరణించిన చాలా కాలం తరువాత బీరువా తీసి పుస్తకాలు సర్దుతుంటే, ఆయన డైరీ కనిపించింది. దానిలో ఒక పేజీ చివర మడత పెట్టిఉంది. వైభవ్ ఫొటో కూడా పిన్ చేసిఉంది. గుండె బరువుతో తెరిచిచూశాను. మద్రాసు నుండి పని పూర్తిచేసుకుని తిరిగి వస్తున్నపుడు తన మిత్రుని కారులో బయలుదేరిన వైభవ్ మార్గమధ్యంలో యాక్సిడెంట్ అయి చనిపోయాడు. ఈ విషయం మా చిన్నారి మల్లికకు తెలిస్తే ప్రాణాలు విడుస్తుంది. ఆమె జీవించాలంటే ఈ నిజాన్ని నా గుండెల్లో సమాధి చేయాలి. ఈ నిజం నాతోనే అంతమయిపోవాలి. ఇంతకాలం రాకుండా ఏమయిపోయాడన్న సంధిగ్దావస్థలో ఉన్న ఆమెను కాలం మరిపిస్తే, వివాహం చేసి పంపించాలన్నది నా ఉద్దేశ్యం. జీవితం ఒక క్షణంలో ముగిసిపోతుందని ప్రాణంతో ఉన్న ఏ మనిషికీ గ్రహించే శక్తి ఇంకా రాలేదు. బహుశా ఎప్పటికీ రాదేమో కూడా డైరీ చదివి ఒక్కసారిగా కుప్పకూలిపోయాను... కన్నీటితో ఎందుకిలా జరిగిందని అడుగుదామని నోరు తెరిస్తే ప్రాణం ఉన్న అక్షరాలు కళ్ళెదుట కనిపించి నన్ను ఓదారుస్తూ నన్ను క్షమించు తల్లీ ఈ భయంకర నిజం నీకు చెప్పకుండా దాచినందుకు అని తన చేతులతో నాన్న నా తల నిమురుతూ నన్ను ఓదారుస్తున్నట్లుంది."

'ఇదంతా చెప్పి మిమ్మల్ని బాధపెట్టినందుకు క్షమించండి. దూరమైన బంధాలన్నీ ఎండమావుల్లాంటివి ... దగ్గరగా వచ్చి దూరమవుతాయి ... కొన్ని జీవితాలింతే."

మౌనంగా ఉన్న మహి "నేనో మాట మిమ్మల్ని అడగమంటారా..... "

"అడగండి ..." అంది.

"మళ్లీ వసంతం మీముందు వాలితే ఆహ్వానిస్తారా ..."

"ఏమో మాట్లాడుతున్నారని చెప్పలేను. అలాగని దైవం నిర్ణయిస్తే కాదనలేను. ఇందాక మీరే అన్నారుగా ప్రకృతి నీవు కలిసి మీ మనసులో మాట అడగండి" అని కళ్లు మూసుకుంది.

"నేను మిమ్మల్ని వివాహం చేసుకోవాలనుకుంటున్నాను."

ఆమె ఇంకా కళ్ళు మూసుకునే ఉంది. బహుశా ఇంతకాలం ఏకాంతంలో ఉండి ధ్యానం అలవాటై ఉంటుంది.

ఆమె ఇంకా కళ్ళు మూసుకునే ఉంది. బహుశా ఇంతకాలం ఏకాంతంలో ఉండి ధ్యానం అలవాటై ఉంటుంది.

"మీ సమ్మతమయితేనే పెళ్లిచేసుకుంటాను. నన్ను మరోలా భావించకండి. ఒకవేళ మీరు కాదన్నా మౌనంగా ఇక్కడనుంచి వెళ్లిపోతాను. నాకు మిమ్మల్ని చూసిన తరువాత ఎగసిపడే అలల అంచున ఒంటరి తీరంలా కనిపించారు. ఉషోదయాన కిరణకాంతిలో మెరిసే శ్వేతశంఖంలా నన్ను పలకరించారు. అదిగో ఇప్పటిదాకా చూసిన ఆ పారిజాతం పూలు రాలి వాడిపోవచ్చు. నా మనసులోని మీ రూపం ఎప్పటికీ చెదిరిపోదు. మీ మాటల్లోని అనుభూతి మరో అనుభూతికి దారిచ్చింది. బహుశా అది మీతో కలిసి పంచుకునే జీవితానికేమో ..." అంటూ ఆగాడు ...

మెల్లగా కళ్ళుతెరిచింది. ప్రశాంతంగా విచ్చుకున్న పద్మంలా మెరిసాయి ఆమె కనులు. అప్పుడే మబ్బులు కమ్మిన ఆకాశం నుండి వర్షపు చినుకులు పారిజాతం చెట్టుపై రాలుతున్నాయి. చాలా అందంగా ఉంది ఆ దృశ్యం.

దూరంగా వేణుగోపాలస్వామి గుడిలో గంటలు మ్రోగుతున్నాయి. ఆ గుడిపైపు చూపిస్తూ రెండు చేతులూ జోడించి నమస్కరించింది.

.★★★★★★



# జీవన చిత్రాలు





## "అంట్ల పని నుండి అసెంబ్లీ కి "

సమాజంలో పెద్దగా పలుకుబడి లేదు... హోరెత్తించే ప్రచారాలూ లేవు.. ఆర్భాటాలూ లేవు.. ప్రతిపక్షాన్ని ఆరోపణలతో ఎండగట్టిందీ లేదు.. ఆర్థికంగానూ అంతంత మాత్రమే... నాలుగిండ్లల్లో పనిచేసుకుంటేనే నాలుగు వేళ్లు నోట్లోకి వెళ్లే పరిస్థితి.. అయినా నేడు తాను ఎమ్మెల్యేగా గెలిచి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. ఆమే బెంగాల్కు చెందిన ఓ సాధారణ మహిళ కలితా మారీ, తాను ప్రతి రోజూ ఎదుర్కొంటున్న సమస్యల్నే ప్రజల ముందుంచి.. వాటి పరిష్కారం కోసం పనిచేయడమే తన ముందున్న కర్తవ్యమంటూ తన విజయానికి బాటలు పరచుకొంది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఒక అద్భుతమైన గెలుపు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇళ్లలో పనిమని షిగా పనిచేసే కలితా మారీ, ఇప్పుడు ఆస్ గ్రామ్ నియోజకవర్గం నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యింది. అప్ గ్రామ్ స్థానంలో కలితా మాఝికి 1,07,692 ఓట్లు రాగా, తన సమీప ప్రత్యర్థి శ్యామ ప్రసన్న లోహర్పై 12,535 ఓట్ల మెజారిటీతో ఆమె విజయం సాధించారు.

తూర్పు బర్ధామన్ జిల్లాలోని గుస్కరా మున్సిపాలిటీ నివాసి అయిన కలితా మారీ ప్రయాణం కటిక పేదరికం నుంచి మొద లైంది. ఏడుగురు అక్కాచెల్లెళ్లు, ఒక సోదరుడు ఉన్న పెద్ద కుటుంబం ఆమెది. తండ్రి దినసరి కూలీ కావడంతో చదువును మధ్యలోనే ఆపే యాల్సి వచ్చింది. వివాహం తరువాత కూడా ఆమె ఆర్థిక పరిస్థి తిలో మార్పు రాలేదు. కలితా భర్త ప్లంబర్. అందు వల్ల ఆమె గత రెండు దశా బ్దాలుగా పలు ఇళ్లలో పని మనిషిగా చేస్తూ.. నెలకు రూ. 4,500 సంపాదిస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. ఆమెకు ఒక కుమారుడు.

కలితా మారీ రాజకీయ ప్రయాణం రాత్రికి రాత్రి మొదలైంది కాదు. దాదాపు పదేళ్ల పాటు ఆమె ఓ సాధారణ కార్యకర్తగా కష్టపడింది. గతంలో 2021 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఆమె పోటీ చేశారు. అప్పుడు టీఎంసీ అభ్యర్థి అభేదానంద థండర్ చేతిలో 11,815 ఓట్ల తేడాతో ఓడిపో యినప్పటికీ 41 శాతం ఓట్లు సాధించి అందరి దృష్టినీ ఆకర్షించింది. అదే ఇపుడు మరోసారి ఆమె పార్టీ టికెట్ను పొందేలా చేస్తే.. ప్రజలతో ఆమెకున్న అనుబంధం భారీ విజయాన్ని సాధించిపెట్టింది.

భారీ బహిరంగ సభలు, ఆర్భా టాలు లేకుండా కలితా మారీ ప్రచారం సాగింది. తాను అనుభవిం చిన కష్టాలనే ఓటర్ల ముందుంచింది. వైద్యంకోసం కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన దుస్థితి, పాఠశాలల్లో ఉపాధ్యా ముల కొరత, తాగునీటి ఎద్దడి, మహిళల భద్రత వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకె ళ్లింది. కేవలం ప్రభుత్వ పథకా లపై ఆధారపడటం కాకుండా, ప్రజలకు ఉద్యోగాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆమె గళం విప్పింది. అవినీతిపై ఆమె చేసిన సూటి విమర్శలు ఓట ర్లను ఆకట్టుకున్నాయి.★★★



# ఏజెంట్ 007

# ఏకలింగం

"ఏజెంట్ ఏకలింగం" అనే బోర్డు ఆ ఇంటి ముందు వేలాడుతూ వుండటం చూసి, అక్కడ జీపు ఆపమని డ్రై వరకు సైగ చేసాడు సిఐ మహాలింగం.

నిజానికి ఏకలింగం మహాలింగం ఇద్దరూ వారసకు అన్నదమ్ములే – దాయాదుల బిడ్డలు. ఇద్దరు ఎస్.ఐ పరీక్షలు రాసి పాసైనా, మహిలింగం వాళ్ళ నాన్న పెద్ద మొత్తంలో లంచాలు ముట్ట చెప్పడంతో మహాలింగా నికి ఉద్యోగం వచ్చింది.

ఏకలింగం తండ్రి లంచాలు ఇవ్వక పోవటం తో నిరుద్యోగిగా మిగిలిపోయాడు ఏకలింగం . ఉద్యోగం రానందుకు ఏమి దిగులుపడ లేదుఏకలింగా. అలా అని ఎల్ ఐ సి పాలసీలు కట్టించు కుంటూ ఏదో ఒక ఉద్యోగం లే అని సరి పెట్టుకోలేదు.

మీరుకూడా ఏజెంటి ఏకలింగం అంటే ఎల్ ఐసి ఏజెంట్ అనుకున్నారు కదా? కాదండి మనవాడు డిటెక్టివ్ ఏజెంట్. మీరనుకున్నట్టు ఎల్ ఐసి పాలసీలను కట్టించినా బాగుండేది.ఈ పాటకి ఓ ఇల్లు కట్టుకుని ఓ ఇంటి వాడు అయ్యేవాడు .

కాని మనవాడు పెద్ద డిటెక్టివ్ అవ్వలని నిర్ణయించు కోవటంతో ముడ్డి మీదకు ముప్పై

ఏళ్ళు వచ్చినా పెళ్ళి పెటాకులు లేకుండా ముదిరి పోయిన బెండ కాయలా తయారయ్యాడు

జీపు దిగిన మహాలింగం పొట్ట మీద నుంచి జారిపోతున్న ప్యాంటును పైకి లాక్కుంటూ ఇంట్లోకి అడు గు పెట్టాడు . ఎస్ ఐ గా సెలెక్ట్ అయినప్పుడు సన్నగా రివటలా ఉండే వాడు . కాని సి ఐ అయ్యే పాటికి హోదా తో పాటు , డబ్బు ... డబ్బు తో పాటు అహంకారం , అనారోగ్యం , పొట్ట అన్నీ పెరిగాయి.

నిదానంగా రెండు అడుగులు వేసి గేటు మీద చెయ్యి వేశాడు తలుపు తియ్యటానికి,

గేట మీద చెయ వేశాడో లేదో అంతే ఒక్క సారిగా పెద్దగా గలగల మంటూ సైరన్ లాంటి మోతతో గేటుకు అమర్చిన లైట్లు రకరకాల రంగుల్లో వెలగ సాగాయి.

ఆ పరిణామాన్ని ఊహించని మహాలింగా భయపడి వెనక్కి అడుగుడు వేసాడు.

ఆ సైరన్ మోతకు ఏమయి వుంటుందా అన్ని వీధిలోని జనం మొత్తం అక్కడ పోగయ్యారు. వాళ్ళందరిని చూసిన మహేలింగానికి సిగ్గేసి , ఏదో తప్ప చేసిన వాడిలా తల వంచుకునీ జీపులో ఎక్కి కూర్చు న్నాడు

ఎందుకు జీపు లో ఎక్కి కూర్చున్నాడో తెలియని డ్రైవర్

'సార్ పోనీయ మంటారా' అంటూ అడిగాడు

మహాలింగం ఏమి మాట్లాడక పోయే సరికి మౌనం అర్ధాంగీకారం అనుకునీ డ్రైవర్ జీపుని ముందుకు ఉరికించాడు.

★★★

"బాస్ , సి.ఐ ఇ మహాలింగం వచ్చాడు. కాని సెక్యూరిటీ సిస్టమ్ అలారం మోగించటం తో పారి పారిపోయాడు. "అంటు చెప్పుకుపోతున్నాడు ఏకలింగం అసిస్టెంట్ బోడి లింగం "

భోడిలింగం అ సలు పేరు ఎవరికీ తెలియదు, కాకపోతే ప్రాస బాగుంటుందని ఏకలింగం, మీద ఉన్న కోపంతో అందరూ అలా పిలవసాగారు.

దానికి తగ్గట్టు ఎప్పుడూ గుండుతో కనపడటంతో..ఆ పేరు అతికినట్టు సరిపోయింది

తాతల కాలం నాటి పాత బర్మా టేకు తో చేసిన కుర్చీ లో సాగిల పడి, కాళ్ళు రెండూ టేబల్ మీద పట్టి, మొఖం మీద టోపీ



పెట్టుకుని నిద్ర పోతున్న ఏకలింగం, బోడి లింగం మాటులు విని

" నాకు తెలియదనుకున్నావా, నేను విన లేదనుకున్నవా " అన్నాడు సినిమాటిక్ గా

"సారి బాస్ స్ ఏదో వుండ బట్టలేక చెప్పాను.." అంటూ సంజాయిషి ఇచ్చాదు బోడి లింగం

ఓకే అంటూ కాళ్ళు బల్ల మీద నుంచి తీసి కుర్చిలో నిటారుగా కుర్చుని , ఎదురుగా వున్న కంప్యూటర అని చేసాడు.

కంప్యూటర్లో మెయిన్ గేటు దగ్గరవున్న కెమేరా తాలుకు చిత్రాలు కననపడుతున్నాయి.

ఇంతలో ఏకలింగం సెల్ఫోన్ అదే పనిగా మోగటం మొదలు పెట్టింది .

ఎవరా అని చూస్తే, మాహాలింగం కాల్చేస్తున్నాడు

బోడిలింగం వంక మాసూ, సెల్ తీసుకుని మాట్లాడు అన్నట్టు సైగచేసాడు

బోడి లింగం, ఫోన్ ఎత్తగానే, " ఏరాఎంటి ఆ గోల ఇంటిముందు.." అంటు అరవసాగాడు మహాలింగం

"గోల కాదు సార్ సెక్యురిటి , మా మీద ఎప్పుడైనా ఏ నిమిషానైనా శతృవులు దాడి చెయ్యచ్చు అంతు 'జవాబి చ్చాదు బోడి లింగం

' ఒరేయ్ బోడి నువ్వా, అబడుద్దాయి లేడా అయినా మీకెవరున్నారురా శతృవులు. అసలు మీరొకళ్ళు వున్నారని ప్రపంచానికి తెలిస్తే కదా శత్రువులు ఉండటానికి "అంటూ అరిచాడు

" అలా అనకండి సార్ మ బాస్ చాలా ఫేమస్. ఆయనంటే ఆడ పిల్లలు పడి చస్తారు. ఆయన కాలు బయటపెడితే చాలు ఆటోగ్రాపుల కోసం. ..." చెప్పుకు పోతున్నాడు బోడి లింగం

"ఓరేయ్ ఆపరా నీ సోధి వాడికి వ్వ ముందు ఫోను . "అంటూ గదిమాడు.

ఫోనకి చెయ్యి అడ్డం పెట్టుకుని "సార ఫోన్ ఇవ్వమంటున్నాడు" అంటూ సైగచేసాడు.

బిజీగా ఉన్నానని చెప్పు అంటూ తిరిగి సైగ చేశాడు ఏక లింగం .

అర్థమయ్యింది అన్నట్టు తల ఊపుతూ " బిజీ గా ఉన్నారని చెప్పమన్నారండి" అంటూ మహా లింగానికి జవాబిచ్చాడు.

'అరేయ్" ఇద్దరూ కలసి నాటకాలాడు తున్నారా . నేను ఓ పదినిమిషాల్లో

అక్కడుంటా, ఈ సారి ఆ వెధవ బెల్లు మోగిందో మీ ఇద్దరిని షూట్ చేస్తా " అంటూ ఫోన్ పెట్టేసి

జీపు డ్రైవర్ని వెనక్కి పోమ్మన్నట్టు సైగ చేసాడు.

★★★

."ఏమిటో ది గ్రేటి మహా లింగంగారు. ఇలా దయచేశారు అన్నాడు" ఏకలింగం మహాలింగాన్ని చూస్తూ వెక్కిరింతగా

" ఏం చేస్తాము, వసుదేవుడంతటి వాడికే తప్పలేదు" అంటూ జవాబిచ్చాడు మహాలింగం.

" అంత గాడిద కాళ్ళు పట్టుకోవాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందో.. "అంటూ గొణిగాడు బోడిలింగం.

"ఒరేయ్, నీకు కూడా నేను లోకువై పోయాను. 'అంటా బోడిలింగం మీద అరచినంత పని చేసాడు. మహాలింగం.

ఇంకా ఎక్కువ రెచ్చగొట్టటం బాగోదని అంటూ కాస్త కూల్ చెయ్యటానికి ప్రయత్నించాడు ఏకలింగం

" విషయానికి రండి సి.ఐ సార్ "

"విషయం ఏ ముంది కిడ్నాప్ కేసు.."

ఏకలింగం ఎదురుగా వున్న కుర్చీలో కూర్చుంటూ చెప్పాడు

'ఎవరు ఎవర్ని కిడ్నాప్ చేసారు.."ఆశ్చర్యపోతు అడిగాడు బోడిలింగం

"అది తెలిస్తే మీదగ్గర కెందుకు కొస్తాను..' అంటూ టోపీ తీసి బల్ల మీద పెట్టి నెత్తి మీద ఉన్న వెంట్రుకల్ని సవరించు కోసాగాడు మహా లింగం

" అక్కడ ఏమి లెవ్వు సార్ " అన్నాడు నవ్వుతు బోడి లింగం

" నో ..సీరియస్ .."అన్నాడు ఏకలింగం

దానితో బోడిలింగం నోరు మూసుకున్నాడు

"కిడ్నాప్ కేసులకు కూడా మా దగ్గరకు వస్తే ఎలా?' అంటు వుడికించాడు ఏకలింగం

"ఈ కేసు చాలా కాన్ఫిడెన్షియల్ గా డీల్ చెయ్యమని పై నుంచి ఐ జి గారి ఆర్డర్స్" అందుకనే నీదగ్గరకు రావల్సి వచ్చింది " అంటూ ఆగాడు మహాలింగం.

(ఇంకా ఉంది )

# వ్యక్తి నుంచి ..వ్యవస్థగా





## నల్లి కుప్పుస్వామి చెట్టి

ఇంజినీరింగ్ విద్యకు ఇప్పుడెంత క్రేజ్ ఉందో... 1950ల్లో బీఏకి అంత డిమాండు ఉండేది. అందులోనూ బీఏ హిస్టరీ చదవాలన్నది ఆ అబ్బాయి కల. కానీ పదోతరగతి చదువుతున్నప్పుడే తండ్రి చనిపోవడంతో అప్పటిదాకా ఆయన నడుపుతూ వచ్చిన షాపులో తాను కూర్చోవాల్సి వచ్చింది.

ఇంజినీరింగ్ విద్యకు ఇప్పుడెంత క్రేజ్ ఉందో... 1950ల్లో బీఏకి అంత డిమాండు ఉండేది. అందులోనూ బీఏ హిస్టరీ చదవాలన్నది ఆ అబ్బాయి కల. కానీ పదోతరగతి చదువుతున్నప్పుడే తండ్రి చనిపోవడంతో అప్పటిదాకా ఆయన నడుపుతూ వచ్చిన షాపులో తాను కూర్చోవాల్సి వచ్చింది. ఆ పసివాడి ముందు ఎన్నో సవాళ్లూ... వరస నష్టాలూ. కానీ ఆ కుర్రాడు బెదిరి పోలేదు. బాధ్యతలకు తలవంచి, పట్టుదలతో పనిచేసి, మూసివెయ్యక తప్పదా అన్న పరిస్థితిలో ఉన్న 'నల్లి సిల్క్స' సంస్థని కంచిపట్టుకి కేరాఫ్ అడ్రస్‌గా మార్చాడు. కేంద్రం ఇటీవల 'పద్మభూషణ్' ప్రకటించిన నల్లి కుప్పుస్వామి చెట్టి కథ ఇది...

అప్పుడు నాకు పద్నాలుగేళ్లు. నాన్న అంత్యక్రియలైన తర్వాతి రోజు – అమ్మ చెబితే షాపుకొచ్చి కూర్చున్నాను. ఏదైనా పనిలో సాయం చేయబోయినా 'వద్దు బాబూ! నువ్వలా కూర్చో మేం చూసుకుంటాం!' అనేవారు సిబ్బంది. అది నాకు ఇబ్బందిగా అనిపించేది. బోర్ కొట్టేది. 'నాతోటి వాళ్లందరూ స్కూలుకెళుతుంటే నేనెందుకిలా?' అనిపించేది. కానీ అమ్మని చూస్తే ఆ ఆలోచనలన్నీ ఎగిరిపోయేవి. 'నువ్వు కాకుంటే నాకు ఇంకెవరున్నారు?' అన్న భావన ఆమె చూపుల్లో ఉండేది. పనివాళ్లే నాకు ఒక్కొక్కటీ నేర్పించసాగారు. చెక్కుల మీద సంతకం చేయడానికీ, పెద్ద నిర్ణయాలు తీసుకోవడానికీ మా చిన్నాన్న వచ్చేవారు. కానీ– ఎవరెంత చేసినా షాపు నష్టాల్లో కూరుకుపోకుండా ఆపలేకపోయారు!

సొంతూరు కాంచీపురం. శ్రీకృష్ణదేవరాయల కాలంలో రాయలసీమ నుంచి వచ్చి స్థిరపడ్డ తెలుగు నేత కార్మికుల కుటుంబం మాది. తాతయ్య చిన్నస్వామి ఓ పెద్ద నేతగాడి(మాస్టర్ వీవర్) దగ్గర పనిచేస్తుండేవాడు. ఓ దశలో



# వ్యక్తి నుంచి ..వ్యవస్థగా

జీతానికెళ్లడం మానేసి సొంత వ్యాపారం మొదలుపెట్టాడు. పట్నంలోని వరదరాజస్వామి గుడి వీధిలో చిన్న షాపు తెరిచాడు. అప్పటిదాకా దక్షిణాదివాళ్లంతా నాణ్యమైన పట్టుచీరల కోసం బెనారస్ వైపే చూసేవాళ్లు. అంత మంచి చీరలు కంచిలోనూ దొరుకుతాయని మా తాతయ్య షాపు నిరూపించింది.

ఎక్కువ ఆదాయం మాకు మద్రాసు నుంచే వస్తుండటంతో– అక్కడ అప్పుడే కొత్తగా ఏర్పడ్డ టి.నగర్‌లో ఓ చిన్న గిడ్డంగి పెట్టారట. దాని పక్కనే 'నల్లి చిన్నస్వామి చెట్టి సిల్క్స్' పేరుతో షాపు తెరిచారు. అది లాభాల బాట పడుతుండగానే నాన్న అనారోగ్యంతో చనిపోయాడు. ఇంట్లో అక్కయ్యల తర్వాత నేనొక్కణ్ణే మగపిల్లవాణ్ణి. దాంతో బీఏ హిస్టరీ చదవాలన్న నా కలల్ని పక్కనపెట్టి... దుకాణంలో కూర్చోవాల్సి వచ్చింది.

మూతపడుతుందేమో...

మొదట్లో షాపు మూతపడకుండా చూడటమే గగనమైంది. రెగ్యులర్ కస్టమర్లు దుకాణంలోకి వచ్చీరాగానే మా నాన్న గురించి అడిగేవారు... ఆయన లేరు అనగానే వేరే షాపులకి వెళ్లిపోయేవారు. నాన్న ఉన్నప్పటి నాణ్యత ఉండదేమోనన్న భయం కావచ్చు. వాళ్ళని తిరిగి మా షాపుకి రప్పించడం కోసం కొన్ని సంచలన నిర్ణయాలు తీసుకోక తప్పదనుకున్నాను. ఏ షాపూ చేయనివిధంగా– ప్యూర్ జరీ(వెండీ లేదా బంగారంతో), జర్మన్ జరీ, ఆఫ్‌లైన్ జరీ అంటూ వేర్వేరుగా ధర నిర్ణయించి అమ్మడం మొదలుపెట్టాం. ప్యూర్ జరీకి ధర ఎందుకు ఎక్కువుంటుందో మిగతావి ఎందుకంత చవగ్గా వస్తాయో వినియోగ దారులకు వివరించసాగాం. ఆ నిజాయతీ మాపట్ల నమ్మకాన్ని పెంచింది.

సినిమాల్లో హీరోయిన్లు కట్టుకున్న చీరల్లాంటి బార్డర్లతో సరికొత్త చీరలను డిజైన్ చేసో, వాటిని ఆ సినిమాల పేర్లతో మార్కెట్‌లోకి తీసుకురావడం... అందర్నీ మెప్పించింది. షాపులో 'ఫిక్స్‌డ్ ప్రైస్' పాలసీ పెట్టి... బేరాలకు తావు లేకుండా చేశాం. దాంతో 'నల్లి'లో కాస్త ధర ఎక్కువైనా నాణ్యతలో ఏమాత్రం రాజీపడరన్న పేరొచ్చింది. ప్రఖ్యాత గాయని ఎమ్మెస్ సుబ్బులక్ష్మి కోసం మేం ప్రత్యేకంగా రూపొందించిన పట్టుచీరలు 'ఎమ్మెస్ బ్లూ'గా పేరుతెచ్చుకోవడం... మా దుకాణం పేరుని దశదిశలా తీసుకెళ్లింది. మాజీ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ నుంచి అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్.కెనడి సతీమణి జాక్వెలిన్ దాకా, ఎన్టీ రామారావు నుంచి విజయా స్టూడియోవాళ్ల దాకా పట్టువస్త్రాలనగానే మా వద్దకు రావడం పరిపాటైంది. ఏదేమైనా నేను బాధ్యతలు తీసుకున్న ఆరేళ్లకే మా సంస్థ టర్నోవర్ కోటి రూపాయల్ని అందుకుంది. ఆ తర్వాత హైదరాబాద్, దిల్లీ, బెంగళూరు సహా 40 నగరాల్లో అడుగుపెట్టాం... అమెరికా సింగపూర్‌లలోనూ షాపులు తెరిచాం. ఈ మధ్యే ఆన్‌లైన్‌లోకీ వచ్చాం.

నా బాధ్యత అనుకుంటాను..!

షాపు బాధ్యతలు చేపట్టినప్పటి నుంచే... నేను చదువుకున్న రామకృష్ణ మిషన్ స్కూల్‌లోని పేద విద్యార్థులకి ఫీజులు కట్టడం మొదలుపెట్టాను. ఇప్పుడూ– కోర్సు ఏదైనా సరే, ఫీజుకు డబ్బుల్లేవని ఎవరు లేఖ రాసినా... తక్షణం స్పందిస్తాను. మూతపడే పరిస్థితుల్లో ఉన్న దాదాపు 15 స్కూళకి కాలేజీలకీ ఆర్థిక వనరులు అందించి– సజావుగా నడిచేలా చూశాను. మా దగ్గర 10 వేల మంది నేత కార్మికులూ వందలాది ఆఫీసు సిబ్బందీ పనిచేస్తున్నారు. మా ఉద్యోగులకు రిటైర్‌మెంట్ ఉండదు. ఓపిక ఉన్నంతవరకూ పనిచేయొచ్చనే చెబుతాను. నాకు సమకూరిన సంపద వాళ్ల చలవేననుకుంటాను. తండ్రిని కోల్పోయిన పిల్లాడిగా, ఏమీ తెలియని పసివాడిగా దుకాణంలో అడుగుపెట్టిన నన్ను వాళ్లే ఇంతవాణ్ణి చేశారు. అందుకే ఈ 'పద్మభూషణ్'ని నా సిబ్బందికే అంకితం చేస్తున్నాను! ★★★



# యువత తెలుసుకో నిన్ను నువ్వు మలుచుకో



## మన దేహం లోని శక్తులు

మనిషి దేహంలో ఉన్న శక్తి ల గురించి తెలుసుకుందాం
ఇది కేవలం మాంసం, ఎముకల సముదాయం కాదు. లోపల అనేక స్థాయిల శక్తులు పని చేస్తున్నాయి
ఆత్మ శక్తి, జీవ శక్తి, ఓజో శక్తి
ఇవి ఒక్కొక్కటిగా స్పష్టంగా తెలుసుకుందాం

1. ఆత్మ శక్తి
ఆత్మ శక్తి అనేది మనిషి యొక్క అసలు స్వరూపం.
ఇది శరీరానికి, మనస్సుకు, భావాలకు అతీతం.
ఇది పుట్టదు... చచ్చదు... మారదు.
ఇది సాక్షిగా ఉంటుంది — మనం చేసే ప్రతి ఆలోచన, పని, అనుభవం చూసే శక్తి.
మనం "నేను" అని అనుకునేది నిజానికి ఈ ఆత్మ శక్తే.

ఉదాహరణ:

శరీరం నిద్రపోతుంది, మనస్సు కలలు చూస్తుంది... కానీ ఈ రెండింటినీ చూసేది ఒక "సాక్షి" ఉంటుంది — అదే ఆత్మ.
ఆత్మ శక్తి = అసలు జీవ చైతన్యం

2. జీవ శక్తి (ప్రాణ శక్తి)
జీవ శక్తి అనేది శరీరాన్ని కదిలించే శక్తి.
ఇది లేకపోతే శరీరం జీవం లేని మృతదేహం అవుతుంది.
ఇది శ్వాస రూపంలో, రక్త ప్రసరణలో, జీర్ణక్రియలో పనిచేస్తుంది
యోగశాస్త్రంలో దీన్ని ప్రాణ శక్తి అంటారు
ఇది నాడుల (నాడీ వ్యవస్థ) ద్వారా శరీరమంతా వ్యాపించి ఉంటుంది

ఉదాహరణ:

మనము ఊపిరి పీల్చుకుంటున్నాం, గుండె కొట్టుకుంటోంది, ఆహారం జీర్ణం అవుతోంది — ఇవన్నీ జీవ శక్తి పని.
జీవ శక్తి = శరీరాన్ని నడిపించే ప్రాణ శక్తి

3. ఓజో శక్తి
ఓజో శక్తి అనేది శరీరంలో అత్యంత సున్నితమైన, పవిత్రమైన శక్తి.
ఇది ఆరోగ్యం, కాంతి, ధైర్యం, ప్రతిభకు మూలం
ఆయుర్వేదంలో ఇది శరీరంలోని అన్ని ధాతువుల సారం అని చెబుతారు
ఓజస్సు ఎక్కువగా ఉంటే:
ముఖంలో కాంతి ఉంటుంది
మనస్సు ప్రశాంతంగా ఉంటుంది
నిర్ణయ శక్తి బలంగా ఉంటుంది

ఉదాహరణ:

కొంతమందిని చూస్తే ఒక ప్రత్యేకమైన ఆకర్షణ, ప్రశాంతత కనిపిస్తుంది — అది వారి ఓజస్సు.
ఓజో శక్తి = జీవ శక్తి నుండి పుట్టే శుద్ధ శక్తి

ఈ మూడు శక్తుల సంబంధం
ఇవి వేర్వేరు కాదు — ఒకే వ్యవస్థలో మూడు స్థాయిలు:

ఆత్మ శక్తి → మూలం
జీవ శక్తి → కదలిక
ఓజో శక్తి → ఫలితం

సులభంగా చెప్పాలంటే:

ఆత్మ → జీవాన్ని ఇస్తుంది
జీవం → శరీరాన్ని నడిపిస్తుంది
శరీరం సరిగా నడిస్తే → ఓజస్సు పెరుగుతుంది

ఎలా పెంచుకోవాలి?

ఆత్మ శక్తి కోసం → ధ్యానం, ఆత్మ విచారణ
జీవ శక్తి కోసం → ప్రాణాయామం, శ్వాస నియంత్రణ
ఓజో శక్తి కోసం → సాత్విక ఆహారం, నియమం, మంచి ఆలోచనలు

మనిషి బయట కనిపించేది శరీరం మాత్రమే.కానీ లోపల:
ఆత్మ — నిశ్శబ్ద సాక్షి
జీవ శక్తి — నిరంతరం పనిచేసే శక్తి
ఓజస్సు — ఆ శక్తుల ప్రతిబింబం
ఈ మూడు అర్థం చేసుకున్నప్పుడు — మనిషి జీవితం మీద లోతైన అవగాహన వస్తుంది.

4 పంచభూతాలు
మన శరీరం ఈ ఐదు మూల తత్త్వాలతో నిర్మితమైంది:
భూమి → ఎముకలు, మాంసం (స్థిరత్వం)
జలం → రక్తం, ద్రవాలు (ప్రవాహం)
అగ్ని → జీర్ణక్రియ, ఉష్ణం (మార్పు)
వాయు → శ్వాస, కదలిక (చలనం)
ఆకాశం → ఖాళీ, నాడులు (స్థలం)

1. ఆత్మ శక్తి & పంచభూతాలు
ఆత్మ శక్తి పంచభూతాలకు అతీతం.
కానీ అవి పనిచేయడానికి కారణం.

ఎలా అంటే:

ఆకాశం లేకపోతే శబ్దం ఉండదు
అలాగే ఆత్మ లేకపోతే జీవం ఉండదు

ఆత్మ ఒక విద్యుత్ లాంటి మూల శక్తి
పంచభూతాలు దాన్ని ఉపయోగించే పరికరాలు.
ఆత్మ → పంచభూతాలకు జీవం పోసే సూత్రం

2. జీవ శక్తి & పంచభూతాలు

జీవ శక్తి పంచభూతాల ద్వారా పని చేస్తుంది:
వాయు తత్త్వం → శ్వాస, నాడుల కదలిక
అగ్ని తత్త్వం → ఆహారం జీర్ణం, శక్తి ఉత్పత్తి
జల తత్త్వం → రక్త ప్రసరణ, పోషణ
భూమి తత్త్వం → శరీర నిర్మాణం
ఆకాశ తత్త్వం → ఈ అన్నింటికి స్థలం

ఉదాహరణ:

మీరు అన్నం తింటారు
అగ్ని దాన్ని జీర్ణం చేస్తుంది
జలం దాన్ని తీసుకెళ్తుంది
వాయు దాన్ని కదిలిస్తుంది
భూమి దాన్ని శరీరంగా మార్చుతుంది
ఇది మొత్తం జీవ శక్తి పని
జీవ శక్తి → పంచభూతాల ద్వారా శరీరాన్ని నడిపించే శక్తి

3. ఓజో శక్తి & పంచభూతాలు

ఓజస్సు అనేది ఈ పంచభూతాల సమతుల్యత ఫలితం.
అగ్ని సరిగా ఉంటే → జీర్ణక్రియ బాగా జరుగుతుంది
జలం సరిగా ఉంటే → శరీరం పోషణ పొందుతుంది

వాయు సరిగా ఉంటే → కదలికలు సమతుల్యం
భూమి సరిగా ఉంటే → బలం ఉంటుంది
ఆకాశం సరిగా ఉంటే → అంతర్గత సమతుల్యత
ఇవన్నీ సరిగ్గా ఉన్నప్పుడు
ఓజస్సు పెరుగుతుంది
తప్పుగా ఉంటే
అలసట
అసహనం
బలహీనత

పంచభూతాలు సమతుల్యం → ఓజో శక్తి పెరుగుతుంది
మొత్తం వ్యవస్థ (సింపుల్‌గా)


ఆత్మ శక్తి
జీవ శక్తి (ప్రాణం)
పంచభూతాల పని
ఓజస్సు (ఫలితం)

ఆత్మ = డ్రైవర్
జీవ శక్తి = ఇంధనం
పంచభూతాలు = వాహనం
ఓజస్సు = ప్రయాణ ఫలితం
డ్రైవర్ ఉన్నా వాహనం సరిగా లేకపోతే ప్రయాణం కష్టమే
వాహనం ఉన్నా ఇంధనం లేకపోతే కదలదు
అందుకే ఈ నాలుగు కలిసే మనిషి జీవితం.

మనిషి జీవితం ఒక యంత్రం కాదు
ఒక సజీవ శక్తుల సమన్వయం.
.★★★
.

కార్టూన్ పేజి

# నవ్వండి ప్లీజ్





శ్రీనివాస్ కార్టూన్లు

**నవ్వటం ఒక యోగం ,**

**నవ్వలేక పోవటం ఒక రోగం ,**

**తరువాత మీ ఇష్టం**









# వార్తల్లో వ్యక్తి









# అభిజిత్ దీపక్

''కాక్రోచ్ జనతా పార్టీ''పై సోషల్ మీడియాలో తీవ్ర చర్చ సాగుతోంది.

భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ యువతను బొద్దింకలతో పోల్చినట్టుగా సోషల్ మీడియాలో ప్రచారం జరిగిన తర్వాత ఇది మొదలయింది. కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) పేరుతో వ్యంగ్యాత్మకంగా సోషల్ మీడియా ప్రచారం సాగుతోంది.

అయితే తన వ్యాఖ్యలపై జస్టిస్ సూర్యకాంత్ శనివారం వివరణ ఇచ్చారు. మీడియాలోని ఒక వర్గం తన వ్యాఖ్యలను వక్రీకరించిందని ఆరోపించారు.

జస్టిస్ సూర్యకాంత్ ప్రకటన తరువాత ఓ వ్యంగ్య సామాజిక మాధ్యమ ప్రచారం ఊపందుకుంది. ''కాక్రోచ్ జనతా పార్టీ'' ఈ ప్రచారానికి కేంద్ర బిందువుగా ఉంది.

మరోవైపు 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ఫాలోవర్ల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది.

'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ )పేరు మీద ఒక వెబ్‌సైట్ క్రియేట్ అయింది. ఇన్‌స్టాగ్రామ్‌లో దీనికి 96 లక్షలకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఆ వెబ్‌సైట్‌లో రెండు లక్షల మందికి పైగా సభ్యత్వం కోసం నమోదు చేసుకున్నారని చెబుతున్నారు.

'యువత వ్యవస్థను విమర్శించినందుకు, అభిప్రాయాలు వ్యక్తం చేసినందుకు వారిని బొద్దింకలు, పరాన్నజీవులతో పోల్చుతూ భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) చేసిన ఓ ప్రకటనను నేను 'ఎక్స్'లో చూశాను. నాకది చాలా హాస్యాస్పదంగా అనిపించింది'' అని చెప్పారు అభిజిత్.

''దేశ రాజ్యాంగానికి సీజేఐ సంరక్షకునిగా ఉండాలి. ఆ రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ భావ ప్రకటనా స్వేచ్ఛను ఇస్తుంది. ఆ స్వేచ్ఛను కాపాడాల్సిన వ్యక్తే యువతను బొద్దింకలతో, పరాన్నజీవులతో ఎలా పోల్చగలరు?'' అన్నారు అభిజిత్.

''దీనిపై నాకు కోపం, నిరాశ కలిగాయి. నా అభిప్రాయాన్ని 'ఎక్స్'లో వ్యక్తం చేశాను. బొద్దింకలన్నీ ఏకమైతే ఏమవుతుందని ప్రశ్నించాను. దానికి జెన్ జెడ్, 25 ఏళ్లలోపు యువత నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. 'మనమందరం ఏకమై ఒక వేదికను సృష్టించుకోవాలి' అని వాళ్లు అన్నారు''

''దీంతో ఆన్‌లైన్‌లో 'కాక్రోచ్ జనతా పార్టీ' పేరుతో ఒక పేరడీ పార్టీని ఏర్పాటు చేయాలనే ఆలోచన వచ్చింది. మీరు మమ్మల్ని బొద్దింకలు అని పిలిచారు కదా.. మంచిది...

# వార్తల్లో వ్యక్తి

మేం ఆ పేరుతో పార్టీ ఏర్పాటు చేసుకుంటామని కాక్రోచ్ జనతా పార్టీ పెట్టా. ఈ పార్టీలో చేరడానికి సీజేఐ చెప్పిన, సోమరులు, నిరుద్యోగులు, నిరంతరం ఆన్‌లైన్‌లో ఉండేవారే అర్హులనే నిబంధన పెట్టా' అన్నారు అభిజిత్




"ఆయన (సీజేఐ) యువతను అవమానించడానికి ఏ పదాలు ఉపయోగించారో వాటినే మేం ఈ పార్టీలో సభ్యులుగా చేరడానికి అర్హతగా నిర్ణయించాం. కొన్ని గంటల్లోనే ఇది అద్భుతంగా పనిచేసింది. అనేకమంది దీనిపై స్పందించి పేర్లు నమోదు చేసుకోవడం ప్రారంభించారు.

ఆ తర్వాత ప్రజలు స్పందన గమనిస్తే, ఇది కేవలం ఒక జోక్ కాదని, యువత అసంతృప్తికి వేదికగా మారిందని అనిపించింది. దాంతో మేం ఒక వెబ్‌సైట్‌ను, ఒక పార్టీ మ్యానిఫెస్టోను తయారుచేశాం. మాకు ఇన్‌స్టాగ్రామ్‌లో 96 లక్షలమంది ఫాలోవర్లు ఉన్నారు. రెండు లక్షల మందికి పైగా ప్రజలు బొద్దింక జనతా పార్టీలో సభ్యులుగా నమోదు చేసుకున్నారు. భారత రాజకీయాల్లో సుదీర్ఘకాలం తర్వాత ఇలాంటిది జరిగింది" అన్నారు అభిజిత్.

'★★★

## కొత్త సీరియల్

చారిత్రాత్మక సీరియల్



# గడప దీపం

అవధానుల విజయ

కందుకూరి ఊర్లో మల్లమ్మ గడప ముందు దీపం వెలిగించి ప్రార్థిస్తోంది.

"రాణీ, మా మామను కాపాడు. మా గడపను రక్షించు."

ఆమెకు తెలియదు ...

చీకటి గుండా ఎవరో దళం దూసుకువస్తోంది.

అది శత్రువు మాత్రమే కాదు,

ఆకలి, భయం, ద్రోహం రూపంలో ఊరి గడపల మీద పడబోతున్న మబ్బు.





## చారిత్రాత్మిక సీరియల్

★★★★★★

అక్కడ, కందుకూరి గ్రామంలో మల్లమ్మ తన రోజువారీ కష్టాలతో పోరాడుతోంది.పంట పొలంలో కలుపు మిగిలి ఉంది.

ఎద్దులు లేవు అమ్మేసింది...

తన చేతులతోనే బరువులు మోయాలి!

ఆమె గుండెలో మాత్రం ఒక్కటే మాట! మామను తిరిగి చూడాలి!!

ఒక రాత్రి ఊరి పెద్దలు ఊరి మధ్య రచ్చబండ దగ్గర గుమిగూడి మాట్లాడుతున్నారు.

“యుద్ధం పెద్దది కానుంది... గడ్డి ఇళ్లూ, బస్తీలు కూడా మంటల్లో మాడిపోవచ్చు” అని వృద్ధుడు అన్నాడు.

మల్లమ్మ ఆ మాట విని వణికిపోయింది.

తన గడపలోని దీపం ఆరిపోతుందేమోనని గుండె బరువెక్కింది.

★★★★★★★★

శిబిరంలో, రాజన్న తనకు ఎదురవుతున్న ప్రతి కష్టాన్ని సవాలు చేస్తున్నాడు.

వెలుగులో సాధన, రాత్రిలో కవచం శుభ్రం, పగటిపూట సైనికుల గర్జనలు, అతని లోపల ఒక కొత్త వ్యక్తి రూపు దిద్దుకొంటున్నాడు.

ఒక రోజు అంబాది నాయుడు అతన్ని పక్కకు పిలిచాడు.

“రాజన్నా, నీ చూపులో భయం ఉంది, కానీ నీ కత్తిలో ధైర్యం ఉంది. యుద్ధం మొదలైతే ఆ రెండింటినీ ఏకం చేయాలి” అన్నాడు.

రాజన్న మౌనంగా తల ఊపాడు.

అతని కళ్లలో మెరుపు కనిపించింది – అది ఆశా? లేక రేపటి రణరంగ భయమా?

★★★★★★★★

ఆ రాత్రి మల్లమ్మ గడప వద్ద, గాలి లో ఊగుతున్న దీపం మసకబారింది.

ఆమె గుండెలో ఒకటే ప్రార్థన...

“రుద్రమా రాణీ... నా అన్నయ్యను తిరిగి పంపించు. మన ఊరి ప్రతి ఇంటి గడప ముందరి దీపం ఆరిపోకుండా కాపాడు.”

ఆమె గళం మౌనంగా ఉన్నా, ఆ విన్నపం ఆకాశం దాకా ఎగిరింది.

★★★★★★★★

శిబిరం మీద సూర్యకిరణాలు పడుతున్నాయి.

యువకులు తమ కవచాలను సరిచేసుకుంటూ, కత్తులు పదును పెడుతున్నారు.

ఒక గట్టిగా మోగిన శంఖనాదం గగనాన్ని కదిలించింది.

“రాణి వస్తోంది!” అని ఎవరో అరిచారు.

అందరూ ఒక్కసారిగా నిలబడ్డారు. గాలి లోనూ ఒక భయం, ఒక భక్తి.

రాజన్న గుండె గట్టిగా కొట్టుకుంది....

తన ఊరిలో, పాటల్లో, పెద్దల కథల్లో మాత్రమే విన్న రాణి ఇప్పుడు తన కళ్ల ముందుకు రానుందా?

ఒక బంగారు కవచం మెరుస్తూ, గుర్రంపై ఠీవిగా కూర్చున్న ఒక మహిళా వీరరూపం ప్రత్యక్షమైంది.

## చారిత్రాత్మిక సీరియల్

రుద్రమాదేవి!!

ఆమె కవచం సూర్యకాంతిలో తళుకులాడుతూ, ప్రతి సైనికుడి హృదయంలో అగ్నిని వెలిగించింది.ఆమె చూపు కత్తిలా పదునుగా ఉంది, కాని అదే చూపులో తల్లి కరుణ కూడా ఉంది.

“నా సైనికులారా!” అని ఆమె స్వరం గర్జించింది.

“ఈ నేల మనది! ఈ చెరువులు, ఈ పొలాలు, ఈ గడపలన్నీ మన రక్తంతో పెరిగాయి. పక్కవాడు దండెత్తి వస్తే, మనం వెనక్కి తగ్గమని ప్రమాణం చేయండి!”

అందరూ ఒకే స్వరంతో గట్టిగా అరిచారు:

“రుద్రమా మహారాణి కీ జై!”

ఆ నాదం కొండలు, గుట్టలు కదిలించినట్లు అనిపించింది.

రాజన్న కళ్లలో కన్నీళ్లు పొంగాయి.

తన భార్య మల్లమ్మ ఆరాటం, ఊరి గడపల భయం అన్నీ కాసేపు మాయమైపోయాయి.

“ఇలాంటి రాణి కోసం చావడమే గౌరవం” అని అతని గుండె ఉప్పొంగుతూ చెప్పింది.

రుద్రమాదేవి గుర్రాన్ని కాసేపు ఆపి, యోధుల వైపు చూసింది. ఒక్క క్షణం ఆమె చూపు రాజన్న కళ్లలోకి చేరినట్లయింది.

ఆ చూపులో ఒక స్పర్శ ...

“నీ రక్తం విలువైనది. నీ త్యాగం వృథా కాదు” అని చెప్పినట్లుంది.

రాజన్న గుండెలో గంట ఠంగున మ్రోగింది...

అతనికి అనిపించింది, తాను కేవలం ఒక రైతు కాదని, ఒక యోధుడనని.

ఆ రాత్రి శిబిరంలో మంటల చుట్టూ యువకులు ఇంకా ఆ ఉత్సాహం గుసగుసలాడుతున్నారు.

“రుద్రమా రాణి మనల్ని చూసింది!

ఆమె స్వరం విన్నావా? అది బాణంలా గుండె దాటింది!” అని ఒకరు అన్నాడు.

రాజన్న మాత్రం మౌనంగా ఆలోచించాడు.

“ఆమెను చూసిన క్షణం... నా జీవితం మారిపోయింది. మల్లీ, నీకు చెప్పగలిగితే ఎంత బాగుండు. మన రాణి ఒక తల్లి లాంటిది. ఆమె కోసం పోరాడితే చావుకూడా మధురం అవుతుంది” అని మనసులో అనుకొన్నాడు.

కందుకూరి ఊర్లో మల్లమ్మ గడప ముందు దీపం వెలిగించి ప్రార్థిస్తోంది.

“రాణీ, మా మామను కాపాడు. మా గడపను రక్షించు.”

ఆమెకు తెలియదు ...

చీకటి గుండా ఎవరో దళం దూసుకువస్తోంది.

అది శత్రువు మాత్రమే కాదు,

ఆకలి, భయం, ద్రోహం రూపంలో ఊరి గడపల మీద పడబోతున్న మబ్బు.

★★★★★★

అక్కడ, కందుకూరి గ్రామంలో మల్లమ్మ తన రోజువారీ కష్టాలతో పోరాడుతోంది.పంట పొలంలో కలుపు మిగిలి ఉంది.

## చారిత్రాత్మిక సీరియల్

ఎద్దులు లేవు అమ్మేసింది....

తన చేతులతోనే బరువులు మోయాలి!

ఆమె గుండెలో మాత్రం ఒక్కటే మాట! మామను తిరిగి చూడాలి!!

ఒక రాత్రి ఊరి పెద్దలు ఊరి మధ్య రచ్చబండ దగ్గర గుమిగూడి మాట్లాడుతున్నారు.

"యుద్ధం పెద్దది కానుంది... గడ్డి ఇళ్లూ, బస్తీలు కూడా మంటల్లో మాడిపోవచ్చు" అని వృద్ధుడు అన్నాడు.

మల్లమ్మ ఆ మాట విని వణికిపోయింది.

తన గడపలోని దీపం ఆరిపోతుందేమోనని గుండె బరువెక్కింది.

★★★★★★★★

శిబిరంలో, రాజన్న తనకు ఎదురవుతున్న ప్రతి కష్టాన్ని సవాలు చేస్తున్నాడు.

వెలుగులో సాధన, రాత్రిలో కవచం శుభ్రం, పగటిపూట సైనికుల గర్జనలు, అతని లోపల ఒక కొత్త వ్యక్తి రూపు దిద్దుకొంటున్నాడు.

ఒక రోజు అంబాది నాయుడు అతన్ని పక్కకు పిలిచాడు.

"రాజన్నా, నీ చూపులో భయం ఉంది, కానీ నీ కత్తిలో ధైర్యం ఉంది. యుద్ధం మొదలైతే ఆ రెండింటినీ ఏకం చేయాలి" అన్నాడు.

రాజన్న మౌనంగా తల ఊపాడు.

అతని కళ్లలో మెరుపు కనిపించింది – అది ఆశా? లేక రేపటి రణరంగ భయమా?

★★★★★★★★

ఆ రాత్రి మల్లమ్మ గడప వద్ద, గాలి లో ఊగుతున్న దీపం మసకబారింది.

ఆమె గుండెలో ఒకటే ప్రార్థన...

"రుద్రమా రాణీ... నా అన్నయ్యను తిరిగి పంపించు. మన ఊరి ప్రతి ఇంటి గడప ముందరి దీపం ఆరిపోకుండా కాపాడు."

ఆమె గళం మౌనంగా ఉన్నా, ఆ విన్నపం ఆకాశం దాకా ఎగిరింది.

★★★★★★★★

శిబిరం మీద సూర్యకిరణాలు పడుతున్నాయి.

యువకులు తమ కవచాలను సరిచేసుకుంటూ, కత్తులు పదును పెడుతున్నారు.

ఒక గట్టిగా మోగిన శంఖనాదం గగనాన్ని కదిలించింది.

"రాణి వస్తోంది!" అని ఎవరో అరిచారు.

అందరూ ఒక్కసారిగా నిలబడ్డారు. గాలి లోనూ ఒక భయం, ఒక భక్తి.

రాజన్న గుండె గట్టిగా కొట్టుకుంది....

తన ఊరిలో, పాటల్లో, పెద్దల కథల్లో మాత్రమే విన్న రాణి ఇప్పుడు తన కళ్ల ముందుకు రానుందా?

ఒక బంగారు కవచం మెరుస్తూ, గుర్రంపై ఠీవిగా కూర్చున్న ఒక మహిళా వీరరూపం ప్రత్యక్షమైంది.

రుద్రమాదేవి!!

ఆమె కవచం సూర్యకాంతిలో తళుకులాడుతూ, ప్రతి సైనికుడి హృదయంలో అగ్నిని వెలిగించింది.ఆమె చూపు కత్తిలా పదునుగా ఉంది, కాని అదే చూపులో

## చారిత్రాత్మక సీరియల్

తల్లి కరుణ కూడా ఉంది.

"నా సైనికులారా!" అని ఆమె స్వరం గర్జించింది.

"ఈ నేల మనది! ఈ చెరువులు, ఈ పొలాలు, ఈ గడపలన్నీ మన రక్తంతో పెరిగాయి. పక్కవాడు దండెత్తి వస్తే, మనం వెనక్కి తగ్గమని ప్రమాణం చేయండి!"

అందరూ ఒకే స్వరంతో గట్టిగా అరిచారు:

"రుద్రమా మహారాణి కీ జై!"

ఆ నాదం కొండలు, గుట్టలు కదిలించినట్లు అనిపించింది.

రాజన్న కళ్లలో కన్నీళ్లు పొంగాయి.

తన భార్య మల్లమ్మ ఆరాటం, ఊరి గడపల భయం అన్నీ కాసేపు మాయమైపోయాయి.

"ఇలాంటి రాణి కోసం చావడమే గౌరవం" అని అతని గుండె ఉప్పొంగుతూ చెప్పింది.

రుద్రమాదేవి గుర్రాన్ని కాసేపు ఆపి, యోధుల వైపు చూసింది. ఒక్క క్షణం ఆమె చూపు రాజన్న కళ్లలోకి చేరినట్లయింది.

ఆ చూపులో ఒక స్పర్శ ...

"నీ రక్తం విలువైనది. నీ త్యాగం వృథా కాదు" అని చెప్పినట్లుంది.

రాజన్న గుండెలో గంట ఠంగున మ్రోగింది...

అతనికి అనిపించింది, తాను కేవలం ఒక రైతు కాదని, ఒక యోధుడనని.

ఆ రాత్రి శిబిరంలో మంటల చుట్టూ యువకులు ఇంకా ఆ ఉత్సాహం గుసగుసలాడుతున్నారు.

"రుద్రమా రాణి మనల్ని చూసింది!

ఆమె స్వరం విన్నావా? అది బాణంలా గుండె దాటింది!" అని ఒకరు అన్నాడు.

రాజన్న మాత్రం మౌనంగా ఆలోచించాడు.

"ఆమెను చూసిన క్షణం... నా జీవితం మారిపోయింది. మల్లీ, నీకు చెప్పగలిగితే ఎంత బాగుండు. మన రాణి ఒక తల్లి లాంటిది. ఆమె కోసం పోరాడితే చావుకూడా మధురం అవుతుంది" అని మనసులో అనుకొన్నాడు.

(ఇంకాఉంది )

కథ



# "నిలువెత్తు సాక్ష్యం"

**అప్సర వలిషా**

పుస్తకాలను ముందేసుకుని కూర్చున్న నీలిమకు వాటి మీద దృష్టి వెళ్లడం లేదు. పోనీ పుస్తకాలు మూసేసి పడుకుందామన్నా కంటిమీద కునుకులమ్మ రావడం లేదు. మనసు చాలా అశాంతిగా, బాధగా ఉంది .అక్కడ, ఇక్కడ జరిగిన సంఘటనలు తల్చుకుంటే నీలిమను అతలాకుతలం చేసేస్తున్నాయి. తండ్రికి చెబుదామంటే పోలీస్ స్టేషన్, గొడవలు అంటారు. పోనీ అన్నయ్యకి చెప్పి నాలుగు తగిలిద్దామంటే తనకు ఆ అదృష్టం లేదు. ఏం చేయాలి...దిక్కుతోచని పరిస్థితి. కాలేజీలో తరుణ్ అంటే తనకు వల్లమాలిన ప్రేమ. ఇద్దరూ ప్రేమలో పడ్డ సంగతి తాము కాస్త సెటిల్ అయిన తర్వాత తల్లిదండ్రులకు చెప్పి ఒప్పించవచ్చని ప్రస్తుతం కెరీర్ మీద దృష్టి పెట్టారు. కానీ మధ్యలో రాహుల్ దే పెద్ద ప్రాబ్లం అయిపోయింది. తనని ప్రేమించమని రాహుల్ వెంటపడ్డాడు .ఏం చేయాలో తెలియడం లేదు . లేదంటే బలవంతంగా తీసుకెళ్లి తాళి కడతానని ఒకటే పోరు. కాలేజీకి వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు అడ్డగించి మరీ బెదిరిస్తున్నాడు.

ఏ మాటా చెప్పకుండా రాహుల్ నుంచి తప్పించుకుంటూ వస్తున్నది. ఈ విషయం తరుణ్ కి చేద్దామంటే కాలేజీలో దెబ్బలాట పెట్టుకుంటే అసలే రౌడీ షీటర్ వాళ్ళ అన్నయ్య తరుణ్ణి ఏమన్నా చేస్తే తను జీవితాంతం బాధపడాల్సి వస్తుంది. ఏం చేయాలో తోచక మనసు స్థిమితం లేక, చదువు మీద శ్రద్ధ లేక ఈ సంవత్సరం ఎంబిబిఎస్ పాస్ అవుతుందో లేదో నన్న అనుమానం మనసును నిలువనీయడం లేదు.

"రేపు నన్ను ప్రేమిస్తున్నావో లేదో చెప్పేయాలి లేకపోతే పరిస్థితులు చాలా దారుణంగా ఉంటాయి" అని హెచ్చరించాడు రాహుల్.

కథ

రేపతినికి ఏం చెప్పాలో తెలియక సతమతమైపోతున్నది. లేదూ తరుణ్ణి ప్రేమిస్తున్నానంటే అక్కడే తన మీద ఏదైనా దాడి జరిగితే తన తల్లిదండ్రులు జీవితాంతం తనకోసం దుఃఖిస్తూనే ఉంటారు. సరేనని చెప్పి తరుణ్ ను దూరం చేసుకోలేదు అలా ఆలోచిస్తూ ఎప్పటికో నిద్రా దేవి ఒడిలోకి జారిపోయింది .

రాహుల్ నుంచి తప్పించుకోవడానికి కాలేజీకి వెళ్లలేదు. తల్లిదండ్రులడిగితే ఈరోజు క్లాసెస్ లేవు అని అబద్ధాలు చెప్పింది.

ఇక మర్నాడు ముఖ్యమైన క్లాస్ ఉండడంతో తప్పనిసరై కాలేజీ కు భయపడుతూ బయలుదేరింది. దారిలో రాహుల్ కనబడలేదు. చాలా సంతోషం అనిపించి హుషారుగా కాలేజ్ కి వెళ్ళిపోయింది నీలిమ. అదే సంతోషంతో తిరిగి వస్తున్నప్పుడు జనం లేని చోట రాహుల్ నీలిమను అడ్డగించాడు. నా ప్రశ్నకు సమాధానం చెప్పాలి ఇప్పుడే నువ్వు అని చేయిపట్టి గట్టిగా అడగడంతో భయపడి పోయిన నీలిమ నిజాన్ని చెప్పేసింది తాను తరుణ్ ను ప్రేమిస్తున్నట్లు అది వినగానే రాహుల్ తనపై ఏదైనా అఘాయిత్యం చేస్తాడనుకుంది. కానీ రాహుల్ సైలెంట్ గా అక్కడినుంచి వెళ్లిపోయాడు. హమ్మయ్య అర్థం చేసుకున్నాడు అని నీలిమ తేలికైన మనసుతో ఇంటికి వెళ్ళిపోయింది.

ఆ మర్నాడు కాలేజీలో అడుగుపెట్టగానే రాహుల్ ఆత్మహత్య చేసుకున్నాడన్న విషయం తెలిసి కుప్పకూలిపోయింది. తన వలన ఓనిండు ప్రాణం బలైపోయింది అని ఏడుస్తూ తరుణ్ దగ్గరికి పరిగెత్తి వెళ్లి జరిగిన విషయం చెప్పింది.

"ఇందులో నీ ప్రమేయం ఏమీ లేదు అతని అవివేకం వల్ల తన ప్రాణం తనే తీసుకున్నాడు. అయినా ప్రేమ అనేది ఇద్దరి మనసులలో నుంచి పుట్టే ఓ అపురూప ఝరి. దాన్ని బలవంతంగా ఇతరులు లాక్కుందామంటే ఎలా దొరుకుతుంది. నువ్వేమీ దాని గురించి ఆలోచించి మనసు పాడు చేసుకోకు" అని తరుణ్ నీలిమను ఓదార్చాడు.

రాహుల్ ఆత్మహత్య చేసుకునే ముందు వాళ్ళ అన్నయ్యకు సూసైడ్ నోట్ రాసాడంట. అందులో నీలిమను తాను ప్రేమిస్తున్నట్లు , తన ప్రేమను నీలిమ నిరాకరించి తరుణ్ తో ప్రేమలో ఉన్నట్లు తన చావుకు కారణం రాసి చనిపోయాడు.

ఆరోజు తరుణ్ కాలేజీకి వెళ్లలేదు వాళ్ళ అమ్మానాన్నలకు హాస్పిటల్ లో చెకప్ ఉండడంతో సెలవు పెట్టుకున్నాడు. నీలిమ కాలేజీకి నాలుగు రోజుల నుండి సరిగా వెళ్లడం లేదు ఎక్కడ రాహుల్ వాళ్ళ అన్నయ్య వచ్చి కాలేజీలో గొడవ పెడతాడో నని భయపడిపోయింది. ఈ భయం తోటి జ్వరం కూడా వచ్చేసింది. ఈ విషయాలు ఏమీ తెలియని నీలిమ తల్లిదండ్రులు నీలిమను డాక్టర్ దగ్గర చూపించి తీసుకొని వచ్చారు .అలా వారం రోజులు గడిచిపోయింది నీలిమ కాలేజీకి ఫోన్ చేసి విషయాలు కనుక్కుంది. తరుణ్ రాని రోజు రాహుల్ వాళ్ళ అన్నయ్య కాలేజీకి వచ్చి నీలిమ గురించి, తరుణ్ గురించి అందరిని అడిగి మళ్ళీ వస్తానని వాళ్ళ అంతు చూస్తానని చెప్పి వెళ్లాడని తెలిసింది.

నీలిమ మొత్తానికి నీరు కారిపోయింది తండ్రి నడిగి "ఇంకో వారం రోజులు సెలవు పెట్టుకుంటాను నాన్న చాలా నీరసంగా ఉంది" అంది .

"అలాగే తల్లీ"అని అన్నాడు రఘు రామయ్య.

నీలిమను చూసి చాలా బెంగపడిపోయారు రఘురామయ్య, సరోజలు.వారి దగ్గర జరిగిన విషయం దాచడం మంచిది కాదనిపించింది నీలిమకు. ఎలాగోలాగా ధైర్యం తెచ్చుకొని జరిగిందంతా చెప్పింది .

కథ

వాళ్లు కూడా "ఇందులో నీ తప్పేమీ లేదమ్మా ఒక వస్తువును అడిగితే ఇవ్వవచ్చు కానీ మనసు అనేది ఇష్ట ఇష్టాలతో సంబంధం కలిగినది దాన్ని బలవంతంగా లాక్కోవాలనుకుంటే ఎలా కుదురుతుంది. తన ఖర్మ అలా రాసిపెట్టి ఉంది. అలాగే జరిగింది. దీని గురించి నువ్వు బాధపడకు, కావాలంటే మనం పోలీస్ కంప్లైంట్ ఇద్దాము వాళ్ళ అన్నయ్యతో మనకు హాని ఉందని" అన్నాడు రఘు రామయ్య.

తల్లి సరోజ ,"బుద్ధిగా కాలేజీకి వెళ్లొస్తున్నావ్ అనుకుంటే ఈ గొడవలు ఏంటే" అని లబోదిబోమంది.

ఆ మరునాడు బయట గేటు తీసిన చప్పుడై రాహుల్ గొంతు వినపడగానే కంగారుపడి నీలిమ కిటికీలో నుంచి చూసింది. తరుణ్ నవ్వుతూ రాహుల్ అన్న తోటి మాట్లాడుతూ వస్తున్నాడు. తరుణ్ గొంతు అచ్చు రాహుల్ లాగే ఉంది .ఏమైంది అని ఒక్క క్షణం భయపడిపోయింది నీలిమ. తలుపులు తీసి ఉండడంతో వాళ్ళిద్దరూ డైరెక్టుగా లోపలికి వచ్చారు.

"తరుణ్" అంది నీలిమ.

రాహుల్ వాళ్ళ అన్నయ్య "నీవు ఎప్పటికైనా తరుణ్ణి చేసుకోవాలి నీకు ఓకే నే కదా" అన్నాడు.

ఏమీ అర్థం కాని నీలిమ భయంగా" అలాగే" అని తల ఊపింది.

లోపలి నుండి వచ్చిన రఘురామయ్య, సరోజలు ఎవరా అని చూస్తుంటే "నేను రాహుల్ వాళ్ళ అన్నయ్య కిరణ్ ని, మీ అమ్మాయిని తరుణ్ కే ఇచ్చి పెళ్లి చేయాలి. నేను తరుణ్ణి అడిగితే తామిద్దరూ సెటిల్ అయ్యాక చేసుకుంటామన్నాడు దీనికి మీరు ఓకే కదా అంకుల్" అన్నాడు.

ఏం జరుగుతుందో తెలియని రఘురామయ్య నీలిమ కోరుకుంది అదే కదా అందుకే వెంటనే "అలాగే బాబు" అన్నాడు.

తరుణ్ ఏమీ మాట్లాడకుండా నవ్వుతూ నిలబడ్డాడు. నీలిమ ఆశ్చర్యం నుండి తేరుకోక ముందే ఇద్దరూ బయలుదేరి వెళ్లిపోయారు.

బుర్ర బద్దలు కొట్టుకున్న నీలిమకు ఏం జరుగుతుందో అర్థం కాలేదు. నీలిమ ఉదయం గబగబా తయారై కాలేజీ కి బయలుదేరింది. ఒంట్లో నీరసమంతా పోయి వెయ్యి ఏనుగుల బలం వచ్చిన దానిలా కాలేజీకి వెళ్ళాక తరుణ్ణి తీసుకొని క్యాంటీన్లోకి వెళ్లి ఎవరు లేని చోట కూర్చుంది.

"ఏమైంది తరుణ్, నాకు ఏమీ అర్థం కావట్లేదు మనం ఇద్దర్ని కలిపి చంపేస్తాడు అనుకున్న రాహుల్ వాళ్ళ అన్న ఇద్దరికీ పెళ్లి చేస్తామంటున్నాడు ఏంటి?"అంది.

తరుణ్ "నిజమే కదా" అన్నాడు ఉలిక్కిపడింది నీలిమ.

తరుణ్ రాహుల్ గొంతుతో మాట్లాడుతుంటే

వెంటనే లేచి నిలబడిపోయింది నీలిమ "ఎవరు నువ్వు" అంటూ.

"నేను రాహుల్నే" అన్నాడు తరుణ్.

వెంటనే నీలిమ మరి ఏమి ఆలోచించకుండా అక్కడ గాజు వాటర్ జగ్ ఉంటే పైకెత్తింది తరుణ్ణి కొట్టడానికి .వెంటనే తరుణ్ మామూలుగా మాట్లాడుతూ "నీలూ, కూల్ ,కూల్ "అన్నాడు

వెంటనే నీలిమ తరుణ్ గొంతు విని కుర్చీలో కూలబడిపోయింది నీరసంగా.

" ఏం జరుగుతుంది తరుణ్ "అంటూ ఏడుపు మొదలు పెట్టింది.

తరుణ్ నీలిమను శాంతపరిచి "ఏమీ లేదు నీలిమా మనం రాహుల్ అన్న తోటి పోరాడలేము, అలా అని

కాలేజీ వదిలి వెళ్ళలేము. మన కెరీర్ పాడైపోతుంది. అందుకే బాగా ఆలోచించి ఓ నిర్ణయానికి వచ్చాను. చిన్నప్పటి నుంచి నేను ఎంతో సరదాగా నేర్చుకున్న మిమిక్రీ నాకిప్పుడు ఉపయోగపడింది. ఓ రోజు రాహుల్ గొంతుతో ఫోన్ చేసి వాళ్ళ అన్న తో మాట్లాడాను. "నేను రాహుల్ ని అన్నయ్యా, నా ఆత్మ ఇక్కడే తిరుగుతున్నది నీలిమ చుట్టూ. నీలిమ నన్ను చేసుకోనన్నది ,అందుకే నేను తను ప్రేమించిన తరుణ్ శరీరంలోకి ప్రవేశించాను. నీలిమ ఎలాగు తరుణ్ణి చేసుకుంటుంది కాబట్టి ఆత్మ నాదే ,నేను ఎప్పుడూ నీలిమతోనే ఉంటాను" అని చెప్పగానే సంతోషంతో కిరణ్ నా దగ్గరికి పరుగెత్తుకుని వచ్చాడు.

నన్ను హత్తుకొని "తమ్ముడూ నీవు చెప్పినట్టే నీలిమను నీకు ఇచ్చి పెళ్లి చేస్తాను" అని సంతోషంగా వెళ్లిపోయాడు.

నీ మాట కూడా తీసుకుందామని నన్ను నీ దగ్గరకు తీసుకుని వచ్చాడు. తనతో ఉన్నప్పుడు నేను రాహుల్ గొంతుతోటే మాట్లాడుతుంటే తను మళ్ళీ బతికి వచ్చినట్టే సంతోష పడటం చూసి నేను చేసిన దాంట్లో తప్పు లేదనిపించింది. ఎంతైనా చనిపోయింది తన తమ్ముడు కదా కనీసం ఈ రకంగా నైనా తనకి బాధ లేకుండా సంతోషపెట్టినట్లు ఉంటుందని ఈ పథకం వేశాను. నీలిమ మనం ఇప్పుడు ఎవరికీ భయపడాల్సిన పని లేదు. హాయిగా చదువుకొని మనం సెటిలై పెళ్లి చేసుకుందాము. నీవు కూడా ఏమీ ఎరగనట్టు కిరణ్ తోటి సంతోషంగా మాట్లాడు".అని తరుణ్ అనగానే.

"నిజమైన ప్రేమకు నీవే నిదర్శనం, నిలువెత్తు సాక్ష్యం తరుణ్. మన ప్రేమను నిలబెట్టావు. పిరికి వాడిలా నన్ను వదిలేసి పారిపోకుండా ధైర్యంగా మన ప్రేమని గెలిపించావు. నేను ఇప్పుడు హాయిగా ప్రశాంతంగా చదువుకోగలుగుతాను. థాంక్యూ, థాంక్యూ సో మచ్ డియర్ అంటూ నీలిమ తరుణ్ రెండు చేతులను ముఖానికి అద్దుకొని ఏడ్చేసింది. తరుణ్ అనునయంగా నీలిమ భుజాలు తట్టాడు

★★★★★

మినీ నవల

# ఇది నా ప్రేమ కథ



ఆశా పద్మిని

ఆనందపురంలో ఓ పెద్ద సిమెంట్ ఫ్యాక్టరీ యజమాని ఏకైక కుమార్తె రీట. తనకు పెద్ద బంగ్లాలు, విల్లాలు అంటె చాలా ఇష్టం. ఆ ఇష్టంతోనే రీట వాళ్ళ పక్క ఊరు నారాయణపురం చివర్లో ఉన్న బంగళ అమ్మకానికి వస్తే కొందామని వచ్చి బంగళాను చూసి.. బాగా నచ్చడంతో వెంటనే కొనేసింది.

రీట ఆ బంగళాను తనకి కాబోయే భర్త అజయ్ కి ప్రేమ కానుకగా అందించింది. మూడు నెలల తర్వాత అజయ్, రీట పెళ్ళి చేసుకుని ఆ బంగళాకి హనీమూన్ కి వచ్చారు.. వచ్చిన రెండో రోజే అజయ్ కి ఫ్యాక్టరీలో అర్జెంటు పని ఉంది అని ఫోన్ వచ్చింది. అజయ్ ఆ విషయం రీటకి చెప్పి తనని కూడా బయలుదేరనున్నాడు. రీటకి బంగళాని వదిలి వెళ్లబుద్ధికాలేదు.. అందుకు రీట అజయ్ తో నేను ఇక్కడే ఉంటా నువ్వే పని పూర్తి చేసుకుని త్వరగా ఇక్కడకి రా అని చెప్పింది. అజయ్ సరే అని సిటీకి బయలుదేరాడు.

రీట ఆ బంగళాలో తనకి కావలసిన మార్పులు చేయిస్తూ, తనకి నచ్చినట్టు బంగళాను మార్చేపనిలో పడింది. ఇలా నాలుగు రోజులు గడిచిపోయాయి ఇంకా అజయ్ రాకపోవడంతో రీట, అజయ్ నే తలుచుకుంటూ ఒక రోజు రాత్రి హాల్ లోనే పడుకుండిపోయింది. తెల్లవారుజామున మూడు గంటలకి " మనం ఇలాగే ఎన్ని జన్మలు అయినా కలిసే ఉండాలి. మనల్ని ఎవ్వరు వేరు చెయ్యలేరు. నేను నిన్ను వదిలి ఉండలేను".. అని ఏవో ప్రేమ కబుర్లు వినిపించాయి రీటాకి. ఎవరు మాటలాడుకుంటున్నారు? అనుకుని ఒక్కసారిగా నిద్ర లేచి చూసింది రీట.

చుట్టు ప్రక్కల ఎవరు లేరు. 'అజయ్ నే తలుచుకుని నిద్ర పోవడం వల్ల నాకు అలా వినిపించుంటాయి' అనుకుని తన గదికి వెళదాం అని హాల్ లో సోఫాపై నుంచి లేచి తన గది వైపు అడుగులు వేసింది రీట. సరిగ్గా తన గది పక్కన " ఒక అందమైన చెరువు, చెరువులో చంద్రుడి ప్రతిబింబం. . ఆ అందమైన దృశ్యాన్ని ఆస్వాదించడానికి గట్టుపైన రెండు కుర్చీలు, టేబుల్, టేబుల్ పైన రెండు నీళ్ల గ్లాసులు, ఎర్ర గులాబిలతో నిండిన ఒక ఫ్లవర్ వాజ్ మరియు రెండు ఎర్ర గులాబి పువ్వులు ఉన్నాయి. అవి చూసి ' ఏంటి ఇది ప్రేమికుల కోసం తయ్యారు చేసిన వెలైంటైన్ డే టేబుల్ లా ఉంది' అని అనుకొని.. చెరువుని నేను ముందు ఇక్కడ ఎప్పుడు చూడలేదే ముందునుంచి ఇక్కడే ఉన్న.. లేదా? అనే సందిగ్ధంలో పడి సరే ఈ విషయం రేపు రంగయ్యను అడిగి తెలుసుకుందాము అని అనుకుని తన గదికి వెళ్ళి

కథ

పడుకుంది రీట. ..

సూర్యుడు ఉదయించాడు రంగయ్య కాఫీ పట్టుకు వచ్చి రీట గది తలుపులు కొట్టాడు. రీట నిద్రలేచి తలుపులు తెరిచింది. కాఫీ కప్ అందించాడు రంగయ్య . కప్ అందుకుంటూ నా గది పక్కన 'చెరువు మరియు ప్రేమికుల కోసం తయ్యారు చేసినట్టు ఒక టేబుల్ ముందునుంచి ఉన్నాయా? అని అడిగింది రీట. రంగయ్య అసలు అలాంటి చోటు ఈ బంగళాలో లేనేలేదు అమ్మ అని అన్నాడు. ఆ మాటలు వినగానే వెంటనే కాఫీ కప్ పక్కన పెట్టేసి గది బయటకు వచ్చి తన గది పక్కన చూసింది రీట. అక్కడ చెరువు లేదు, ఆ టేబుల్ లేదు అక్కడ ఒక గోడ ఉంది.. ఆ గోడను చూసి రీటాకి ఒక్కసారిగా తల తిరిగినట్టు అయింది రీట తనలో తను 'ఇది అందమైన దృశ్యాన్ని ఆస్వాదించడానికి గట్టుపైన రెండు కుర్చీలు, టేబుల్, టేబుల్ పైన రెండు నీళ్ల గ్లాసులు, ఎర్ర గులాబిలతో నిండిన ఒక ఫ్లవర్ వాజ్ మరియు రెండు ఎర్ర గులాబి పువ్వులు ఉన్నాయి. అవి చూసి ' ఏంటి ఇది ప్రేమికుల కోసం తయ్యారు చేసిన వెలైంటైన్ డే టేబుల్ లా ఉంది' అని అనుకొని.. చెరువుని నేను ముందు ఇక్కడ ఎప్పుడు చూడలేదే ముందునుంచి ఇక్కడే ఉన్న.. లేదా? అనే సందిగ్ధంలో పడి సరే ఈ విషయం రేపు రంగయ్యను అడిగి తెలుసుకుందాము అని అనుకుని తన గదికి వెళ్ళి పడుకుంది రీట. ..

సూర్యుడు ఉదయించాడు రంగయ్య కాఫీ పట్టుకు వచ్చి రీట గది తలుపులు కొట్టాడు. రీట నిద్రలేచి తలుపులు తెరిచింది. కాఫీ కప్ అందించాడు రంగయ్య . కప్ అందుకుంటూ నా గది పక్కన 'చెరువు మరియు ప్రేమికుల కోసం తయ్యారు చేసినట్టు ఒక టేబుల్ ముందునుంచి ఉన్నాయా? అని అడిగింది రీట. రంగయ్య అసలు అలాంటి చోటు ఈ బంగళాలో లేనేలేదు అమ్మ అని అన్నాడు. ఆ మాటలు వినగానే వెంటనే కాఫీ కప్ పక్కన పెట్టేసి గది బయటకు వచ్చి తన గది పక్కన చూసింది రీట. అక్కడ చెరువు లేదు, ఆ టేబుల్ లేదు అక్కడ ఒక గోడ ఉంది.. ఆ గోడను చూసి రీటాకి ఒక్కసారిగా తల తిరిగినట్టు అయింది రీట తనలో తను 'ఇది అంతా నా భ్రమ అయ్యుంటుంది' అని అనుకొని తన గదికి వెళ్ళిపోయింది. ఒకరు ఒకరుగా పనివాళ్ళు అందరూ వచ్చి వాళ్ళ పనులు పూర్తిచేసుకుని సాయంత్రానికి అందరూ ఇంటికి వెళ్లిపోయారు. రంగయ్య కూడా తన పని పూర్తిచేసుకుని తన గదిలోకి వెళ్ళిపోయాడు. రీట తన పని ముగించుకుని అజయ్ తో ఫోనులో మాటలాడుతూ అలా హాల్ లోనే పడుకుందిపోయింది. మళ్లీ తెల్లవారుజామున 3 గంటలకి అవే ప్రేమ కబుర్లు వినిపించడంతో నిద్ర లేచి చూసింది రీట . అక్కడ ఎవ్వరు లేకపోవడంతో రీట ' భ్రమ పడ్డాను' అని అనుకొని అక్కడ నుంచి లేచి తన గది వైపు నడుస్తుండగా.. తన గది పక్కన మళ్ళీ ఆ చెరువు దృశ్యం చూసి అక్కడకు అక్కడే కళ్లు తిరిగి పడిపోయింది.

రంగయ్య పొద్దున్న తన పనులు అన్ని ముగించుకుని కాఫీ తయ్యారు చేసి పట్టుకుని రీట గది వద్దకు వచ్చాడు. రీట గది పక్కన నేలపైన పడి ఉండడం చూసి వెంటనే నీళ్లు తీసుకుని వచ్చి రీట ముఖంపైన జల్లుతూ ' అమ్మ, అమ్మ ఏమి అయింది ?' అని లేపాడు. రీట మెల్లగా కళ్లు తెరిచింది. రంగయ్య అమ్మ మీకు ఏటి అయినాది?, ఇక్కడ ఎలా పడిపోయ్యారు? అని అడిగాడు. రీట నిన్న తెల్లవారుజామున చూసిన దృశ్యం, విన్న మాటలు చెప్పింది రంగయ్యకు. రంగయ్య ' మీరు అజయ్ బాబునే తలుచుకుంటూ ఉండడం వల్ల మీరు ఏదో భ్రమ పడుతున్నారు ఏమో? ఒక్కసారి అజయ్ బాబుని కలిసి రండి' అని చెప్పాడు. రీట ' ఇది అంతా నా భ్రమే అయ్యుంటుంది. ఆయన అజయ్ ఇంకో మూడు రోజుల్లో ఇక్కడకి వస్తాను అని చెప్పాడు.. ఇంతలో నేను

ఎందుకు ఇప్పుడు వెళ్లడం అని చెప్పి రీట లేచి తన గది లోపలకు వెళ్ళిపోయింది.

బంగళాలో ఉన్న అక్కర్లేని పాతవి,పనికిరాని వస్తువులు అన్ని పని వాళ్ళ చేత బయటకు తీఇస్తూ.. అవసరం ఉన్నవాళ్లకు ఇమ్మని.. పాత పుస్తకాలు

కథ

ఊరి గ్రంథాలయానికి పంపమని చెప్పింది రీట. పాత పుస్తకాలను గ్రంథాలయానికి పంపే సమయంలో ఒక పాత డైరీ రీటాని ఆకర్షించింది. రీట ఆ డైరీని తన చేతుల్లోకి తీసుకుని తెరిచి చూసింది.. అందులో " ఇది నా ప్రేమ కథ " అని రాసుంది. రీటాకు' ఎవరిది ఈ డైరీ? ఇది ఎవరి ప్రేమ కథ ? అని తెలుసుకోవాలి అనే కుతూహలం కలిగి ఆ డైరీని తన దగ్గర ఉంచుకుంది.

రీట అందరి పనివాళ్ళు వెళ్ళిపోయాక తన పని ముగించుకుని తన గదిలో తెల్లవారి దొరికిన డైరీని చదవడం ప్రారంభించింది.., మొదటి పేజీలో,

"తొలి చూపు ఒక మనిషిని చూసిన వెంటనే కళ్లకు అందంగా, మనసుకి దగ్గరగా, హృదయానికి హక్కుగా, జీవితానికి సొంతంగా..

అనిపించే ఈ భావాన్ని ఏమంటారు?, ఈ భావన పేరే ప్రేమ? నిజంగా తొలి చూపులో ప్రేమ పుడుతుందా..? అనే నా ప్రశ్నలకు జవాబు ఎవరూ చెప్పకపోయినా.., ఈ ప్రకృతి చెప్పింది నాకు నిన్ను చూపించి.., నీపైన ఆ భావం నాలో కలిపించి." అని రాసుంది . డైరీలో ఆ కవిత చదివిన రీట ఎంతో పులకరించిపోయి.. అసలు ఈ ప్రేమ కథ ఎవరిది? అనే ఆలోచనలో పడింది.. ఇంతలో కాలింగ్ బెల్ మ్రోగింది. రీట 'ఈ సమయంలో ఎవరు వచ్చారు? అని అనుకుంటూ వెళ్ళి తలుపులు తెరిచింది.. ఎదురుగ అజయ్ ని చూసి ఎగిరి తనని గట్టిగా కౌగలించుకుంది. అజయ్ సరే లోపలకు పద అని అన్నాడు. ఇంటి లోపలకు వస్తూ.. అజయ్ ఏమిటి ఇంత రాత్రి చెప్పాపెట్టకుండా వచ్చావు?.. వెళ్ళిన పని పూర్తి అయిపోయిందా? అని అడిగింది రీట. లేదు ఇంకా కొంచం పని ఉంది కాని నువ్వు నన్ను బాగా మిస్ అవుతున్నావు అని వచ్చేసాను అన్నాడు అజయ్. రీట, 'థాంక్ యు.. ఐ లవ్ యు అని చెప్పి గట్టిగా కౌగలించుకుంది'. ఏమిటి ఇంత దూరం అది ఇంత రాత్రి నీ కోసం వస్తే ఉత్తి కౌగిలింతలేనా? అని అడిగాడు అజయ్. మరి ఏమిటి కావాలి? అంది రీట. నీకు తెలీదా? అన్నాడు అజయ్. నాకు తెలీదు అని చెప్పి గది లోపలకు పరుగులు తీసింది రీట.. తన వెనకాలే ఆగు రీట అని పిలుస్తూ పరుగెట్టాడు అజయ్. ఇద్దరు గది లోపలకు వెళ్ళి తలుపులు మూసుకున్నారు.

సూర్యుడు ఉదయించి రెండు గంటలు అయ్యాక రీట కోసం కాఫీ పట్టుకు వచ్చి నిద్రలేపాడు రంగయ్య. అజయ్ గది తలుపులు తెరవగానే రంగయ్య ఆశ్చర్య పోయి..! బాబు మీరు ఎప్పుడు వచ్చారు?, మీరు వస్తున్నట్టు అమ్మగారు మాకు ఒక మాట కూడా చెప్పలేదు? అని అన్నాడు.

అజయ్ 'నేను వస్తున్నట్టు మీ అమ్మగారికి కూడా తెలీదు అందుకే మీకు చెప్పలేదు అని అన్నాడు. ' బాబు మీరు వచ్చి చాలా మంచి పని చేసారు.. అమ్మగారు రోజు మీ గురించే ఆలోచిస్తూ ఉన్నారు ' అని చెప్పాడు రంగయ్య. అజయ్ అవును తను నన్ను బాగా మిస్ అవుతోంది అన్నాడు.. ఇంతలో రీట నిద్ర లేచి అజయ్ అని పిలిచింది. అజయ్ కాఫీ కప్ పట్టుకుని రీట వద్దకు వచ్చి కప్ అందించాడు. రీట కప్ అందుకుని అజయ్ భుజంపై తల వాల్చుకుని కాఫీ తాగింది.

అజయ్ వచ్చిన రెండురోజులు వరకు జరిగిన సంఘటనలు అన్ని పూర్తిగా మర్చిపోయి సరదాగా అజయ్ తో గడపసాగింది రీట. మరుచటి రోజు రాత్రి టీవీలో "మరోచరిత్ర" సినిమా వస్తుంటే మొగుడు పెళ్ళాం ఇద్దరు ప్రేమని అనుభవిస్తూ ఆ సినిమాను చూస్తుండగా.. రీటాకు తను చదివిన ప్రేమ కవిత గుర్తుకు వచ్చి అజయ్ కి వినిపించుదాము అనుకుని డైరీని తీసుకురావడానికి తన గదికి వెళ్ళింది. తన పుస్తకాల అరలో చూస్తే అక్కడ డైరీ లేదు. అది ఏమిటి నేను ఇక్కడే డైరీని పెట్టాను ఇక్కడ లేదు ఏమిటి అనుకుంటూ గది అంతా వెతుకుతూ ఉండగా.. రీటా మంచి సాంగ్ వస్తోంది ఎక్కడకు వెళ్ళిపోయావు తొందరగారా అని పిలిచాడు అజయ్. రీట వస్తున్న అని చెప్పి వచ్చి అజయ్ తో సినిమాని చూడసాగింది. సినిమా అయిపోగానే ఇద్దరు మంచి నిద్రలోకి జారుకున్నారు. రోజు సమయానికి మళ్ళీ ప్రేమ కబుర్లు విన్పించసాగాయి రీటకి. రీట నిద్రలేచి ' అజయ్ నా పక్కనె ఉండగా నేను

కథ

మళ్ళీ భ్రమ ఎందుకు పడుతున్నా? అని అనుకుంది. ఇంతలో మళ్ళీ మాటలు వినిపించాయి. రీట మాటలు ఎక్కడనుంచి వినిపిస్తున్నాయి? అని వినసాగింది. మాటలు గది బయట నుంచి వినిపిస్తున్న సంగతి గమనించి.. ఈ సమయంలో బయట ఎవరు మాటలాడుకుంటున్నారు? అని అనుమానం వచ్చి మంచంపై నుంచి దిగి గది తలుపులు తెరిచి బయటకు వచ్చింది. గది బయటకు వచ్చిన రీట తన గది పక్కన "వెలైంటైన్ టేబుల్" ని చూసి షాక్ అయి గట్టిగా ఒక అరుపు అరిచి అక్కడె కళ్లు తిరిగి పడిపోయింది.

రీట అరుపుకి అజయ్ నిద్రలేచి బయటకు వచ్చి.. కిందపడి ఉన్న రీటాను చూసి 'రీట లే నీకు ఏమైంది? అని ముఖంపై నీళ్లు జల్లుతూ లేపాడు'. రీట కొద్ది సేపటికి కళ్లు తెరిచింది. అజయ్ నీకు ఏమైంది? నువ్వు ఇక్కడకు ఎందుకు వచ్చావు?, రీట అని అడిగాడు. రీట వెంటనే తన గది పక్కన చూసిన టేబుల్ ఉందా.. లేదా? అని చూసింది. చూసిన టేబులు, చెరువు రెండు అక్కడ లేకపోవడంతో ఆశ్చర్యపోయి.. అజయ్ తో ఏమీ లేదు నేను నల్లగా ఎగురుతున్న నా చున్నీని చూసి భయపడ్డాను అని చెప్పింది రీట. ' రీట నువ్వు ఒక్కర్తివి బయటకు రావద్దు అని చెప్పి తనను లేపి గది లోపలకు తీసుకువెళ్ళి మంచంపైన పడుకోబెట్టాడు అజయ్.

మంచంపైన పడుకున్న రీట ' నేను ఇందాక చూసిన దృశ్యం నా భ్రమ ? లేక ఈ బంగళాలో ఏమైనా జరుగుతోందా? అనే ఆలోచనలో పడింది.

రీట ఉదయంనుంచి చాలా దిగాలుగా, ఏదో ఆలోచిస్తూ ఉండడం తో అజయ్ సాయంత్రం రీటాని బంగళాలో ఉన్న గులాబీతోటలో విహరిద్దాం అని బలవంతంగా తీసుకు వెళ్లాడు. అక్కడ విహరిస్తున్న సమయంలో రీటాకు కనిపించకుండా పోయిన డైరి ఒక ఎర్ర గులాబి చెట్టు

పక్కన కనిపించింది. రీట గబగబ అక్కడకి పరిగెత్తుకుంటూ వెళ్ళి ఆ డైరిని తన చేతుల్లోకి తీసుకుంటూ.. నేను నా గదిలో పుస్తకాల అరలో పెట్టిన ఈ డైరి ఇక్కడకు ఎలా వచ్చింది? అని అనుకుంది. అజయ్ రీట వద్దకు వచ్చి ఇక్కడ ఎమ్ చేస్తున్నావ్?, ని చేతిలో ఈ డైరి ఎవరిది? అని అడిగాడు. రీట బంగళాలో పాత పుస్తకాలు గ్రంథాలయానికి ఇస్తుంటే ఈ డైరి నన్ను ఆకర్షించింది అందుకు నేను ఈ డైరిను తీసుకుని నా పుస్తకాల అరలో ఉంచాను అని చెప్పింది. నీ పుస్తకాల అరలో ఉంచితే ఈ డైరి ఇక్కడకు ఎలా వచ్చింది ? అని అడిగాడు అజయ్. రీట అదే నాకు అర్థం కావట్లేదు..? నిన్న నా పుస్తకాల అరలో వెతికితే దొరకలేదు ఇప్పుడు ఇక్కడ ఈ మొక్క పక్కన ఉంది అని చెప్పింది. ఏవో ఆలోచిస్తూ ని మనసు పాడుచేసుకోకు అని చెప్పాడు అజయ్. సరే అని చెప్పి ఆ డైరి తీసుకుని వెళ్లి మళ్లీ తన పుస్తకాల అరలో పెట్టింది రీట.

అజయ్ చూస్తుండగా డైరిని చదివితే కోపగించుకుంటాడు అని తను పడుకున్నాక గది బయట లాన్ లో కూర్చొని డైరిను చదవడం మొదలు పెట్టింది రీట..,

నువ్వు ఎవ్వరో తెలీని నాకు

నిన్ను చూసిన మొదటిసారే నా కళ్ళకు ఏ మంత్రము వేసావో, ఏ మత్తు జల్లావో నిన్ను తప్ప ఇంక ఎవరిని చూడనే చూడను అంటోంది ఎవరిని చూసినా ని రూపే కనిపిస్తోంది ఈ ఇంద్రజాలం చేసింది ఎవరు?..

★★★★★★★



# “ ట్రంపు కంపు “

“మరక మంచిదే “ అన్నట్టు ఒకోసారి “ యుద్ధాలు కూడా మన మంచికే అనిపిస్తుంటాయి.

యుద్ధం అంటే కష్టాలు, కన్నీళ్ళు అని అందరి అభిప్రాయం, అదేనిజమే కావచ్చు కాని ఆ కస్టాలు , కన్నళ్ళ మనకు ఒకాసారి మన కళ్ళు తేరిపిస్తాయి.. రెండేళ్ళ క్రితం వచ్చి కళ్ళు తెరిపించింది. అయినా ఏమి లాభం, మనిషి మారలేదు.

ఇప్పుడు ట్రంప పుణ్యమాాఅని మరోసారి, మరోసారి, సుఖాల మత్తులో జో గుతున్న మనిషి మళ్ళీ మేల్కొన్నాడు యుద్ధం వల్ల గ్యాస్ సిలిండర్ల కొరత ఏర్పడటం తో బయట హోటళ్ళు, రెస్టారెంట్లు, కర్రీ పాయింట్లు అన్నీ మూత పడటం తో ,ఇప్పటి దాకా రోడ్ల మద్ద తిరుగుతూ, నానాగడ్డి తిని ఏ అర్ధరాతి ) కో ఇల్లచేరే మందు బాబులు, పోకిరీ రాయిళ్లు చచ్చినట్టు త్వరగా ఇంటికి చేరుకుని పెళ్ళాలు వండి పెట్టింది తిని దుప్పటి ముసుకుతన్న సాగరు.

యుద్ధం పుణ్య మా అని ఇళ్ళల్లో ఖారాభర్తం మధ్య గొడవలు సమసి పోయాయి. గాసు బండ లేక పోయినా కట్టెల పొయ్యిమీద తప్పకపోయి పడుతూ అడది వంట చేస్తూ వుంటే ఏమగాడికి కన్నీళ్ళు రావు చెప్పండి. ఏ మాత కామాట, కట్టెల పొయ్యి మీది వండిన వంట కాల రు చేపేరు. అందుకే ఇప్పటికీ చాలా బిర్యనీ పాయింట్లు లో కట్టెల పొయ్యే వినియోగిస్తున్నారు.

మా చిన్న తనంలో మా అమ్మమ్మ కట్టెల న పొయ్యి మీద, రాతి చిప్ప లతో పులుసు వండితే, ఆరుచే వేరు తిన్న వాళ్ళకే తెలుస్తుంది. అయినా, పిల్లకాకికి కేం తెలుసు, ఉండేలు దెబ్బ అన్నట్టు , రుచి పచిలేని బర్గర్లు, పిజ్జాలతో కాలాక్షి పల్ల చేసే ఈ తరం ‘ కుర్ర కారుకు ఆతరం వంటకాల రుచి సంగతి ఎలా తెలుస్తుంది

ఇంటి పట్టున వుండి, ఇంటి భోజనం చేస్తూ కాలం గడపడం వల్ల చాలా మంది ఆరోగ్యాలు బాగు పడ్డాయి.

# కబుర్లు... ఉత్తినే



కాక పోతే బజ్జీల బళ్ళు , టిఫిన హోటళ్ళు వంటిని నడిపే కుమారి అంటి లాంటి చిన్న వ్యాపారస్తుల బ్రతుకు మీద దెబ్బ కొట్టింది అని చెప్పక తప్పదు .

ఏం చేస్తాం, సృష్టి, పరిణామ క్రమమే అంత 'ఒకరి ఉనికి మరోకరికి సంకటం', అందరిది యుద్ధమే.కొందరిది బతుక్కు పోరాటం, మరికొందరిని ఆశల ఆరాటం.

కాని దీళ్ళందరి కంటే భిన్నంగా, ఎందుకోసం పోరాటం చేస్తున్నాడో అర్థం కాని వ్యక్తి ఒకడున్నాడు ఆ మహానుభావుడు దేనికీ చేస్తున్నాడో అర్థంకాని వ్యక్తి. తనే యుద్ధాలను సృష్టి స్తాడు, తనే యు ద్ధాలను అపుతాడు. చాలా మంది మగాళ్ళు పగలు పెళ్లలతో – యుద్ధం చేస్తారు, రాత్రికి సంధి చేసుకుంటారు. అటువంటి వాడు ఈ ట్రంపు.ఈ సారి మాత్రం యుద్ధం ఆపటం తన వాళ్ళ కాదని అర్ధం అయ్యి , వైరి పక్షాల కాళ్ళమీద పడ్డాడు .

చైనా వెళ్లి ఎలాగోలా యుద్ధం ఆపమని కళ్ళు వెళ్ళు పట్టుకున్నాడు . కాని వాళ్ళు కుడా ఎక్కువ మాట్లాడితే తనతం అని చెప్పి పంపారు


అసలేందుకీ గోలంతా అంటే తనను మించిన శాంతి కాముకుడు ఈ ప్రపంచంలో లేడు, తనకే నోబుల్ బహమతి ఇవ్వాలి అంటాడు.

. ఈసారి ఏది ఏమైనా యుద్ధం వినాశనకారీ, అందులో ఏసందేహంలేదు. అమాట గట్టిగా అన్నందుకు పవిత్ర పోపు మహాశయుడి కూడా తూర్పారబట్టాడు ట్రంపు.

శాంతి మాత్రమే కాదు, మానవాళికి స్వస్తత చేకూర్చే ఏసుక్రీస్తు దేవుని కుమారుడిని నేనే అనే భ్రమల్లో నిండి పోయి, పిచ్చి పిచ్చిగా ప్రవర్తిస్తున్న ట్రంపు నుండి ఈ ప్రపంచాన్ని ఆ దేవుడే కాపాడాలి .

★★★

# మన పురాణాలు



# ఉదంకోపాఖ్యానం



ఆచార్య ఇరపని మాధవి

శౌనకాది మునులకు సూత మహర్షి పూర్వం పాముల సమూహానికి తల్లి అయిన కద్రువ ఇచ్చిన శాపం కారణంగా జనమేజయుడు చేసిన సర్పయాగంలో సర్వభక్షకుడైన అగ్నిలో పాములన్నీ నశిస్తుండగా, ఆ నాశనం నుంచి భృగువంశంలో జన్మించిన రురుడు చేసే సర్పమరణాన్ని సహస్రపాదుడనే ముని మాన్పించినట్లుగా జరత్కారు దంపతుల కుమారుడైన ఆస్తికుడనే ముని మాన్పించాడు. ఆ కథ వివరంగా చెబుతాను వినండి" అంటూ రురుడు, ఆస్తికుల కథ చెప్పాడు.

భృగు మహర్షి భార్య పులోమ. ఈమె గర్భవతిగా ఉండగా ఒకరోజు అగ్నికార్యం కోసం అగ్నులను ప్రజ్వలింపజేయమని చెప్పి భృగువు నదికి స్నానానికై వెళ్లాడు.

అప్పుడు పులోముడు అనే రాక్షసుడు అగ్నిగృహానికి మెల్లగా వచ్చి ఆమెను చూచి మోహితుడై 'అగ్ని! ఈమె ఎవరి భార్యో చెప్ప'మని అడిగాడు. అగ్నిదేవుడు అటు అసత్యం చెప్పటానికి, ఇటు భృగువిచ్చే శాపానికి భయపడి ' శాపం వల్ల కలిగే హాని తొలగించుకోవచ్చు కానీ అసత్యం ఆడటం వలన కలిగే పాపాన్ని తొలగించుకోలేమని ' భావించి 'ఆ మహాపతివ్రత భృగు మహర్షి భార్య ' అని చెప్పాడు. దానికా పులోముడు 'ఈమె పూర్వం నాకై ఎన్నబడిన భార్య.

తరువాత ఈమెను భృగుమహర్షి పెండ్లాడాడు' అని ఆలోచించి పంది రూపం ధరించి ఎంతగానో భయపడుతున్నM ఆమెను పట్టుకొని చాలా దూరం పరుగెత్తాడు. ఆమె ఏడుస్తూ పోగా ఆమె కార్చిన కన్నీరు నదియై ఆ ఆశ్రమం దగ్గర ప్రవహించింది. దానికి బ్రహ్మ వధూసర అనే పేరు పెట్టాడు. పులోముడికి ఆమె భయపడుతుండగా ఆమె గర్భంలో ఉన్నశిశువు బాగా కోపించి గర్భం నుంచి జారాడు. ఉదయించిన వేయి మంది సూర్యుల తేజస్సు వంటి తేజస్సు కలిగి, ప్రళయ సమయంలో కలిగే తీక్షణమైన అగ్నితో సమానమైన వాడైన ఆ ముని కుమారుడిని చూస్తూనే పులోముడు కాలి బూడిదయ్యాడు. ఆ శిశువే చ్యవనుడు.

వంశోద్ధారకుడైన ఆ చ్యవనుడిని ఎత్తుకొని పులోమ తన ఆశ్రమానికి వచ్చింది. స్నానం ముగించుకొని వచ్చిన భృగుమహర్షి జరిగినది తెలుసుకొని రాక్షసుడు చేసిన హానికి కోపించి ' ఆ రాక్షసుడు నిన్నెలా తెలుసుకున్నాడు, నీ జాడ ఎవరు చెప్పారు ' అని భార్యను అడుగగా అగ్ని దేవుడు చెప్పాడని చెప్పింది. భృగువు వెంటనే అధిక కోపంతో '



# మన పురాణాలు

నీవు మిక్కిలి దుష్టుడవు, అన్నీ తినువాడివి కా' అని శపించాడు. అప్పుడు అగ్నిదేవుడు " తనకు తెలిసిన విషయాన్ని ఇతరులెవరైనా ఇదెలా జరిగిందో చెప్పు అంటే నిరాకరించేవాడు, నిజం చెప్పక అబద్ధం చెప్పేవాడు భయంకరమైననరకంలో పడతారు. కనుక, నేను అబద్ధంచెప్పటానికి భయపడి 'ఈ సాధ్విభృగుమహర్షి భార్య' అని యదార్థాన్నితెలిపాను. అన్నిలోకాలలో ప్రజలు చేసేపనులను చూచేవాడనైన నేను అబద్ధంఎలా చెప్పగలను? అందుకని నువ్వు నన్నుశపిస్తే నేను కూడా కోపంతో తిరిగి నిన్నుశపించలేనివాడిని కాదు. కొట్టినా, తిట్టిన,ఇంకా కఠినంగా మాట్లాడినా, పోట్లాడినాశ్రేష్ఠులైన బ్రాహ్మణులుపూజించదగినవారు.

అలాంటి బ్రాహ్మణులకు హాని చేస్తేఇహపరాలు చెడతాయని తెలిసినవాడినికనుక ఎప్పుడూ బ్రాహ్మణులను భక్తితోపూజిస్తాను. వారిని కోపించటానికిభయపడతాను. నీవు బ్రాహ్మణుడివి కనుకనువ్వేమి చేసినా తగుతుంది. లోకాలకుమేలు చేసేవాడినైన నాకు శాపమిచ్చిలోకాలన్నిటికీ కీడు చేశావు. హోమంద్వారానే దేవతలకు, పితృ దేవతలకు

అన్నాది వస్తువులందుతాయి. అదే నేను అన్నీ తినేవాడనై అపవిత్రుడను అయితే కర్మల లోపం జరుగుతుంది.

కర్మలలోపమైతే లోకగమనం సాగకుండా ఉంటుంది" అని అగ్ని అన్నిలోకాలలో వ్యాపించిన తన కాంతిమయమైన రూపాన్ని లేకుండా చేశాడు.

ఆహవనీయం,దక్షిణాగ్ని, గార్హపత్యం అనే మూడు అగ్నులు ప్రకాశించకపోవటం చేత యాగకార్యాలు లోపించాయి. అప్పుడు ప్రజలు మునుల దగ్గరకు వెళ్లారు. మునులు దేవతల దగ్గరకు వెళ్లారు. మునులూ దేవతలూ భయపడి బ్రహ్మ దేవుడి దగ్గరకు వెళ్లారు. బ్రహ్మ జరిగిన విషయాన్నంతా తెలిసికొని అగ్నిదేవుడిని రప్పించి " వ్యక్తమైన భూతాల సముదాయానికి అధిపతివి నీవే, చేతనాచేతనాల ప్రవర్తనానికి కారణమైనవాడివి నీవే, దేవతలకు ముఖ్యమైనవాడివి నీవే, లోకాలను పవిత్రం చేసేవాడవు నీవే, ఇలాంటి గొప్ప గుణాలతో ప్రపంచాన్ని భరించే ఓ అగ్నీ! లోకాన్ని ప్రవర్తింపజేయటంలో విముఖత్వం పొందటం న్యాయమా? ఆ భృగుమహర్షి వాక్యం వ్యర్థం కాదు. కాబట్టి నువ్వు అన్నీ తినేవాడవైనప్పటికీ పవిత్రులందరిలో మిక్కిలి పవిత్రుడవై, అర్హులందరిలో మిక్కిలి అర్హుడవై, పూజింపదగిన వారందరిలో మొదట పూజింపదగినవాడవై, వేదాలలో చెప్పబడిన కర్మకలాపాలలో బ్రాహ్మణులకు తోడ్పడేవాడవై లోకాలను ప్రవర్తింపచేయి" అని అగ్నిని వేడుకొని, లోకప్రవర్తనంలో నియమించి భృగువు అన్న మాటని స్థిరం చేశాడు.

అలాంటి భృగుమహర్షికి కుమారుడైన చ్యవనుడికి శర్యాతి మహారాజు కుమార్తె అయిన సుకన్యకు ప్రమతి పుట్టాడు. ఆ ప్రమతికీ అమృతంతోపాటు పుట్టిన ఘృతాచి అనే అప్సరసకు భృగువంశంలోనే శ్రేష్ఠుడైన రురుడు జన్మించాడు. ఈ రురుడు విశ్వావసుడు అనే గంధర్వ రాజుకి మేనకకు పుట్టి స్థూలకేశుడనే ముని ఆశ్రమంలో పెరుగుతున్న ప్రమద్వరని వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఈ ప్రమద్వర రూపంలో, సౌందర్యంలో, గుణాలలో మిగిలిన స్త్రీలందరిలోకి శ్రేష్ఠురాలు. ఒకరోజు ప్రమద్వర తోటి కన్యలతో కలిసి ఆడుతుండగా ఒక పాముని తొక్కింది. ఆ పాము ప్రమద్వరను కరచింది. ఇతర కన్యలందరూ భయపడి పరుగెత్తి ఏడుస్తుండగా ప్రమద్వర నేలపై పడింది. ప్రమద్వర నేలపై పడిన విషయాన్ని తెలిసికొని గౌతముడు, కణ్వుడు, కుత్సుడు, విశ్వామిత్రుడు, శంఖుడు, రురుడు అక్కడ ఉండలేక శోకంతో

కలత చెందిన హృదయం కలవాడైఒంటరిగా అడవికి వెళ్లి " ఓదేవతాప్రభువులారా! బ్రాహ్మణులారా! నేనుఅలసట లేకుండా దేవతలను పూజించటం,యజ్ఞాలను చేయటం, వేదాలనుపఠించటం, వ్రతాలను ఆచరించటం



# మన పురాణాలు

అనేపుణ్యకార్యాలను చేసేవాడనైతే నేనుగురువులకు, ఉత్తమ బ్రాహ్మణులకుభక్తుడనైతే, నేను గొప్ప తపస్సుచేసినవాడనైతే నేడు నా మనస్సేనిలయంగా గల నా ప్రాణనాయిక అయినఈ ప్రమద్వర మీ దయచేతవిషవిముక్తురాలు అగుగాక! మహాత్ములుమహిమాన్వితమైన ఆజ్ఞ చేసి కాని, విషంచేత ప్రాణాలు కోల్పోయిన ఈ ప్రమద్వరకుఅవి తిరిగి వచ్చే ఉపాయం చేసిపెట్టరా! ఆవిధంగా చేసిన వారికి నా తపోశక్తిని,వేదాధ్యయన ఫలాన్ని, దానాలఫలాన్నిఇస్తాను" అని దీనంగా ఎలుగెత్తి ఏడుస్తున్న రురుడితో ఆకాశం నుండి ఒక దేవదూత "ఆర్యా! మరణం సంభవిస్తే ఎవరికీ తొలగించటానికి వీలు కాదు. అయినా ఒక మార్గం ఉంది. నీ ఆయుర్దాయంలో సగం ఆ బాలికకు ఇవ్వు" అని పలుకగానే రురుడు అలాగే చేస్తానని తన ఆయువులో సగాన్ని ఆ బాలికకు ఇవ్వగానే ఆ ప్రమద్వర ముందుకంటే ఎక్కువ సౌందర్యం కలదై విషం నుండి విముక్తి చెందింది. ఆవిధంగా దేవదూత యముడి అనుమతితో తాను చెప్పిన ఉపాయం చేత ప్రమద్వరను మృత్యువు నుంచి ఉద్ధరించాడు. రురుడు కూడా ఆ ప్రమద్వరను వివాహం చేసుకొని ఇష్టమైన సుఖాలు అనుభవిస్తున్నాడు.

రురుడు తన భార్యకు హాని కలిగించిన పాములపై కోపించి వాటికి బాధ కలిగిస్తానని గట్టి కర్రను తీసికొని పాములను చూడగానే వాటిని కొట్టడం మొదలుపెట్టాడు. ఈవిధంగా రురుడు అడవిలో తిరుగుతూ పుట్టలలో పొదలలో మేఖలుడు,భరద్వాజుడు,వాలఖిల్యులు, ఉద్దాలకుడు, శ్వేతకేతుడు,మైత్రేయుడు, ప్రమతి, రురుడు మొదలైనవారందరూ స్థూలకేశుని ఆశ్రమానికి వచ్చి విషం చేత చచ్చి నేలపై పడి ఉన్న ప్రమద్వరను చూచి దుఃఖితులయ్యారు.

తిరిగే పాములను వెదకి వెదకి మిక్కిలి కఠినమైన పొడుగాటికర్రతో చచ్చిపడేటట్లుగా కొడుతూ వచ్చి ఒకచోట విషం లేని దుండుభమనే పామును చూచి కొట్టడానికి కర్ర పైకెత్తాడు. ఆ పెద్దపాము భయంతో హరినామాన్ని ఉచ్చరిస్తూ రురుడితో "పాములపై ఎందుకింతగా కోపించావు? కారణమేంటి? గొప్ప తేజస్సు గల బ్రాహ్మణుడవు కదా" అంది. దానికి రురుడు "ప్రియురాలైన నా భార్యకు పాములు హాని చేశాయి. నేను అధికబలం కల రురుడిని, నిన్ను ఈ క్షణంలోనే కర్రతో కొట్టి చంపుతాను" అని తన చేతిలోని కర్ర పైకెత్తగా ఆ పాము ముని రూపం ధరించి నిలబడింది. అది చూచి రురుడు ఇదేమి ఆశ్చర్యాన్ని కలిగించే వింతైన విషయం అనగా ఆ మునిశ్రేష్ఠుడు రురుడితో "నేను సహస్రపాదుడనే మునిని. నాకు సహపాఠి అయిన ఖగముడనే ముని అగ్నిగృహంలో ఉండగా నేను పరిహాసానికై గడ్డితో చేసిన పాముని అతడిపై వేశాను. అతడు భయపడి కోపించి శక్తిలేని పామువవ్వవని నన్ను శపించాడు. నేను మన్నించమని వేడగా శాంతుడై ఖగముడు 'నా మాట వృధాకాదు, కొంతకాలం విషం లేని పామువై ఉండి, భార్గవ వంశోద్ధారకుడైన రురుడిని చూచినప్పుడు శాపం నుండి విముక్తుడవవుతావన్నాడు' అని సహస్రపాదుడు తన కథని రురుడికి చెప్పాడు.

ఇంకా సహస్రపాదుడు "భూజనులచేత పూజించబడే బ్రాహ్మణుడు పుడితే వెంటనే శ్రేష్ఠమైన జ్ఞానం, ఎల్లజీవుల మేలు కోరుకునే బుద్ధి, హృదయశాంతి, కోపాన్ని గర్వాన్ని వదలటం, సమానత్వం, ఎప్పుడూ వేదాలలో చెప్పబడిన కర్మలు చేయటం, సత్య వచనం, స్థిరమైన వ్రతం, దయ పుడతాయి. నీవు బ్రాహ్మణుడవి, భృగుమహర్షి వంశంలో పుట్టినవాడివి, సర్వ సద్గుణసంపద కలవాడివి. ఇలాంటి పని మొదలుపెట్టావు. ఇది క్షత్రియులకు తగిన పని కానీ బ్రాహ్మణులకు కాదు. బ్రాహ్మణులు అహింసాపరులు. ఇతరులు చేసే హింసలను తొలగించేవారు. జనమేజయుడు చేసే సర్పయాగంలో తల్లి అయిన కద్రువ ఇచ్చిన శాపం చేత కలిగే నాగ వంశ వినాశనాన్ని నీ తండ్రికి శిష్యుడైన ఆస్తీకుడనే బ్రాహ్మణుడే కదా నివారించింది" అని చెప్పి పాములను చంపే ప్రయత్నం నుంచి రురుడిని విరమింపజేశాడు.



# మన పురాణాలు

## ఆస్తీకుడు సర్పయాగం విరమింపజేయటం:

వాసుకి అనబడే సర్పరాజు జనమేజయుడి సర్పయాగం కారణంగా భయపడినవాడై తన వంశంలో తన సోదరుల వంశంలో పుట్టిన పెద్దవైన, బలమైన సర్పాలన్నీ తల్లి కద్రువ శాపం కారణంగా హోమాగ్నిగుండంలో పడుతుంటే చూసి దుఃఖించి, తన చెల్లెలు జరత్కారు ముని భార్య అయిన జరత్కారువును చూచి " ఓ జరత్కారు! జనమేజయుడు చేస్తున్న సర్పయాగం వలన భయపడి ఉన్న మాకు మేలు చేసే అవకాశం నీ కుమారుడైన ఆస్తీకుడికి కలిగింది. నీ కుమారుడైన ఆస్తీక మహాముని నిర్మల తపస్సంపదలో బ్రహ్మదేవుడి వంటివాడు, పాపరహితుడు. ఇతడు పాములను రక్షించగలడు. బ్రహ్మదేవుడు కూడా ఆస్తీకుడే రక్షిస్తాడని చెప్పాడని తెలిసింది. జరత్కారు మునికి నిన్నిచ్చి పెండ్లి చేయటం కూడా ఈ ప్రయోజనం కోసమే. ఇంక ఒక నిముషం ఆలశ్యం చేసినా సర్పవినాశనం తప్పదు. వెంటనే ఆస్తీకుడు జనమేజయ మహారాజు దగ్గరకు వెళ్లి సర్పయాగం మాన్పించి పాములను రక్షించాలి" అని చెప్పాడు. వాసుకి మాటలు విన్న జరత్కారువు కొడుకుని చూసి నీ మేనమామ వాసుకి చెప్పిన పని చేయమంది. ఆస్తీకుడు వెంటనే " ఇంతకముందు అగ్నిలో అధికంగా పడిన వాటినే పాములే కానీ ఇక ముందు కద్రువ కొడుకులైన పాములను అగ్నిలో పడనివ్వను. తప్పక సర్పయాగాన్ని మాన్పుతాను. ఇంక భయపడకండి" అని చెప్పి వాసుకి మొదలైన సర్పరాజులను ఓదార్చాడు.

ఆస్తీకుడు నాలుగు వేదాలలోనూ ఆరు వేదాంగాలలోను నిష్ణాతులైన బ్రాహ్మణశ్రేష్ఠులతో కలిసి జనమేజయుడు సర్పయాగం చేస్తున్న యజ్ఞశాలకు వచ్చి మంగళవాక్యపూర్వకంగా జనమేజయుడిని కీర్తించాడు. ఓ జనమేజయ మహారాజా! చంద్రవంశ ప్రధానాలంకారానివై, రాజర్షివై, ప్రజలను ధర్మబద్ధంగా దయతో పాలిస్తూ ఇంతకముందు ప్రసిద్ధులైన ధర్మరాజును, నాభాగుడిని, భగీరథుడిని,దశరథుడిని, మాంధాతను, రాముడిని, రఘుమహారాజును, అర్జునుడిని ఉత్తమ గుణాలలో సరిపోలావు. భూమి మీద ప్రజలు కోరిన కోరికకు తగినట్లు నువ్వు పాండవ వంశం ప్రకాశించేటట్లుగా పుట్టిస్థిరంగా రాజ్యలక్ష్మితో భూరాజ్యభారంవహించినప్పటి నుండి యజ్ఞాలలోకుతూహలపడి బ్రాహ్మణులకు అభీష్టాలైనధనాలు ఇస్తూండటం వలన వారుతృప్తిపొందినవారయ్యారు. ప్రసిద్ధులైననలమహారాజు, ధర్మరాజు, బ్రహ్మ దేవుడు,వరుణదేవుడు, కృష్ణుడు, చంద్రుడు చేసినయజ్ఞాలు మనోహరమైన నీ యజ్ఞంమహాత్మ్యంలో సమానమే. నీవు చేస్తున్నఈ సర్పయాగంలోని ఋత్విక్కులు యజ్ఞంవిధానం బాగా తెలిసినవారు,తెలివైనవారు, తపోధనులు, వరాలూశాపాలు ఇవ్వగల శక్తిమంతులు, బ్రహ్మతోసమానులు. ధర్మమూర్తి, తేజోసంపన్నుడుఅయిన వ్యాస మహర్షే స్వయంగా తనకుమారుడితో, శిష్యులతో, ఋత్విజులతోకలసివచ్చి నా యజ్ఞంలోసదస్యుడైనాడంటే నీ యజ్ఞాన్ని, నిన్నూవర్ణించనలవి కాదు. రాజులలో నీవుసాక్షాత్తు విష్ణుమూర్తివే. అగ్నిదేవుడు బ్రాహ్మణోత్తముల దివ్యమంత్రాల చేత హోమం చేయబడిన హవ్యాలను గ్రహిస్తూ నిండైన కోరికలను, పుణ్యాల ఫలితాలను నీకు ఇస్తూ ఉండు గాక" అని ఆస్తీకుడు అందరినీ పొగడగా రాజు మొదలు అక్కడ ఉన్న అందరూ ఎంతో సంతోషించారు.

జనమేజయుడు ఆస్తీకుడిని చూచి " మునిశ్రేష్ఠా! నీకేది ఇష్టమో అది ఇస్తాను, అడుగు" అన్నాడు. దానికి ఆస్తీకుడు " పూజింపబడిన సత్యవాక్యం కలవాడా! అభిమన్యుడి వంశాన్ని ఉద్ధరించే జనమేజయా! నీ కోపాన్ని శమించి, దయతో నా చుట్టాలైన పాముల మనస్సులలోని ఆర్తి తొలగిపోయేటట్లుగా నాకు ప్రీతి కలిగే విధంగా ఈ సర్పయాగాన్ని మాన్పించు, పాములను రక్షించు " అని అడిగాడు. ఆ యజ్ఞంలోని సభ్యులందరు "ఇతను తగినవాడు, అర్హుడు, గొప్పతపస్వి, ఇతడికి ఇష్టంగా ఏది ఇచ్చినా అది నాశనం

లేనిదవుతుంది. ఇతడి కోరికను వ్యర్థం చేయక గౌరవంతోను, ప్రేమతోను ఇతడు అడిగింది ఇవ్వండి” అని చెప్పారు. అందరికీ సంతోషం కలిగే విధంగా ఆ సర్పయాగాన్ని జనమేజయుడు ఆపించాడు. అప్పటికే తక్షకుడు ఆ యాగానికి ఆహుతి కావటం కోసం భయంతో ఆకాశంలో పరిభ్రమిస్తూ ఉన్నాడు. ఆస్తీకుడు అతడిని ‘ తక్షకా!మరలిపో ‘ అని అగ్నిలో పడకుండా మధ్యలోనే మరల్చాడు. తల్లి శాపం కారణంగా మరణించవలసిన —ారిని రక్షించాడని సభలోని వారందరూ ఆస్తీక మునిని స్తుతించారు. ఈ ఆస్తీక మునినిస్మరిస్తే ప్రజలకు పాముల భయం ఉండదు.

★★★

## కొత్త సినిమా –కథా కమీషు




# "బైకర్ "

భారతీయ సినిమా తెరపై "దృశ్యం" స్థానం ప్రత్యేకమైనది. ఫ్యామిలీ ఎమోషన్, సస్పెన్స్, థ్రిల్లర్, క్రైం, న్యాయం, ధర్మం...ఇలా అనేక అంశాలని అందంగా పెనవేసి రాసిన, తీసిన చిత్రమది. దాని సీక్వెల్ దృశ్యం–2 కూడా అంతే స్థాయిలో ఆదరణ పొందింది. అయితే ఆ రెండూ ఒక్క మలయాళంలోనే కాక ఇటు తెలుగులోనూ, అటు హిందీలోనూ కూడా తీయబడ్డాయి. కానీ, ఈ దృశ్యం–3 మాత్రం కేవలం మలయాళంలోనే తీసి తెలుగులోకి డబ్ చేసారు. కథ, పాత్రలు తెలిసినవే. అయితే తెలుగు వర్షన్ కి ఇక్కడ ఒరిజినల్లో ఉన్న పాత్రధారులని కంపేర్ చేసుకుని అర్ధం చేసుకోవడానికి టైం పడుతుంది. జార్జ్ గా కనిపించే మోహన్ లాల్ (తెలుగులో రాంబాబుగా కనిపించిన వెంకటేష్) ఎప్పటిలాగానే తన భార్య పిల్లలతో ప్రశాంతంగా ఉంటూ, సినిమా నిర్మాతగా మారతాడు. అతను నిర్మించిన దృశ్యం అనే సినిమా సూపర్ హిట్ అయిపోయి వందకోట్ల కలెక్షన్ దాటేస్తుంది. ఇదిలా ఉండగా మరోపక్క తన పెద్ద కూతురు అంజు (అన్సిబా) కి ఒక పెళ్లిళ్ల బ్రోకర్ సాయంతో సంబంధాలు వెతుకుతూ ఉంటాడు. మొత్తానికి ఒక పెళ్లి కుదురుతుంది.

కానీ కొడుకుని పోగొట్టుకుని, భార్య మెంటల్ గా డౌన్ అయిపోవడం తట్టుకోలేని.. చనిపోయిన వరుణ్ తండ్రి ప్రభాకరన్ (తెలుగులో ఈ పాత్ర పోషించింది నరేష్, మళయాళంలో సిద్దిక్) పగతో రగిలిపోతూ ఎలాగైనా ఆ పెళ్లి ఆపి, అంజు చుట్టూ ఒక క్రైం క్రియేట్ చేసి

# వాల్ పోస్టర్

అరెస్ట్ చేయించి, జార్జ్ కుటుంబం ఏడుస్తుంటే చూడాలనుకుంటాడు. అతని ప్రయత్నం ఎంతవరకూ ఫలిస్తుంది? జార్జ్ ఈ సారి ఈ కుట్రని ఎదుర్కోగలడా.. అనేది కథనం.

ఈ కథలో పస తక్కువ, నస ఎక్కువ అన్నట్టుంది. ఎందుకంటే, ఎంత రసం ఇచ్చే పండైనా ఒక స్థాయి దాటాక రసం కారదు. అయినా ఇంకా ఏదో రకంగా పిండే ప్రయత్నం చేస్తే ఇలాంటి కథలే రాసుకోవాల్సి వస్తుంది. ఇక్కడ ప్రధానమైన ఛాలెంజ్.. అవే పాత్రలు, అదే కాన్ ఫ్లిక్ట్.. దానివల్ల రైటింగ్ పాటర్న్ కూడా దానికి లోబడే ఉండి.. సేం యాంబియన్స్ లో ఒకటే కథని బలవంతంగా చెప్పినట్టుగా అనిపిస్తుంది. పరిస్థితి ఇలా ఉంటే, ఈ మూడో భాగం క్లైమాక్స్ కూడా పూర్తిగా క్లోజ్ చేయకుండా మరో ఇన్స్టాల్మెంట్ వదలడానికి వీలుగా పెట్టుకున్నాడు దర్శకుడు.

ఇందులో ఉన్న ప్రధానమైన మైనస్సులు చెప్పుకోవాలంటే ప్రథమార్థంలో ఎక్కడా ఉత్కంఠ కలిగించే విషయం లేదు. దానికి తోడు దయనీయమైన తెలుగు డబ్బింగ్. ఏ పాత్రా కూడా సహజంగా మాట్లాడదు. అంతా బుకిష్ తెలుగు. యథాతథంగా కాదు కానీ, ఉదాహరణకి చెప్పుకోవాలంటే "విషయమేంటో అడిగి చెప్పు" అనేదానికి "విషయాన్ని విచారించి విన్నవించు" టైపులో ఉన్నాయి సంభాషణలు. మాటిమాటికీ "విచారించి" అనే పదం వినీ వినీ ప్రేక్షకులు విచారం చెందాల్సిన పరిస్థితి. సినిమా ముందు వచ్చే టొబాకో యాడ్ లో తెలుగులాగా ఉంది, అత్యంత అసహజంగా.

ఇక కథనం విషయానికొస్తే, దృశ్యం మొదటి రెండు భాగాలు చాలా తెలివిగా రాసుకున్నారు. ఎన్నో సస్పెన్స్ థ్రిల్లర్స్ చూసేసిన ప్రేక్షకులు కూడా పసి గట్టలేని విధంగా కథా, కథనాలు నడిచాయి వాటిల్లో. కానీ ఇందులో దాదాపు అన్నీ ప్రెడిక్టబుల్ గా ఉన్నాయి. చివర్లో పెద్ద ట్విస్ట్ అన్నట్టుగా ఒక విషయం ఉంది కానీ, ఒక సన్నివేశంలో సరిగ్గా అలాంటి స్క్రీన్ ప్లేనే "ధురంధర్-2" లో చూసేసినవాళ్లకి, ఇక్కడ కొత్తదనం కానీ, ఆశ్చర్యం కానీ కలగదు.

కేవలం అదృష్టం వల్ల, కామన్ సెన్స్ వల్ల మాత్రమే ఇందులోని హీరో తప్పించుకుంటున్నాడు తప్ప తనలోని తెలివి వల్ల కాదని అనుకునే ప్రత్యర్థి పక్షాన్ని మరోసారి తప్పని ప్రూవ్ చేయడానికి తీసిన పార్ట్ ఇది. అయితే ఆ కథంగా ఆఖరి 20 నిమిషాల్లోనే ఉంది. ముందుదంతా ఈ ఆఖరి ఘట్టం కోసం భరించాలి.

★★★



# వెబ్ పోస్టర్




స తెలుగు ఓటీటీ రంగంలో సూపర్ హిట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా నిలిచిన 'సేవ్ ది టైగర్స్' సిరీస్ నుంచి మూడో సీజన్ రాబోతోంది. ఈ మేరకు జియో హాట్‌స్టార్ అధికారికంగా 'సేవ్ ది టైగర్స్ – సీజన్ 3' ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. మొదటి రెండు సీజన్ల భారీ విజయం తర్వాత వస్తున్న ఈ సరికొత్త సీజన్‌లో ఒక ఆసక్తికరమైన "కాస్మిక్ ట్విస్ట్", సరికొత్త సోషల్ ఎక్స్‌పెరిమెంట్ కాన్సెప్ట్‌ను చూపించబోతున్నారు. మహి వి. రాఘవ్, ప్రదీప్ అద్వైతం షో రన్నర్స్‌గా వ్యవహరిస్తున్న ఈ సిరీస్‌లో పాత జంటలతో పాటు, ఈసారి స్టార్ కమెడియన్ వెన్నెల కిషోర్ సరికొత్త సర్‌ప్రైజ్ పాత్రలో ఎంట్రీ ఇస్తూ నవ్వించబోతున్నారు. తెలుగు డిజిటల్ స్క్రీన్‌పై ఫ్యామిలీ వెబ్ సిరీస్‌ల ట్రెండ్‌ను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లిన మోస్ట్ సక్సెస్‌ఫుల్ ఫ్రాంచైజీ 'సేవ్ ది టైగర్స్'. మొదటి రెండు సీజన్లతో క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందించి, మిలియన్ల కొద్దీ వ్యూస్ రాబట్టిన ఈ సూపర్ హిట్ సిరీస్ ఇప్పుడు ముచ్చటగా మూడో భాగంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. 'సేవ్ ది టైగర్స్ – సీజన్ 3' రాబోతోందంటూ జియో హాట్‌స్టార్ తాజాగా అధికారిక ప్రకటన చేయడంతో పాటు, ఎంతో ఆసక్తి రేకెత్తిస్తున్న సరికొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్ సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్‌గా మారడమే కాకుండా, సిరీస్‌పై ఉన్న అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. 2023లో ప్రారంభమైన 'సేవ్ ది టైగర్స్' ప్రయాణం తెలుగు ఓటీటీ ప్రియులకు ఒక వినోదాల విందుగా మారింది. నిత్య జీవితంలో భార్యాబాధిత భర్తలు ఎదుర్కొనే కష్టాలు, ఆలుమగల మధ్య వచ్చే చిన్న చిన్న తగాదాలు, ఆప్యాయతలను పూర్తి హాస్యభరితంగా కళ్లకు కట్టినట్లు చూపించడంలో ఈ సిరీస్ వంద శాతం విజయం సాధించింది. సహజమైన సంభాషణలు, చురుకైన స్క్రీన్‌ప్లేతో ప్రతి సామాన్య కుటుంబానికి ఈ కథ కనెక్ట్ అయింది. రెండు సీజన్ల విజయవంతమైన రన్ తర్వాత, ఇప్పుడు మరింత ఫన్, ఎమోషన్స్‌తో కూడిన మూడో సీజన్‌ను మేకర్స్ డిజైన్ చేశారు. ఈ తాజా సీజన్‌కు కూడా టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్స్ మహి వి. రాఘవ్ , ప్రదీప్ అద్వైతం షో రన్నర్స్‌గా వ్యవహరిస్తూ కథను నడిపించనున్నారు.

★★



సీరియల్



# పడిలేచిన కెరటం

యశోదా కైలాష్

"అయితే మీ ఇద్దరూ ఇష్టపడ్డారన్నమాట!"

నాకు ఇష్టం అవ్వడం కాదమ్మా. నాకు కూడా ఈరోజే అతను నన్ను ఇష్టపడుతున్నానని చెప్పాడు. నన్నడిగితే "మా అమ్మకు మీరు అన్ని విధాలా నచ్చితేనే చేసుకుంటాననేసరికి, వాళ్ల అమ్మా నాన్నా తో కలిసి వచ్చి నిన్ను కలుస్తామని చెప్పాడు. ఆకాష్ కూడా వస్తాడు. అప్పుడు నీవు చూసి నీకు అన్నివిధాలా వాళ్లు నచ్చితేనే ఓకే అను. నచ్చకపోతే వెళ్లిపోమను. సరేనా?

"ఏయ్ మహీ అలా ముఖం ఎదురుగా అనరు ఎవరూనూ. అయినా మన ఫేమిలీ బేక్ గ్రౌండ్ అదీ తెలియాలికదా."

"నేనంతా ముందరే చెప్పాసానమ్మా. నేను సింగిల్ పేరెంట్ ఛైల్డ్ గా పెరిగానని".

మరో రెండు రోజుల తరువాత ఆకాష్ ముందరే ఫోన్ చేసి చెప్పాడు. ఆదివారం సాయంత్రం నాలుగు తరువాత మంచి ముహూర్తంలో మీ ఇంటికి మా పేరెంట్స్ ను తీసుకొస్తున్నానని.

మహీ ద్వారా విషయం విన్న తపస్వికి ఒకలాంటి కంగారు కలిగింది. ముందరే అందరికీ చెప్పడం ఎందుకని అక్కా,బావకు, సరస్వతమ్మగారికి చెప్పలేదు. ఏదో స్నేహపూర్వకంగా వస్తున్నట్లుగా భావించింది. శాంతమ్మగారు వంటింట్లో ఏదో స్వీటూ,హాట్ చేస్తున్నారు. పనిమనిషి ఇల్లంతా సర్ది వెళ్లింది. మహిమను తలంటుకోమని చెప్పింది. మైసూర్ సిల్క్ చీర కట్టించింది. అసలే పొడవైన జుట్టు, వత్తుగా ఉంటుంది. ఎప్పుడూ జుట్టుని అలా వదిలేస్తుంది మహీ అల్లుకోకుండా. అలాంటిది ఈరోజు నీ కిష్టమైన స్టైల్ లో జడ అల్లుకోవే మహీ అంది. తల్లి చెప్పినట్లే చేసింది.

సరిగ్గా నాలుగు దాటిన తరువాత ఆకాష్ తో బాటూ అతని పేరెంట్స్ కూడా వచ్చారు. తపస్వి సాదరంగా వారిని

# పడిలేచిన కెరటం

ఆహ్వానించింది. పరిచయాలనంతరం మహీను కూడా పిలిచి తన పక్కనే కూర్చోపెట్టుకుంది తపస్వి. ఒక ఐ.ఏ.ఎస్ ఆఫీసర్, ఈ చిన్న అమ్మాయి. ఆకాష్ ఎంతగానో ఇష్టపడిన అమ్మాయి. ఆకాష్ చెప్పినదానికంటే మరింత ఎక్కువ అందంగా ఉంది. ఆ కళ్లల్లోని ఆత్మ విశ్వాసం, మాటల్లోని పొందికత ఆ దంపతులను మురిపిస్తున్నాయి. తపస్వి గురించి ముందరే తన తల్లి తండ్రులకు అంతా చెప్పి ఉన్న మూలాన వాళ్లు ఏమీ తపస్వి గురించి అడగలేదు. ఎంతో సంస్కారంగా మాట్లాడారు.

“మీ అమ్మాయి గురించి మా ఆకాష్ చెప్పినపుడు పోనీలే, ఇద్దరూ ఐ.ఏ.ఎస్ ఆఫీసర్లే, ఒకే ప్రొఫెషన్ కాబట్టి అండర్ స్టాండింగ్ బాగుంటుందని భావించానమ్మా. మా ఆకాష్ కు సహజంగా ఎవరూ నచ్చరు. అటువంటిది వచ్చినప్పటినుండీ మహిమ గురించే వాడి మాటలన్నీ. వాడిష్టాన్ని కాదనలేం. అయినా మీ మహిమకు ఏమి తక్కువ? లక్ష్మీదేవి, సరస్వతీ దేవి ఇద్దరు తల్లుల ముద్దుల బిడ్డ. మీకు సమ్మతమైతే మీ అమ్మాయిని మా కోడలిగా చేసుకుంటాం. ఆ విషయాలు మాట్లాడాలనే వచ్చాం.

“అయ్యో అన్నయ్యగారూ, మీ అంతటి వారు స్వయంగా వచ్చి మా మహిమను కోరి కోడలిగా చేసుకుంటామని అంటున్నారు. ఒక ఆడపిల్ల తల్లిగా ఇంతకంటే అదృష్టమేముంది నాకు? పైగా పిల్లలిద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకుని ఇష్టపడ్డారు కూడా. ఇంతకంటే కోరుకునేదేముంది. నాకు చిన్నతనంనుండి నన్ను పెంచి, పెద్దచేసి, ఇప్పటికీ నా వెంటే ఉంటూ నా మంచీ, చెడూ చూసే మా అక్కా బావగారిని పిలిపిస్తాను. వాళ్లుకూడా చూసిన తరువాత నిశ్చయతాంబూలాలు తీసుకుందాం.

ఈలోపల వీళ్లకి ఎపాయింట్ మెంట్ ఆర్డర్స్ కూడా వస్తాయి.

“తప్పకుండా అమ్మా. మీ అక్కా, బావగారితో కూడా ఒకసారి కూర్చుని మాట్లాడుకుందాం. తరువాత ఎంగేజ్ మెంట్ చేద్దాం అన్నాడాయన. ఈ లోపుల శాంతమ్మగారు స్వీటూ, హాటూ ప్లేట్లలో సర్ది వారందరికీ ఇచ్చారు. చాలా రుచిగా చేసారని డాక్టర్ గారు అనేసరికి శాంతమ్మగారి ముఖంలో ఆనందం. చిక్కటి, కమ్మటి ఫిల్టర్ కాఫీ తాగి వచ్చిన వాళ్లందరూ వీడ్కోలు తీసుకున్నారు. అక్కా, బావా వచ్చాకా, మేమే మీ ఇంటికి వస్తామని చెప్పింది తపస్వి. వారు అంగీకరించారు.

తపస్వికి చాలా సంతోషంగా ఉంది. కూతురికి సంబంధాలు చూసే ప్రయత్నంలో ఉండగానే, మంచి సంబంధం వెతుక్కుంటూ వచ్చింది. అంతకముందు కే పరిచయమున్నా, ఒకరినొకరు ఇష్టపడినా, మహిమ

తనంతటతాను ఆకాష్ నే౦కుంటాననకుండా, మా

అమ్మ కి కూడా నచ్చాలని చెప్పడం, ఇంతదూరం రావడం నిజంగా అంతా తమ అదృష్టమే. మహిమ ఎంత హుందాగా ప్రవర్తించింది? ఈ నాటి పిల్లలందరూ మహిమలా ఉండరు. నీ కిష్టం లేకపోయినా నేను చేసుకుంటానని చెప్పేస్తారు. కానీ, మహిమ? తల్లిగా తనకు గౌరవం ఇస్తూ తనని ఉన్నత శిఖరాలమీద కూర్చోపెట్టింది. ఎంత బంగారు తల్లి తన మహిమ. కళ్లనుండి ఆనందాశ్రువులు రాలిపడుతుంటే, అక్కకు, బావకు ఫోన్ చేయాలని వెంటనే నంబర్ డయల్ చేసింది.

అవతలనుండి “ఏమిటే తపసూ, ఈ వేళలో ఫోన్ చేసావు?” ఆదివారం నీ కూతురితో ఏ ప్రోగ్రాం పెట్టుకోలేదా?”

“ఎందుకు పెట్టుకోలేదు, పెద్ద ప్రోగ్రామే పెట్టుకున్నాం.”“ ఎక్కడికెళ్లారేమిటి?”

“అక్కా, ఇంక ఆగలేను. మహీ కి పెళ్లి సంబంధం వచ్చింది. అతను, మన మహీ ఒకే బేచ్ లో సివిల్స్ వ్రాసి సెలక్ట్ అయ్యారు. ఆ అబ్బాయి మన మహీని

# పడిలేచిన కెరటం

ఇష్టపడి, వాళ్ల తల్లితండ్రులతో కలసి వచ్చాడు నాతో మాట్లాడడానికి. అనుకోకుండా జరిగిందే అక్కా. వాళ్లకి మన మహీ నచ్చింది. అబ్బాయి తండ్రి అపోలో హాస్పటల్ లో సీనియర్ సర్జన్. ఆవిడ హోమ్ మేకర్. అమ్మాయి, అల్లుడు అమెరికాలో డాక్టర్స్ ట. నేను చెప్పాను, మా అక్కా, బావ కూడా వచ్చి చూడాలి, వాళ్ల నిర్ణయమే మా నిర్ణయమని. నీవూ బావా వెంటనే బయలదేరి రండక్కా. నాకేమిటో కంగారుగా ఉంది. మహీని అడిగాను, నీ కిష్టమేనా అని. మీ అందరికీ నచ్చితే నాకు నచ్చినట్లే అంటోంది. "ఏమక్కా, బావతో చెపుతావుకదూ?"

"రెండురోజుల్లో తప్పకుండా బయలదేరి వస్తాం. నీవేమీ టెన్షన్ పడకు. అన్నీ బాగానే జరుగుతాయి. ఈ సంబంధం ఖరారు అవుతుంది. నేను చెపుతున్నాను కదా. వచ్చాకా అన్నీ మాట్లాడుకుందాం. సరేనా, మహీని అడిగానని చెప్పంటూ ఫోన్ పెట్టేసింది.

కల్యాణం వచ్చినా, కక్కు వచ్చినా ఆగదంటారు. మహీ విషయంలో అలాగే జరిగింది.

మహిమకు, ఆకాష్ కూ ఆర్డర్స్ రిలీజ్ అయ్యాయి.

ప్రొబేషనరీ పిరియడ్ ఒక సంవత్సరం కాలపరిమితిలో ఇద్దరినీ స్టేట్ సెక్రటేరియట్ లో సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ గా వేరు వేరు విభాగాలలో నియమించినట్లుగా ఆదేశాలు వచ్చాయి. ప్రొబేషనరీ పిరియడ్ పూర్తి అయ్యాకా మళ్లీ వాళ్ల నియామకాలు ఉంటాయి. వారి సర్వీస్ పెరుగుతున్నకొద్దీ వాళ్ల రేంక్ లూ, ఉద్యోగ హోదాలు పెరుగుతూ ఉంటాయి. ఒకేసారి జిల్లా కలెక్టర్, కేబినట్ సెక్రటరీలు అయిపోరు.

ఆకాష్, మహిమా ఇద్దరూ సంతోషంగా ఉన్నారు. అందరూ వారిరువురినీ అభినందించారు.

అక్కా, బావ రావడంతో మహిమ, ఆకాష్ ల పెళ్లి నిశ్చయమైంది. ఒక నెలరోజుల్లో మంచిరోజు చూసుకుని ఎంగేజ్ మెంట్ ఫిక్స్ చేసారు.

మానస , సందీప్ వినయ్ కి విషయం చెప్పి శెలవు తీసుకుని రమ్మనమని చెప్పారు. వీలైతే ఎంగేజ్ మెంట్ కి పెళ్లికి ఎక్కువ గేప్ లేకుండా చూస్తామని ఆ విధంగా ప్లేన్ చేసుకుని రమ్మనమని చెప్పారు.

ఆకాష్ అక్కా,బావ ఎంగేజ్ మెంట్ కి రాలేమని, పెళ్లికి వస్తామని తెలియ పరిచారు.

మానస, సందీప్ ఎంగేజ్ మెంట్ కు ఒక వారం ముందే వచ్చేస్తామని చెప్పి వెళ్లారు.

ఒకరోజు ఉరుములేని పిడుగులా లగేజ్ తో వచ్చేసాడు వినయ్ తపస్వి దగ్గరకు.

"అదేమిటిరా వినయ్ అంటే, యూ.ఎస్ నుండి శాశ్వతంగా వచ్చేసానని, హైద్రాబాద్ లో జాబ్ కూడా రెడీగా ఉందని చెప్పేసరికి తపస్వి ఆశ్చర్యపోయింది.

"నాకు తెలుసు, అన్నయ్య ఎందుకొచ్చేసాడో, హరిణి వదినను విడిచి ఉండలేక."

"కాదే పిచ్చి ముఖమా, నీ పెళ్లి కుదిరిందా, నీ పెళ్లి కుదరగానే మా పెళ్లి అవుతుందని చెప్పానా లేదా?" నీవు ఇంచక్కా చేసేసుకుంటే, మా పెళ్లి మాటేమిటీ? అందుకే ఆ విషయం అడుగుదామవే మూటా ముల్లె సర్దుకుని వచ్చేసాను."

"అయితే మీ ఇద్దరి ఎంగేజ్ మెంట్ కూడా మహిమ వాళ్ల ఎంగేజ్ మెంట్ తో బాటూ జరుగుతుందిరా వినయ్. మీ అమ్మా నాన్నకి ఇప్పుడే ఫోన్ చేసి చెప్తాను, సరేనా?"

"అమ్మా వాళ్లూ ఫోన్ చేసి చెపితేనే అంతా తెలిసింది. నేను ఎలాగా పర్మెనెంట్ గా ఇండియా వచ్చే యోచనలో ఉండి అక్కడనుండే జాబ్ ట్రై చేసుకున్నాను. లక్కీగా అదివరకు నేను పనిచేసిన కంపెనీనే నాకు మంచి ఆఫర్ ఇచ్చింది. హైద్రాబాద్ లోనే సెటిల్ అవ్వాలని. అమ్మా,

నాన్నగారు కూడా హైద్రాబాద్ వచ్చేయాలనుకుంటున్న

# పడిలేచిన కెరటం

ట్లు ఆ మధ్య ఫోన్ చేసినప్పుడు చెప్పారు.

"ఓ, ఇంకనేం వినయ్, కంగ్రాట్స్ రా!"

"థాంక్స్ పిన్నీ!"

"అక్కా బావకి చెప్పింది, వినయ్ వచ్చేసాడని. "వారినీ, ముందస్తుగా తెలియపరచకుండా వచ్చేసాడన్నమాట."

తపస్వి, వినయ్ హరిణిల నిశ్చితార్థం, మహిమ, ఆకాష్ ల నిశ్చితార్థం ఒకేసారి జరిగేలా చూద్దామని, బావకి చెప్పి పంతులుగారితో ముహూర్తాలు పెట్టించమని చెప్పింది.

వాళ్లుకూడా అలాగే చేద్దామని చెప్పేసరికి అక్కడంతా ఒకటే సందడి నిండుకుంది. ఫోన్ లో విషయం మహిమ చెప్పేసరికి హరిణి వెంటనే వచ్చి వాలిపోయింది.

"ఏం వస్తున్నట్లు చెప్పలేదేమంటూ హరిణి వినయ్ మీద అలిగింది. సర్ ప్రైజ్ చేస్తేనే థ్రిల్ ఉంటుంది."

"ఆ అవునూ, మరి పందెంలో ఓడిపోయినట్లేనా హరిణీ." అల్లరిగా హరిణివైపు చూస్తూ ప్రశ్నించాడు.

"ఏం పదెం బాబూ, కొంచెం క్లూ ఇవ్వచ్చుగా?"

అక్కడే నిలబడి వీరి సంభాషణ వింటున్న "మహీ, నేను చెప్పనా విన్నీ అన్నా?"

"ట్యూబ్ లైట్ ఇంకా వెలగడం లేదు, నీవు చెప్పేయ్ మహీ!"

"ఆ..ఆ...నాకు గుర్తుకొచ్చింది. నీవు యూ.ఎస్ విడిచి రావని నేను, లేదు వచ్చేస్తానని నీవు బెట్ వేసుకున్నాం."

"అయితే ఎవరు గెలిచినట్లో?" మరి నాకు బహుమతి తరువాత చెపుతానన్నావ్? ఏమిస్తావు నాకు."

"హరిణి క్షణం సేపు సిగ్గుపడింది. వినయ్ కోసం తను ఎంతలా ఎదురు చూస్తున్నానోనన్న విషయాన్ని ఎలా చెప్పగలుగుతుంది. నా సర్వస్వాన్ని నీ కిచ్చేస్తాను వినయ్ అని చెప్పాలని ఉంది. కానీ ఏదో తెలియని సిగ్గు ఆమెను ఆవహించింది. మాటలు రానిదానిలా నిలబడిపోయింది తలొంచుకుని.

"అరే, విన్నీ అన్నయ్యా, హరిణి నీకు బహుమానం ఇవ్వడమేమిటి?" హరిణి లాంటి అమ్మాయి నీవు ఎన్ని పూజలు చేసినా దొరకదు. హరిణి మొత్తం నీదేకదా. హరిణే నీ బహుమతి.

"ఓ, నీ సివిల్ సర్వీస్ ఎగ్జామ్స్ లో ఇటువంటి ప్రశ్నలు కూడా ఉంటాయేమిటే మహీ?" లేకపోతే ఆకాష్ సావాసదోషమా?" పెద్ద ఆరిందాలా నిలబడి చెపుతోందంటూ మహీ నెత్తిమీద రెండు మొట్టాడు చిలిపిగా.

ఇద్దరివీ నిశ్చయ తాంబూల ముహూర్తాలు ఒకే రోజున ఒక గంట వ్యవధిలో నిర్ణయించారు పంతులుగారు.

ఇంట్లో సందళ్లు మొదలైనాయి. సరస్వతమ్మగారితో చెప్పారు మానస, సందప్ లు. మేమే అంతా చూసుకుంటాం, మీరు ఏమీ హైరానా పడవద్దని. ఆవిడకు ఆనందంతో కళ్లనీళ్లు తిరిగాయి.

సిటీ సెంటర్ లో ఒక పెద్ద హోటల్ బుక్ చేసారు. వేదిక అలంకరణ, మిగతా అన్ని ఏర్పాట్లకూ ఈవెంట్ మేనేజ్ మెంట్ కు కాంట్రాక్ట్ ఇచ్చేసారు,

ఆరోజు స్నేహితులు, బంధువులతో హోటల్ ప్రాంగణం అంతా నిండిపోయింది.

కంచి పట్టు చీరల్లో, పట్టు పంచెల్లో మహీ, ఆకాష్, వినయ్, హరిణిలు మెరిసిపోతున్నారు.

# పడిలేచిన కెరటం

తపస్వి కి అంతా కలలా అనిపిస్తోంది.

నిశ్చయతాంబూలాల వేడుక ఘనంగా జరిగింది. మరో నలభై రోజుల్లో పెళ్లి ముహూర్తాలు పెట్టుకున్నారు. ముందు వినయ్, హరిణిల పెళ్లి ముహూర్తం నిశ్చయం అయితే వారి పెళ్లైన రెండురోజులకు మహీ, ఆకాష్ ల పెళ్లి ముహూర్తం నిశ్చయమైంది.

మానస, సందీప్ అక్కడే ఉండిపోయారు పెళ్లిళ్ల ఏర్పాట్లు చేయడానికి. బెంగుళూర్ నుండి వచ్చిన అర్జున్, రమ్య, వాళ్ల అబ్బాయి మరో రెండు రోజులుండి, పెళ్లికి లాంగ్ లీవ్ తీసుకుని వస్తామవి చెప్పి శెలవు తీసుకున్నారు.

---

గవర్నెమెంట్ ఉత్తర్వుల ప్రకారం రిపబ్లిక్ డే, జనవరి ఇరవై ఆరో తారీఖున జైల్లో సత్ప్రవర్తన కలిగిన నిందితులు ఎవరైతే ఉంటారో వాళ్ళని విడుదల చేయనున్నారు చర్లపల్లి జైలు అధికారులు. మొత్తం 213 మంది ఖైదీలు ఆరోజు విడుదల కానున్నారు. దీనికి సంబంధించి హోం శాఖ కార్యదర్శి జీవో నెంబర్ 37 జారీ చేశారు. విడుదలయ్యే వారిలో జీవిత ఖైదీలతో పాటు ఇతర శిక్షపడిన ఖైదీలు ఉన్నట్లు హోమ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. చైల్డ్ శాఖ అత్యున్నత స్థాయి కమిటీ మొత్తం 231 మంది ఖైదీలను విడుదలకు సిఫారసు చేస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపింది. దీంతో 213 మంది ఖైదీల విడుదలకు రాష్ట్ర గవర్నర్ ఆమోదముద్రవేశారు. ముందుగా విడుదల కానున్న ఈ ఖైదీలకు కొన్ని షరతులు విధిస్తున్నట్లు ఆ జీవోలో పేర్కొన్నారు.

ప్రతి ఖైదీ బయటకు వెళ్ళిన తర్వాత శాంతియుతంగా సత్ప్రవర్తన కలిగి ఉంటానని లేదంటే తిరిగి శిక్ష అనుభవిస్తానని రూ.50 వేలకు వ్యక్తిగత పూచికత్తుతో బాండ్ ఇవ్వాల్సి ఉంటుంది. గతంలో విధించిన శిక్షాకాలం పూర్తయ్యే వరకూ వారి గ్రామ పరిధిలోని పోలీస్ స్టేషన్లో ప్రతి మూడు నెలలకు ఒకసారి హాజరు కావలసి ఉంటుందని పేర్కొన్నారు. మళ్ళీ ఏదైనా నేరం చేస్తే రద్దు చేసిన శిక్ష తిరిగి అమలు చేస్తారు. జిల్లా అధికారి సదరు ఖైదీని గమనిస్తూ ఉండడంతో పాటు.. ఆ ఖైదీ విడుదలైన జైలుకు ఆరు నెలలకు ఒకసారి రిపోర్టును కూడా సమర్పించాలని ఆ జీవోలో పేర్కొన్నారు. అయితే ప్రభుత్వం ఆదేశాల మేరకు త్వరలో 213 మంది ఖైదీలు విడుదలకు జైళ్ల శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు జైళ్ల శాఖ డీజీ కార్యాలయం ఓ ప్రకటన కూడా విడుదల చేసింది. విడుదల కాబోతున్న 213 మంది ఖైదీలను చర్లపల్లి సెంట్రల్ జైలుకు తీసుకు వచ్చి అక్కడ వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వృత్తినైపుణ్య శిక్షణ కూడా ఇవ్వనున్నారు. ఈ మొత్తం కార్యక్రమం అధికారిక ప్రక్రియ పూర్తయిన తర్వాత విడుదల చేస్తామని అధికారులు తెలిపారు.

చర్లపల్లి జైలులో విడుదల కానున్నవారిలో శ్రీకాంత్ కూడా ఉన్నాడు. అతని సత్ప్రవర్తన, నిజాయితే నాలుగేళ్ల ముందే శిక్షనుండి బయటపడేలా చేసింది. విడుదల కాబోయే వారందరితోబాటూ అతనికీ కౌన్సిలింగ్ ఇచ్చారు. మరో నాలుగురోజులలో వచ్చే రిపబ్లిక్ డేనాడు 213 ఖైదీలు విడుదల కానున్నారు.

జైలు సూపరింటెండెంట్ గారు రమ్మనమన్నారని కబురువచ్చినపుడు ఈ విషయం చెబుతూ శ్రీకాంత్ ను అభినందించారు. జైలు నుండి విడుదల అయ్యాక ఎక్కడకు వెడతారు, ఏమిాలనుకుంటున్నావని ప్రశ్నించాడు. ఇంజనీరింగ్ చదివావుకదా, ఎక్కడైనా జాబ్ చూసుకుని నిజాయితీగా బ్రతకమని సలహా ఇచ్చాడు. నాకు ఎవరూ లేరు సర్, నా గమ్యమేమిటో నాకే తెలియడం లేదు. ఒక్కోసారి అనిపిస్తుంది. బయట ప్రపంచంలో బ్రతికే కంటే ఈ జైల్ లోనే ఉండడం మంచిదేమోనని. ఉద్యోగాలూ ఇవి చేయలేను. పైగా నిందుతుడుని. ఉద్యోగం కూడా కష్టమే. అందుకే ఒక విధంగా చెప్పాలంటే ఇక్కడే బాగుంది. వేళకింత తిండి దొరుకుతోంది.

# పడిలేచిన కెరటం

“అదేమిటోయ్, శిక్ష తగ్గడం ఎవరైనా అదృష్టంగా భావిస్తారు. ఎగిరి గంతులేస్తారు. నీవేమిటి, అలా నిరాశగా మాట్లాడతావు?”

“నా కోసం ఎదురుచూసేవాళ్లు, నా అన్న వాళ్లూ ఉంటే మీరు చెప్పింది కరెక్ట్ సర్. నేను చేసిన పాపాలకు, దౌర్జన్యాలకు నా వాళ్లను దూరం చేసుకున్నాను. బాంధవ్యాలను తెంపేసుకున్నాను. తిరిగి వాళ్లదగ్గరకు వెడితే ఛీ కొడతారు. అందుకే ఏమి చేయాలా అని ఆలోచిస్తున్నాను. ఏ ఆశ్రమంలోనో చేరిపోయి అక్కడ ఏవైనా సేవాతత్పర కార్యాలను నిర్వహించాలని అనుకుంటున్నాను. జీవితేచ్ఛ లేదు. బ్రతుకు మీద ఏ ఆశలూ, ఆశయాలూ లేవు. బ్రతికున్నంత కాలం భగవత్సేవలో ఉండిపోవాలని నిర్ణయించుకున్నాను.

“నీ ఇష్టం శ్రీకాంత్. తిరిగి మళ్లీ జైలుకు రాకుండా ఉండేటట్లు చూసుకో!” విష్ యూ గుడ్ లక్ అని చెప్పాడాయన.

జనవరి ఇరవై ఆరు తారీఖున రాష్ట్ర గవర్నర్ తో బాటూ, మరికొంత మంది మినిష్టర్లు, ఐ.ఏ.ఎస్ ఆఫీసర్ల సమక్షంలో సత్ప్రవర్తన కలిగి, నిజాయితీగా ఉంటూ కష్టపడి పనిచేసేవారికి ఒక్కొక్కరికీ పాతిక వేల రూపాయలు ఈనామ్ గా ఇస్తూ ఖైదీలను విడుదల చేసారు.

శ్రీకాంత్ మౌనంగా తల వంచుకుని తన గమ్యం ఎవైపోననుకుంటూ బయలదేరి జనప్రవాహంలో కలసిపోయాడు.

(ఇంకా ఉంది )



కథ

# దీవెన

ఈ శ్రీనివాస రెడ్డి

"అరే, ఎన్నిసార్లు చెప్పినా యాద్కి ఎక్కట్లెదు మీకు" అంటూ పాత బస్తీలో రోడ్డు పక్కన పేవ్మెంట్ మీద ముసుగుతన్ని పడుకున్న ఇద్దరిపై లాఠి ప్రయోగించాడు కానిస్టేబుల్ మునీర్.

లాఠి దెబ్బకు, "అబ్బా" అంటు అరుస్తూ ముసుగు తీసి లేచి కూర్చున్నది ఓ శరీరం. ఇంకో శరీరం నుంచి మూలుగైతే వినపించింది కాని, ఏచలనమూ లేదు.

లేచి కూర్చున్న శరీరానికి, ఎనభై ఏళ్ళ పైనే వుంటాయి. వారం రోజుల నుండి తిండి తిన్నట్టు లేదేమో డొక్కలు లోపలికి పిక్కుపోయి ఉన్నాయి ఉన్నాడు . వాలకం చూస్తుంటే ఇవాళో రేపో పోయేటట్టున్నాడు .

"ఏం మలసలయ్య, ఊళ్ళో కర్ఫ్యూ నడుస్తోంది, ఎవ్వరు బయట తిరగ కూడదు " అన్నాడు సౌమ్యంగా మునీర్

నిజానికి ఇంకొకడు అయితే మెడ పట్టుకుని లాక్కుని వెళ్ళే వాడు. వారం రోజుల్నించి ఇదేపని .ఉళ్ళో మత ఘర్షణలు జరుగుతున్నాయి ఎవ్వరూ బయుటకు రావద్దని ఎంత చెప్పిన వినట్లేదు జనం. అందుకనే ఎవరు కనపడినా తన లాఠి కి పనిచెప్తున్నడు మునీర్.

కాని ముసలయ్య మీద అవవవసరంగా, తొందర పడి లాఠి ఎత్తినందుకు మనసులో పశ్చాత్తాప పడుతూ

"లెగవండి ..లెగవండి ఇక్కడ గొడవలు జరుగుతున్నాయి ..పోయి ఇంకేక్కడన్నాపడుకోండి "అన్నాడు ముసలయ్య పక్కనే కూలబడుతూ.

అప్పటికే తిరిగి తిరిగి కాళ్ళు పీకుతున్నాయి. ఓ బీడి ముట్టిస్తే కాని బండి నడవదనుకుని, జేబులో నుంచి బీడీ కట్ట, అగ్గి పెట్టె తీసాడు.

బీడి ముట్టించి ముసలయ్య వంక చూసాడు , ఏమన్నా లెగుస్తున్నారేమొనని.

ముసలయ్య మునీర్ వంకే చూస్తున్నాడు. రేండో శరీరంలో మాత్రం ఏ చలనం లేదు



కథ

"ఏం ముసలయ్య చెప్పింది వినపడుతుందా ?" గదమాయించాడు ఈసారి , బీడి దమ్ము గట్టిగా లాగుతూ

"ఎక్కడికెల్లాలయ్యా, మా కేమన్నా ఇల్లా వాకిలా .. ఈ ఫుట్ పాత్ మీదనే ఎల్లిపోతోంది జీవితం . పగలు రోడ్లమీద అడుక్కుని నాలుగు రాళ్ళు సంపాదించుని,రాత్రి పూట ఈ కోట్ల ముందు పడుకునే మాబోటి బికారోళ్ళు ఏడకెళ్ళలి. ఊరంతా కొట్లాటలంట కదా , నాలుగు నాళ్ళ నుండి కూడు కూడా లేదు . నోట్లోకి నాలుగు మెతుకులు ఎళ్ళి నాలుగుదినాలైంది. ఇప్పుడు నువ్వు, ఈడ కూడా ఉండొద్దు అంటున్నావు.మేము ఏడకి పోయి చావాల సారూ ?' తనగోడు వెళ్ళ బోసుకున్నాడు ముసలయ్య ఉరఫ్ రఘువయ్య

నిజమే మత ఘర్షణల వల్ల సిటీలో నాలుగు రోజుల నుంచి కర్ఫ్యూ నడుస్తోంది. రోజువారి కూలీలు, తోపుడు బళ్ళ చిరువ్యాపారులు, యాచకులకు ఆదాయం లేక, తినటానికి తిండిలేక ఆకలితో అల్లల్లాడుతున్నారు. ఏదేవుడూ వీళ్ళ గురించి ఆలోచించిన పాపాన పోలేదు.

"నిన్ను చూస్తుంటె బస్తీ ముఖంలా లేదే? పనుల్లేనప్పుడు ఇక్కడెందుకు మీ ఊరు పోక పొయ్యవా? " ఇక్కడ కర్ఫ్యూ లో బాధ పుడటం ఎందుకన్నట్టు సలహాయిచ్చాడు మునీర్.

" అక్కడ పంటలు పండక, పనుల్లేకే ఈడకి వచ్చింది. ఇప్పుడు మీరు మళ్ళీ తిరిగి ఊరికెళ్ళ మంటున్నరు " తన బాధ వెళ్ళకెక్కాడు ముసలయ్య.

"అక్కడ పిల్లలన్నా ఉంటారు కదా, కాస్తంత గంజి పొయక పోరా " కనీసం తలన్నా దాచుకోవచ్చని మళ్ళీ ప్రశ్నించాడు మునీర్

" ఆళ్ళ పిల్లల్ని చూసుకోటానికే ఆల్లకు వల్లకావట్లేదు , ఇంక మమ్మల్నెం పెట్టి చూస్తారు. మిమ్మల్ని మేం సాకలేం అని మొఖం మీద చెప్తేనే ఈడ కొచ్చి పడ్డాం , నేను, నా ముసల్ది " తన పిల్లలెంత ప్రయోజకులో చెప్పకనే చెప్పాడు ముసలయ్య

"అదంతా నాకు తెలీదు ముసలయ్యా , నేను మళ్ళీ డ్యూటీ వేళకి వచ్చేసరికి మీరిక్కడ ఉండ కూడాదు " నిక్కచ్చిగా చెప్పాడు మునీరి

"అయ్య, అట్ట అనమాకయ్యా , అసలే ముసల్దానికి నాలుగు రోజుల్నుంచి జరం . పైపెచ్చు కూడు గూడ లేదాయే , మూసిన కన్ను తెరవలేదు "మునీర్ కాళ్ళు పట్టుకోబోయాడు ముసలయ్య

ఇంకా అక్కడ ఎక్కువసేపుంటే , కన్నీళ్ళు బయటకు తన్ను కొచ్చేట్టున్నాయి. అప్పటికే ముసలయ్య చెప్తుందంతా వింటుంటే, గుండెల్లో ఎవరో చెయ్య పెట్టి కెలికి నట్లుంది.

బీడి కాలిపోయి చివరదాకా రావటంతో చేయి కాలి చురుక్కుమంది మునీర్ కి .

ముసలయ్యకు ఏం జవాబు చెప్పాలో తెలియక లేచి లాటీని గట్టిగా అక్కడ ఉన్న కరెంటు స్తంభానికి గట్టిగా కొట్టి ముందుకు కదిలాడు మునీర్.

డ్యూటీ దిగే టైమ్ అయ్యింది ,రాత్రంతా నిద్దరలేక పోవటంతో కళ్ళు మండుతున్నాయి. కస్తంత వేడిగా ఛాయ్ గొంతోలోకి దిగితేగాని బడలిక తీరేట్టు లేదు అనుకుంటూ టీ కొట్టు వైపు నడిచాడు మునీర్ , కర్ఫులో టీ కొట్టు వుండదన్న సంగతి మర్చిపోయి.

నాలుగడుగులు వెయ్యగానే, ముసలయ్య వాళ్ళావిడ గుర్తొచ్చారు. పాపం మొసల్ది ఎలా వుందో అనుకుటూ అప్రయత్నంగానే అటువైపు అతన్ని అతని కాళ్ళు లాక్కెళ్ళాయి.

ముసలమ్మ ఇంకా లేచినట్టు లేదు. ముసలయ్య మాత్రం అవిడ పక్కనే ముడుచుకు కూర్చున్నాడు.

“ఏం ముసలయ్య, ముసల్దానికి ఎలావుంది “ ఆప్యాయంగా పలకరించాడు మునీర్.

ముసలయ్య నుండి ఏ సమాధానంలేదు. తలతిప్పకుండా తదేకంగా ముసలమ్మ పడుకున్న వంకే చూస్తున్నాడు

“అరే, కృహోగా , మేరబాత్ సున్తాహైనా “ ఈ సారి కాస్త గట్టిగానే అరిచాడు

అయినా కూడా ముసలయ్య లో ఏ మాత్రం మారపు లేదు

“కొంపదీసి పోయాడా ఏంటి” అని అనుకుంటూ ముసలయ్య భుజం మీద చెయ్యి వేసి “ఏం ముసలయ్య మాట్లాడవే’ అన్నాడు మునీర్

ముసలయ్య మౌనంగా చెయ్యెత్తి ముసలమ్మ వంక చూపించాడు.

కొంపతీసి ముసలమ్మ పోయిందా, ఏంటి? రాత్రి వళ్ళు బాగా లేదన్నాడు “ అనుకుంటు ముసలమ్మకి కప్పిన దుప్పటి కిందకి లాగాడు

నిర్జీవంగా కనపడింది ముసలమ్మ శరీరం. ఎందుకైనా మంచిదని, నాడి పట్టుకుని చూశాడు. బహుశా ఏ రాత్రప్పుడో ప్రాణాలు పోయి వుండాలి. చల్లగా తగులు తోంది ముసలమ్మ శరీరం

ముసలమ్మ చేయి కిందకి వదులుతూ , “రాత్రిపోయినట్టుంది ..” ముసలయ్యకు తెలయదేమోనని చెప్పబోయాడు

“అవునయ్య రాత్రి నువ్వటు ఎల్లగానే మంచినీళ్ళు అడిగింది. గుక్కెడు నీళ్ళు కూడా రత్రి దొరకలేదు. ఏ ఇంటికెళ్ళి తలుపు కొట్టినా ఒక్కరూ తలుపు తీయలదు . చివరకు దాహం తరకుంగానే వెళ్ళిపోయింది “ భోరుమని ఏడుస్తూ రాత్రి జరిగింది చెప్పాడు.

ఆ మాటలకు ఏం సమాధానం చెప్పాలో తెలియక అక్కడే ఫుట్ పాత్ మీద కూలబడ్డాడు ముసలయ్య పది నిమిషాల తర్వాత తేరుకుని, విషయం తన స్టేషన్ ఎస్.ఐ కి చెప్పడు ఫోన్లో మునీర్

“అరే, ఏంటయ్యా, అసలే ఈ కర్ఫ్యూ డ్యూటీ తో వళ్ళు హూనం అయిపోతోంది . మళ్ళీ ఇదొకటా , సరేలే మున్సిపాలిటి వళ్ళకు కబురుపెట్టు ఈలోగా , నేను బయల్దేరి వస్తున్నా” అని ఫోన్ పెట్టేశాడు ఎస్.ఐ నరహరి.

నిజమే. కర్ఫ్యూ పుణ్యమా అని వరం రోజులుగా స్టేషన్ లో ఎవ్వరికీ సరైన నిద్రాహారాలు లేవు. ఒక్కొక్కళ్ళు డబల్ డ్యూటీ లు చేస్తూ ఇళ్ళకు కూడా సరిగా వెళ్ళటం లేదు.

తమ పరిస్థితే ఇలావుంటే పాపం ఆసుపత్రులో డాక్టర్లనేమనుకోవాలి. వాళ్ళు 24 గంటల డ్యూటీ చేస్తున్నారు . వాళ్ళో పోలిస్తే తమకు కాస్త వెసులు బాటు వుందని మనసులోనే సంతోష పడ్డాడు మునీర్

జీవితమే అంత, అనుక్షణం ఒకరతో ఒకరం పోల్చుకోవటమే. మనకన్నా ఎక్కువ బాధలు పడే వారతో పోల్చుకుంటే కాస్తంత ఊరట లభిస్తుంది. లేక పోతే మరింత బాధ కలుగుతుంది.

★★★★

ఆలోచనల నుండి బయటపడే లోపే ఎస్. ఐ మొటర్ సైకిల్ మీద వచ్చి మునీర్ ముందు అగాడు. ఆ శబ్దానికి ఈ లోకంలోకొచ్చి, ఎస్. ఐ కి సెల్యూటి చేసి ముసలమ్మ శవాన్ని చూపించాడు.

“మున్సిపాలిటీ వాళ్ళకి చెప్పావా?” తను చెప్పింది చేసాడా లేదా అన్నట్టు అనుమానంగా అడిగాడు

“ చేశాన్సార్ , ఓ అరంగంట తరువాత వస్తానన్నారు” సమాధానం చెప్పాడు మునీర్

వాళ్ళ మాటలు విన్న ముసలయ్య. “అయ్య, ఒద్దయ్యా , ఇంత బతకూ బతికి, నా పెళ్ళన్ని మున్సిపాలిటి బండిలో




కథ

సాగనంపాలా ?” అంటూ బావురు మన్నాడు.

“మున్సిపాలిటీ బండిలో పంపక, నీ కోసం, నీ పెళ్ళాన్ని మేళ తాళాలతో సాగనంపాల” ఎకసెక్కంగా మాట్లాడాడు ఎస్. ఐ

“ఎస్ .ఐ మాటలకి మునీర్ కి కూడా అసహ్యం వేసింది , కాని ఏమి చెయ్యలేని పరిస్థితి

“అయన్నీ వద్దయ్య, ఏదన్నా బండి ఏర్పాటు చేస్తే మా ఊరు తీసుకెళ్ళి తగలేడతాను. ఆడ దీనికి కొడుకులున్నారు , ఆళ్ళు కొరివి పెడతారు” ప్రాధేయపడ్డాడు ముసలయ్య

ముసలయ్య పరిస్థితి చూసి జాలేసింది మునీరికి .ఇంకసారి, ఇంకసారైతే తనే సొంత ఉబ్బులతో బంగడి మాట్లాడి పింపించే వాడు. అల్లా ఎప్పుడు అనాధలనూ, అభాగ్యులనూ ఆదకోమని చెప్పాడు . తను కూడా బీద వాళ్లకు తనకు తోచినంత సాయం చేస్తూ వస్తున్నాడు.. కాని ఈ పరిస్థితుల్లో బండి దొరకటం కూడా కష్టమే అని ఆలోచనలో పడ్డాడు.

“ఏంటి ఆలోచిస్తున్నావ్ , బండి మాట్లాడి పంపిస్తావా?” వెక్కిరిస్తున్నట్టు మునీర్ ని ఆలోచనలనుంచి బయటకు తీసుకొచ్చాడు ఎస్ ఐ

“ అదిగో సి. ఇ గారి, జీపు వస్తోంది. ఆయన బండి ఇస్తాడేమో అడుగు “ అన్నాడు మళ్ళీ ఓ వెకిలి నవ్వు నవ్వుతూ

సి.ఐ జీపు వచ్చి వళ్ళ ముందు ముందు ఆగింది.

సి. ఐ తో పాటు ఇద్దరు కానిస్టేబుళ్ళు దిగారు.

“ఏంటి గోల… “ చిరగ్గా మొఖంపెట్టి అడిగాడు సి.ఐ శ్రీనివసరావు

జరిగింనదంతా చెప్పాడు ఎస్.ఇ నరహరి

“ ఇంతకీ మునిసిపాలిటి వాళ్ళు ఎప్పుడు వస్తారో మరోసారి కనుక్కోండి. మరో అరగంటలో మంత్రి గారు వస్తున్నారు. మత ఘర్షణలకు వ్యతిరేకంగా సద్భావనా యాత్ర అట “ ఎస్.ఐ ని పురమాయించాడు నలు దిక్కుల చూస్తూ

“ ఇప్పుడు యాత్ర ఏమిటి సార్ , అసలే గొడవలు పూర్తిగా తగ్గలేదు ..” అంటూ ఎదో చెప్పబోయాడు ఎస్.ఐ

“ ఎవ్వడికి చేపుతాం చెప్పు …ఎవరి గోల వాళ్ళది ..ముందు ఈ పని చూడు “ అంటూ ఎస్ ఐ మీద చిరాకు పడ్డాడు సి ఐ

ఎస్. ఐ చెప్పక ముందే , మున్సిపాలి వాళ్ళకి మళ్ళీ ఫోన్ చేశాడు మునీర్

“ బయల్దేరరట సార్ , ఒక అరగంట లో చేరుకుంటారట “ వినయంగా చెప్పాడు మునీర్

“ఇందాక అరగంట అన్నావు. మళ్ళీ అరగంట అంటున్నావు, ఎన్ని అరగంటలు “ విసుక్కున్నాడు ఎస్. ఐ

“ఎందుకైనా మంచిది మంత్రి గారి పి.ఏకి చెప్పండి సార్ . మున్సిపాలిటీ వాళ్ళు రాకముందే మంత్రి గారు వస్తే ఆయన తో పాటు మీడియా వాళ్ళు వస్తారు. మళ్ళీ ఇదంతా అనవసరంగా రచ్చ రచ్చ చేస్తారు “ సి.ఐ , కి సలహా ఇచ్చాడు ఎస్.ఐ

“ఎస్.ఐ , చెప్పింది నిజమే. ఈ రోజుల్లో మీడియా కి ఏది దొరికితే అది వెనకాముందు చూడకుండా ప్రసారం చేసి నానాయాగి చేస్తున్నారు” అని మనసులో అనుకుంటూ మంత్రి గారి పి. ఏకి ఫోన్ చేసి విషయం చెప్పాడు.

ఐదు నిమిషాల తర్వాత మంత్రి గారి పి.ఏ మళ్ళీ సి. ఐ , కి ఫోన్ చేసి ఏదో చెప్పాడు. ఆమాటలు విన్న సి.ఐ ముఖంలో చిరునవ్వు మెదిలింది.

“అలాగే సార్, నేను చూసుకుంటాగా “ అని ఫోన్ పెట్టేసాడు.

" ఎస్. ఐ గారు, మీరు నా జీపు తీసుకెళ్ళి రెండు దండలు,శవాన్ని ఉరేగించటానికి కావలిసిన సామాగ్రి వెంటనే తీసుకురండి. మీతో కానిస్తేబుళ్ళను కూడా తీసుకు వెళ్ళండి అంటు పురమాయించాడు

ఏమి జరుగుతుందో విషయం అర్ధంకాని ఎస్.,కానిస్టేబుళ్లను వెంటబెట్టుకుని వెళ్ళడు, మార్కెట్ వైపు. పోలీస్ వ్యవస్థే అంత. పై వాళ్ళకి ఎదురు చెప్పే సాహసం ఎవ్వరు చేయరు.

మునీర్ ని శవం దగ్గరే వుండమని, రోడ్డు చివర దాక వెళ్ళాడు సి.ఐ , బహాశా మంత్రిగారికి స్వాగతం చెప్పటానికేమో .

మరో అరగంట గడిచింది మంత్రి గారు రాలేదు , మున్సిపాలిటీ వాళ్ళూ రాలేదు. మర్కెట్లోకి వెళ్ళిన ఎస్.ఇ మాత్రం అంతిమా యాత్రకు కావల్సిన సామన్ల తో వచ్చేశాడు.

సి.ఇ., చేత మళ్ళీ చెప్పించు కాకుండా , కానిస్టేబుళ్ళు ఇద్దరు ముసలమ్మకు పాడె కట్టటం మెదలెట్టారు. ఓ పావు గంట తర్వత మంత్రి గారు, ఓపది మంది అనుచరులతో దిగిపోయాడు .

ప్రజలకేమో ఇళ్ళలోనుంచి బయటకు రావద్దు ,14౪ సెక్షన్ అమలుతుంది అని చెపుతుంటే వీళ్లేమో చట్టాలను ఉల్లంఘించి తమ అనుచరులతో గుంపులు గుంపులుగా తిరుగుతుంటారు.

మంత్రి గారతో పాటు మీడియా కూడా వెనుకే వచ్చింది. సామాన్య ప్రజలు ఏకూరగాయలకో , పాలకో , పంచదారకో రోడ్డు మీద కొస్తే పెద్ద తప్పు జరిగిపోయింది అని గొంతెత్తి అరిచే మీడియా, కళ్ళ ముందు అంత మంది కనపడ్తున్నా నోరెత్త లేదు, మంత్రి గారు కదా మరి.

ఇంతలో మున్సిపాలిటీ ట్రాక్టర్ కూడా వచ్చి మంత్రి గారి కాన్వాయ్ వెనుకే ఆగింది

'సార్ మున్సిపాలిటి ట్రాక్టర్ వచ్చింది "ఎస్ ఐ చెవిలో గొణిగాడు మునీర్.

"కనపడుతంది ,ఓ పది నిమిషాలు నోరు తెరవకు" అంటు మళ్ళి మునీర్ చెవిలో చెప్పాడు ఎస్.ఐ .

మీడియా వాళ్ళు తను కెమేరలన్నీ సరిచేసుకుని "రెడీ సారే." అన్నారు.

వెంటనే మంత్రి గారి అనుచరులు ముసలమ్మ శవాన్ని అప్పటికే సిద్ధం చేసి వున్న పాడె మీద పడుకో బెట్టారు.

ఎస్ .ఐ తెచ్చిన పూల దండను మంత్రి గారికి అందించాడు సి .ఐ

ముసలమ్మ మేడలో దండ వేస్తూ ఓ ఐదు నిమిషాలు మౌనం పాటించారు మంత్రిగారు. ఆయన్ని అనుసరిస్తూ మిగిలిన వాళ్ళందరూ మౌనం పాటించారు , ఒక్క ముసలయ్య, మునీర్ తప్పు.

అసలు జరుగుతున్నదేమిటే తెలియక ముసలయ్య అమాయకంగా మునీర్ వంక చూసాడు .మునీర్ కి ఏమి సమాధానం చెప్పాలో తేలియక , కాస్త ఓపిక పట్టు అన్నట్టు భుజం మీద చెయ్యి వేసాడు మునీర్

మళ్ళీ మీడియా వాళ్ళు రెడీ చెప్పగానే, ముసలమ్మ పాడెను పైకి లేపారు మంత్రి గారి కార్యకర్తలు.

మంత్రిగారు ముందు నడుస్తుండగా ప్రారంభమ్మో ముసలమ్మ అంతిమయాత్ర .

"మంత్రి గారు మీరు కూడా చెయ్యి వెయ్యండి ." మంత్రి గారికి అనుకూల మీడియా విలేఖరి ఒకడు సలహా పారేశాడు

వెంటనే మంత్రి గారు, పాడె ముందున్న ఓ కొమ్ము అందుకున్నాడు. అది చూసి మంత్రి గారి పి.ఏ., సి. ఐ కూడా తలా ఒక కొమ్ము అందుకున్నారు.

ఓ నాలుగు అడుగులు మంత్రి గారు పాడె మోస్తున్న దృశ్యాన్ని చిత్రీ కరించిన తరువాత మీడియా వాళ్ళు, “ఒకే సార్ ఇంక చాలు ..” అనగానే మంత్రి గారు, పి.ఏ., సి .ఐ,ఎస్.ఐ పక్కకి తప్పుకున్నారు .

వాళ్ళు తప్పుకోగానే , కార్యకర్తలు కూడా ముసలమ్మ పాడెను రోడ్డు మీదే వదిలి , మానవత్వం లేకుండా మాకెందుకు అన్నట్టు మంత్రిగారి వెనాకాలే వెళ్లి పోయారు.

ఇంక అక్కడ తమకేమి పనిలేనట్లు సి.ఇ., ఎస్.ఇ లిద్దరు తమతను వాహట్టి వెళ్ళిపోయారు

అప్పటికే సిద్ధంగా వున్న మున్సిపాలిటీ వర్కర్లు ముసలమ్మ పాడెను తీసి మున్సిపాలిటి ట్రాక్టర్ లో పడెయ్యటానికి ముందుకు వచ్చారు

మునీర్ కాసేపు ఆగండి అన్నట్టు సైగ చెయ్యటం తో వాళ్ళకు ఏమి అర్ధం కాక ముసలమ్మ శవం పక్కనే నిలబడ్డారు .

మంత్రిగారు , మీడియా, సి .ఐ ,ఎస్. ఐ అందరూ నిష్క్రమించారని నిర్ధారించుకుని , మునీర్ అకక్డ ఉన్న చిన్న చిన్న గల్లీలలో ఏదన్న బల్ల బండి దొరుకుతుందేమో చూడామని ఆ వర్కర్లను పురమాయించాడు .

ఓ పదినిమిషాల తరువాత వాళ్ళు అక్కడే ఓ చిన్న సందులో ఉన్న ఓ బల్ల బండిని లాక్కొచ్చారు

మునీర్ ముసలమ్మ పాడెను ఆ బండి మీద పడుకో పెట్టమని వర్కర్లకు సైగ చేసాడు .

వాళ్ళు ముసలమ్మ పాడెను బల్ల బండి మీదకు ఎక్కించగానే ,వాళ్ళను వెళ్లి పొమ్మని సైగ చేసి , తను ముసలయ్యను వెంట బెట్టుకుని బల్ల బండి నెట్టుకుంటూ స్మశానం వైపుకు కదిలాడు .

★★★★

స్మశానం లో ముసలమ్మ అంత్యక్రియలు పూర్తి చేసి , ముసలయ్యను వాళ్ళ ఊరి బస్సు ఎక్కించి ఇంటికి చేరే సరికి ఐదు గంటలయ్యింది .

ఇంట్లోకి అడుగు పెడుతుంటే భార్య మెహరున్నీసా ఎదురొచ్చి ,” నిన్న రాత్రనగా డ్యూటీ అని వెళ్ళారు మళ్ళీ ఇప్పుడా రావటం , మీకు ఇల్లు వాకిలి ఏమి పట్టదా “ అంటూ అరిచినంత పని చేసింది

మునీర్ అప్పటికే నీరసంగా ఉండటం తో హాల్లో సోఫాలో కూలబడి జరిగింది చెప్పాడు .

“మంచి పనిచేసారు ..అనవసరంగా మిమ్మల్ని ఆడిపోసుకున్నా ..ఉండండి కాఫీ తెస్తాను” అంటూ వంట ఇంట్లోకి వెళ్ళింది

కాళ్ళకున్న బూట్లు విప్పదీస్తూ ఎదురుగా ఉన్న టి వి ని ఆన్ చేసాడు

టి.వి.లో కర్ఫ్యూ గురించి ముఖ్య మంత్రి ప్రసంగం వస్తోంది. అనర్గళంగా మాట్లాడుతున్నాడు ముఖ్యమంత్రి మత సామరస్యాం గురించి.

మత ఘర్షణలు నివారణకు అన్ని చర్యలు తీసుకున్నాం. కర్ఫ్యూ వల్ల ఇబ్బంది పడతున్న పేద వాళ్ళని ఆదుకోటానికి మా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది, ఏ ఒక్క పేదవాడి ని ఆకలితో ఉండనివ్వం . ఇప్పటికే మా మంత్రులు, ఎమ్. ల్ ఏ లు వీధి, విధి తిరిగి పేద వారిని ఆదుకుంటున్నారు. ఒక ముసలావిడ మరణిస్తే గొడవలను కూడా లెక్క చెయ్యకుండా, ఆవిడ అంత్యక్రియలు జరిపించారు మా మంత్రి గారు అంటూ పక్కనే వున్న మంత్రిని చిరునవ్వుతో అభినందించాడు ముఖ్యమంత్రి

ఆ వెంటనే మీడియా వాళ్ళ మంత్రి గారు ముసలమ్మ శవాన్ని మోస్తున్న దృశ్యాన్ని ప్రసారం చేశారు.

టివి చూస్తున్న మునీర్ కు కాఫీ అందిస్తూ, టి వి వంక

చూసి " చూసారా మంత్రిగారు , ముఖ్యమంత్రి దగ్గర మంచి మార్కులు కొట్టేసారు. మీ సి.ఐ , ఎస్ .ఐ రేపు మంత్రి గారి దగ్గర మంచి పేరు కొట్టేస్తారు, కాని మీరు చేసిన మంచి పని ఎవరు గుర్తుచేసుకుంటారు " అన్నది

భార్య వంక చూస్తూ ,"మనల్ని ఎవరో పొగుడాలని , ఎవరో మనకి మేలు చెయ్యాలని మంచి పనులు చేస్తే, అది మంచి అవ్వదు బేగం ,అది స్వార్ధం అవుతుంది. మనం చేసే మంచి పనులను ఎవ్వరు గుర్తించక పోయినా ఫరవాలేదు , పైనున్న ఆ అల్లా గుర్తిస్తే చాలు " అంటూ స్నానం చెయ్యటానికి అన్నట్టు సోఫాలోనుంచి పైకి లేచాడు

ఇంతలో పక్కనే ఉన్న మసీదులో నుండి ప్రార్ధన వినిపిస్తోంది, "అల్లాహ్ అక్బర్ .... "అంటు . ఆ ప్రార్ధన మునీర్ ని ఆ అల్లానే దీవిస్తున్నట్టు .

సమాప్తం

సమాప్తం★★★సమాప్తం ★★★

ఆధ్యాత్మికం

# ధర్మ సందేహాలు



దైవం పరీక్షలు ఎందుకు పెడుతుంది?

ఇది విశ్వాసాలపై ఆధారపడి ఉంటుంది. కొన్ని సాధారణ విషయాలు ఇలా:

బలమైన మనిషిని తయారు చేయడానికి — కొన్ని విశ్వాసాల ప్రకారం, దైవం మనల్ని పరీక్షించి, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఎదిగే అవకాశాన్ని ఇస్తుంది.

పాత కర్మ ఫలితాలు — మనం ఈ జన్మలో కాకపోయినా, గత జన్మలలో చేసిన కర్మల ఫలితాలు ఇపుడు ఎదురవుతాయి.

మానవ జీవితమే పరీక్షాశాలలా — జీవితం అనేది ఒక పరీక్షలా చూచే తత్వాలు కూడా ఉన్నాయి. మంచి-చెడుల మధ్య నిర్ణయాలు తీసుకోవడం, ధర్మాన్ని ఎంచుకోవడం, కష్టాలను అధిగమించడం — ఇవన్నీ మన నిజమైన స్వభావాన్ని బయటపెడతాయి.

పరీక్షలు అనేవి శిక్షలుకాదు — అవి శోధన, శుద్ధి, అభివృద్ధి కోసం.

ఉదాహరణకు:

సీతామాత అరణ్యంలో నొప్పి అనుభవించింది,

ధర్మరాజు అరణ్యవాసం చేశారు,

హనుమంతుడు తన బలం తెలుసుకోవాలంటే పరీక్ష ఎదుర్కొన్నాడు.

దేవుడు మనను శిక్షించాలనే పెడతాడు కాదే!

ఆ పరీక్షలు మనలో శక్తి, ఆత్మస్థైర్యం, విశ్వాసాన్ని బయటకు తీస్తాయి.

దేవుడికి తెలిసిన విషయం, మనకూ తెలిసేలా చేయడమే పరీక్షల ఉద్దేశ్యం. మనిషి పుట్టిందే కష్టాలకా?

జీవితం అనేది బహుళ అనుభవాల సమాహారం — ఆనందం, బాధ, విజయం, ఓటమి, ప్రేమ, వేదన. కష్టాలు జీవితంలో ఉండడం అనివార్యం. కానీ వాటికి అర్థం ఇవ్వడంలోనే మన ఆత్మబలముంది. కష్టాల వల్ల ఎదుగుదల జరుగుతుంది – మనశ్శక్తి, ఓర్పు, అనుభవం పెరుగుతుంది.

జీవితం కష్టాలు మాత్రమే కాదు... అవే మన ప్రయాణంలో భాగం.

మనిషి పుట్టినది:

కర్మ ఫలాలను అనుభవించడానికి,

మంచి కర్మలు చేసి ఉత్తమమైన స్థితికి చేరడానికి,

భగవంతుని బోధన ద్వారా ఆత్మబోధ సాధించడానికి.

“జననమూ మరణమూ తప్పవు, కానీ జీవితం ఎలా గడపాలో మనం నిర్ణయించవచ్చు.”

భగవద్గీత, రామాయణం, మహాభారతం... ఇవన్నీ మనకు ఒకే పాఠం చెబుతాయి —


ధైర్యంగా ఉండండి. కర్తవ్యాన్ని చేస్తూ భగవంతుడిపై విశ్వాసం పెట్టండి.

★★★★



# పిల్లల సైన్స్ కథలు ..







## “ మారుత సఖి ”

ప్రపంచం లోనే మొదటి విమానం ”మారుత సఖి ”

భారత దేశానికి చెందినవారు , పైనఅంతా వివరం గా తెలుసుకొన్న శ్రీ టి.సుబ్బరామ శాస్త్రి గారే ప్రపంచం లో మొదటి విమాన నిర్మాత .అదీ రైట్ సోదరులు నిర్మించిన కాలం కంటే ఆరేళ్ళ కు ముందే నిర్మించారని చెబితే ముక్కు మీద వేలు వేసుకొంటారు పాశ్చాత్యులు .మనమూ అంతే గా .కాని అది యదార్ధం .బెంగళూర్ జిల్లా లోని అనేకాల్ తాలూకా కు చెందినా మహర్షి టి.సుబ్బరామ శాస్త్రి గారు ,బొంబాయి కి చెందిన శివ కర్ తాల్పుడే గారు కలిసి ఈ విమానాన్ని నిర్మించి మొదటి సారి బొంబాయి లో గాలి లోకి యెగిరించి అందర్నీ సంభ్రమాశ్చర్యాలలో ముంచారు .శాస్త్రి గారు వేద విజ్ఞాన నిధి .తాల్పుడే గారు ఆధునిక విజ్ఞాన శాస్త్ర వేత్త .వీరిద్దరి కలయిక ప్రగతికి మెట్లు అయాయి .

బొంబాయికి చెందినా ప్రముఖ పారిశ్రామిక వేత్త పూన్జీ లాల్ గిరిధర్ బెంగళూర్ వచ్చి శాస్త్రి గారి వద్ద రెండు వారాలు ఉండి విమాన రహస్యాలను ఎన్నీటి నో తెలుసుకొన్నారు .బొంబాయి వెళ్లి అక్కడి విమాన శాస్త్ర పరిశోధకుడైన డాక్టర్ తాల్పుడే గారికి శాస్త్రి గారు ప్రత్యేకం గా చెప్పిన విషయాల పై పూర్తీ అవగాహన కల్పించాడు .ఆ తర్వాతా తాల్పుడే గారు శాస్త్రి గారిని కలిసి చర్చించారు .తాను తెచ్చ్చిన విమానాల నమూనా లను శాస్త్రి గారికి చూపించారు .ఇద్దరూ వేరు వేరు చోట్ల ఉండి పని చేస్తే ముందడుగు వేయ లేమని గ్రహించారు .శాస్త్రి గారు సదాచార సంపన్నులు .ఆయన నియమ నిష్టలకు యే మాత్రం భంగం కలుగ కుండా శాస్త్రి దంపతులను తాల్పడే గారు బొంబాయికి తీసుకొని వచ్చారు .తాల్పుడే గారి భార్య కూడా విజ్ఞాన శాస్త్ర వేత్త కావటం తో గొప్ప సహకారం లభించింది .ఈ ప్రయత్నానికి వెనుక ఉండి ఆర్ది క, హార్దిక సహకారాన్ని అందించిన వాడు పూన్జీ లాల్ గారు .ఈ ముగ్గురి మేధా ఫలితంగా ఆవిర్భ వించిన తొలి విమానమే”మారుత సఖి ” .



# పిల్లల సైన్స్ కథలు ..

1895లో బొంబాయి నగరం లో ఉదయాన "చౌపాతి "వద్ద స్వదేశీ విమానం అయిన "మారుత సఖి "ఆకా శం లో విహారం చేయ టానికి సర్వం సిద్ధం చేశారు .విమాన యంత్రాన్ని పాదరసం, సూర్య రశ్మి ,ఆవిరి తో నింపారు .అందరు ఆసక్తి గా విమాన విహారాన్ని వీక్షించటానికి ఆకాశం వంక చూస్తున్నారు .బరోడా మహా రాజు సయాజ్ దేవ్ గైక్వాడ్ ,న్యాయ మూర్తి మహాదేవ్ గోవింద రేనడే మొదలైన ప్రముఖులందరూ విచ్చేశారు .శాస్త్రి గారి పాదాలకు నమస్కారాలను అత్యంత భక్తి తో చేసి డాక్టర్ తాల్పుడే గారు విమానం వద్దకు వచ్చి సూర్య దేవుడికి నమస్కరిస్తుండగా వేద మంత్రోచ్చాతన విను వీధిని విని పిస్తుండగా ,ముహూర్త సమయానికి ప్రపంచ తొలి విమానం"మారుత సఖి " బొంబాయి చౌపతి నుండి గగనానికి ఎగసింది .అశేష జన సమూహం ఆనందాతి రేకం తో జయ జయ ధ్వానాలు కరతాళధ్వనులు చేసిపులకించిన చారిత్రాత్మక ఘట్టానికి శుభం పలికారు .తాల్పుడే దంపతులు ఆనంద బాష్పాలు రాలుస్తుండగా సుబ్బరామ శాస్త్రి గారు ధ్యాన నిమగ్ను లయారు .మారుత సఖి ఆకాశం లో దేదీప్య మానం గా విహరిస్తోంది .1500అడుగుల ఎత్తుకు చేరి, అక్కడా విహరించింది ,అక్కడ చేరిన బ్రిటీష గూఢ చారులు ,అధికారులు ఆశ్చర్యానికి లోనై భయ భ్రాంతులు కూడా అయారు .

భారతీయులందరూ దేశాభి మానం ఉప్పెన గా పొంగి రాగా "భారత మాతా కు జై "అని నినదించారు .వేలాది మంది విమానం కిందికి దిగ గానే చూడ టానికి తాకి అనుభవించటానికి పరుగులు తీశారు .తొక్కిస లాట జరిగింది పోలీసులు కొద్దిగా లాఠీ చార్జి చేయ వలసి వచ్చిందట కూడా .ఇంత దిగ్విజం గాభారతీయులు స్వంత సామగ్రి తో విమానాన్ని తయారు చేసి నడప టాన్ని జీర్ణించుకోలేని ఆంగ్ల ప్రభుత్వం,ఈ వార్తను పేపర్ల లో రాకుండా నిషేధించింది .అందుకని ఈ విషయం ఎవరికీ తెలియ లేదు .ఆ తర్వాత కొంత కాలానికి డాక్టర్ తాల్పుడే గారి భార్య ,ఆ తర్వాత తాల్పుడే గారు మరణించారు .కొంత కాలం తర్వాత తాల్పుడే బంధువులు "మారుత సఖి "విమాన యంత్రాన్ని "రాలీ బ్రదర్స్ "అనే విదేశీ సంస్థకు అమ్మి వేశారు .

అనేకల్ టి.సుబ్బరామ శాస్త్రి గారు విషాదం తో స్వంత గ్రామానికి చేరుకొన్నారు .ఈ విమాన విజ గాధ ను యే పత్రికా వెలువరించక పోవటం మన దురదృష్టం .అయితే 1895 లో లోక మాన్య బాల గంగాధర తిలక్ గారు తమ "కేసరి "పత్రిక లో "మారుత సఖి "విమాన విజయాన్ని ప్రచురించి లోకానికి ఎరుక పరిచారు .ప్రముఖ చారిత్ర క పరి శోధకు డైన ivan Kopsatica "విమాన యంత్రాన్ని మొట్ట మొదట తయారు చేసిన వాడు బొంబాయికి చెందిన డాక్టర్ తాల్పుడే అని రాశాడు .

డాక్టర్ తాల్పుడే వద్ద ఎప్పుడూభారద్వాజ మహర్షి రచించిన విమాన శాస్త్ర గ్రంధం ఉండేదట ".Stefen Pyaav"అనే పరిశోధకుని ప్రకటన మేరకు తాల్పడే విమాన యంత్రానికి పాద రసాన్ని ఇంధనం గా ఉపయోగించాడనితెలిసింది .తాల్పడే గారు విమాన శాస్త్రానికి చెందిన సకల విషయాలూ సంస్కృత గ్రంధాల నుండి సేకరించి దాచుకొన్నారు .అంతే కాక సుబ్బరామ శాస్త్రి గారు ఆచార్య నారాయణ ముని రచించిన "విమాన బిందు ",మహర్షి దండి రాజ రచించిన "విమాన జ్ఞానార్ధ ప్రకాశికా "మొద లైన గ్రంధాలనుండి విషయాలను తాల్పడే గారికి తెలియ జేసి ఆ శాస్త్రం లో ఆయన కు పూర్తీ ఆవ గాహన కల్పించారు .అనేక గ్రంధాలలో శ్రీ శాస్త్రి ,శ్రీ తాల్పుడే గార్ల కృషి గురించిన వివ రాలు చాలా కన్పిస్తాయి . .

ప్రపంచం లోనే తొలి విమానం "మారుత సఖి " ని తయారు చేసి ,గగనం లో విహరింప జేసిన ఘనత భారతీయులదే ..

★★★★

# తాతయ్య కధలు ..

## బంగారు కుటుంబం

**-మానసా రెడ్డి**



ఒక చిన్న, అందమైన గ్రామంలో ఒక నిజమైన "బంగారు కుటుంబం" ఉండేది. ఆ కుటుంబంలో నాన్న రాజు, అమ్మ లక్ష్మి, పెద్ద కొడుకు కార్తిక్, చిన్నారి దీప్తి ఉండేవారు.

రాజు గారు ఒక సాధారణ రైతు. ఉదయం సూర్యుడు ఉదయించే ముందు నుంచే పొలంలో పని మొదలుపెడతారు. ఆయన చేతులు ఎప్పుడూ మట్టితో నిండిపోయి ఉండేవి... కానీ ఆయన హృదయం మాత్రం బంగారంలా మెరిసేది. కుటుంబం కోసం ఎంత కష్టమైనా పడేవారు.

అమ్మలక్ష్మి ప్రేమ అంటే నిజంగా సముద్రంలాంటిది. అంతులేని, ఎప్పటికీ తగ్గని ప్రేమ. ఇంట్లో అందరికీ ఆప్యాయంగా చూసుకునేది. ఎవరికైనా చిన్న బాధ వచ్చినా, ముందుగా ఆమెబాధపడేధి.

కార్తిక్ అన్న చాలా బాధ్యత గలవాడు. చిన్న వయసులోనే పెద్ద మనిషిలా ఆలోచించేవాడు. తన చెల్లి దీప్తిని ఎంతో ప్రేమించేవాడు.

దీప్తి చిన్నది, అమాయకం... కానీ ఆమె నవ్వు ఇంట్లోని ప్రతి కోణాన్ని వెలిగించేది.

ఒక సంవత్సరం, గ్రామానికి భారీ వర్షాలు వచ్చాయి. ఆ వర్షాలు మొదట ఆశగా అనిపించాయి... కానీ కొద్దిరోజుల్లోనే అవి ఆ కుటుంబానికి కష్టాలను తెచ్చాయి.

పంటలు పూర్తిగా నాశనం అయ్యాయి. రాజు గారి కష్టానికి ఫలితం కనిపించలేదు.

ఇంట్లో ఆర్థిక సమస్యలు మొదలయ్యాయి.

అన్నం కూడా కొన్నిసార్లు తక్కువైపోయేది... కానీ ప్రేమ మాత్రం తగ్గలేదు.

ఒక రాత్రి...

ఇంట్లో అందరూ నిద్రపోతుండగా, లక్ష్మి అమ్మ నిశ్శబ్దంగా మూలలో కూర్చుని కన్నీళ్లు పెట్టుకుంది.

ఆమె కళ్లలో ఉన్న బాధను మాటల్లో చెప్పలేము.

అది గమనించిన కార్తిక్ మెల్లగా దగ్గరకు వచ్చి అడిగాడు:

“అమ్మ... నువ్వు ఎందుకు ఏడుస్తున్నావ్?”

లక్ష్మి అమ్మ కన్నీళ్లు తుడుచుకుంటూ మెల్లగా చెప్పింది:

“మన పరిస్థితి బాగోలేదు బాబూ... మీ కోసం ఏం చేయాలో అర్థం కావడం లేదు...”

ఆ మాటలు కార్తిక్ గుండెల్లో గుచ్చుకున్నాయి.

ఆ రాత్రి అతనికి నిద్ర పట్టలేదు.

అతను ఒక నిర్ణయం తీసుకున్నాడు.

“నేను చిన్నవాడినైనా... నా కుటుంబానికి నేను సహాయం చేయాలి” అని అనుకున్నాడు.

తర్వాతి రోజు నుంచే స్కూల్‌కి వెళ్లి వచ్చాక, ఒక చిన్న దుకాణంలో పని చేయడం మొదలుపెట్టాడు.

అతను సంపాదించిన ప్రతి రూపాయి... ఒక్క రూపాయి కూడా తన దగ్గర పెట్టుకోకుండా... అమ్మ చేతిలో పెట్టేవాడు.

ఒక రోజు దీప్తి అన్నయ్యను చూసి, కన్నీళ్లు పెట్టుకుని ఇలా అంది:

“అన్నా... నువ్వు చాలా గొప్పవాడివి... నువ్వు మా హీరో...”

అని చెప్పి అతన్ని గట్టిగా కౌగిలించుకుంది.

ఆ కౌగిలిలో ప్రేమ, గౌరవం, కృతజ్ఞత అన్నీ కలిసిపోయాయి.

విషయం రాజు గారికి తెలిసినప్పుడు...ఆయన కళ్లలో కన్నీళ్లు మెరిశాయి.గర్వంతో, ప్రేమతో ఇలా అన్నారు:

“నా కొడుకు... నన్ను మించినవాడు అయ్యాడు. నిజంగా ఇది నా అదృష్టం.”

కాలం గడిచింది...కష్టాలు కొద్దిగా తగ్గాయి.

కానీ ఆ కుటుంబం మధ్య ప్రేమ మాత్రం మరింత బలపడింది.వాళ్లకు ఇప్పుడు ఒక నిజం తెలిసింది.

కష్టం వచ్చినప్పుడు విడిపోకుండా, కలిసి ఉండటం కుటుంబం యొక్క నిజమైన శక్తి అని.

ఒక రోజు, దీప్తి తన స్కూల్‌లో ఒక వ్యాసం రాసింది.

“నా బంగారు కుటుంబం”

ఆమె ఇలా రాసింది:“మన దగ్గర డబ్బు తక్కువగా ఉండొచ్చు... కానీ ప్రేమ మాత్రం అపారంగా ఉంది.

నా నాన్న నా హీరో...నా అమ్మ నా దేవత...నా అన్న నా బలం...

ఇలాంటి కుటుంబం నాకు దేవుడిచ్చిన గొప్ప వరం.”

ఆమె మాటలు విన్న టీచర్ కూడా కన్నీళ్లు ఆపుకోలేకపోయారు.

ఆ వ్యాసం మొత్తం స్కూల్‌కి ఉదాహరణగా నిలిచింది.

ఆ రోజు నుంచి ఆ కుటుంబం గ్రామంలో ఒక ఆదర్శంగా మారింది.

డబ్బు జీవితాన్ని సులభం చేయవచ్చు... కానీ ప్రేమే జీవితాన్ని అందంగా చేస్తుంది.


కష్టం వచ్చినప్పుడు కలిసి నిలబడే కుటుంబమే నిజమైన సంపద.

స్వార్థం లేని ప్రేమ... త్యాగం... పరస్పర సహాయం, ఇవే నిజమైన బంగారం.

★★★


# సృజన

## బొమ్మకు రంగులు వెయ్యండి






## దారి కనిపెట్టటానికి సహాయం



## రాశి ఫలాలు

## ఈ నెల మీ అదృష్టం....




అశ్వని, భరణి 1, 2, 3, 4 పాదములు, కృత్తిక 1వ పాదం ఈ మాసం నిరాశాజనకం. సంప్రదింపులు నిరుత్సాహపరుస్తాయి. ఏ విషయంపై ఆసక్తి ఉండదు. అన్యమస్కంగా గడుపుతారు. ఆదాయానికి మించిన ఖర్చులు ఆందోళన కలిగిస్తాయి. చేబదుళ్లు స్వీకరిస్తారు. ముఖ్యులను కలిసినా ఫలితం ఉండదు. దంపతుల మధ్య తరచు కలహాలు. గృహంలో స్తబ్దత నెలకొంటుంది. ఆశావహదృక్పథంతో మెలగండి. ఈ చికాకులు తాత్కాలికమే. త్వరలో పరిస్థితులు చక్కబడతాయి. మనస్సుకు నచ్చిన వారితో కాలక్షేపం చేయండి. చిన్ననాటి మిత్రులు తారసపడతారు. గత సంఘటనలు అనుభూతినిస్తాయి. సంతానం విద్యాయత్నం ఫలిస్తుంది. ఆందోళన తగ్గి కుదుటపడతారు. ఆత్మీయుల ఆహ్వానం సంతోషం కలిగిస్తుంది. ఆరోగ్యం స్థిరంగా ఉంటుంది. శుభకార్యంలో పాల్గొంటారు. ఇంటిని నిర్లక్ష్యంగా వదిలివెళ్లకండి. నగదు, విలువైన వస్తువులు జాగ్రత్త.




కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2, పాదాలు వ్యవహార ఒప్పందాల్లో మెళకువ వహించండి. ప్రతి విషయంలోను ఆచితూచి అడుగేయాలి. అనుభవజ్ఞుల సలహా పాటించండి. అనాలోచిత నిర్ణయం వల్ల ఇబ్బందులెదుర్కోవలసి వస్తుంది. వివాదాస్పద విషయాల జోలికి పోవద్దు. ఆదాయ వ్యయాలకు పొంతన ఉండదు. పెద్దఖర్చు తగులుతుంది. సాయం అర్థించేందుకు మనస్కరించదు. ఏదో విధంగా అవసరాలు నెరవేరుతాయి. దూరపు బంధువుల ఆహ్వానం అందుకుంటారు. దంపతుల మధ్య ఏకాభిప్రాయం నెలకొంటుంది. సంతానానికి ఉన్నత విద్యావకాశం లభిస్తుంది. తరచు సన్నిహితులతో సంభాషిస్తారు. ముఖ్యమైన పత్రాలు అందుతాయి. ఒక సమాచారం ఆలోచింపజేస్తుంది. సోదరులతో సంప్రదింపులు జరుపుతారు. మీ అభిప్రాయాలను స్పష్టంగా తెలియజేయండి. స్వల్ప అస్వస్థతకు గురవుతారు. సొంత పరిజ్ఞానంతో మందులు వేసుకోవద్దు. గృహమరమ్మతులు చేపడతారు. ఆధ్యాత్మికత పెంపొందుతుంది. పుణ్యక్షేత్రాలు, కొత్త ప్రదేశాలు సందర్శిస్తారు.




మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు ప్రథమార్థం అనుకూలం. కొత్త యత్నాలకు శ్రీకారం చుడతారు. అవకాశాలు కలిసివస్తాయి. స్థిరాస్తి ధనం అందుతుంది. విలాసాలకు విపరీతంగా ఖర్చుచేస్తారు. చేతిలో ధనం నిలవదు. కొన్ని పనులు ఆకస్మికంగా పూర్తవుతాయి. మీ శ్రీమతి ధోరణిలో మార్పువస్తుంది. కుటుంబ సౌఖ్యం, వాహనయోగం పొందుతారు. ద్వితీయార్థం అప్రమత్తంగా ఉండాలి. పెద్దలతో సంప్రదింపులు జరుపుతారు. మీ అభిప్రాయాలకు అభ్యంతరాలు ఎదురవుతాయి. సామరస్యంగా సమస్యలు పరిష్కరించుకోండి. పత్రాల్లో సవరణలు సాధ్యపడవు. ఆశావహదృక్పథంతో మెలగండి. ఏ విషయాన్నీ తీవ్రంగా పరిగణించవద్దు. సంస్థల స్థాపనలకు తరుణం కాదు. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. కనిపించకుండా పోయిన వస్తువులు లభ్యమవుతాయి. శుభకార్యంలో పాల్గొంటారు. ఇంటిని నిర్లక్ష్యంగా వదిలి వెళ్లకండి.


## రాశి ఫలాలు ఈ నెల మీ అదృష్టం....




పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష ఆదాయానికి తగ్గట్టుగా ఖర్చులుంటాయి. పొదుపునకు అవకాశం లేదు. పరిచయస్తులు ధనసహాయం అర్థిస్తారు. పెద్దమొత్తం సాయం తగదు. వాయిదా పడుతూ వస్తున్న పనులు పూర్తిచేస్తారు. స్నేహసంబంధాలు బలపడతాయి. తరచు ఆత్మీయులతో సంభాషిస్తారు. సంతానం విద్యాయత్నం ఫలిస్తుంది. స్థిరాస్తి విక్రయంలో పునరాలోచన శ్రేయస్కరం. మీ శ్రీమతికి అన్ని విషయాలు తెలియజేయండి. పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. మీ జోక్యం అనివార్యం. బంధుమిత్రుల రాకపోకలు అధికమవుతాయి. గృహంలో సందడి నెలకొంటుంది. వివాహయత్నాలు తీవ్రంగా సాగిస్తారు. ఒక సంబంధం కలిసివచ్చే సూచనలున్నాయి. అయిన వారితో ఉల్లాసంగా గడుపుతారు. కీలక పత్రాలు అందుతాయి. ఆధ్యాత్మిక విషయాలపై దృష్టిపెడతారు. వాహనం నడిపేటపుడు జాగ్రత్త.




మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం పరిస్థితులు మెరుగుపడతాయి. అన్ని రంగాల వారికీ కలిసివచ్చే సమయం. ఆదాయానికి తగ్గట్టుగా ఖర్చులుంటాయి. కొంత మొత్తం పొదుపు చేస్తారు. సంస్థల స్థాపనలకు రుణాలు మంజూరవుతాయి. దంపతుల మధ్య సఖ్యత నెలకొంటుంది. వివాహయత్నాలు తీవ్రంగా యత్నాలు సాగిస్తారు. దళారులు, కన్సల్టెన్సీలతో జాగ్రత్త. తొందరపడి చెల్లింపులు జరుపవద్దు. అనుభవజ్ఞులను సంప్రదించండి. ఒత్తిళ్లకు లొంగవద్దు. సంతానం మంచి ర్యాంకు సాధిస్తారు. ఆత్మీయులతో తరచు సంభాషిస్తుంటారు. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. కనిపించకుండా పోయిన వస్తువులు లభ్యమవుతాయి. గృహాలంకరణ పట్ల ఆసక్తి కలుగుతుంది. విలాస వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యం జాగ్రత్త. ప్రముఖులతో పరిచయాలేర్పడతాయి. వ్యాపకాలు సృష్టించుకుంటారు. బెట్టింగులకు పాల్పడవద్దు.




ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు ఈ మాసం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. చాకచక్యంగా మెలుగుతారు. ఆలోచనలు కార్యరూపం దాల్చుతాయి. రావలసిన ధనం అందుతుంది. అవసరాలు తీరుతాయి. పెద్దమొత్తం ధనసహాయం తగదు. మీ ఇబ్బందులను సున్నితంగా తెలియజేయండి. కొత్త పనులు చేపడతారు. పరిచయాలు ఉన్నతికి తోడ్పడతాయి. ఫోన్ సందేశాలు పట్టించుకోవద్దు. అజ్ఞాతవ్యక్తులు మోసగించే ఆస్కారం ఉంది. దూరపు బంధువుల ఆహ్వానం అందుకుంటారు. అయిన వారి మధ్య కొత్త విషయాలు ప్రస్తావనకు వస్తాయి. అవివాహితులకు శుభయోగం. కీలక పత్రాల్లో సవరణలు అనుకూలిస్తాయి. స్థిరచరాస్తుల వ్యవహారంలో జాగ్రత్తగా ఉండాలి. నగదు స్వీకరణ, చెల్లింపుల్లో జాగ్రత్త. సంతానం అత్యుత్సాహం అదుపుచేయండి. ఏ విషయాన్నీ తేలికగా తీసుకోవద్దు. ప్రయాణం కలిసివస్తుంది.



## రాశి ఫలాలు

## ఈ నెల మీ అదృష్టం....




చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు కార్యసిద్ధి, వస్త్రప్రాప్తి, వాహనసౌఖ్యం ఉన్నాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఉల్లాసంగా గడుపుతారు. మీ ప్రమేయంతో శుభకార్యం నిశ్చయమవుతుంది. తెగిపోయిన బంధుత్వాలు బలపడతాయి. సంస్థల స్థాపనలపై దృష్టిపెడతారు. ఖర్చులు అధికం, సంతృప్తికరం. కీలక పత్రాలు అందుకుంటారు. సంతానానికి ఉన్నత విద్యావకాశం లభిస్తుంది. దంపతుల మధ్య కొత్త విషయాలు ప్రస్తావనకు వస్తాయి. మీ ప్రతిపాదనలకు స్పందన లభిస్తుంది. వ్యవహారాలు మీ సమక్షంలో సాగుతాయి. ఉభయులకూ మీ నిర్ణయం ఆమోదయోగ్యమవుతుంది. ఆరోగ్యం జాగ్రత్త. అతిగా శ్రమించవద్దు. పోగొట్టుకున్న వస్తువులు లభ్యమవుతాయి. చిన్ననాటి పరిచయస్తులు తారసపడతారు. గత సంఘటనలు అనుభూతినిస్తాయి. సంతానం కదలికలపై దృష్టిపెట్టండి. చెప్పుడు మాటలు పట్టించుకోవద్దు. ప్రేమవ్యవహారాలు వికటిస్తాయి.




విశాఖ 4వ పాదం. అనూరాధ, జ్యేష్ఠ 1,2,3,4 పాదములు ఆర్థికలావాదేవీలు సంతృప్తినిస్తాయి. రుణవిముక్తులవుతారు. కొంతమొత్తం ధనం అందుతుంది. దుబారా ఖర్చులు తగ్గించుకుంటారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు సానుకూలమవుతాయి. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. ఆత్మీయులతో తరచు కాలక్షేపం చేస్తారు. గృహమార్పు కలిసివస్తుంది. ఇతరుల విషయాల్లో జోక్యం తగదు. మీ గౌరవానికి భంగం కలుగకుండా మెలగండి. సంతానం మంచి ర్యాంకు సాధిస్తారు. ఆహ్వానం అందుకుంటారు. దంపతుల మధ్య అన్యోన్యత నెలకొంటుంది. కుటుంబసౌఖ్యం, ప్రశాంతత పొందుతారు. వ్యాపకాలు అధికమవుతాయి. సొంతంగా ఏదైనా చేయాలనే ఆలోచన బలపడుతుంది. మీ యత్నాలను అయిన వారు ప్రోత్సహిస్తారు. ఆరోగ్యం స్థిరంగా ఉంటుంది. ధార్మిక విషయాల పట్ల ఆసక్తి కలుగుతుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు.





మూల, పూర్వాషాడ 1 2 3 4 పాదములు, ఉత్తరాషాడ 1వ పాదం కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయి. అనుకున్న లక్ష్యం సాధిస్తారు. మీ సామర్థ్యంపై నమ్మకం కలుగుతుంది. కొత్త పనులు చేపడతారు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు అనుకూలం. శుభకార్యం నిశ్చయమవుతుంది. వేదికలు అన్వేషిస్తారు. ఖర్చులు అదుపులో ఉండవు. ప్రతి వ్యవహారం ధనంతో ముడిపడి ఉంటుంది. ఒక సమాచారం ఆలోచింపచేస్తుంది. ఆచితూచి అడుగేయండి. కావలసిన వస్తువులు సమయానికి కనిపించవు. చీటికిమాటికి అసహనం చెందుతారు. దంపతుల మధ్య సఖ్యత లోపం. ఆత్మీయులతో తరచు కాలక్షేపం చేస్తారు. సంతానానికి ఉన్నత విద్యావకాశం లభిస్తుంది. ప్రియతముల గురించి ఆందోళన చెందుతారు. కార్యక్రమాలు ముందుకు సాగవు. సోదరులతో సంప్రదింపులు జరుపుతారు. మీ ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తుంది. దూరప్రయాణం తలపెడతారు.

# రాశి ఫలాలు ఈ నెల మీ అదృష్టం....




ఉత్తరాషాడ 2, 3, 4 పాదాలు. శ్రవణం, ధనిష్ట 1, 2 పాదాలు సంప్రదింపులతో తీరిక ఉండదు. శ్రమాధిక్యత, విశ్రాంతి లోపం. ఆదాయానికి తగ్గట్టుగా లెక్కలు వేసుకుంటారు. అంచనాలు ఫలిస్తాయి. ఖర్చులు తగ్గించుకుంటారు. వాయిదా పడుతున్న పనులు ఎట్టకేలకు పూర్తవుతాయి. అందరితోను కలుపుగోలుగా మెలుగుతారు. ప్రముఖులతో పరిచయాలేర్పడతాయి. సభ్యత్వం, బాధ్యతలు స్వీకరిస్తారు. వ్యతిరేకులతో జాగ్రత్త. మీ సాయంతో ఒకరికి మంచి జరుగుతుంది. సన్నిహితులతో తరచు సంభాషిస్తారు. ఒక వ్యవహారం మీ సమక్షంలో సాగుతుంది. ఉభయులకూ మీ నిర్ణయం ఆమోదయోగ్యమవుతుంది. ధనలాభం, వస్త్రప్రాప్తి ఉన్నాయి. ఒక ఆహ్వానం సంతోషం కలిగిస్తుంది. అయిన వారితో ఉల్లాసంగా గడుపుతారు. సంతానం కదలికలపై దృష్టిపెట్టండి. ఏ విషయాన్నీ తేలికగా తీసుకోవద్దు. కొత్త ప్రదేశాలు సందర్శిస్తారు.




ధనిష్ట 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాబాద్ర 1, 2, 3 పాదాలు ఈ మాసం అనుకూలదాయకం. తలపెట్టిన కార్యం విజయవంతమవుతుంది. అనురాగవాత్సల్యాలు వెల్లివిరుస్తాయి. ఎంతటివారినైనా ఇట్టే ఆకట్టుకుంటారు. కష్టమనుకున్న పనులు తేలికగా పూర్తిచేస్తారు. ఆహ్వానం, కీలక పత్రాలు అందుకుంటారు. ఆత్మీయులతో తరచు సంభాషిస్తుంటారు. వివాహయత్నం తీవ్రంగా సాగిస్తారు. ఒక సంబంధం కుదిరే సూచనలున్నాయి. మీ ఇష్టాయిష్టాలను స్పష్టంగా తెలియజేయండి. వాస్తుదోష నివారణ చర్యలు చేపడతారు. విలువైన వస్తువులు మరమ్మతుకు గురవుతాయి. స్థిరాస్తి ధనం అందుతుంది. ఖర్చులు అధికం. డబ్బుకు ఇబ్బంది ఉండదు. ఆప్తులకు సాయం అందిస్తారు. సంస్థల స్థాపనలకు అనుకూలం. మీ సిఫార్సుతో ఒకరికి సదవకాశం లభిస్తుంది. ఆరోగ్యం సంతృప్తికరం. వేడుకకు హాజరవుతారు. మీ బలహీనతలు అదుపులో ఉంచుకోండి.




పూర్వాబాద్ర 4వ పాదం, ఉత్తరాబాద్ర, రేవతి గ్రహాల సంచారం అనుకూలంగా ఉంది. ఆలోచనలు కార్యరూపం దాల్చుతాయి. సన్నిహితులు అన్ని విధాలా సహకరిస్తారు. మనోధైర్యంతో ముందుసాగుతారు. ఆదాయానికి తగ్గట్టుగా బడ్జెట్ వేసుకుంటారు. సంస్థల స్థాపనలకు రుణాలు మంజూరవుతాయి. పరిచయం లేని వారితో జాగ్రత్త. ఆర్థిక వివరాలు వెల్లడించవద్దు. మీ శ్రీమతికి అన్ని విషయాలు తెలియజేయండి. శుభకార్యం నిశ్చయమవుతుంది. వేడుకను ఆర్భాటంగా చేస్తారు. బంధువుల రాకపోకలు అధికమవుతాయి. గృహం సందడిగా ఉంటుంది. ఖరీదైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యం స్థిరంగా ఉంటుంది. సంతానం విద్యాయత్నం ఫలిస్తుంది. పనులు, కీలక బాధ్యతలు అప్పగించవద్దు. సోదరుల మధ్య అవగాహన నెలకొంటుంది. ఆస్తి వివాదాలు పరిష్కారమవుతాయి. అనుకున్న మొక్కులు తీర్చుకుంటారు.

# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

## సుమతి ఇప్పుడు ఆన్లైన్లో

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక ఇప్పుడు ఆన్లైన్ లో వెలువడుతోంది . మీ మొబైల్ నుండి కాని లేదా మీ కంప్యూటర్ నుండి ఆన్లైన్ లో హాయిగా చదువుకోండి .

www.sumathimasapathrika.com

**సుమతి** మాసపత్రిక అంతర్జాల పత్రిక 2026 నుండి

ప్రతి వెల. **రూ. 50 /-** రూపాయలు


సంవత్సర చందా కి కేవలం **రూ. 500/-**


ఐదు సంవత్సరాల చందా కేవలం **రూ. 2500/-**

ఐదు సంవత్సరాలు చందా కట్టిన వారిక

రూ.200 విలువచేసే పుస్తకాలను

ఉచితంగా పంపబడును




చందా కట్టదలచిన వారు కింది

నెంబరుకు గూగుల్ పే లేదా ఫోన్ పే

చెయ్యండి

7 8 9 3 1 1 1 9 8 5

చందా కట్టిన వారికి ప్రతి నెల

flip బుక్ పాస్ వర్డ్ తో

పంపబడును

